RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 2 | ఎడిటర్ : బి. వెంకటేశం | మంగళవారం, ఏప్రిల్, 15, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## ప్రయోగాత్మకంగా 'భూభారతి' పోర్టల్




భూభారతి పోర్టల్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్
ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో అమలు
జూన్ 2 నాటికి పూర్తి స్థాయిలో అమలు
ధరణిని పక్కన పడేశామన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్,14,తెలంగాణ పత్రిక: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'భూభారతి' పోర్టల్‌ను ప్రారంభించారు. హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు పాల్గొన్నారు. 'భూభారతి' పోర్టల్‌ను ప్రయోగాత్మకంగా మూడు మండలాల్లో అమలు చేయనున్నారు. జూన్ 2వ తేదీ నాటికి తెలంగాణ వ్యాప్తంగా పూర్తిస్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. మూడు మండలాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టి ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించి, అవసరమైతే తగిన మార్పులు చేయనుంది. ప్రజల నుంచి వచ్చే స్పందనను బట్టి పోర్టల్‌ను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేస్తారు. పోర్టల్ ప్రారంభోత్సవం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ రైతులకు ప్రయోజనకరంగా లేదని అన్నారు. అందుకే దానిని పక్కన పెట్టేశామని అన్నారు. ధరణి పోర్టల్‌ను దొరలకు, భూస్వాములకు అనుకూలంగా రూపొందించారని అన్నారు. ధరణి అరాచకాల ఫలితం గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కనిపించిందని మంత్రి అన్నారు.

## పూరీ ఆలయంలో వింత ఘటన..

### జగన్నాథుడి జెండా ఎత్తుకెళ్లిన గద్ద..



భక్తుల విస్మయం - సెల్ ఫోన్లలో చిత్రీకరించి సోషల్ మీడియాలో పెట్టిన భక్తులు - ఆలయ దర్శనంలో తొలుత జెండాకు భక్తుల మొక్కులు

**పూరీ,ఏప్రిల్,14:** పూరీ జగన్నాథ ఆలయంలో ఓఅసాధారణ సంఘటన చోటుచేసుకుంది. ఆలయ శిఖరంపై ఎగురవేసే జగన్నాథుడి పవిత్ర జెండాను ఓ గద్ద ఎత్తుకెళ్లింది. జెండాను తన నోట కరిచి ఆలయం చుట్టూ చక్కర్లు కొట్టింది. ఇది చూసిన భక్తులు ఆశ్చర్యంతోపాటు విస్మయం వ్యక్తం చేశారు. కొంతమంది భక్తులు ఈ ఘటనను తమ సెల్ ఫోన్లలో బంధించి సోషల్ మీడియాలో అప్ లోడ్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్ అవుతోంది. జగన్నాథుడి దర్శనం కోసం పూరీ వచ్చే భక్తులు తొలుత ఈ పతితపావన జెండాకు నమస్కరించుకుంటారు. ఆపై ఆలయంలోకి వెళ్లి జగన్నాథుడి దర్శనం చేసుకుంటారు. ఆలయ శిఖరంపై ఎగురవేసే 14 మూరల పతాకాన్ని అర్చకులు ప్రతిరోజూ మారుస్తారు. సాయంత్రం 5 గంటలకు కొత్త జెండా ఎగురవేస్తారు. భక్తులు సమర్పించే జెండాలను చక్రం దిగువన కడతారు.

## ఎస్సీ, ఎస్టీలను మోసం చేసిన రేవంత్.. కేటీఆర్

హైదరాబాద్,ఏప్రిల్,14,తెలంగాణ పత్రిక: తెలంగాణలో ఇప్పుడు ఎన్నికలు పెడితే తుఫాన్ వాతావరణంలో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిని ఇంటికి త్వరగా పంపాలని ప్రజలు కోరుతున్నారని చెప్పారు. కేసీఆర్ మళ్లీ సీఎం కాబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణకు మళ్లీ మంచి రోజులు రానున్నాయని ఉద్ఘాటించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో అంబేడ్కర్ జయంతి సందర్భంగా అంబేడ్కర్‌కు కేటీఆర్ నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డిపై ప్రజలు నమ్మకం కోల్పోయారని చెప్పారు. ఆటో వాళ్ల దగ్గర నుంచి అంతరిక్షం వరకు ఎన్నికలొస్తే.. బీఆర్ఎస్‌కు ఓటు వేస్తామని చెబుతున్నారని అన్నారు.

## ఆ పథకాలను కాంగ్రెస్ కొనసాగిస్తేనే అంబేద్కర్‌కు నిజమైన నివాళి: కెసిఆర్



హైదరాబాద్,ఏప్రిల్,14,తెలంగాణ పత్రిక: డా.బీఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ఆయనకు మాజీ సిఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కెసిఆర్ ఆయన సేవలను గుర్తుచేశారు. భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలన సాగిందని చెప్పారు. పేదల కోసం దళితబంధు సహా అనేక సంక్షేమ పథకాలను అమలు చేశామని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని కొనసాగించాలని, అప్పుడే అంబేద్కర్ కు నిజమైన నివాళి అర్పించినట్లవుతుందని కెసిఆర్ అన్నారు.

## 'నిన్ను ఇంట్లోనే చంపుతాం'..

సల్లూ భాయ్‌కి మరోసారి బెదిరింపులు!
ముంబయిలోని వర్లి రవాణా శాఖ వాట్సాప్ నంబర్‌కు సందేశం
ఇంట్లోనే చంపుతాం లేదా కారులో బాంబు పెట్టి పేల్చేస్తామని ఆగంతకుల మేసేజ్
దర్యాప్తు చేపట్టిన వర్లి పోలీసులు



**ముంబయి,ఏప్రిల్,14:** బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్‌కు మరోసారి తీవ్ర బెదిరింపులు వచ్చాయి. "సల్మాన్... నిన్ను ఇంట్లోనే చంపుతాం. లేదా నీ కారుని బాంబు పెట్టి పేల్చేస్తాం" అని ముంబయిలోని వర్లి రవాణా శాఖ వాట్సాప్ నంబర్‌కు సందేశం వచ్చింది. దాంతో వర్లి పోలీస్ స్టేషన్‌లో గుర్తు తెలియని వ్యక్తిపై కేసు నమోదు చేసిన పోలీసు లు దర్యాప్తు చేస్తున్నారు. అసలు ఈ మేసేజ్ ఎక్కడి నుంచి వచ్చింది, సీరియస్ వార్నింగా లేక కా వాలని ఎవరైనా సందేశం పంపించారా అనే విషయాన్ని తేల్చేపనిలో వర్లి పోలీసులు ఉన్నారు.కాగా, గతంలో సల్లూ భాయ్‌ను చంపు తామంటూ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పలు మార్లు బెదిరించిన విషయం తెలిసిందే.

## అమెరికాకు చైనా షాక్..!



అరుదైన భూ లోహాలు, అయస్కాంతాలపై ఆంక్షలు
రక్షణ, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ రంగాలపై తీవ్ర ప్రభావం
అమెరికా సుంకాల పెంపునకు ప్రతిగా చైనా చర్య
ప్రపంచ సప్లై చైన్ కు అంతరాయం, ప్రత్యామ్నాయాలపై దృష్టి

అమెరికా, చైనాల మధ్య వాణిజ్య పోరు మరింత తీవ్రరూపం దాల్చింది. ఈ క్రమంలో, కీలకమైన రేర్ ఎర్త్ ఎలిమెంట్స్, సంబంధిత లోహాలు, అయస్కాంతాల ఎగుమతిపై చైనా కఠిన ఆంక్షలు విధించింది. ఆయుధాలు, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్స్, ఏరోస్పేస్, సెమీకండక్టర్లు సహాఅనేక కీలక రంగాలకు అత్యవసరమైన ఈ ముడిసరుకుల సరఫరాను నియంత్రించడం ద్వారా పాశ్చాత్య దేశాలను, ముఖ్యంగా అమెరికాను ఇరుకున పెట్టేందుకు బీజింగ్ ప్రయత్నిస్తోంది. ఎగుమతుల కోసం చైనా ప్రభుత్వం సరికొత్త నియంత్రణ వ్యవస్థను రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విధానాలు ఖరారయ్యే వరకు, కార్ల నుంచి క్షిపణుల వరకు అనేక ఉత్పత్తుల తయారీకి అత్యవసరమైన అయస్కాంతాల రవాణాను పలు ఓడరేవుల్లో చైనా నిలిపివేసినట్లు 'ది న్యూయార్క్ టైమ్స్' నివేదిక వెల్లడించింది. ఈ కొత్త వ్యవస్థ అమల్లోకి వస్తే, అమెరికా సైనిక కాంట్రాక్టర్లతో సహా కొన్ని నిర్దిష్ట కంపెనీలకు ఈ కీలక పదార్థాల సరఫరా శాశ్వతంగా నిలిచిపోయే ప్రమాదం ఉందని నివేదిక హెచ్చరించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చైనా ఉత్పత్తులపై సుంకాలు భారీగా పెంచిన నేపథ్యంలో ప్రతీకారంగా బీజింగ్ ఈ ఆంక్షలను విధించింది. ప్రపంచంలోని రేర్ ఎర్త్ ఉత్పత్తిలో దాదాపు 90 శాతం చైనాలోనే జరుగుతోంది. రక్షణ, ఎలక్ట్రిక్ వాహనాలు, ఇంధన, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలలో ఉపయోగించే సమేరియం, గాడోలినియం, డిస్ప్రోసియం వంటి ఏడు కీలకమైన మీడియం, హెవీ రేర్ ఎర్త్ (%ు=జుజు%) లను ఎగుమతి నియంత్రణ జాబితాలో చేర్చారు. అమెరికాలో ఒకే ఒక్క రేర్ ఎర్త్ గని ఉండటంతో, సరఫరా కోసం ఆ దేశం చైనాపైనే అధికంగా ఆధారపడుతోంది. టెస్లా, ఆపిల్ వంటి దిగ్గజ కంపెనీలు చైనా రేర్ ఎర్త్‌పై ఆధారపడుతున్నాయి.

## పెళ్లి కావట్లేదని మనస్థాపం..!

### జనగామలో మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య!



**జనగామ,ఏప్రిల్,14,తెలంగాణ పత్రిక:** ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నా, వరుసగా సంబంధాలు చూస్తున్నా ఏ ఒక్కటీ కుదరకపోవడంతో ఓ మహిళా కానిస్టేబుల్ మనస్థాపానికి గురైంది. ఆవేదనతో తీవ్ర నిర్ణయం తీసుకుంది. అవమానభారంతో బలవన్మరణానికి పాల్పడింది. జనగామ జిల్లాలో ఈ విషాదం చోటుచేసుకుంది. పోలీసులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కొడకండ్ల మండలం నీలిబండ తండాకు చెందిన నీలిమ 2020లో ఏఆర్ కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయింది. శిక్షణ విజయవంతంగా పూర్తిచేసుకుని వరంగల్ కమిషనరే ట్ లో విధుల్లో చేరింది.




## ఈనెల 24 వరకు రాజీవ్ యువ వికాసం గడువు పెంపు

**తెలంగాణపత్రిక బ్యూరో,ఏప్రిల్ 14:** రాజీవ్ యువ వికాసం గడువు ఈనెల 24వ తేదీ వరకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఎస్సీ కార్పొరేషన్ అధికారి రామాచారి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దరఖాస్తులను ఆన్ లైన్ లో కానీ, నేరుగా మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయాల లో కానీ దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఇకపై ప్రీ ప్రైమరీ తరగతులు

### ఉచిత రవాణా సౌకర్యం కూడా..!



తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 14: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో ఇకపై ప్రీ ప్రైమరీ తరగతులు కూడా ప్రారంభించాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. ప్రస్తుతం సర్కారు బడుల్లో ఒకటో తరగతి నుంచి మాత్రమే చదువుకునే అవకాశం ఉంది.అంగన్‌వాడీ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ నిర్వహించేవారు.ఇక ప్రైవేట్ పాఠశాలల్లో అయితే నర్సరీ, ఎల్‌కేజీ,యూకేజీ తరగతులు నడుస్తున్నాయి.దీంతో మూడేళ్లు నిండిన పిల్లలను తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల్లో మాత్రమే చేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు.అందువల్ల ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రీ ప్రైమరీ తరగతులు నిర్వహిస్తే అటు తల్లిదండ్రులకు ఆర్థిక బరోసా ఇవ్వడంతోపాటు ఇటు ఏటేటా ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోందన్న భావన ప్రభుత్వానికి ఉండదు. ఈ క్రమంలోనే ప్రభుత్వ పాఠశాలల్లో శిశు విద్యను ప్రారంభించాలని నిర్ణయించింది.త్వరలో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించి,పిల్లలకు ఉచిత రవాణా సౌకర్యం కూడా కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 18,133 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. వాటిలో 50కి మించి విద్యార్థులున్న పాఠశాలలు కేవలం 6 వేలు మాత్రమే. ఇక 10 మంది,20 మంది విద్యార్థులున్న పాఠశాలలు లెక్కకు మించి ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్ని పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రవేశపెడతారో తెలియాల్సి ఉంది. ఇక దాదాపు 15 వేల అంగన్‌వాడీ కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాల్లోనే నడుస్తున్నాయి. ఒకవేళ ప్రీ ప్రైమరీ తరగతులను ప్రవేశపెడితే పాఠాలు బోధించేందుకు అంగన్‌వాడీ టీచర్లనే ఏర్పాటు చేస్తారా? లేదంటే ప్రభుత్వ ఉపాధ్యాయులే పాఠాలు చెబుతారా అనేదానిపై స్పష్టత రావాల్సి ఉంది.వచ్చే విద్యా సంవత్సరం (2025-26) నుంచే మండలానికి 1 లేదా 2 పాఠశాలల్లో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టాలని విద్యాశాఖ అధికారులు భావిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి కారణం ఆంగ్ల మాధ్యమం లేకపోవడమేనని భావించిన ప్రభుత్వం 2022-23 నుంచే ఇంగ్లిష్ మీడి యం ప్రారంభించారు. అయినా విద్యార్థుల సంఖ్య పెరగకపోగా, తగ్గుతూ వచ్చింది.పేరుకు తప్ప ఆంగ్ల మాధ్యమంలోబోధన జరగకపోవడమే అందుకు కారణం.ప్రీ ప్రైమరీ తరగతులు ప్రవేశపెడితే పరిస్థితిలో మార్పు వస్తుందా అనేది సందేహాత్మకంగా ఉంది.

భార్య వేధిస్తోందని, పోలీసులు పట్టించుకోవట్లేదని..

## బెంగళూరు రాజ్‌భవన్ వద్ద టెక్కీ ఆత్మాహుతి యత్నం

బెంగళూరు రాజ్ భవన్ వెలుపల టెకీ ఆత్మహత్యాయత్నం
భార్య వేధింపులు, పోలీసుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపణ
పెట్రోల్‌ను ఒంటిపై పోసుకున్న టెకీ జుహైల్ అహ్మద్
భద్రతా సిబ్బంది అప్రమత్తతో తప్పిన ప్రమాదం
పోలీసుల అదుపులో టెకీ.. కొనసాగుతున్న విచారణ




**బెంగుళూరు,ఏప్రిల్,14:** బెంగళూరులోని రాజ్‌భవన్ వెలుపల మధ్యాహ్నం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. హెబ్బాల్ ప్రాంతానికి చెందిన 36 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఉద్యోగి జుహైల్ అహ్మద్, తన భార్య వేధింపులు భరించలేక, ఆమెపై ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించడం లేదని ఆరోపిస్తూ ఆత్మహత్యకు యత్నించాడు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే.. జుహైల్ అహ్మద్ రాజ్‌భవన్ గేటు వద్దకు చేరుకుని, తన వెంట తెచ్చుకున్న పెట్రోల్‌ను ఒంటిపై పోసుకున్నాడు. తన భార్య తనపై గృహహింస కేసు పెట్టిందని, తాను కూడా ఆమెపై ఫిర్యాదు చేయాలని ప్రయత్నించినా పోలీసులు పట్టించుకో వడం లేదని, అందుకే ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించు కున్నానని అతను గట్టిగా అరిచినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

## బార్ అసోసియేషన్ అధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్14(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండల కేంద్రంలో ప్రపంచ మేధావి అయిన భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం దుబ్బాక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టులో నిర్వహించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా దుబ్బాక బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మరిపెద్ది సంజీవరెడ్డి హాజరై మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువలను అందరం పరిరక్షించు కున్నప్పుడే వాటి యొక్క ఫలితాలు అందరికీ అందుతాయన్నారు. సామాన్యుడికి న్యాయం జరగాలంటే వారికి తగిన స్థానం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, జనరల్ సెక్రటరీ చిటుకుల అశోక్, చిలుకోటి నాగరాజు రెడ్డి(ఏజిపి), భాస్కర్ రెడ్డి, సంతోష్, రామకృష్ణ ప్రభు, కాశి, శ్రీనివాస్, భూపతి, యుగంధర్, ఉ పేందర్, ప్రవీణ్, చరణ్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదర్శప్రాయుడు

### - గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరు మల్లారెడ్డి



గజ్వేల్ ప్రతినిధి, ఏప్రిల్ 14, (తెలంగాణ పత్రిక): డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిరస్మరణీయుడని, అందరికీ ఆదర్శప్రాయుడని గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరు మల్లారెడ్డి అన్నారు. సోమవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా గజ్వేల్ లో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మద్దూరు మల్లారెడ్డి మాట్లాడుతూ ఆదర్శప్రాయుడు అంబేద్కర్ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్లు సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, రాజలింగంగౌడ్, బుచ్చిరెడ్డి, జానీ, సాయిరాం, రాజశేఖర్ రెడ్డి, రామ్ చంద్రరెడ్డి, కొత్తపేట రాజమణి రాంరెడ్డి పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు



చేర్యాల ఏప్రిల్ 14 ( తెలంగాణ పత్రిక): చేర్యాల పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చేర్యాల పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోగురాజు పూలమాల అనంతరం అంబేద్కర్ గారి ఆశయాలు దేశ నలుమూలల ప్రజానీకానికి మార్గదర్శకంగా ఉండడమే కాకుండా ప్రపంచ దేశాలు సైతం అంబేద్కర్ ని పోనీనియాడుతున్న రోజులుగా గుర్తుచేస్తూ రానున్న యువతరం కూడా అంబేద్కర్ అడుగుజాడల్లోనే నడవాలని కోరుతూ ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఇక్బాల్, వాసన్ బిక్షపతి ,పాము శివలింగం, పుట్ట సంపత్ ,కరక చంద్రారెడ్డి మామిడాల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ఆత్మ కమిటీ చైర్మన్

గజ్వేల్ రూరల్, ఏప్రిల్ 14,(తెలంగాణ పత్రిక):అంబేద్కర్ జయంతి ఉ త్సవాల్లో భాగంగా సోమవారం గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరు మల్లా రెడ్డి తన స్వగ్రామం బయ్యారంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లా రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు అనుగుణంగా నేటి యువత నడుచుకోవాల న్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే నేడు దేశ వ్యవస్థను నడిపిస్తుంద న్నారు. అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచేందుకు ప్రజలందరు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, దయానంద్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లాపూర్‌లో ప్రపంచ మేధావి జన్మదిన వేడుకలు

### -సమస్త ప్రాణులకు రాజ్యాంగంతోనే హక్కులు కల్పించబడినవి.అందరం ఏకమై రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి-డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్

దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్14:(తెలంగాణ పత్రిక) దుబ్బాక మండలం మధిర గ్రామం ఎల్లాపూర్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదిన వేడుకలను సోమవారం బాబు జగ్జీవన్ రామ్ యూత్ సభ్యులు, భీమ్ శేఖర్ లు పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు భీమ్ శేఖర్ మాట్లాడుతూ 2 సంవత్సరాల 11 నెల 18 రోజులు కష్టపడి ఎన్నో దేశాలు తిరిగి వివిధ రాజ్యాంగాలను అధ్యయనం చేసి భారతదేశానికి రాజ్యాంగం రాసి అందించిన అంబేద్కర్ జయంతిని ఐక్యరాజ్య సమితి ప్రపంచ జ్ఞాన దినోత్సవంగా జరుపుతున్నారంటే ఆ మహనీయుడు ఎంతటి గొప్పవారో అర్థం చేసుకోవాలన్నారు. ఈ దేశ పాలకులు రాజ్యాంగం కల్పించిన ఓటు, ద్వారా ఎన్నికై అంబేద్కర్ నే అవమానపరచడం చాలా బాధాకరం అన్నారు. అలాంటి వారికి ప్రజలు ఓటు ద్వారా గుణపాఠం చెప్పాలన్నారు. ప్రతి



ఒక్కరం ఏకమై రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు చెవిటి లక్ష్మణ్, కాస్తి ఎల్లం, కనుకరాజు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు



కుకునూరుపల్లి, ఏప్రిల్ 14,(తెలంగాణ పత్రిక):భారత రాజ్యాంగ నిర్మాత, సమసమాజ స్వాప్నికుడు, సంఘ సంస్కర్త, న్యాయ కోవిదులు, స్వాతంత్య సమరయోధుడు, భారతరత్న డా.బాబా సాహెబ్ భీంరావ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుడి ఆశయాలు ముందుకు తీసుకుపోవాలని కుకునూరుపల్లి బీజేపీ నాయకులు అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలు కుకునూరుపల్లి మండల కేంద్రంలో కుకునూరుపల్లి బిజెపి ఎస్సి మోర్చా మండల అధ్యక్షులు ఏలేశ్వరం నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బిజెపి ఎస్సి మోర్చా మండల అధ్యక్షులు ఏలేశ్వరం నాగరాజు మాట్లాడుతూ అంబేద్కర్ ను బిజెపి అన్ని విధాలుగా గౌరవించి, భారత అత్యున్నత పురస్కారం భారత రత్న ఇచ్చిందన్నారు. అదే విధంగా పార్లమెంట్‌లో విగ్రహం పెట్టి, ఆయన ఆశయాలను విశ్వ వ్యాప్తం చేసిందన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నేటి యువత నడుచుకోవాలన్నారు.బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు గౌరారం కృష్ణ, ప్రధాన కార్యదర్శులు సదానంద్ గౌడ్, దాసరి స్వామి, బిజెపి ఉపాధ్యక్షులు బోనాల రాజు , యువ మోర్చా అధ్యక్షులు ఈసాల నవీన్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు డాకూరి కుమార స్వామి, కోరే సంతోష్, రాజయ్య, నితీష్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుకునూరుపల్లిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

కుకునూరుపల్లి, ఏప్రిల్ 14,(తెలంగాణ పత్రిక):సోమవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కుకునూరుపల్లి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ అణిచివేతకు గురైన జాతుల నుండి ఉద్భవించిన మహనీయుడు అంబేద్కర్, సమ సమాజ నిర్మాణం కోసం, బలహీన వర్గాల కోసం, పేద వర్గాల కోసం పోరాటం చేసిన సామాజిక, రాజకీయ, ఆర్థికవేత్త, విశ్వజ్ఞాని డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. కుల నిర్మూలన, సమ సమాజ స్థాపన కోసం తన తనువునంత ధారపోసిన త్యాగ శీలి స్ఫూర్తి ప్రధాతని, సామాజిక, రాజకీయ సిద్ధాంతకర్త మానవ చరిత్రలో అత్యంత ప్రభావితమైన వ్యక్తుల్లో అంబేద్కర్ ఒక్కరన్నారు. అంబేద్కర్ చూపిన బాటలో ఆయన ఆశయ సాధన కొరకు, ప్రజలందరూ ముందుకు నడవటమే భారత దేశానికి అన్ని విధాలా శ్రేయస్కరమన్నారు. ఈ కార్యక్రమంలో కుకునూరుపల్లి ఎమ్మార్పిస్ మండలం అధ్యక్షులు చిన్నరాజిగానీ కిషన్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చిన్న రాజుగారి మధు, దళిత బహుజన శక్తి జిల్లా అధ్యక్షులు దబ్బేటకృష్ణ, మాజీ ఎంపీటీసీ ఇండ్ల కనకయ్య, కాగిత బాలనర్సు, గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం



రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల శ్రీధర్ యాదవ్, అంబేద్కర్ సంఘం నాయకులు బక్కని యాదయ్య, మలగల మల్లేశం, మలగల బాలనర్సు, మల్కి రాజు, మల్కి స్వామి, గౌరారం కృష్ణ,మలగల ముత్తయ్య, మల్కి నాగరాజు, అంబేద్కర్ సంఘం ప్రతినిధులు, యువ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 14, (తెలంగాణ పత్రిక):భారత రాజ్యాంగ నిర్మాత భారతదేశ ప్రగతికి దిక్సూచి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని గజ్వేల్ పట్టణ బిజెపి శాఖ అంబేద్కర్ జయంతి ఉ త్సవాల కమిటీ కన్వీనర్ తలారి రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో సోమవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకట రెడ్డి మాట్లాడుతూ దేశంలో ప్రధాని నరేంద్రమోడి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలతో, వారి యొక్క రాజ్యాంగ స్ఫూర్తితో, దేశంలోని ప్రగతిని కొనసాగిస్తూ, దేశంలోని అన్ని వర్గాల వారికి ల సముచిత స్థానం కల్పిస్తూ, ముఖ్యంగా మహిళలకు చట్టసభల్లో సముచిత న్యాయం కల్పిస్తూ, ప్రపంచంలో బలమైన ఆర్థికశక్తిగా తీర్చి దిద్దుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మన్నెం శశిదర్ రెడ్డి, నాయిని సందీప్ కుమార్, మదుగురి నరసింహ ముదిరాజ్, గణపతి, శ్రీనివాస్, కొల్పుల నరేందర్, వడ్డేపల్లి ప్రసాద్, దువ్వల రాజు యాదవ్, రేవంతుల సురేష్, కోర్ల సూర్యారావు, వ్యాసబట్టు వేణుగోపాల్, కొమ్మ అరుణ్ యాదవ్, గుప్త రామకృష్ణ ముదిరాజ్, గడియారం రాజేశ్వర్, మహిళా మోర్చ నాయకురాలు చిలువేరు కుంకుమరాణి, భావోజు స్వరాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ స్ఫూర్తితో ముందుకు

### - ప్రభుత్వ పథకాలతో పాటు - మొక్కలు నాటేందుకు విస్తృత ప్రచారం- వచ్చే వర్షాకాలం నాటికి కార్యాచరణ రూపొందిస్తాం - రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 14, (తెలంగాణ పత్రిక): రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ శ్రీకారం చుట్టగా, వచ్చే వర్షాకాలం నాటికి ప్రణాళిక రూపొందించి అమలు చేస్తామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంక్షారెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో మొక్కలు నాటే కార్యక్రమ%శీ% చేపట్టారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తన అధికార నివాసం వద్ద, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ తదితర ప్రముఖులు క్యాంపు కార్యాలయాల వద్ద సోమవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ప్రచారంతో పాటు మొక్కలు నాటే కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేపట్టి పెద్ద ఎత్తున యువజన కాంగ్రెస్ భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు. డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే స్ఫూర్తిని అభినందించారు. ఆ మహానుభావుడు ఇచ్చిన స్ఫూర్తి, సామాజిక, రాజ్యాంగ పరిరక్షణకు యూత్ కాంగ్రెస్ కృషి చేయాలని స్పష్టం చేశారు. అంతరించిపోతున్న అడవుల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుండగా, చక్కటి ఆరోగ్యకర వాతావరణం, భావితరాల భవిష్యత్తు కోసం మొక్కలు నాటి సంరక్షించే బాధ్యతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు అజహర్ ఆయా నియోజకవర్గాల, మండలాల యూత్ కాంగ్రెస్ బాధ్యులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి

### అంబేద్కర్ ఆశయాల సాధన కోసం పోరాటాలు నిర్వహిస్తాం



సదాశివపేట, ఏప్రిల్ 14,( తెలంగాణ పత్రిక) సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ భారతదేశంలో ఉన్న రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుని పైన ఉందని. రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రజాస్వామ్యం, లౌకికతత్వం, ఫెడరలిజం, లక్ష్యాలను అమలు కోసం అంబేద్కర్ స్ఫూర్తితో పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం సదాశివపేట ఏరియా కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ అన్నారు ఈరోజు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని పాలకవర్గాలు కుట్ర చేస్తున్నాయి అన్నారు దేశంలో కుల మతాల మధ్య చిచ్చు పెట్టి అబ్బం గడుపుకునే ప్రయత్నం ప్రభుత్వాలు చేస్తున్నాయి. అంబేద్కర్ కలలు కన్నా సమాజ నిర్మాణం కోసం కులవేక్ష అంటరానితనం నిర్మూలన కోసం రాబోయే కాలంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు భూషణం సుధాకర్ మల్లేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



కొండపాక, ఏప్రిల్ 14,(తెలంగాణ పత్రిక): భారత రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాలలో వెలుగుల నింపిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొండపాక కాంగ్రెస్ నాయకులు అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా కొండపాక మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చుకుందామని, ఆ మహనీయుడు చూపిన బాటలో ప్రయాణిద్దామని, ఆయన ఆశయాలకు అనుగుణంగా పని చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంపలపల్లి శ్రావణ్, ఆకారం సరోజ శ్రీనివాస్, ఐఎన్టీయుసి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్, అంకిరెడ్డిపల్లి ఉప సర్పంచ్ జాలిగామ నర్సింగరావు, కొండపాక మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కుంచం రవి, ఎన్ఎస్యుఐ జిల్లా కార్యదర్శి భాను, కర్ణాకర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న టిజి ఐఐసి చైర్మన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి



సదాశివపేట,ఏప్రిల్ 14, (తెలంగాణ పత్రిక ):భారత రాజ్యాంగ నిర్మాత సమ సమాజ స్థాపికుడు, సమరయోధుడు, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ జయంతి సందర్భంగా మహనీయుల ఆశయాలు ముందుకు తీసుకోవాలని అన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకల్లో నిర్మల జయ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చుకుందాం ఆయన ఆశయాలకు అనుకూలంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ, సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చిరంజీవి, పట్నం సుభాష్,అరుణ్ కుమార్, రాఘవేందర్,తుకారం, మధు గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గొగ్లూరు ప్రభు ఆధ్వర్యంలో సోమవారం నాడు అన్నదాన కార్యక్రమం

సదాశివపేట,ఏప్రిల్ 14, (తెలంగాణ పత్రిక ):ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గొగ్లూరి ప్రభు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి హక్కులను కల్పించడం జరిగింది అన్నారు. బడుగు బలహీనవర్గాల కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చౌదరి ప్రకాష్, గోంగ్లూరి ప్రజీత్, కుమార్, సునీల్, దుర్గా, సునందరావు, దప్పు నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## ఆగ్రహ జ్వాలలు

'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' పేరుతో ట్రంప్ చేస్తున్న విన్యాసాలు ప్రపంచాన్ని అల్లకల్లోలం చేస్తున్నాయి. అగ్రరాజ్యం సహా పలు దేశాల్లో ఆగ్రహ జ్వాలలు ఎగిసిపడుతున్నాయి. తన మిత్ర దేశాలు సహా ప్రపంచంలోని దాదాపు 60 దేశాలపై ట్రంప్ టారిఫ్‌ల మోత మోగించడం ప్రపంచ మార్కెట్లను కుదేలు చేసింది. బిఎస్ఇలో లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ విలువ సోమవారం ఒక్క రోజే రూ.14.09 లక్షల కోట్లు ఆవిరై మన దేశ చరిత్రలో మరో 'బ్లాక్ మండే'గా నిలిచిపోయింది. అమెరికా ఉత్పత్తులపై టారిఫ్‌లను ప్రకటించడం ద్వారా చైనా గట్టిగా ప్రతిఘటించడం, మిత్ర దేశాలు సహా చాలా దేశాలు అదే బాటలో వెళ్తుండటం ట్రంప్‌కు మింగుడుపడని వ్యవహారమే! సరైన పత్రాలు లేకుండా అమెరికాలో ఉంటున్న వలసదారులను అవమానకరంగా సంకెళ్లు వేసి, సైనిక విమానంలో పంపినా నోరుమెదపని మోడీ సర్కార్%ొ%ఇటీవల 26 శాతానికి పైగా వడ్డించిన టారిఫ్‌ల పైనా అదే లొంగుబాటు వైఖరి ప్రదర్శించడం దారుణం. ట్రంప్ తాజా ఆదేశాలతో 6.4 శాతానికి పైగా భారత్ ఎగుమతులు దెబ్బతింటాయి. మన రాష్ట్రంలోని ఆక్వా రంగం కుదేలవుతోంది. దేశం నుంచి అమెరికాకు 2022-23లో ఎగుమతైన 5.6 బిలియన్ డాలర్ల రొయ్యల్లో మన రాష్ట్రం నుంచి వెళ్లినవే 2.4 బిలియన్ డాలర్ల విలువైనవి. దాదాపు 40 శాతం వాటా మన రాష్ట్రానిదే. ఈ పరిణామాలతో 5.75 లక్షల ఎకరాల్లో రొయ్యలు సాగు చేస్తున్న రైతులు ఆందోళనలో ఉన్నారు. గోడౌన్లలో షిప్పింగ్‌కు సిద్ధంగా ఉంచిన రొయ్యల పరిస్థితేమిటంటూ ట్రేడర్లు భయపడుతున్నారు. తాజా టారిఫ్‌లతో ఆక్వారంగంలో 20 శాతం ఎగుమతులు, ఐరన్ అండ్ స్టీల్‌లో 18 శాతం, జెమ్స్, జ్యూయలరీ 15 శాతం, ఎలక్ట్రానిక్స్ 12 శాతం పడిపోతాయని అంచనా. అమెరికాకు ఎగుమతులు సాఫీగా సాగేలా చేయాల్సిన బాధ్యత, కుదరకుంటే డిమాండ్ తగ్గకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిలవడానికి ఆలంబన తెలుగుదేశం పార్టీ. రాష్ట్ర ప్రయోజనాల కోసం టారిఫ్ విషయంలో ట్రంప్ పోకడలను ప్రతిఘటించాలని కేంద్రంపైన, ప్రధాని మోడీపై ఒత్తిడి తీసుకురావడం ముఖ్యమంత్రి బాధ్యత. అధికార పంపిణీ కన్నా రాష్ట్ర ప్రయోజనం మిన్నగా భావించడం అవసరం.మన దేశంలో దాదాపు 50 శాతం మంది ఇప్పటికీ ఆధారపడేది వ్యవసాయ రంగంపైనే. 'గ్రాండ్ ట్రేడ్ అగ్రిమెంట్' చేసుకోవడం ద్వారా తమ దేశం నుంచి వంటనూనెలు, పప్పు ధాన్యాలు, కోడిమాంసం, పాలు వంటి ఉత్పత్తులను భారత్‌లోకి అతి తక్కువ సుంకాలతో డంప్ చేసేందుకు అమెరికా ఆత్రంగా ఉంది. అ దేశంలోని బహుళ జాతి కంపెనీలను విచ్చల విడిగా అనుమతిస్తే ఆహార ధాన్యాల స్వయంసమృద్ధిని నాశనం చేసుకున్నట్టే. కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ యాపిల్ రైతులు ధర లేక కుదేలవుతున్నారు.ట్రంప్ సొంత పార్టీ నేతలు, అనుకూల పెట్టుబడిదారులు సైతం ఆర్థిక అణు యుద్ధం అంటూ ఈ దుందుడుకు చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ప్రపంచ దేశాలను దోచుకుని, యుద్ధాలు చేసి బతుకుతున్న అమెరికా..అధిక టారిఫ్‌లు విధించడం విడ్డూరం. ఈ విపరీత పోకడలు ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలన్నింటిపై తీవ్ర ప్రభావం చూపుతాయని పలు సంస్థలు ఇప్పటికే అంచనా వేశాయి. టారిఫ్‌లు ప్రకటించాక 6 లక్షల కోట్ల డాలర్లు, ట్రంప్ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి 11 లక్షల కోట్ల డాలర్ల మేరకు స్టాక్ మార్కెట్లలో నష్టం వచ్చినా%ొ%తన వైద్యం ప్రభావం చూపడానికి సమయం పడుతుందంటూ అమెరికా అధ్యక్షుడు చెప్పుకోవడం సిగ్గుచేటు. తాజా నిర్ణయాల వల్ల అధిక ధరలు, ద్రవ్యోల్బణం పెరుగుతుండటంతో అమెరికన్లు ఇప్పటికే పోరుబాటపట్టారు. 2020 బ్లాక్ లైవ్స్ మేటర్ నిరసనల తరువాత అంత కంటే పెద్దఎత్తున 50 రాష్ట్రాల్లోని 1400 ప్రదేశాల్లో 150కి పైగా గ్రూపుల ఆధ్వర్యాన సాధారణ ప్రజానీకం కదం తొక్కారు. మెడికల్ ఎయిడ్, సామాజిక భద్రతా పథకాలకు నిధుల కోత, అవినీతి తదితర అంశాలపై గళమెత్తారు. వీరికి మద్దతుగా లండన్, ప్యారిస్, బెర్లిన్ తదితర నగరాల్లోనూ జనం నిరసనలు హోరెత్తించారు. ట్రంప్‌నకు టారిఫ్‌లు విధించేందుకు పరిమితులు విధించాలంటూ ట్రంప్ సొంత పార్టీకి చెందిన సెనేటర్ డెమొక్రట్లతో కలిసి అక్కడి పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టడం మంచిదే! ట్రంప్ సర్కార్ నిర్ణయాలను ప్రతిఘటిస్తేనే భారత దేశ ప్రయోజనాలు మొత్తం ప్రపంచ వాణిజ్య సరళిని కాపాడుకోవడం సాధ్యం!మూడు నెలల వాయిదాకు దోహదం చేసిన అంశాలేమిటి? తమ మంత్రిత్వశాఖలు, వాణిజ్య ప్రతినిధితో 75 దేశాలు సంప్రదింపులు జరిపినట్లు ట్రంప్ చెప్పుకున్నాడు. రిపబ్లికన్ పార్టీ ప్రజాప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ మనకు ఫోన్లు చేస్తున్న దేశాల వారు ప్లీజ్ ప్లీజ్ సర్ ఒప్పందం చేసుకోండి, నేను ఏదైనా చేస్తాను అని చెబుతున్నారన్నాడు. అబద్ధాలు, గొప్పలు చెప్పటంలో ఆరితేరిన ట్రంప్ గురించి తెలిసినప్పటికీ%ొ%చైనా మాత్రం తగ్గేదేలే అని చెప్పింది. మిత్ర పక్షంగా ఉన్న ఐరోపా సమాఖ్య 23 బిలియన్ డాలర్ల మేరకు అమెరికా వస్తువుల మీద పన్ను విధించనున్నట్లు ప్రకటించింది, కెనడా కూడా అదే బాటలో ఉంది. మనం అటూ ఇటూ ఏదీ చెప్పకుండా గోడమీద పిల్లి వాటాన్ని ప్రదర్శిస్తున్నాం. ఎక్కువ పన్నులు విధించిన దేశాల నుంచి సరకులను మనదేశానికి దిగుమతి చేసుకొని వాటిని తిరిగి ఎగుమతి చేయవద్దని మన వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ మన ఎగుమతిదార్లను హెచ్చరించారు. పిటిఐ వార్త మేరకు చైనా, ఇతర ఆసియన్ దేశాల సరకులను మన దేశం నుంచి ఎగుమతి చేయవద్దని చెప్పారట. అలా జరుగుతోందని గతంలో ఎన్నడూ మన ప్రభుత్వం చెప్పలేదు. ఇప్పుడు అలా మాట్లాడారంటే ఎవరి మెప్పు పొందేందుకో అర్థం చేసుకోవచ్చు. ఇక్కడ మరో సందేహం కూడా తలెత్తుతోంది. గతంలో అలా చేసి ఉంటే అసలు నిజంగా మన ఎగుమతులు పెంచామని బిజెపి పాలకులు కొట్టుకుంటున్న డబ్బా మీదనే అనుమానం వస్తోంది.అసలు పన్నుల వాయిదా నిర్ణయానికి దారితీసిందేమిటి? మొదటి కారణంగా చెప్పుకోవాలంటే ఏప్రిల్ ఐదున 150 సంస్థల పిలుపు మేరకు 20 లక్షల మంది జనం నిరసన ప్రదర్శనలు చేశారు. వెనక్కు తగ్గకపోతే మరింత పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. తొలుత మద్దతు ప్రకటించిన ద్రవ్య పెట్టుబడిదారులు, ఇతరులు కూడా పర్యవసానాలను చూసి వైఖరి మార్చు కుంటున్నారు. ఒక్కరంటే ఒక్క ఆర్థికవేత్త కూడా సానుకూలంగా మాట్లాడిన ఉదంతం లేదు. ట్రంప్ అధికారానికి వచ్చిన తరువాత భారీగా పెరుగుతుందని ఆశించిన ఎలన్ మస్క్ సంపద ఇప్పటి వరకు 135 బిలియన్ డాలర్లు హరించుకుపోయింది. చైనా సహా ఎవరి మీదా పన్నులు వేయవద్దని, పునరాలోచించాలని ట్రంప్‌ను మస్క్ గట్టిగా కోరినట్లు వాషింగ్టన్ పోస్టు పత్రిక రాసింది. చైనా వెనక్కు తగ్గకపోగా ఐరోపా సమాఖ్య కూడా ప్రతిఘటనకు పిలుపు ఇచ్చింది. పన్నుల విధింపులో కీలక పాత్ర పోషించిన సలహాదారు పీటర్ నవారో, మరో కీలక సలహాదారు ఎలాన్ మస్క్ వీధులకెక్కి విమర్శించుకుంటున్నారు. ఈ పరిణామాలతో గోడ మీద పిల్లులు కూడా వ్యతిరేక శిబిరంలో చేరే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. స్వదేశంలో పెట్టుబడులు పెట్టి వస్తూత్పత్తి చేయాలన్న పిలుపుకు పెద్ద స్పందన కనిపించటం లేదు. మూడు నెలల కాలంలో లొంగుబాటును ప్రదర్శించే దేశాల మీద కొన్ని ఒప్పందాలను రుద్ది లబ్ధి పొందే ఎత్తుగడ కూడా దీని వెనుక ఉండవచ్చు. ఈ వ్యవహారం కూడా త్వరలోనే బట్టబయలు కానుంది, ఎవరు ఎలా స్పందిస్తారో తెలియదు. ఒకడుగు వెనక్కు వేసిన ట్రంప్‌ను దారికి తేవాలంటే అమెరికన్లు మరింతగా వీధుల్లోకి రావాలి. బాధిత దేశాలన్నీ సమైక్యం కావాల్సిన అవసరం ఉంది. పోరాడే వారే కాదు, జయచంద్రులు కూడా ఉన్నారు.

# అంబేద్కర్ అందరూ ఎదగడానికి సమాన అవకాశాలు కల్పించాడు

### - ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ





ధర్మసాగర్ ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ ప్రజలందరూ కుల మత ప్రాంత వర్గ వర్ణ లింగ బేధాలు లేకుండా అందరూ సమానంగా ఎదగడానికి కావలసిన అన్ని అవకాశాలు కల్పించారనీ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ అన్నారు. ఏప్రిల్ 14 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జన్మదినాన్ని పురస్కరించుకొని 134వ జయంతి వేడుకలను ధర్మ సాగర్ మండల కేంద్రంలో సోమవారం బొడ్డు శాంతి సాగర్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి విచ్చేసి మాట్లాడుతూ భీం రామ్ రాంజీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ లో మహుఅన్న ఊరిలో రాంజీ మాలోజీ సాకుపాల్ భీమా భాయ్ దంపతులకు జన్మించారని రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్గా వ్యవహరించి అంబేద్కర్ 60 పైగా దేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేశారనీ దేశంలో ఏ కొత్త చట్టం వచ్చిన ప్రభావితం అయ్యేలా కోట్లలో ఉంటారు. అందువల్ల సమస్య వచ్చాక చట్టాలను మార్చు కోవడం కంటే రాగల సమస్యల ముందే ఊహించి నివారనోపాయలు కూడా పొందుపరచడం తప్పనిసరి దానికోసం అప్పటికే ప్రజాస్వామ్యం అమల్లో ఉన్న దేశాల్లో రాజ్యాంగాన్ని అమలు చేయడంలో ఆయా దేశాలు ఎదుర్కొన్న సమస్యను వాటి పరిష్కారాలను అధ్యయనం చేసి మన దేశ పరిస్థితులను తగినట్టుగా భారత రాజ్యాంగం తీర్చిదిద్దారని దేశంలో పటిష్టమైన వ్యవస్థల్ని నిర్మించేలా రాజ్యాంగంలో నిర్దేశించారనీ అంబేద్కర్ ఏ వ్యవస్థ తప్పు చేసినా మరో వ్యవస్థ దాన్ని సరిదిద్దే ఏర్పాటు చేశారని ఏ వర్గాన్ని పాలకులు నిర్లక్ష్యం చేసే అవకాశం లేకుండా చేశారనీ ప్రాథమిక హక్కులతో పాటు ప్రభుత్వాలకు మార్గ నిర్దేశం చేసే ఆదేశిక సూత్రాలను ఇచ్చారని ప్రజాస్వామ్యంలో కోటీశ్వరులకైనా రోజు వారి కూలి అయిన ఒక ఓటుకు ఒకటే విలువ దేశంలో మత కుల లింగ వివక్ష లేకుండా అందరూ సమానంగా జీవించే స్వేచ్ఛ నిస్తూ దాన్ని రాజ్యాంగబద్ధం చేశారని బాబా సాహెబ్ ఆర్టికల్ 14 ,15 ,16లలో సమానత్వ హక్కులు కల్పించారనీ ఇవే దశాబ్దాలుగా దేశంలో మహిళలు దళితలు ఆదివాసులు వెనుకబడిన కులాలకు రక్షణ కవచాలుగా ఉన్నాయనీ మహా మేధావిగా సంఘసంస్కర్తగా న్యాయ శాస్త్రవేత్తగా కీర్తి గావించాడని డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ భారత రాజ్యాంగ శిల్పిగా ప్రజాస్వామ్య పరిరక్ష వ్యక్తునిగా విఖ్యాతుడైనాడు అన్నారు.ఈ కార్యక్రమంలో నిమ్మ సుదర్శన్ రెడ్డి బిజెపి జిల్లా నాయకులు చాడ కుమార్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రపు ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రోండి రాజు ఎక్స్ ఎంపిటిసి బొడ్డు లెనిన్ డిసిసిబి డైరెక్టర్ బొడ్డు ప్రతాప్ టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు నాగవెల్లి యుగంధర్ బిజెపి మండల పార్టీ నాయకులు కొలిపాక రమేష్కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సోంపల్లి అన్వేష్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిలక రాజు ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల బాబు విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు బొడ్డు ప్రేమ్ రాజ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దంతూరి బాలరాజ్ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మర్రిపల్లి యాదగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు ప్రణయ్ ఎమ్మార్పీఎస్ మండల నాయక్ దార పేతురు బొడ్డు చిన్న ప్రభుదాస్ నక్క ప్రవీణ్ పుట్ట జ్ఞానరాజ్ పుట్ట ప్రదీప్ కుమార్ కొట్టే శంకర్ నక్క శ్రీనునక్క సిద్దు జాలిగాపు సారయ్య పుట్ట ప్రణయ్ గంగారపు శ్యామ్ గంగారపు జయరాజ్ గంగారపు అజిత్ గంగారపు సత్యం సందెల సునీల్ చింత సిద్ధిక్ నక్క రమేష్ బొడ్డు రఘు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌ని తరిమికొడదాం -యువతని కాపాడుకుందాం

### ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్

ఏటూరు నాగారం ఏప్రిల్14 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: డ్రగ్స్‌ని తరిమికొడదాం యువతని కాపాడుకుందాం. మత్తుతో చేసుకోకండి మీ జీవితం చిత్తు అంటూ ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపీఎస్ అన్నారు. ఏటూరు నాగారం మండలంలోనీ రామన్న గూడెం గ్రామంలో ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో డ్రగ్స్. ఫోక్సో పై అవగాహ నసదస్సునిర్వహించారు. శిక్షణ పొందిన నార్కోటిక్ స్నిఫర్ డాగ్ స్క్వాడ్ బృందాలు గ్రామంలో తనిఖీ నిర్వహించారూ సందర్భంగా ఏ ఎస్పీ శివ%శీ% ఉపాధ్యాయ మాట్లాడుతూయువత డ్రగ్స్ మహమ్మారినితరిమికొట్టాలిమత్తు కు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు అన్నారు. డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలినీ యువత విద్యార్థిని విద్యార్థులు మత్తుకు బానిసలుగా మారి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దనీ అన్నారు. డ్రగ్స్. పోక్స్ చట్టం.సైబర్ క్రైమ్. పై అవగాహన సదస్సు గ్రామాలలో యువతను విద్యార్థులను చైతన్యవంతం చేస్తూ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. రామన్న గూడెం లో డ్రగ్స్ పై సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. డ్రగ్స్ సరఫరా చేయడం వాటిని తీసుకోవడం ద్వారా అనేక నష్టాలు యువత విద్యార్థులు సమస్యలు తెచ్చుకోవడం జరుగుతుంది అన్నారు. తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోకూడదు అన్నారు. ప్రతి విద్యార్థి చదువు పై దృష్టి సారించాలని సూచించారు. చదువు కోవడం ద్వారా అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి మంచి ఉద్యోగ అవకాశాలు అంది పోచుకోవడం జరుగుతుంది అన్నారు. చెడు వ్యసనాలకు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డ్రగ్స్ సరఫరా చేసిన విక్రయించిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీస్ వారు తగు సూచనలు చేశారు. డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చదువుపై దృష్టి సారించి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగుతూ అంబేద్కర్. స్వామి వివేకనంద లాంటి మహాత్ములను. ఆదర్శనీయులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలు అవరోధించి గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలు డ్రగ్స్ (మత్తు పదార్థాలు) వాడటం వల్ల ఆరోగ్యంపై, కుటుంబంపై, సామాజిక జీవితంపై, ఆర్థిక పరిస్థితులపై భారీ నష్టాలు జరిగే అవకాశం ఉంది. కొన్ని ముఖ్యమైన నష్టాలు ఇవీ ఆరోగ్య నష్టం మత్తు పదార్థాలు శరీరంపై అనేక విధాలుగా దుష్ప్రభావం చూపిస్తాయి. ఉదాహరణకు, మానసిక ఆరోగ్యం (జ్ఞాపకశక్తి కోల్పోవడం, ఆందోళన, డిప్రెషన్) మరియు శారీరక ఆరోగ్యం (లివర్ డ్యామేజ్, కిడ్నీ ఫెయిల్యూర్, కంటి సమస్యలు) ప్రభావితం కావచ్చు. సామాజిక నష్టం డ్రగ్స్ వాడటం వల్ల వ్యక్తి సామాజిక సంబంధాలు పతనమవుతాయి. కుటుంబం, స్నేహితులు, సహచరులు ఇబ్బంది పడతారు. ఉద్యోగాలు కోల్పోవడం, మానవ సంబంధాలలో మనోభావాలు అవమానంగా మారడం కూడా సంభవిస్తుంది ఆర్థిక నష్ట డ్రగ్స్ తీసుకునే వ్యక్తులు తరచూ



ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇది ఆర్థికంగా భారంగా మారుతుంది. ఈ అలవాటు కొనసాగిస్తే ఆర్థిక పరిస్థితి దుర్గమై కుటుంబం కూడా దుస్థితిలో పడుతుంది. చట్టపరమైన నష్టం డ్రగ్స్ వాడటం పర్యవేక్షణ లేకుండా అయితే చట్టం ప్రకారం శిక్షలు పడవచ్చు. మరికొన్ని సందర్భాల్లో, డ్రగ్స్ సరఫరా చేయడం కూడా నేరం. ఆత్మహత్య వాంఛ ఎక్కువగా మత్తు పదార్థాలను వాడే వ్యక్తులు మానసిక ఒత్తిడి, కంగారు, నిరాశ కారణంగా ఆత్మహత్య ఆలోచనలను చేయవచ్చు. డ్రగ్స్ నుంచి బయటపడటానికి నెమ్మదిగా ఒక మెరుగైన మార్గం తీసుకోవడం, మద్దతు కోరుకోవడం అత్యంత అవసరం. అన్నారు ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్. ఎస్ఐ తాజుద్దీన్.పోలీస్ సిబ్బంది విద్యార్థులు. యువత తదితరులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్యానికి రాజ్యాంగంతో ప్రాణం పోసిన మహనీయుడు డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ అందరికీ స్ఫూర్తిదాయకం

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక): భారత రాజ్యాంగ రూపశిల్పిగా బహుముఖ ప్రజ్ఞశాలిగా నిరాజనాలు అందుకుంటున్న మహనీయులు ఆయన మనకు అందించిన ఆదర్శ మార్గంలో పయనిస్తూ ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూన్నా.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా నర్సంపేట నియోజకవర్గం లోని అంబేద్కర్ సెంటర్ నందు బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపారని అన్నారు. అటువంటి మహానేత రాజ్యాంగ స్ఫూర్తిని అంబేద్కర్ ఆశయాలను దెబ్బతీసేలా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని వారి కుట్రను తిప్పికొట్టేందుకే జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నదని అన్నారు. అణగారిన



వర్గాలకి డా బి ఆర్ అంబేద్కర్ ఆశా కిరణం అని బడుగు బలహీనుల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు అని తెలియజేసారు...ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు,యువకులు,ప్రజా సంఘాల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం:రేవూరి



పరకాల ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక): పరకాల మండలం నాగారం గ్రామంలో డి ఆర్ డి ఏ ఎస్ ఈ ఆర్ పి పౌర సరఫరాల శాఖ ప్రగతి గ్రామ సమైక్య ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ రెడ్డి ప్రారంభించారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజలు గిట్టుబాటు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు.రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలి అని అన్నారుధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య ఐకెపి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎలుకుర్తి అంబేద్కర్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



ధర్మసాగర్ ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక):బడుగు బలహీన వర్గాలు అనగారిన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఎలుకుర్తి అంబేద్కర్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో స్థల దాత కొలిపాక ప్రకాశం విగ్రహ దాత నరిశెట్టి సుధాకర్ ల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అంబేద్కర్ విగ్రహం వద్ద టెంకాయలు సమర్పించి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలతో నివాళులు అర్పించి కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచుకునీ అంబేద్కర్ యొక్క గొప్పతనాన్ని గూర్చి ఉపన్యసించారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి భీమ్ రాజ్ మాజీ ఎంపీటీసీ నరిశెట్టి సుధాకర్ మాజీ సర్పంచ్ మాదాసి యాదగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మినుముల సురేష్ మరియు అంబేద్కర్ కమిటీ సభ్యులు గాజుల సదానందం జోగు చిరంజీవి మాదాసి నవీన్ గ్రామస్తులు కొలిపాక ఐలయ్య గడ్డం ప్రకాష్ కనుకం ఇశ్రాయేలు గడ్డం రాజుకొలిపాక రాజు మేడి రాములు ప్రశాంత్ కిషోర్ గ్రామ శాఖ అధికారులు అంబేత్కర్ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు జై భీమ్ నినాదం తో పాల్గొన్నారు.

# సమాజ శ్రేయస్సు కోసం పోరాడిన గొప్ప మహనీయుడుడాక్టర్ బీహార్ అంబేద్కర్

### డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ



నర్సంపేట ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక): నర్సంపేట డిపో యందు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళి తెలియజేసిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ.ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ అంటరానితనం , సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమానవాటా కోసం, సామాజిక న్యాయం కోసం, తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు,భారత రత్న, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఈ సందర్భంగా దేశానికి వారందించిన కృషిని కొనియాడారు.అనంతరం ఉద్యోగుల సమక్షంలో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సేఫ్టీవార్డెన్ బాబు, కార్గో ఎగ్జిక్యూటివ్ నరేందర్ సహకారం తో వేసవి కాలం డ్రైవర్లకు ఎండ దెబ్బ తగలకుండా వారికి టవల్స్ అందజేశారు. డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ , సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి నర్సంపేట డిపో ఎస్సి ఎస్టీ కమిటీ సభ్యులు శంకరయ్య, పాలన్, కొమ్మాలు, కుమారస్వామి, ఈ డబ్ల్యూ బి మెంబర్లు శశిధర్, సాంబయ్య సూపర్వైజర్లు,డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

### తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం

### గూడూరు మండల శాఖ అధ్యక్షుడు సింగుడాల వీరస్వామి ఆధ్వర్యంలో

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఏప్రిల్ 14. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం బస్టాండ్ సెంటర్ ఆవరణలో, బాబాసాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ 134వ జయంతిని, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం గూడూరు మండల శాఖ అధ్యక్షుడు సింగుడాల వీరస్వామి, విగ్రహ ప్రతిష్టాపనా కమిటీ ఆధ్వర్యంలో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ (134) జయంతిని ఘనంగా నిర్వహించారు. గూడూరు ఎక్సైజ్( ఆప్కారి )ఎస్ఐపాల్గొని మాట్లాడుతూ.. అంబేద్కర్ దళితుల ఆత్మగౌరవ ప్రతీక. న్యాయవాదిగా, హార్థికవేత్తగా, రాజకీయవేతగా, రాజ్యాంగ నిర్మాతగా, అన్నిటిని మించి సామాజిక సంస్కర్తగా చిరస్మరణీయం అంబేద్కర్ సొంతమని కొనియాడారు. విద్యావేత్తలు, మేధావులు, రాజకీయ విశ్లేషకులు, గూడూరు మండలంలో గల అన్ని రాజకీయ పార్టీల జిల్లా, మండల, గ్రామాల నాయకులు, కులసంఘాల నాయకులు, అధికారులు, అనాధికారులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి

## - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,14(తెలంగాణ పత్రిక):భారతరత్న డా. బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారంఅంబేద్కర్ 134వ జయంతిసందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో భూపాలపల్లి లోని అంబేద్కర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగాజిల్లాకలెక్టర్ రాహుల్ శర్మతో కలిసిఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేసి, అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేశారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ కారణంగానే అన్ని కులాలవారికి సమన్యాయం జరుగుతున్నదని. వచ్చే అంబేద్కర్ జయంతి నాటికి భూపాలపల్లిలోఅనువైన చోట అంబేద్కర్, జ్యోతిరావుపూలే లకాంస్య విగ్రహాలనుఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగామేజర్ గ్రామపంచాయతీలు,మండల కేంద్రాలలోకూడాఅంబేద్కర్ విగ్రహాలస్థాపనచేస్తానని ఆయనసందర్భంగాతెలిపారు. దోపిడీ, డా,రౌడీయిజాలకు తావులేకుండానాడుఅంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచాడనిఆర్టికల్ 3 వల్లనేఇవన్నీ సాధ్యమయ్యా యనిఅన్నారు. రాష్ట్రసాధనకోసం1200మంది ఉద్యమకారులుచేసినఆత్మ బలిదానాలకుచలించిన సోనియమ్మతెలంగాణ ఇచ్చిందనిఆతల్లికిజాతిఅంతారుణపడిఉండాలని ఎమ్మెల్యేఅన్నారు.అవినీతికి తావులేనిపాల నఅందిస్తామని తానుప్రతిఒక్కరికి అందుబాటులోఉంటానని ఆయనచెప్పారు.అంబేద్కర్ కారణంగా ఎందరికో చదువు అర్హతలనుకేటగిర్లనుబట్టి ఉద్యోగ అవకాశాలు లభించాయని, సాంకేతికసమస్యను ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డిదృష్టికితీసుకెల్లి పరిష్కారానికికృషిచేస్తానని అన్నారు.రాజ్యాంగాన్ని కించపరిస్తే సహించేదిలేదని ఆయనీసందర్భంగా హెచ్చరించారు. అంబేద్కర్ ఆశయ సాధనవైపుసీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ఇందులో భాగంగానే ఎస్సీ వర్గీకరణతో మూడు దశాబ్దాల పోరాట ఆకాంక్షలు నెరచేర్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, రైతులకు, రైతు కూలీలకు ఎకరాకు రూ. 12 వేల ఆర్థిక భరోసా ఇస్తున్నట్లు తెలిపారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ల పథకం, భూ భారతికి శ్రీకారం చుట్టడంప్రజాసంక్షేమం కోసమేనని చెప్పారు. భవిష్యత్తులక్ష్యాల కోసంయువతఅంబేద్కర్ ఆశయసాధనలోముందుకు పోవాలనిఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీసునీత యాదవ్ అధ్యక్షత వహించినఈకార్యక్రమంలోజిల్లాఆడిషనల్ ఎస్పీబోనాల కిషన్, డిఎస్పిసంపత్ రావు ఆర్డీవోరవి, సీనియర్ న్యాయవాదిచల్లూరిమధు,ఎ లికేటీరాజయ్య,రాసపల్లిభద్రయ్య, కొలిపాక సత్య కుల సంఘాల నాయకులుతదితరులు పాల్గొన్నారు.

# వేముల మహేందర్ గౌడ్ ను ఆప్యాయంగా పలకరించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,14, (తెలంగాణ పత్రిక): మహేందర్ బాగున్నావా..బీసీ ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటున్నావు అంటూ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ను ఆప్యాయంగా పలకరించారు. సోమవారం హన్మకొండలోని రాంనగర్ లో గల కొండా మురళీ నివాసంలో వేముల మహేందర్ గౌడ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. కాగా తాను ఆరాధ్య దైవంగా భావించే కొండా మురళీ ఆప్యాయంగా పలకరించి..బీసీ ఉద్యమాలను ప్రోత్సహించడంతో మహేందర్ గౌడ్ ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. వేముల మహేందర్ గౌడ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల కోటాలో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ..అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి..ఆమోదింప చేసేందుకు కొండా మురళీ కృషి ఎనలేనిదన్నారు. బీసీల ముద్దుబిడ్డగా..పేద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కిరణంగా.. పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్న కొండా మురళీ కట్ట మైసమ్మ దీవెనలతో..ప్రజల ఆశీస్సులతో ప్రజా పాలనను కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు.

# భారత కరెన్సీ పై డాక్టర్ బాబాసాహెబ్ బొమ్మను ముద్రించాలి

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి ఉత్సవాలు వక్తల ఉద్ఘాటన!!!



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 14:భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిమను భారత కరెన్సీ పై ముద్రించాలని డిమాండ్ చేశారు ఆలేరు కొలనుపాక గ్రామంలో గ్రామ ప్రజలు అఖిలపక్ష నాయకులు జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవాల లో పాల్గొని మాట్లాడారు.విద్య ద్వారానే సామాజిక ఆర్థిక అసమానతలు తొలుగుతాయని భావించి ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి అని కొనియాడారు ప్రపంచ దేశాలు అంబేద్కర్ను కీర్తిస్తున్న ఈ రోజుల్లో ఈ దేశ రాజ్యాంగాన్ని మార్చాలని మనువాదులు చూస్తున్నారని ఆరోపించారు కావున రాజ్యాంగ రక్షణకు యువకులు పాటుపడాలని అన్నారు ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఎవరు సంపాదించని డిగ్రీలను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాధించాడని యువత అంబేద్కర్ బాటలో పయనించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గడ్డం నాగరాజు బల్లెపు సంపత్ కుమార్ మాజీ ఎంపీపీ గంధ మల్ల అశోక్ మాజీ సర్పంచులు ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గంగుల శ్రీనివాస్ మోత్కూరి ఐలయ్యమామిడాల సోమయ్య బక్క రాంప్రసాద్ మాజీ ఎంపిటిసిలు ఆరె ప్రశాంత్ మామిడాల అంజయ్య కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొండరాజు వెంకటేశ్వరరాజు టీఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపిగ్రామ శాఖ అధ్యక్షులు జంగసామి గుట్ట విజయేందర్ రెడ్డి మాసుపేట రాజు సింగిల్ విండో చైర్మన్ ఆరె మల్లేశం మామిడాల నరసింహులు అన్ రెడ్డి రఘుపతి రెడ్డి మామిడాల బాల మల్లేశం చాడ రాజు గుర్రాల బాలకృష్ణ భీమగోని సంతోష్ ఏదునూరి భాస్కర్ మేకల చంద్రశేఖర్ బల్లెపు శ్రీకాంత్ మద్దూరి సత్తయ్య మిట్టపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు

# ఐకేపీ కేంద్రాల్లో ధాన్యం ఎగుమతి చేయాలని రైతుల ఆందోళన



మునగాల – ప్రతినిధి, ఏప్రిల్ 14, (తెలంగాణ పత్రిక) మునగాల మండలం బరాఖత్ గూడెం లో ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రాల్లో ఎగుమతులు తొందరగా చేపట్టడంలేదని సోమవారం రైతులు ఆందోళన చేపట్టారు. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి ధాన్యం తడిసింది. 20 రోజుల క్రితం పోసిన ధాన్యాన్ని ఎగుమతి చేస్తున్నారని, కూలీల కొరతతో రోజుకు రెండు లారీలు మాత్రమే ఎగుమతి చేసే పరిస్థితి ఉందన్నారు. ఈరోజు ధాన్యం ఆరోజు ఎగుమతి చేస్తే రైతుల ధాన్యం తడిసేవి కావన్నారు. రైతులు ఎక్కువ మొత్తంలో ధాన్యం తేవడంతో సుమారు 50 టన్నుల ధాన్యం నిల్వ ఉంది. వర్షం వస్తె రైతులకు సరిపడా తరబాల పట్టాలు కూడా లేవని రైతులు తెలుపుతున్నారు. చాలా మంది రైతులు ధాన్యం తడవడంతో వేరేచోటకు ధాన్యాన్ని తరలించి ఆరబోసుకుంటున్నారు. ఐకేపీ లో ధాన్యం అమ్మి ప్రభుత్వం ఇచ్చే బోనస్ కు ఆశ పడితే రైతులకు ఎక్కువ ఖర్చు వెచ్చించి నష్టపోయే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి ధాన్యం ఎగుమతులు త్వరితగతిన చేపట్టి రైతులను ఆదుకోవాలని వాపోయారు. ధాన్యంలో మ్యాచర్ రాకుండా, తాలు లేకుండా ధాన్యాన్ని ఐకేపీ కేంద్రాల్లోకి తేవాలని మండల వ్యవసాయ అధికారి రాజు సూచించారు. వర్షం కారణంగా ధాన్యం తడవడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. వర్షం కారణంగా రైతులు జాగ్రత్త వహించాలని సూచించారు

# అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14:డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా హుజుర్నగర్ నియోజకవర్గంలోని పలు మండలాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి జయంతి వేడుకలలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి ఈ సందర్భంగా శ్రీలతరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనివ్వకుండా ముంబైకి వారి పార్థివదేహాన్ని తరలించి, ఆ తరలింపుకయ్యే విమాన ఖర్చులను చెల్లించాలని అంబేద్కర్ సతీమణి కి బిల్లులు పింపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని అన్నారు. అంబేద్కర్ ఆశయాలను కార్యరూపంలోకి తీసుకొచ్చి సామాజిక సమానత్వాన్ని నిచ్చితంగా కొనసాగించేలా, బడుగు బలహీన వర్గాల ప్రజలకు మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పరిచయం చేసిందన్నారు. అదేవిధంగా అంబేద్కర్ కలలను సాకారం చేస్తూ, వారి ఆశయాల వైపు యువత అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, పదాధికారులు, బిజెపి నాయకులు పలువురు పాల్గొన్నారు..



# రంగాపురం గ్రామంలో జన్మించి..నీట్ లో రాణించి.. డాక్టరేట్ పట్టా పొందిన ఆణిముత్యం పోలినేని స్వీయ

**-పుట్టిన ఊరికి..కన్న తల్లిదండ్రులకు..చదువు నేర్పిన గురువులకు పేరు ప్రఖ్యాతులు -కేఎన్ఆర్ యుహెచ్ఎస్ వైస్ ఛాన్స్ లర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్న స్వీయ -స్వీయను ఘనంగా శాలువాతో సత్కరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**






జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్,14 (తెలంగాణ పత్రిక): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో ఓ ఆణిముత్యం జన్మించింది. పుట్టిన ఊరికి..కన్న తల్లిదండ్రులకు.. చదువు నేర్పిన గురువులకు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చింది. కాళోజి యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ లో డాక్టరేట్ పట్టా పొంది..వైస్ ఛాన్స్ లర్ నంద గోపాల్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం డాక్టరేట్ పట్టాను అందుకుంది. వివరాల్లోకి వెళితే..మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన పోలినేని అనిత–లింగారావు దంపతులకు జన్మించిన ఏకైక కుమార్తె స్వీయను ఎలాగైనా ఉన్నతమైన చదువులు చదివించాలనే లక్ష్యంతో తల్లిదండ్రులు కష్టపడి చదివించారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చిన్నప్పటి నుంచే కష్టపడే తత్వాన్ని అలవర్చుకున్న పోలినేని స్వీయ తాను ఎలాగైనా డాక్టర్ ను కావాలనే సంకల్పంతో ఒక లక్ష్యాన్ని ఎంచుకుంది. చిన్నప్పటి నుంచే తన లక్ష్యసాధన కోసం కష్టంతో కాకుండా ఇష్టపడి చదివేది. ఈ క్రమంలో ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు తేజస్వీ హన్మకొండ నందు, ఇంటర్ విద్యను చైతన్య కాలేజీ హైదరాబాద్ నందు, నీట్ సురభి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజ్ సిద్దిపేట నందు ఎంబీబీఎస్ విద్యను పూర్తిచేసిన స్వీయ సురభి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కాలేజ్ నందు డాక్టరేట్ పట్టా పొందింది. ఈ సందర్భంగా కాళోజీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ ఛాన్స్ లర్ నంద గోపాల్ రెడ్డి చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందు కోవడం జరిగింది. కాగా తన చిన్నప్పటి స్నేహితుడు పోలినేని లింగారావు కూతురు డాక్టరేట్ పట్టా పొందడంతో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ స్వీయకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ క్రమంలో రంగాపురం గ్రామం నుండి ఉన్నతమైన చదువులు చదివి డాక్టరేట్ పట్టా పొందిన స్వీయను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఉన్నతమైన చదువులు చదివి రాణించాలన్నారు. డాక్టరేట్ పట్టా పొందిన స్వీయను మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు అభినందిస్తున్నారు.

# యాలం నర్సింహరావు కుటుంబన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి

## బీఆర్ఎస్ పార్టీ ములుగుజిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



మంగపేట,ఏప్రిల్14 (తెలంగాణ పత్రిక) మండలం మొట్లగూడెంకు చెందిన రైతు యాలం నర్సింహరావు పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.ఇటీవలే కురిసిన భారీ వర్షానికి 15 ఎకరాల్లో వరి, రెండెకరాల మిర్చి, ఐదెకరాల్లో మొక్కజొన్న దెబ్బతినడం తో ఆందోళనకు గురై పురుగుల మందు తాగి మాక్స్ కేర్ హాస్పిటల్ లో మృత్యువుతో పోరాడి చివరికి తుదిశ్వాస విడిచిన యాలం నర్సింహరావు ఈరోజు వారి స్వగృహంలో మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతిని కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని 40లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, పిఎసిఎస్ చైర్మన్ తోట రమేష్, ములుగు జిల్లా మాజీ గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవిందా నాయక్ , మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, జిల్లా నాయకులు తాటి కృష్ణ, మాజీ జడ్పీటీసీ తుమ్మల హరిబాబు ,మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు, చిట్టీమల్ల సమ్మయ్య, నరేందర్, పూజారి శ్రీను,శ్రీనివాస్ చారి,యాలవర్తి శ్రీనివాస్ , పిఎసిఎస్ డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్, తుక్కని శ్రీనివాస్,పార్టీ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు ,సోషల్ మీడియా వారియర్స్ , కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతిని ప్రపంచ జ్ఞాన దినోత్సవంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరం




నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఈరోజు అంబేద్కర్ ని స్మరించుకుంటూ ప్రపంచ జ్ఞాన దినోత్సవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల కోసం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ ఆరోగ్య శిబిరంలో వృద్ధులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రక్తపోటు , రక్తంలో చక్కెర స్థాయి (షుగర్), బరువు వంటి పరీక్షలు నిర్వహించబడ్డాయి. ప్రజల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు ఈ శిబిరం నిర్వహించబడింది.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ జీలకర్ర రామస్వామి , డిస్ట్రిక్ట్ చైర్మన్ శ్రీ బట్టు మధు మాట్లాడుతూ,"డా. బి.ఆర్. అంబేద్కర్ చూపిన సమానత్వ మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలి. ఆయన ఆశించిన సమాజ నిర్మాణం దిశగా మనమంతా కృషి చేయాలి. అన్ని విభాగాల్లో మన ప్రజలు ముందుండి, దేశాన్ని ప్రపంచ దేశాల కన్నా అగ్రగామిగా నిలబెట్టే విధంగా కలిసి పనిచేయాలని పిలుపునిస్తున్నారు,అని అన్నారు.అలాగే ఆయన జ్ఞానదీప్తి ప్రదాతగా నిలిచారని పేర్కొంటూ, "అందుకే అంబేద్కర్ జయంతిని ప్రపంచ జ్ఞాన దినోత్సవంగా జరుపుకుంటూ, వారి ఆశయాలను పాటిస్తూ ఈ ఆరోగ్య అవగాహన మరియు పరీక్షలు కార్యక్రమాన్ని నిర్వహించాం" అని వివరించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, పూర్వ అధ్యక్షులు సుంకరి క్రాంతి కుమార్, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, చిలక రాజు, శ్రీను, విశ్వనాథం చిత్రం, బోరబండ్ల మూలగుండ్ల వెంకట్ రెడ్డి, బసవ కోటేశ్వరరావు, పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమించాలి

**- ఎంప ఇక్బాల్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు-మోరీగాడి రమేష్ సిపిఎం నాయకులు**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 14 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సోమవారం రోజున ఆలేరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఎ ఇక్బాల్ సిపిఎం పట్టణ నాయకులు మోరీగాడి రమేష్ లు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల హక్కుల కోసం పోరాడిన మహోజ్వాలమైన వ్యక్తిత్వం గల మనిషి అని తన చిన్నతనంలో అనేక రకాలైన వివక్షతలు దౌర్జన్యాలను వ్యక్తిగతంగా ఎదుర్కొని వాటి పరిష్కారం కోసంతన ఒక్కనికే కాదు దేశంలో బడుగు బలహీన వర్గాల అందరికీ వివక్షత రూపుమాపాలని అన్ని వర్గాలను సమాజంలో సమానంగా నిలవాలని అనగారిన వర్గాలకు విద్య అందించాలని దృఢ నిశ్చయంతో తను ఉన్నత శిఖరాలకు ఎదిగి దేశానికి రాజ్యాంగాన్ని నిర్మించి ఇచ్చే మహోన్నతమైన కార్యానికి సారధిగా నిలిచారని వారు కొనియాడారు.దేశంలో 12 ఏళ్లుగా అధికారం వెలగబెడుతున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అంబేద్కర్ ను అనేక రకాలుగా కించపరిచే విధంగా తక్కువ చేసే విధంగా ప్రయత్నాలు చేస్తుందని దేశ హోంమంత్రి సాక్షాత్తు భారత పార్లమెంట్లో అంబేద్కర్ను అవమానపరిచే విధంగా మాట్లాడారని వారు దుయ్యబట్టారు మతోన్మాద శక్తులను ఎదుర్కొని భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవలసిన అవసరం ఈరోజు ఎంతైనా ఉందని అన్నారు.భారత రాజ్యాంగాన్ని రక్షించుకున్నప్పుడే ఈ దేశంలోని అన్ని జాతులు మతాలు వర్గాలు ఐక్యంగా నిలిచి దేశంఅన్ని రంగాలలో అభివృద్ధి చెంది ప్రపంచంలో తల ఎత్తుకునే విధంగా ఉంటుందని అలా కాకుండా మతం పేరుతో కులాల పేరుతో ప్రాంతాల పేరుతో ప్రజలు విడిపోతే దేశం అధోగతి పాలవుతుందని దీనికి అంబేద్కర్ చూపిన మార్గమే ఈ దేశ ప్రజలను ఐక్యంగా నిలిపే సాధనమని వారు అన్నార.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ మోరిగాడి చంద్రశేఖర్ రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘం జిల్లా నాయకులు బొమ్మకంటి బాలరాజు గారు వడ్డేమాన్ బాలరాజు తాళ్లపల్లి గణేష్ చెక్క పరశురాములు కాసుల నరేష్ గజ్జల నరసింహులు మద్దెల కుమార్ చింతల నాగరాజు ఎండి మతిన్ ఎండి అఖిల్ గాడి పల్లి ప్రశాంత్ యాసారపు ప్రసాద్ బర్ల సిద్ధులు ఎర్ర రాజు కూరెళ్ళ రవి నరసింహులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ చిత్రపటానికి నివాళు లర్పించిన డి.బి.ఆర్.పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు



నర్సంపేట ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, న్యాయకోవిదుడు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా అంబేత్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డి.బి.ఆర్.పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం, సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమానవాటా కోసం, సామాజిక న్యాయం కోసం, తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.

## ధర్మసాగర్ లో ఘనంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం





ధర్మసాగర్ ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక):సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏఐసీసీ పిసిసి ఆదేశాల మేరకు స్థానిక స్టేషన్ ఘనపూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి ఆదేశాల మేరకు ధర్మసాగర్ మండల కేంద్రంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాదయాత్రను నిర్వహించి అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి జాతీయ పతకాన్ని ఎగురవేసి కాంగ్రెస్ నాయకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలను ఉద్దేశించి మండల పార్టీ అధ్యక్షులు గుజ్జుల ప్రసాద్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం గాంధీ ని అంబేద్కర్ ను భారత రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా మాట్లాడుతున్నారని బిజెపి పరిపాలన మూలంగా దేశం విడిపోయే ప్రమాదమున్నదని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ పిసిసి సభ్యులు గంగారపు అమృతరావు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమ కోఆర్డినేటర్ మంచాల ఎల్లన్న మండల సమన్వయ సభ్యులు అనుబంధ సంఘాల అధ్యక్షులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసి లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 14 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ (144) శ్రీలక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాల భువనగిరి లో సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకు పోవాలన్నారు. .ఈ జయంతి కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. శ్రీనివాస్, స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.రమేష్ స్టడీ సెంటర్ జాక్తో బి.బాలయ్య మరియు లెక్చరర్స్ పి. బాల్ రెడ్డి,డాక్టర్ ఎన్.సత్యనారాయణ బి.పాండురంగం కే .కృష్ణయ్య డి.పాండురంగం బి.పాండురంగం ఎన్ .శశికిరణ్ జి .శివనాగేందర్ ఆర్.బాలరాజు పాల్గొన్నారు

## కులం పుట్టుక మరియు నిర్మూలన పుస్తక బహుకరణ.

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14పెంచికల్ దిన్నె గ్రామంలో.. ..అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ 1916లో అంత్రోపాలజీ సదస్సులో " కులం పుట్టుక మరియు నిర్మూలన "అనే అంశం మీద ప్రసంగించిన వ్యాసం యొక్క సారాంశం ఈ ప్రసంగాన్ని తెలుగులో అనువదించి మోహన్ తలారి మనకి అందించారు.మార్చి 5న ఈ బుక్స్ రిలీజ్ అయింది. ఈ సందర్భంగా వీరమాచనేని కృష్ణయ్య, ఉపాధ్యాయులు కందుల గురుదాస్ మరియు భార్గవ్ సైదులు చేతుల మీదగా నేరేడుచర్ల ఎస్సై రవీంద్ర నాయక్ మరియు గ్రామ యువతకు (కొందరికి) పుస్తకం బహుకరించడం జరిగింది.



## డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కి ఘన నివాళి

# అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలి

ఏటూరునాగారం(ములుగు)ఏప్రిల్14 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని, వారు రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగానే ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానోత్ రవిచందర్ అన్నారు. సోమవారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు (స్థానిక సంస్థల) కలెక్టర్ సంపత్ రావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ముందు అంబేద్కర్ చిత్రపటానికి పలువురు పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో రవిచందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళిత పక్షపాతిగా కొనసాగుతున్నారని, అంటరానితనాన్ని రూపుమాపిన మహావ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. కులాలకు మతాలకు అతీతంగా రాజ్యాంగాన్ని రూపొందించి అన్ని వర్గాల వారికి సమానత్వం ఉండే విధంగా రాజ్యాంగంలో పొందుపరిచారని, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారని తెలిపారు. దళితుల కోసం ఆయన చేసిన కృషి ఎన్నటికీ మరువలేమని, దళితుల వెనుకబడుతనాన్ని రూపుమాపేందుకు పట్టుబట్టిన విక్రమార్కుల కృషి చేశారని అన్నారు. జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అదనపు (స్థానిక సంస్థల )కలెక్టర్ సంపత్ రావు మాట్లాడుతూ కార్యక్రమంలో కలెక్టర్ కచ్చితంగా పాల్గొంటారని అనుకున్నప్పటికీ నేడు హైదరాబాద్లో జరిగిన సమావేశానికి హాజరు కావలసి ఉండగా కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని, దళిత సంఘాల నాయకులు చెప్పిన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకుపోనున్నట్లు తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి త్యాగం ఎన్నటికీ మరువలేమని, నేటి విద్యార్థులు యువత ఆయన గొప్పతనాన్ని తెలుసుకోవాలని సూచించారు. దేశంలో





గొప్ప నాయకుల కృషిని వారి మరణ అనంతరమే విగ్రహాలు ఏర్పాటు చేస్తారని, అంబేద్కర్ బతికుండగానే ఆయన చేసిన సేవలను గుర్తించి 1950లోనే విగ్రహం ఏర్పాటు చేశారని అన్నారు. అంబేద్కర్ ఏర్పాటు చేసుకున్న లైబ్రరీలో 50 వేల పుస్తకాలను పొందుపరచుకొని వాటిని పఠనం చేశారని, వీధిలైట్ల మధ్య విద్యాభ్యాసం చేసి గొప్ప వ్యక్తిగా ఎదిగారని కొనియాడారు. తక్కువ సమయంలోనే ఉన్నత చదువు చదివి లండన్ ఎకనామిక్ పట్టాను పొందారని, విద్య నేర్చుకోవడం ద్వారానే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. చదువు నేర్చుకోవడంలో విద్యార్థులు నిర్లక్ష్యం వాయించవద్దని, విద్యతోనే తలరాతలు మారుతాయి అని అన్నారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని బస్టాండ్ దగ్గర ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, జిల్లా అదనపు ( స్థానిక సంస్థల ) కలెక్టర్ ఏం సంపత్ రావు, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి లక్ష్మణ్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్, దళిత సంఘ నాయకులు, ప్రజా సంఘ నాయకులతో కలిసి పూలమాల వేశారు. బస్టాండ్ నుండి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులముల వెల్ఫేర్ అధికారి ఎస్ లక్ష్మణ్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులా రవి , డి సి ఓ సర్దార్ సింగ్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, కలెక్టరేట్ కార్యాలయ ఏవో రాజ్ కుమార్ , చారి కుల సంఘాల జేఏసీ అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ సభ్యులు జన్ను రవి, చుంచు రవి, మహేష్ నాయక్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నక్క బిక్షపతి, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇరుగుపైడి, నెమలి నరసయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బిరి సతీష్,మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ సాగర్, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ప్రధాన కార్యదర్శి నూనె రాములు, తెలంగాణ పూర్ వెల్ఫేర్ సొసైటీ నాయకులు కొట్టెపాక ప్రభాకర్, మేడిపల్లి శ్యామ్ ప్రజాసేన వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మ కంటి రమేష్ వర్మ, చందు హక్కుల పోరాట సమితి అధ్యక్షులు గద్దం వెంకటేశ్వర్లు, మైనార్టీ నాయకులు హైమద్ పాషా, సిపిఎం నాయకులు జంపాల రవీందర్, సారంగపాణి రఇక హక్కుల పోరాట సమితి అధ్యక్షులు, బీసీ అధ్యక్షులు చింత నిప్పుల బిక్షపతి,అంబేద్కర్ వాదులు వివిధ సంఘాల నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం మైనారిటీ ల ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘన నివాళులు

### - రాజ్యాంగాన్ని మార్చాలని చూసే మనువాదుల్లారా ఖబర్దార్- జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 14 భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన ర్యాలీ లో యాదాద్రి భువనగిరి జిల్లా మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎండి ఇంతియాజ్ అహ్మద్,ఎస్సి,ఎస్టీ,బీసీ మైనారిటీ లతో కలిసి పాల్గొనడం జరిగింది.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలదండ,వేసి ఘనంగా నివాళులర్పించ చడంజరిగింది. ఈసందర్భంగా, ఇంతియాజ్ మాట్లాడుతూ...డా!!బీఆర్ అంబేద్కర్ అంటరాని వారుగా పరిగణించబడే పేద కుటుం బంలో పుట్టినా ఎదురు చూపులు,కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు.సాంఘిక పరమైన ఆర్థికపరమైన, అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారని,అదే విధంగా ప్రపంచం లోనే అతిపెద్ద లిఖిత పూర్వక రాజ్యాంగాన్ని భారత దేశానికి అందించారని అన్నారు. ఉన్నతాధికార హోదాలు,ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు లభించ డానికి,చట్టం,ముందు అందరూసమానులేనని చాటడానికి,అస్పృశ్యత నేరం అన్న అంశాన్ని చట్టబద్ధం చేయడానికి ఆయన చేసిన కృషి మూల కారణమని పేర్కొన్నారు.తర తరాలుగా, మతం పేరుతో బూజు పట్టిన భావాలతో తోటి వారిని ముఖ్యంగామహిళలను విచక్షణకు అవమానాలకు, అన్యాయానికి అత్యాచా రాలకు,గురి చేస్తున్న వ్యవస్థపై పోరాటంలో భాగంగా ఆయన హిందూ కోడ్ బిల్లును రూపొందిం చారన్నారు.అలాగే ఆర్ఎస్ఎస్,బీజేపీ లంటి దుష్ట శక్తులు మనువాదులు భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలు చేస్తున్నారని దీనిని, ఎస్సీ ఎస్టీ,బీసీ, మైనారిటీలు ఏకమై అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు,ఎండీ అమీన్ మెమన్,ఎండీ సిరాజ్,ఎండీ గయాజ్,ఎండీ ఇష్తియాక్ ఎండీ రాషెద్,ఇమ్రాన్ ఖాన్ పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కు ఘన నివాళులు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 14ఆలేరు మండలంలోని పటేల్ గూడెం,గుండ్ల గూడెం గ్రామంల్లో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి ప్రజలకు,ప్రభుత్వాలకు ఒక దిక్సూచిగా రాజ్యాంగాన్ని రూపొందించిన మహోన్నత వ్యక్తి,శక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.కానీ నేడు అంబేద్కర్ చూపించిన రాజ్యాంగాన్ని అమలు చేయకుండా అంబేద్కర్ కన్న కలలను తుడిచి పెట్టే విధంగా పాలకులు వ్యవహరిస్తున్నారని అన్నారు.ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని,లౌకిక విలువలను కాపాడుకుంటూ భిన్నత్వంలో ఏకత్వాన్ని పెంపొందించుకుంటూ దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో రాబోయే తరానికి ఒక స్ఫూర్తి ఇవ్వడం కోసం దేశ ప్రజలంతా ఐక్యత భావాన్ని ప్రదర్శించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్మ కంటి లక్ష్మీనారాయణ కె వి పి ఎస్ జిల్లా ఉ



పాధ్యక్షులు గ్యార అశోక్ మేకల ప్రసాద్ గ్యార భాస్కర్ గ్యార అంజయ్య గ్యార అందాలు మిట్టపల్లి పుష్పమ్మ ఎర్ర సుగుణ జంగిటి లలిత భూలక్ష్మి గుగులోతు రేఖ కోలా సదానందం మేడిపల్లి ఆంజనేయులు ఎలగందుల చక్రపాణి గ్యార అబ్బయ్య భీమగాని గిరిజ ఆకుల నరసింహులు కొరిమి పోచమ్మ ఎర్ర అనిల్ ఎర్ర శోభ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు...



నేరేడుచర్ల మండల %\% పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మహనీయుడు, రాజ్యాంగ నిర్మాత, భారత రత్న అంబేద్కర్ జయంతి వేడుకలను పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించడం జరిగింది... ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు మాట్లాడుతూ.. మహనీయుడు లేకుంటే నేడు మనం ఏమై పోయేవాళ్ళమో, ఈ దేశం ఏమై పోయి ఉండేదో అంబేద్కర్ పుట్టుక పేద, బడుగు బలహీనవర్గాలకు ఒక వరం అని , ఆ మహనీయుడి సేవలు దేశానికే గర్వకారణం అని అన్నారు... ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, సీనియర్ నాయకులు చెన్నబోయిన సైదులు, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, అనంతు శ్రీనివాస్ గౌడ్,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యశోద రాములు,మండల ఉపాధ్యక్షులు వస్కుల సుదర్శన్,%\ఎం\% సెల్ మండల అధ్యక్షులు నందిపాటి గురవయ్య, రాపోలు నవీన్ కుమార్, పల్లెపంగు నాగరాజు, పిచ్చిరెడ్డి,ఎంకెపల్లి నాగన్న, ఇంజమూరి రాజేష్, చిట్యాల శ్రీను, సైదిరెడ్డి, ఆరె సైదులు,ఉపేందర్, జక్కన్న తదితరులు పాల్గొన్నారు...

## రక్తాన్ని పంచుకోండి మీ ఆరోగ్యాన్ని పెంచుకోండి

## అంబేద్కర్ యూత్ కమిటీసభ్యులు నందిపాటి గురవయ్య

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సంకల్ప ఆర్గనైజేషన్ వారి సహకారంతో తలేసేమియా సోకిన చిన్న పిల్లల రక్తదాన సహాయం కోసం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఈరోజు మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరిగినది అనంతరం గురవయ్య మాట్లాడుతూ 18 సంవత్సరాల నిండిన యువకులు మరియు 60 సంవత్సరాల లోపు ఆరోగ్యవంతులైన ఎవరైనా ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తాన్ని దానం చేసి ఇతరుల ప్రాణాలను కాపాడవచ్చు ఈ విధంగా మనం సంవత్సరానికి రెండుసార్లు చేసిన మన దేహంలో కూడా రక్తం శుద్ధిపడుతుంది మనకు చెడు కొలెస్ట్రాల్ పెరగదు ముందు తరంలో గుండెపోటులు కూడా రాకుండా ఆరోగ్యవంతంగా ఉండవచ్చని జకనుండి అయినా ప్రతి ఒక్కరూ ఈ రక్తదానంపై అవగాహన పెంచుకొని ఎవరికైనా అవసరం ఉన్న సమయంలో రక్త దానం చేయాలని ప్రజలకు సూచించారు అదేవిధంగా రక్తదానం చేసిన యువకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం



సంకల్ప ఆర్గనైజింగ్ వారు వారికి సర్టిఫికెట్ ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, గ్రామ పెద్దలు, అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14హుజూర్నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో 134 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది, ఈ సందర్భంగా హుజూర్నగర్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ సరికొప్పుల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ సమాన హక్కులకోసం పోరాడిన మహనీయుడు, రాజ్యాంగ నిర్మాత, న్యాయవాది సామాజిక సంస్కర్త, దళితులు మహిళలు కార్మికుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు.. ఆయన ఆశయాల కోసంకోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని అదే మనం ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళులు అని తెలిపారు, ఈ కార్యక్రమంలో సరికొప్పుల నాగేశ్వరరావు,అరుణ్, హుస్సేన్, వాస కర్తాకర్, మచ్చ పవన్ కళ్యాణ్, కొమ్మరాజు శ్రీను, రాకేష్, వెంకన్న,దయాకర్,సతీష్,జనసైనికులు పాల్గొన్నారు

## సర్వారం గ్రామంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వేడుకలు



గరిడేపల్లి:ఏప్రిల్14(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సర్వారం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత దళిత బహుజన వర్గాల ఆశజ్యోతి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి ఘనంగా ఆ మహనీయుని విగ్రహానికి పూలతో నివాళులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వెంకటరెడ్డి రామిరెడ్డి శ్రీనివాసరెడ్డి నాగిరెడ్డి బరిగెల వీరయ్య మట్టపల్లి భీమపంగు వెంకటేశ్వర్లు జై భీమ్ యూత్ సభ్యులు నరసింహ కోటేష్,ల్యాబ్ చంటి రవి రాజేష్ అజయ్ పండు శ్రీకాంత్ స్వామిదాసు నాగరాజు వేణు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 14యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజిపేట,టంగుటూరు తో పాటు పలు గ్రామాలలో కురిసిన అకాల వర్షాల వల్ల వరి పంటలు,మామిడి,సపోటా తోటలను,కూలిన ఇళ్లను సందర్శించి నష్టపోయిన రైతులను సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరామర్శించారు.తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ,ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారికి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు కి ఫోన్ చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు.సంబంధిత అధికారులకు ప్రత్యేక దృష్టితో ప్రతి రైతు యొక్క నష్టపోయిన పంటను,తోటలను నష్టం అంచనా వేయాలని ఆదేశాలిచ్చారు.కొంత తీసుకుని వ్యవసాయం చేసిన రైతులు కన్నీరు మున్నీరవుతుంటే బీర్ల అయిలయ్య ఓదార్చారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసానిచ్చారు.



# డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ 134 వ జయంతి వేడుకలు





**- డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్.**

వేములవాడ, ఏప్రిల్, 14, తెలంగాణ పత్రిక.భారత రాజ్యాంగ నిర్మాత సామాజిక సంస్కర్త డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ సమాజంలో నిరుపేద,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసారని వేములవాడ ఎం ఎల్ ఏ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ 134 వ జయంతి వేడుకలను రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఇటీవల 30 లక్షల తో నిర్మించిన అంబెడ్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ ఆలోచన విధానాన్ని,సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్, జిల్లా ఎస్పీ మహేష్ గీతే, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లాలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్,జిల్లా ఎస్.పి అశోక్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి అదనపు కలెక్టర్ బి.ఎస్. లత జగిత్యాల ఆర్డిఒ మధుసూదన్ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు



# అంబేడ్కర్ జంక్షన్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ఏప్రిల్,14, తెలంగాణ పత్రిక. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధితోపాటు పట్టణ అభివృద్ధిని కూడా సమానంగా చేస్తూ ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలో సోమవారం అంబెడ్కర్ జంక్షన్ ను వారు ప్రారంభించారు. రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మికతతో పాటు పట్టణ సుందరీకరణను ఆస్వాదించేందుకు అంబేద్కర్ జంక్షన్ ఆకర్షణీయంగా ఉంటుందని తెలిపారు.



# జాతీయ అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జాతీయ అగ్నిమాపక దినోత్సవం సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ మరియు సివిల్ డిఫెన్స్ అగ్నిమాపక వారోత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఒ కృష్ణకాంత్, ఎల్ఎఫ్ రవీందర్, అధికారులు మల్లేశం,వెంకటేశ్వర్ అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

ఏప్రిల్ 14తెలంగాణ పత్రిక.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా : భోగ శ్రావణి జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్,బీజేపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నలువాల తిరుపతి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, పట్టణ ఎస్సి మోర్చా అధ్యక్షులు నక్క జీవన్, జగిత్యాల పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, జగిత్యాల పట్టణ ఇంచార్జ్ మ్యాదరి అశోక్, పట్టణ మాజీ అధ్యక్షులు వీరభద్ర అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు గాదాసు రాజేందర్, సింగం పద్మ, పట్టణ కిషన్ మోర్చా అధ్యక్షులు ముద్దం రాము, జున్ను రవీందర్,కుర్మా రమేష్, చేన్నడి మధురిమ, పిందేరు భానుప్రియ,మామిడాల కవిత, కాశట్టి తిరుపతి ,రాజగోపాల్, చిట్యాల రాము, గంగారెడ్డి, రాగిళ్ల నారాయణ మరియు జగిత్యాల పట్టణ పదాధికారులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు




# ఇందిరా భవన్ లో ఘనంగా నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలు

ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం తో ప్రపంచంలో భారతదేశం ప్రజాస్వామ్య విలువలతో వెలుగొందుతోంది.జాతీయ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల కు రాజ్యాంగమే మూలం.కొన్ని శక్తులు రాజ్యాంగాన్నీ నీరుగార్చే కుట్ర చేస్తున్న తరుణంలో భారత రాజ్యాంగ పటిష్టత కోసం పాటుపడాలి అఖిల భారత కాంగ్రెస్ ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి, రాజ్యాంగ పటిష్టత కోసం కృషి చేయలన్నారు.రాజ్యాంగ విలువలను, నైతికతను పాటించినప్పుడే అంబేద్కర్ కు నిజమైన నివాళులు.ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ భారత దేశం లో ప్రజాస్వామ్య విలువలకు బాటలు వేశారు.అంబేద్కర్ దూరదృష్టి తో రాజ్యాంగంలో పేర్కొన్న నిబంధన లతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.అఖిల భారత కాంగ్రెస్ సూచనల మేరకుజగిత్యాల జిల్లా లో గ్రామ గ్రామాన జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు జై భీమ్ జై సంవిధాన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రతి వార్డులో బిజెపి పార్టీ ఆఫీసులు ప్రారంభోత్సవాలు

వేములవాడ,ఏప్రిల్,14, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలో ప్రతి వార్డులో భారతీయ జనతా పార్టీ ఆఫీసులు ప్రారంభ ఉత్సవాలలో భాగంగా సుభాష్ నగర్ లోని 8, 9 ,22 ,23 ,24 ,28,వార్డులకు సంబంధించిన బిజెపి పార్టీ ఆఫీస్ ప్రతాప రామకృష్ణ మరియు పట్టణ అధ్యక్షులు. రాపెల్లి శ్రీధర్ చేతుల మీదుగా ప్రారంభించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ వాడవాడల పార్టీ ఆఫీసు ఓపెన్ చేసి జెండా కార్యక్రమాలు నిర్వహించుకొని మున్సిపల్ లో బిజెపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలియజేశారు ప్రతాపరామకృష్ణ మాట్లాడుతూ ఈరోజు అంబేద్కర్ లాంటి మహానీయుడైనటువంటి వారి జయంతి రోజు వేములవాడలో భారతీయ జనతా పార్టీ ఆఫీసు ప్రారంభించడం ఆనందదాయకంగా ఉంది అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కృష్ణస్వామి, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్, పట్టణ ఉపాధ్యక్షులు పట్టణ కార్యదర్శులు పూర్తిస్థాయి పట్టణ కమిటీ సభ్యులు వార్డు సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



# వచ్చే ఎన్నికల్లో 42 శాతం బి.సిలకు రిజర్వేషన్ కల్పించాలి

**- బీర్పూర్ మండల మున్నూరుకాపు యువజన సంఘం అధ్యక్షుడు మ్యాడ శ్రీనివాస్ పటేల్**

బీర్పూర్ (తెలంగాణ దినపత్రిక) ఏప్రిల్14ఆదివారం హైదరాబాద్ జలవిహార్ లో జరిగిన మున్నూరు కాపుల దశ దిశ ఆత్మీయ సమావేశంలో మున్నూరు కాపు నాయకులతో కలిసి పాల్గొన్న బీర్పూర్ మండల మున్నూరుకాపు యువజన సంఘం అధ్యక్షుడు మ్యాడ శ్రీనివాస్ పటేల్.శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన కుల గణన సర్వేలో మున్నూరు కాపులను కులగణనలో తక్కువ చూపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణాల విషయంలో మున్నూరు కాపులకు అన్యాయం చేసిందని అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ అసెంబ్లీలో అసెంబ్లీలో ఆమోదించడం జరిగిందని చేతులు దులుపుపోకుండా షెడ్యూల్ 9 ప్రకారం కేంద్ర ప్రభుత్వంతో ఆమోదించి వచ్చే ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. లేకుంటే మున్నూరు కాపుల అందరూ కలిసి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామన్నారు అన్నారు. బీసీల ఆధ్వర్యంలో మున్నూరు కాపు సింహ గర్జన పేరుతో మే నెలలో పరేడ్ గ్రౌండ్లో పది లక్షల మందితో పెద్ద సభ నిర్వహించబోతున్నాము అని అన్నారు.



# తెలంగాణా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అంబెడ్కర్ జయంతి వేడుకలు






**- జర్నలిజానికి గుర్తింపునిచ్చిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్.**

వేములవాడ, ఏప్రిల్, 14, తెలంగాణ పత్రిక. సమాజంలో నాలుగు స్థంబాల్లో జర్నలిజానికి ఒక ఉన్నత స్థానం కల్పించిన మహనీయులు డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ అని తెలంగాణా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వేములవాడ నియోజకవర్గం అధ్యక్షులు తొగరి కరుణాకర్ అన్నారు. ఈ సందర్భంగా అంబెడ్కర్ 134 వ జయంతి వేడుకలు రాజన్న ఆలయం ముందున్న కాంశ్య విగ్రహనికి యూనియన్ జర్నలిస్ట్ సభ్యులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం అన్నదాన కార్యక్రమం జరిపించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కరుణాకర్ మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ ప్రజాస్వామ్యంలో నాలుగు మూల స్థంబాల్లో జర్నలిజనికి ప్రత్యేక స్థానం కల్పించిన మహోన్నత వ్యక్తి అంబెడ్కర్ అని కొనియాడారు. ప్రజలందరికి చదువు, ప్రశ్నించే తత్వం పాఠాలు నేర్పించారన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబెడ్కర్ సామాన్యునికి సైతం హక్కులు కల్పించే పొందాలని అంబెడ్కర్ కలలు కన్నరన్నారు. పూలమాల వేసిన అనంతరం రాజన్న ఆలయానికి వచ్చిన 150 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు సుంకరి నరేందర్, ఎండి రఫిక్, సయ్యద్ షబ్బీర్, మోటం సంజీవ్, గొల్లపల్లి వేణు, కోటగిరి రాజశేఖర్, మరుపాక నాగార్జున, ముత్యం రాము, వెంకటస్వామి, సిద్ధంశెట్టి వేణు, మూర్తి రెడ్డి, మునిష్, భరత్ సదానందం, చంద్రశేఖర్, శ్రీధర్, లాల చంద్రశేఖర్, నిమ్మశెట్టి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు ఆలయం ఇన్స్పెక్టర్ అశోక్ పైన ఎండోమెంట్ కమిషనర్ కు ఫిర్యాదు

**- అక్కపెల్లి రవీందర్ బిజెపి మాజీ మండల అధ్యక్షుడు**



కొడిమ్యాల ఏప్రిల్ 14.తెలంగాణ పత్రిక మల్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి వచ్చిన కొండగట్టు భక్తులకు కొంగు బంగారం ఎక్కడెక్కడి నుండో భక్తులు అంజన్న దర్శనమునకు వస్తుంటారు.అటువంటి అంజన్న దర్శన భాగ్యం సామాన్య భక్తులకు నిరాశ మిగులుతుంది. హనుమాన్ చిన్న జయంతి తర్వాత సోమవారం రోజు భక్తులు ఎక్కువ రద్దీ లేకున్నా ఆలయ ప్రాంగణంలో పని చేసే అశోక్,ఆలయ ఇన్స్పెక్టర్ అనునతడు ఆంజనేయ స్వామి దర్శనానికి వెళ్లే క్యూ లైన్ లో ఆడవాళ్ళు,మగవాళ్ళు,చిన్నపిల్లలు అని చూడకుండా చేతులు వేసి దురుసుగా తోయడం చేస్తూ అతనికి ఇష్టమైన వారిని గర్భాలయ దర్శనానికి పంపడం జరిగిందని వెంటనే అతని పైన ఆలయ అధికారులు శాఖ పరమైన చర్యలు తీసుకుంటూ ఇక ముందు ఇతర జిల్లాల నుండి ఇతర రాష్ట్రాల నుండి అంజన్న దర్శనా నికి ఆలయానికి వచ్చే భక్తులకు ఏ ఆటంకము కల్గకుండా చూడాలని కోరుకుంటూ నేడు ఎండోమెంట్ కమిషనర్ హైదరాబాద్ కి ఫిర్యాదు చేసినట్టు అక్కాపెల్లి రవీందర్ ఆర్ టి ఐ. జిల్లా అధ్యక్షులు మరియు బీజేపీ మాజీ మండల అధ్యక్షులు కొడిమ్యాల తెలిపారు దేవస్థానం లో ఏ ఈ ఓ. పర్యవేక్షణ లేక ఉద్యోగస్తులు చాలా ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారు ఏళ్ల తరబడి ఉన్న సౌకర్యాల గురించి క్రమశిక్షణతో శ్రద్ధ తీసుకొని.బక్తులకు సౌకర్యం కలిగించమని.సామాన్య భక్తులకు అసౌకర్యం కలిగిస్తున్నా భక్తులపై దురుసుగా వ్యవహరిస్తున్న అశోక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ పైన చ్చర్య తీసుకోవాలని లేనిచో భా జ పా ఆధ్వర్యంలో ధర్నా చేయగలమని తెలియజేస్తూ ఫిర్యాదు చెయ్యడం జరిగింది అని అక్కపెళ్ళి రవీందర్, మాజీ బి జే పి.మండల మరియు ఆర్ టీ ఐ.జిల్లా అధ్యక్షులు. తెలిపారు.

# పోతిరెడ్డిపల్లి లో అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులు

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 14.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి పురస్కరించుకొని పోతిరెడ్డిపల్లి గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉడుత కుమార్, తిప్పని సమ్మయ్య, పంజాల సది, మహేందర్, రాపర్తి అనిల్, ఆకుల ఐలయ్య, చారి, గట్టు ప్రదీప్, జాన్ అరవింద్, దాసరపు ఓదెలు తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ,సీపీఐ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు



వేములవాడ, ఏప్రిల్, 14, తెలంగాణ పత్రిక. వేములవాడ సీపీఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాన్ని జరుపుకోవడం జరిగింది.అంబేద్కర్ పేద,బడుగు,బలహీన వర్గాల కోసం,అంటరానితనం నిర్మూలన కోసం,మనిషి సమానత్వం కోసం,ఓటు హక్కు లాంటి ప్రజలను చైతన్య పరిచే చట్టాలను రాజ్యాంగంలో పొందుపరిచారని,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సూచనలు,వారి ఆశయాలను కొనసాగిస్తామని కడారి.రాములు అన్నారు.నాంపల్లి పల్లగుట్టలో దళితులకు ఇచ్చిన భూములను వారికే చెందేలా చూడాలని,మర్రిపెల్లిలో ఎస్సి లకు ఇచ్చిన భూములను వారికే కేటాయెంచాలని,ఎస్సి,ఎస్టీ,మైనారిటీ కులాలు పోడు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని,మరిమడ్ల లో ఎస్సి,ఎస్టీ,మైనారిటీ కులాలు సాగుచేసుకుంటున్నటువంటి 80 ఎకరాలకు పట్టాలు ఇవ్వాలని,వేములవాడ ఎల్లమ్మ వద్ద స్థలాలను బ్లాక్ లిస్టు లోనుండి తీసి ఎస్సిలకు ఇవ్వాలని,రైతుల మీద పెట్టిన కేసులను ఎత్తివేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ కార్యదర్శి గాజుల.పోశెట్టి,కోరేపు.శ్రీను,కుమ్మరి.లక్ష్మన్, కుమ్మరి చిన్న కొమురయ్య ,కోరేపు.క్రాంతి,పెంట.లింగం,పెంట.బాబు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు...



కోరుట్ల (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 14 కోరుట్ల పట్టణ జనసేన నాయకుల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు వొడ్నాల రామారావు మాట్లాడుతూ డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ ఒక ప్రముఖ న్యాయనిపుణుడు, ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్త, రాజకీయ నాయకుడిగ మరియు బహుముఖ ప్రజ్ఞాశీలిగా ఎదిగి భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ప్రజాస్వామ్య చట్టాన్ని రూపొందించడంలో కీలక పాత్ర పోషించరాని ఇంకా ఆయనకి భారత ప్రభుత్వం భారతరత్న తో సత్కరించడం చాలా సంతోషకరం అని ఇకపై సమాజం ఆయన చూపిన బాటలో ముందుకెళ్లి దేశ అభ్యున్నతి జరగాలని తెలియజేశారు. అలానే యువ నాయకులు సాయికృష్ణ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ తన జీవితాంతం కుల ఆధారిత వివక్షను అంతం చేయడానికి కృషి చేశారని, పేద అణగారిన వర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. అలాగే భావి భారత నిర్మాణానికి డాక్టర్ అంబేద్కర్ సూచనలు అవలంబించాలని నేటి యువత మరియు విద్యార్థులు వారిని స్ఫూర్తిగా తీసుకోని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు విజయ్, అనిల్, రంజిత్,శశి, సురేష్, ప్రశాంత్ సంపత్,జగదీశ్, సురేష్,కరుణాకర్ లు పాల్గొన్నారు

# కొండపాక లో అంబేద్కర్ కు ఘన నివాళులర్పించిన బిజెపి నాయకులు..





తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 14. బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వీణవంక బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో కొండపాక గ్రామం లో అంబేద్కర్ విగ్రహం కి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్ మాట్లాడుతూ..అంబేద్కర్ ని భారతరత్నతో సత్కరించింది కేవలం బిజెపి పార్టీ మాత్రమే అని దళితుల పట్ల పథకాల రూపంలో అనేక నూతన ఉరవడికి దళిత అభ్యున్నతికి అనేక పథకాలను రచించడం జరిగింది . ప్రధాని నరేంద్ర మోడీ పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ లేకుంటే నేను ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఉండకపోయేది అని బాబాసాహెబ్ పార్లమెంటులో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించిన సేవలను గుర్తు తెచ్చుకున్నారు .దేశంలోని మధ్యతరగతి ప్రజలలో పేద ప్రజలలో ఉన్నటువంటి మెజారిటీ ప్రజలు దళితులకు మహిళలకు బిజెపి ప్రభుత్వం అండగా నిలుస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, ప్రోగ్రాం కన్వీనర్ కో కన్వీనర్లు ఈదునూరు కుమార్, మంతెన శ్రీనివాస్,మహకాళి శ్రీనివాస్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు దసారపు శ్రీనివాస్,పెద్ది మల్లారెడ్డి, ఎనగంటి శ్రీనివాస్, దాట్ల వీరాస్వామి, విజేందర్ రెడ్డి,బాబురావు, ఉడుత కుమార్, కొండారెడ్డి, మారం తిరుపతి రెడ్డి, బూత్ అధ్యక్షులు కుమార్, శ్రీనివాస్, కోరుకంటి రాజు, జీడీ రాజు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి రోజు ఆదర్శంగా నిలిచిన ఐదుగురు స్నేహితులు

**- వేములవాడలో 500 మందికి అన్నదాన కార్యక్రమం.**

**- అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామంటున్న అంబేద్కర్ అభిమానులు.**



వేములవాడ, ఏప్రిల్, 14, తెలంగాణ పత్రిక.భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి ఐదుగురు మిత్రులు ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు. వేములవాడ పట్టణానికి చెందిన ఎండి షరీఫ్, పొంశెట్టి శంకర్, గంగిశెట్టి రాజు, అక్కి రాకేష్, గుడిసె వాసు, ఎర్ర సంతోష్ అనే ఐదుగురు మిత్రులు కలిసి బడుగు బలహీన వర్గాల కుటుంబం నుంచి జన్మించి ప్రపంచ స్థాయిలో ప్రఖ్యాతిగాంచిన డాక్టర్ బి.ఆర్, అంబేద్కర్ జన్మదినం సందర్భంగా ఏదైనా గొప్ప కార్యక్రమాన్ని చేపట్టాలని వారు ఆలోచించారు. వారి ఆలోచనలే ధ్యేయంగా పట్టణంలోని జగిత్యాల బస్టాండ్ కమాన్ పక్కన సుమారు 500 మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎండి షరీఫ్ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా రెండవసారి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలనే ఆలోచనతోనే అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. ఎంతోమంది తలరాతలు మార్చిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అలాంటి వ్యక్తి జన్మదినంలో నిరుపేదలకు సేవ చేసే భాగ్యం దొరకడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



మల్లాపూర్ ఏప్రిల్ 14 2025 (తెలంగాణ పత్రిక)భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మల్లాపూర్ మండలంలోని సిర్పూర్ గ్రామంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువజన సంఘం నాయకులు తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారుర్ జయంతి వేడుకలు

# బతుక నేర్చిన బడిపంతులుగా కాకుండా బతుకు నేర్పిన పంతులుగా ప్రసిద్ధికెక్కాడు

**- నల్ల శంకర్ సార్ కు దక్కిన అరుదైన గౌరవం.**

**-ఘనంగా పదవి విరమణ పండుగ**



కోరుట్ల( తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 14. జగిత్యాల జిల్లా సంగెం గ్రామంలో నల్ల శంకర్ సారు పదవీ విరమణను పూర్వ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 1983 నుంచి 1991 వరకు సంగెం ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అందరు కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మనోహర్ సారు సభ ప్రాతినిధ్యం వహించి గురువు యొక్క స్థానం ప్రపంచంలో అన్నిటికంటే గొప్పగా వర్ణించడం ఆహ్వానితులకు ఆనందం కలిగించింది. సందర్భంగా పూర్వ విద్యార్థులు అందరూ తమ తమ జ్ఞాపకాలను గుర్తు చేసుకొని, శంకర్ సార్ దంపతులకు పాదాభివందనం చేసు సారు చేసిన విద్యా సేవలను కొనియాడారు. ముఖ్య అతిథులుగా హాజరైన మండల విద్యాధికారి గంగుల నరేషం మాట్లాడుతూ నల్ల శంకర్ సారు అంకిత భావంతో విద్యను విద్యార్థులకు అందించారని అన్నారు. సాధారణ ఉపాధ్యాయులుగా కాకుండా, విద్యార్థులను ప్రత్యేక శ్రద్ధలతో బోధన చేయడం, వెనకబడిన విద్యార్థులకు అదనపు బాధ్యతగా విద్యాబోధన చేయడం గొప్ప విషయమని శంకర్ ను కొనియాడారు. అనంతరం నల్ల శంకర్ మాట్లాడుతూ, నా గురువు నేర్పిన క్రమ శిక్షణతోనే నేను నా విద్య సేవలను నా విద్యార్థులకు అందించాను అని తెలిపారు. నా విద్యా బోధన పద్ధతే నన్ను ఈ సుదీర్ఘ ప్రయాణంలో అరుదైన గౌరవం దక్కడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఈ గ్రామంలోని సంఘమేశ్వరుడే నన్ను ఇప్పటిదాక నన్ను నడిపించి నా పదవీ విరమణ, ఈ గ్రామంలోని ముగియడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం గ్రామస్తులందరూ కలసి శంకర్ సార్ ను గజ మాలతో సత్కరించి, 42 సంవత్సరాల క్రితం సారు చేసిన సేవలను స్మరించుకొని గుర్తు చేసుకున్నారు. మధ్య కార్యక్రమంలో చిన్నారుల నృత్య ప్రదర్శన హాజరైన అందరికీ ఆనందదాయకమైంది. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వనతడుపుల రమేష్, నడిగట్ల రమేష్, సుధవేణి భూమయ్య, పోతుకూరి మోహన్ రెడ్డి, రవికుమార్, పోతుగంటి లక్ష్మీనారాయణ, నల్ల రాజయ్య, నల్ల సాయికుమార్, పుర ప్రముఖులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

**- యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలి జింక శ్రీధర్.**





వేములవాడ, ఏప్రిల్, 14 , తెలంగాణ పత్రిక.వేములవాడ పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పట్టణంలో బాబాసాహెబ్ కాంస్య విగ్రహాన్ని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పట్టణ ఎస్సై జిల్లాల రమేష్ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా ప్రపంచంలోని ప్రతి దేశంలో వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం భారతీయులుగా మనందరం గర్వించదగ్గ విషయమని అన్నారు. అణిచివేయబడుతున్న వర్గంలో జన్మించిన ఆణిముత్యం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడుతూ దేశంలో ఉన్న అసమానతలను తొలగించాలని లక్ష్యంగా, సామాజిక సమానత్వం కోసం తన జీవితకాలం పోరాడి దేశ ప్రజలకు ఎన్నో రకాల హక్కులు కల్పించాలని అన్నారు. దేశ ప్రజలకు భారత రాజ్యాంగాన్ని రక్షణ కవచమని అన్నారు. ఈ కార్యక్రమంలో మూలే కిషోర్, గుడిసె మనోజ్, గుండా థామస్, ఆవునూరి ప్రభాకర్, జింక శ్రీకాంత్, నేదురి రాజు, అలువాల రాము, కన్నం కిషన్, నేదురి శ్రీకాంత్, పొత్తూరు మనోహర్, జింక బాలయ్య, అల్వాల లచ్చయ్య, కొట్టపల్లి రాజు, లక్కే సాగర్, గుడిసె అరుణ్, తిరుపతి, మ్యాకల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన కన్నుల పండుగగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు...





తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 14.వీణవంక మండలంలోని 26 గ్రామాలలో, ప్రభుత్వ ఆఫీసుల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వీణవంక బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులర్పించి, స్వీట్లు పంచారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఎల్బాక, కొండపాక గ్రామాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి బిజెపి నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఘన నివాళులర్పించి స్వీట్లు పంచారు. వీణవంక ఎస్సీ కాలనీ,చల్లూరు, రెడ్డిపల్లి, పోతిరెడ్డిపల్లి, రామకృష్ణాపూర్, గంగారం, మామిడాలపల్లి గ్రామాల్లో అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. జయంతి ఉత్సవాల సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... అణగారిన వర్గాలైన బీసీ,ఎస్సీ, ఎస్టి, మైనార్టీ వర్గాల ఆశాజ్యోతి అని, భారతదేశంలో సబ్బండ వర్గాల హక్కుల కోసం రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావి అని, అతి చిన్న వయసులోనే 33 డిగ్రీ పట్టాలను సాధించిన గొప్ప మహాత్ముడని, గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాధించేందుకు, బడుగుల జీవితాలు వెలుగు నింపిన మహానేత అంబేద్కర్ అని, మహనీయుని ఆశయాల సాధనకై అనునిత్యం మనమందరం ముందుకు సాగాలన్నారు.ఈ ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘుపాల్ రెడ్డి,గంగాడి రాజిరెడ్డి, సాహెబ్ హుస్సేన్, చిన్నాల ఐలయ్య యాదవ్, గంగాడి తిరుపతిరెడ్డి, గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఓరేం శ్రీనివాస్, పంజాల సతీష్, పత్తి సమ్మిరెడ్డి, జగన్ రెడ్డి, హరీష్ రెడ్డి, అనిల్ రెడ్డి, తిరుపతి రెడ్డి,రాంరెడ్డి, గొట్టే రాజయ్య, శ్రీపాల్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు రెడ్డిపల్లి మాజీ సర్పంచులు పోతుల నరసయ్య, పర్లపల్లి రమేష్,అంబాల మదనయ్య, ఒడ్డేపల్లి శ్రీనివాస్, వడ్డేపల్లి రాజయ్య, పర్లపల్లి తిరుపతి, పులి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



గంగాధర (తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14) గర్షకుర్తి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ 134 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది . ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతితులుగా మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ దూలం కళ్యాణ్ రావడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దాసరి శేఖర్ (జోన్స్) దాసరి రాజయ్య పొత్తురి భాస్కర్ గడప నరసయ్య దాసరి అంజయ్య దాసరి మల్లేశం వేల్పుల శంకర్ మామిడిపల్లి సుధాకర్ మామిడిపల్లి బాబు దాసరి ఆంజనేయులు మామిడిపల్లి విజయ్ మామిడిపల్లి అరుణ్ అఖిల్ దాసరి వంశీ, శ్రీకాంత్, రాజు దొబ్బల నందకుమార్ గడప సంజీవ్, పవన్, శ్రీకాంత్ మహేష్ మరియు కుల సంఘ పెద్దలు పాల్గొనడం జరిగింది

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



వేములవాడ, ఏప్రిల్, 14, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ భారత రాజ్యాంగ నిర్మాత, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు ప్రపంచ దేశాలు సైతం గర్వించదగ్గ నాయకుడు అని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి-రాజు, మాజీ కౌన్సిలర్లు, సిరిగిరి చందు, మారం కుమార్, గోలి మహేష్, నాయకులు, శ్రీకాంత్, పట్టణ నాయకులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న బీ.ఆర్ అంబేద్కర్ అందరివారు...

**- ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా జయంతి వేడుకలు**

**- నివాళులర్పించిన ప్రభుత్వ విప్, కలెక్టర్ ఎస్పీ, ప్రజా ప్రతినిధులు**



సిరిసిల్ల, ఏప్రిల్ 14,(తెలంగాణ పత్రిక)భారత రాజ్యాంగ నిర్మాత , భారతరత్న బీఆర్ అంబేద్కర్ అందరివారని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అంబేద్కర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించగా ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప తదితరులు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. దేశంలోని ప్రతి గ్రామం, పట్టణంలోనే కాకుండా పలు దేశాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించడం గర్వకారణం అని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లో ఈ స్థాయికి ఎదిగానని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళు తుందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లు రాష్ట్ర శాసనసభ ఆమోదించిందని, రాష్ట్ర శాసనసభలో బీసీ బిల్లును బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రవేశపెట్టారని, దానిని బలపరిచే అవకాశం బీసీ బిడ్డగా తనకు రావడం మర్చిపోలేని మంచి అనుభూతి అని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ కూడా అమలు కానుందని వెల్లడించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో ఎస్సీ స్టడీ సర్కిల్ నిర్మాణానికి ఒక ఎకరం భూమి, నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలోని ఎస్సీల సమస్యలను పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఎలాంటి ఇబ్బందులు సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలనిహొ సంఘాల నాయకులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ. 20 వేల కోట్ల రుణమాఫీ చేసిందని, అర్హులైన ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందిస్తుందని, మహిళలందరికీ ఉచితంగా బస్సు సేవలు అందిస్తుందని, పేద ధనిక తేడా లేకుండా అందరూ సన్న బియ్యం తినాలని మహోన్నత ఉద్దేశంతో పథకాన్ని అమలు చేస్తుందని ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. నేత కార్మికుల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని, రూ. 50 కోట్లతో యార్న్ బ్యాంకు ఏర్పాటు చేసుకున్నామని, నేతన్నలందరికీ ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో చీరలు ఉత్పత్తికి ఆర్డర్ ఇచ్చామని, రాష్ట్ర ప్రభుత్వం లో వివిధ శాఖలకు అవసరమయ్యే అన్ని ఆర్డర్లు సిరిసిల్లకు అందించేలా ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేశారు. జిల్లా అభివృద్ధి ఆగదని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేస్తుందని ప్రభుత్వ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాజా మనోహర్ రావు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు విజయలక్ష్మి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, దళిత సంఘం నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ అడుగుజాడల్లో నడుచుకోవాలి



**- అంబేద్కర్ జయంతి సందర్భంగా అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఘన నివాళి**

కరీంనగర్ తెలంగాణ పత్రిక : అంటరానితనం, సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమానవాటా కోసం, సామాజిక న్యాయం కోసం, తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుచుకోవాలని కాంగ్రెస్ నాయకులు అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి కొనియాడారు.. భారత రత్న, రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం కొత్తపల్లి లో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా దేశానికి వారందించిన కృషిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వపరిపాలన ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ దేశ రాజ్యాంగాన్ని తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ముందుచూపుతో బాబా సాహెబ్ అంబేద్కర్, రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందనిపునరుద్ఘాటించారు ...ఈ కార్యక్రమంలోజయంతి ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రోళ్ల మల్లేశం, మాజీ మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , కాంగ్రెస్ నాయకులు పొన్నం సత్యం గౌడ్ , బిఆర్ఎస్ నాయకులు జమీలుద్దీన్ , మాజీ కౌన్సిలర్లు, అంబేద్కర్ సంఘ నాయకులు గోనె రవి, చంద్రపల్కల అజయ్ వేముల చంద్రశేఖర్ స్వర్గం నరసయ్య గడ్డం శ్రీనివాస్ ఎర్రం కనకా రెడ్డి చిలుక హనుమంత రెడ్డి జేరిపోతుల వాసు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు





కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14: కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మానకొండూరు ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ , నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం , జిల్లా ఆర్.టి.ఏ మెంబర్ పడాల రాహుల్, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గా పోటీ చేసిన ఆల్ఫోర్స్ నరేందర్ తో పాటు పలువురు ముఖ్య నేతలు హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కోర్టు చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయకులు ఏర్పాటుచేసిన కేకును ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లతో కలిసి కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అవార్డు గ్రహీత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని నేడు దళిత బడుగు బలహీన వర్గాల వారు, అగ్ర కులాల పేదలు అన్ని వర్గాల ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. ఒక పేదవాడు విద్యావంతుడు అయినాడంటే, ఒక సామాన్యుడు చట్ట సభలో అడుగు పెట్టినాడంటే అది అంబేద్కర్ ప్రవేశ పెట్టిన రాజ్యాంగం వల్లనే సాధ్యమైందని మరిచిపోవద్దు, అంబేద్కర్ దళితుడు కాదు, ఆయన అందరి వాడు, అంటరానితనాన్ని తుడిచిపెట్టిన పోరాట యోధుడు, బహుజనుల జీవితాలు వెలుగులు నింపుటకు వారు ఎగురవేసిన జెండా ఎప్పటికీ రెపరెపలాడుతూ ఉండే విధంగా ఆ మహనీయుని గొప్ప దానాన్ని, చరిత్రను ఖ్యాతిని కీర్తింపజేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కాంగ్రెస్ ఎస్ సి సెల్ చైర్మన్ కోర్వి అరుణ్ కుమార్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ యం. డి.తాజ్, జిల్లా కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావణ్ నాయక్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కృపాసాగర్, ఏ.యం.సి చైర్మన్ పులి కృష్ణ, నాయకుల బోనాల శ్రీనివాస్, వంగల విద్యాసాగర్, ఖంరోద్దీన్, కల్వల రామ్ చందర్, జీ.డి.రమేష్, ఆకారపు భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జన వికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




హుజురాబాద్ ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) జమ్మికుంట పట్టణంలోని పెద్దంపల్లి గ్రామంలో బాలవికాస స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం రోజున దొడ్డె లావణ్య-సుధాకర్ సౌజన్యంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ కార్యదర్శి ప్రదీప్ మాట్లాడుతూ బాలవికాస ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలలో భాగంగా బాటసారుల దాహాన్ని తీర్చేందుకు బాలవికాస సంస్థ మహిళలు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని , ఇలాంటి కార్యక్రమం మా గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన,కోఆర్డినేటర్ స్వాతి, మామిడి తిరుపతిరెడ్డి, ఎగితే కుమార్ వందలాది మంది మహిళలు పాల్గొన్నారు. ఘనంగా అంబేద్కర్ జయంతి యావత్ ప్రపంచం గుర్తించిన మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని కేకు కట్ చేశారు. బిసి, ఎస్సీ ఎస్టీ, మైనార్టీలు మరియు మహిళలకు దొరుకుతున్న మర్యాదలు అంబేద్కర్ కృషి ఫలితమేనని సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన అన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కరును చదవాలని ఆమె కోరారు.

# అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది

**- నగర బీఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్**



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14:రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించేందుకు దోహదపడిందని నగర బీఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ అన్నారు. వారి జయంతిని పురస్కరించుకొని. పట్టణంలోని కోర్టు చౌరస్తా వద్దగల అంబేద్కర్ విగ్రహానికి చల్ల హరి శంకర్ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం జై భీమ్ అంటూ నినాదాలు చేశారు. సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ మాట్లాడుతూ.. వారు రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేందుకు దోహదపడిందని, నేటి యువత వారు ఆశయాలను కొనసాగించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. భారత దేశం యువత మేధో శక్తి ద్వారా.. ప్రపంచంలోనే భారతదేశాన్ని ప్రథమ స్థానంలో ఉంటుందన్న వారి మాటలను నేటి యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కంసాల శ్రీనివాస్, బండారి వేణు, నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి మైనార్టీ అధ్యక్షులు చౌకత్ నియోజవర్గం బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్ రవి నాయక్ సుడా మాజీ డైరెక్టర్ రవి వర్మ, నగర విద్యార్థి అధ్యక్షులు బొంకూరు మోహన్, శాతవాహన యూనివర్సిటీ ఇన్చార్జి చుక్క శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్ జల్లోజి శ్రీనివాస్ ఎడబోయిన శ్రీనివాస్ రెడ్డి డివిజన్ ఇన్చార్జిలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మిడిదొడ్డి నవీన్ నర్సింగరావు నయీమ్ ధీరజ్ నిజాం నదీమ్ సుధీర్ కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లకు ఘనంగా సన్మానం



హుజురాబాద్ ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ స్థాపించినప్పటి నుండి 70 సంవత్సరాలు చరిత్ర లోనే ఉత్తర తెలంగాణలోని అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ అయినా జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ తొలిసారిగా మాదిగ జాతికి చెందిన పుల్లూరి స్వప్న సదానందం ను ప్రజా పాలన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పగా అవకాశం కల్పించడం పట్ల దళిత సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం రోజున జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దళిత సంఘ నాయకులు మాట్లాడుతూ గతంలో పాలించిన రాష్ట్ర ప్రభుత్వాలు ఏ రోజున దళితులకు చైర్ పర్సన్ గా అవకాశం కల్పించలేదని ఓటు బ్యాంకు రాజకీయంగానే వాడుకున్నారు తప్ప వారికి రాజకీయంగా అవకాశం కల్పించలేదన్నారు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా మాదిగ జాతికి చెందిన పుల్లూరి స్వప్న సదానందం లకు గొప్పగా అవకాశం కల్పించిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబులకు మాదిగ జాతి ఎల్లవేళలా రుణపడి ఉంటదని అన్నారు ప్రజా పాలన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే దళితుల అభ్యున్నతకు కృషి చేస్తుందన్నారు ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు గాజుల శ్రీనివాస్, వెంకటేశ్వర్లపల్లి మాజీ సర్పంచ్ బోయిని రాజ్ కుమార్, అంబాల రాజు, వానరాశి జాన్, బత్తుల వెంకటస్వామి, కల్లెపెల్లి జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధన్ పాల్ లక్ష్మీభాయ్ అండ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మజ్జిక పంపిణి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:- 14నిజామాబాద్ భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ధన్ పాల్ లక్ష్మీభాయ్ అండ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పులాంగ్ చౌరస్తాలో మజ్జిక పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా ట్రస్ట్ బాధ్యులు ధన్ పాల్ ప్రణయ్ కుమార్ మాట్లాడుతు సమాజంలో అందరికి సమానంగా స్వేచ్ఛ, సమానత్వం, ఓటు హక్కులను రాజ్యాంగం అనే పవిత్ర గ్రంధం ధ్వరా ప్రజలందరికి హక్కులను కల్పించిన మహనీయులు డా. బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.డా. బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన హక్కులతోనే నేడు సమాజంలో ప్రజలు కుల, మత, లింగ వివక్షత లేకుండా రాజకీయంగా, సామజికంగా, ఆర్ధికంగా ఉన్నత శిఖరాలను అవరోదిస్తున్నారని అన్నారు.మహనీయుల జయంతిలు, వర్ధంతులు జరుపడానికే పరిమితం కాకుండా నేటి యువతరం అంబేద్కర్ ఆశయసాధనకు, వారి ఆకాంక్షలకు అనుకుంగా పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ కు ఘన నివాళి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:- 14టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. నగరంలోని పూలాంగ్ చౌరస్తాలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి నాయకులు నివాళు లర్పించారు. పూలమాలలు వేసికార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్, కారర్యదర్శి నేతికుంట శేఖర్, రాష్ట్ర ఉ పాధ్యక్షుడు గైని గంగారాం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం సతీశ్, జిల్లా సహాధ్యక్షులు పెద్దోళ్ల నాగరాజు, చిట్టి నారాయణరెడ్డి, జిల్లా కోశాధికారి దినేశ్ బాబు, సంయుక్త కార్యదర్శులు జాఫర్ హుస్సేన్, పార్ధసారథి, అర్బన్ యూనిట్ అధ్యక్షకార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, ఎస్సారెస్పీ యూనిట్ అధ్యక్షులు ప్రవీన్ రాజ్, సర్వే యూనిట్ జిల్లా కార్యదర్శి సతీశ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రకాశ్, గురు చరణ్, స్వామి, ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

## భాకర్ ఫారంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



పోతంగల్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14.పోతంగల్ మండలంలోని హెగ్డోలి గ్రామపంచాయతీ పరిధిలోని భాకర్ పారం గ్రామంలో సోమవారం సిసి రోడ్డు పనులు ప్రారంభించారు. బాన్స్ వాడ ఎమ్మెల్యే, రాష్ట్ర వ్యవసాయ శాఖ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో 10 లక్షల రూపాయల సీసీ రోడ్డు పనులు మంజూరు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామస్తులు గ్రామంలోని పలు సమస్యలపై ఆయన దృష్టికి తీసుకెళ్లగా గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు గ్రామంలోని సిసి రోడ్డు పనులు చేపట్టేందుకు ఆయన అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు.పోచారం శ్రీనివాస్ రెడ్డి నిధులు మంజూరు చేయడం నూతన గ్రామపంచాయతీ ఏర్పాటు చేయడం పట్ల గ్రామ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయడంతో గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, వినోద్ బాబు, సుంకరి దత్తు, ఆవుల సుబ్బారావు, ఇనుకుర్తి ఉదయ్, తులసి రామ్, సాయిలు, రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్, సాంబయ్య, వల్లభనేని రాజేష్, ఉత్తం, జాస్తి రాజారావు, ప్రభాకర్ రావు, తలసిల రమేష్, అచ్యుతరావు, పూర్ణచంద్రరావు, దశరథ్, మున్నంగి రామకృష్ణ, డోంగ్లి హన్మద్లు, వనాలే దత్తు, వీరేశం, కనకమెడల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆద్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకల నిర్వహణ






నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:- 14నిజామాబాద్ కమీషనరేట్ కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.యస్. హజరయి డా. బి.ఆర్. అంబేద్కర్ ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించడం జరిగింది.అనంతరం పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ డా. బి. ఆర్. అంబేద్కర్ సామాన్య నిరుపేద కుటుంబంలో జన్మించినప్పటికి తన అపార మేధాశక్తులతో సమాజంలోని రుగ్మతలను దూరం చేసేందుకు పాటుపడిన మహనీయుడని, దళితుల అభ్యున్నతికి నిరంతరం కృషిచేసి సమాజంలో ని అంటరానితనము మరియు అసమానతలు రూపుమాపుటకు ఎంతో తొడ్పడిన ఘనత డా. బి.ఆర్. అంబేద్కరు దక్కుతుందని భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మరువరానివని ప్రపంచ దేశాలలోనే కీర్తించబడే అతి పెద్ద భారత రాజ్యాంగాని రచించి ప్రజాస్వామ్య విలువలను పెంపొందించి, దళితులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాల గురించి విస్తరంగా ప్రచారంచేసి వాటిని సద్వినియోగపరిచే విధంగా ప్రతిఒక్కరు కృషి చేయాలని, డా. బి.ఆర్. అంబేద్కర్ అందించిన ఫలాలలో నేడు అనగారిన వర్గాలు రిజర్వేషన్ సౌకర్యాలు పొందుతు సమాజంలోని ఇతర వర్గాలతో సమానంగా అభివృద్ధి చెందెందుకు ఆస్కారం చేసేందుకు ఎంతో కృషిచేసిందని డా. బి.ఆర్. అంబేద్కర్ రచించినరాజ్యాంగము ఆధారంగానే ప్రస్తుతం దేశంలోచట్టాలు సమర్ధవంతముగా అమలు అవుతున్నాయని, ప్రతిఒక్కరు డా. బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని, అగ్ర వర్ణల దాడులకు గురైన బాదితులకు సత్వరన్యాయం అందించుటకు " పోలీస్ శాఖ" నిరంతరం చిత్త శు ద్ధితో కృషి చేస్తుందని తెలియజేసారు.ఈ సందర్భంగా అదనపు డిసిపి ( స్పెషల్ బ్రాంచ్ ) శ్రీనివాస్ రావ్ , నిజామాబాదు ఏసిపి రాజా వెంకట్ రెడ్డి,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం , ఆఫీస్ సూపరింటెండెంటులు శంకర్ , బషీర్ , వనజ రాణి, రిజర్వు ఇన్స్పెక్టర్స్ శేఖర్ బాబు ( ఎం టి ఓ), శ్రీనివాస్ (అడ్మిన్), తిరుపతి (వెల్ఫేర్) , శ్రీ సతీష్ ( హెూమ్ గార్డ్స్ ) ఐ.టి కోర్ సిబ్బంది , సి.సి.ఆర్.బి సిబ్బంది, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, సెంట్రల్ కాంప్లైంటు సెల్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, హెూమ్ గార్డ్సు సిబ్బంది పాల్గొన్నారు.3

# రాజ్యాంగం స్ఫూర్తితో అభివృద్ధి దిశగా పయనం







### - అంబేడ్కర్ జయంతి వేడుకల్లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:- 14భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ రూపొందించిన భారత రాజ్యాంగం స్ఫూర్తితో భారతదేశం అన్ని రంగాలలో అభ్యున్నతి సాధిస్తోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. అన్ని వర్గాల వారికి రాజ్యాంగబద్దంగా హక్కులు కల్పించిన మహనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు. అంబేడ్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని ఫులాంగ్ చౌరస్తా వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల నాయకులు రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అన్ని మతాల వారు సమానంగా అభివృద్ధి చెందాలని బాబాసాహెబ్ అంబేడ్కర్ కన్న కలలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఉద్బోధించారు. ఈ దిశగా రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలకు సమానత్వం, సౌభ్రాతృత్వం కల్పించారని గుర్తు చేశారు. రాజ్యాంగం ఆధారంగానే నేడు శాసన, న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థలు పని చేస్తున్నాయని, అందరికీ సమాన హక్కులు, ఫలాలు అందుతున్నాయన్నారు. సమానత్వం, సామాజిక న్యాయంతో పాటు అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం, ఆయన విలువల ఆధారంగానే జిల్లా యంత్రాంగం ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.పుర ప్రముఖులతో కలిసి అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ స్ఫూర్తితో ముందుకు సాగుతూ, ఆ మహనీయుని ఆశయాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ అంకిత్, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సమాజంలో ప్రతి ఒక్కరూ హక్కులు,బాధ్యతలను, పదవులను చేపట్టగలుతున్నారని అన్నారు. భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా వ్యవహరించిన డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ రాజ్యాంగంలో రూపొందించిన ఆర్టికల్స్ అన్ని వర్గాల వారికి హక్కులను కల్పిస్తున్నాయని, భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ కావాలనుకునే విద్యార్థులకు కూడా ఆయన రాజ్యాంగమే స్ఫూర్తి ఆని అన్నారు. సమాన విద్య , సమానత్వ హక్కులు, ప్రాథమిక హక్కులన్నీ అంబేడ్కర్ రాజ్యాంగంలో పొందుపర్చినవే అని గుర్తు చేశారు. మన దేశంలోనే కాకుండా యావత్ ప్రపంచ వ్యాప్తంగా ఎటువైపు చూసినా డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ ముద్ర స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. ఎలాంటి పక్షపాతం లేకుండా డ్రాఫ్టింగ్ కమిటీని రూపొందించడమే కాకుండా, ప్రాథమిక హక్కులు, సూత్రాలను రాజ్యాంగంలో ఏర్పాటు చేసి భారత రాజ్యాంగాన్ని 1950, జనవరి 26 నుండి అమలులోకి తీసుకువచ్చారని అన్నారు. ఆ మహనీయుని ఆశయాల సాధన కోసం అంకిత భావంతో కృషి చేద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ అధికారిణి నిర్మల, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల సంఘాలు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను అందిపుచ్చుకుని ముందుకు వెళ్ళాలి

### - జిల్లా ప్రజలకు కాంగ్రెస్ శ్రేణులకు మానాల మోహన్ రెడ్డి పిలుపు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-14 ఈ రోజు రాజ్యాంగ నిర్మాత భారత రత్నా డా బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అధ్యక్షతన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం పులాంగ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగిందిఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్,నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, నుడా చైర్మన్ కేశ వేణు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి దేశవ్యాప్తంగా ప్రజలందరూ రాజ్యాంగం ద్వారా ఫలాలు పొందుతున్న సందర్భంలో పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత డా బాబా సాహెబ్ అంబేద్కర్ గారినీ అవమానించింది బీజేపీ నాయకులు, కానీ వారే నిన్నటి రోజు అంబేద్కర్ విగ్రహాలను శుద్ధికారణ చేస్తూ వారి పాపాలను కాదుకున్నే ప్రయత్నం చేశారు.కానీ బిజెపి నాయకులు పాపపు చేతులతో దేవుడి లాంటి అంబేద్కర్ విగ్రహాన్ని తాకినందుకు రేపు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి మళ్ళీ శుద్ధి చేయాల్సిన అవసరం వుంది.కావున అన్ని వర్గాల ప్రజలు రేపు 10 గంటలకు పులాంగ్ వద్దకు రావాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాలు సమాన హక్కులతో ముందుకు వెళు _న్నాయి అంటే అది రాజ్యాంగం వల్లనే అని, కాంగ్రెస్ పార్టీ ఏ రోజు అంబేద్కర్ ని అవమానించలేదు అని, అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరి వాడు అని, రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాలకు హక్కులు కల్పించడంతో పాటు తెలంగాణ రావడానికి ముఖ్య కారణంగా






రాజ్యాంగం ఉంది అని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కొరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రారంభించిన జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రజలందరూ విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారుఈ సందర్భంగా రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అనేది అందరికీ స్వేచ్ఛ, స్వాతంత్యం హక్కు ఇచ్చిందని, అందుకే రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జన్మదినం మనకు ప్రత్యేకమని, అంబేద్కర్ జయంతి కన్నా ముందు రోజు అధికారికంగా ప్రభుత్వం అంబేద్కర్ విగ్రహాలను శుద్ధి చేస్తారని, కానీ కేవలం పేపర్ లో రావడానికి బీజేపీ నాయకులు శుద్ధి అనే కార్యక్రమం చేశారని, తద్వారా వీరి పాపాల పోతాయి అనుకున్నారు కానీ పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ ని అవమానించింది బీజేపీ నాయకులను దుయ్యబట్టారు. రాజ్యాంగ పరిరక్షణ మన బాధ్యతగా అందరూ ముందుకు వెళ్ళాలని, జై బాపు జై భీం జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం ఈ నెల 20 వ తేదీ నుండి సరికొత్త రూపంలో ముందుకు వెళ్తుందని, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ నాయకులపై ఉంది అని అన్నారు.ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను, పేరును రూపుమాపాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని తిప్పి కొట్టాలనీ,రేపు అన్ని విభాగాల అధ్యక్షులు తమ వంతుగా 5 గురుని తీసుకువచ్చి అంబేద్కర్ విగ్రహానికి భారీగా పాలాభిషేకం చేయాలని,మరొక్క సారి నగర ప్రజలకు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంత రెడ్డి రాజా రెడ్డి, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి,రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్,జిల్లా %ంఎ% సెల్ అధ్యక్షులు లింగం,జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ జావేద్ అక్రమ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నాకర్,పిసిసి మాజీ కార్యదర్శి రామ్ భూపాల్,నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి,నగర %ంఎ% సెల్ అధ్యక్షులు వినయ్,మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష, తంబకు చంద్రకళ,గాజుల సుజాత,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసా,యూత్ కాంగ్రెస్ నాయకులు సుమన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ, విజయోత్సవ సన్నహక సమావేశానికి ఉమ్మడి మండలాల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు...

### - మాజీ ఎంపిటిసి ఫారూక్.

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14.కోటగిరి మండల కేంద్రంలో ఏత్తోండ మాజీ ఎంపీటీసీ ఫారూక్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో ఫారూక్ మాట్లాడుతూ..... ఏప్రిల్ 15న మంగళవారం నాడు బాన్స్ వాడ పట్టణంలోని భారత్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ, విజయోత్సవ సన్నహక సమావేశానికి ఉమ్మడి మండలాల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో సమావేశానికి తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య



అతిధులుగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పాల్గొంటున్నారని ఆయన పాత్రికేయుల సమావేశంలో తెలిపారు. ఈ సమావేశానికి ఉమ్మడి మండలాల కార్యకర్తలు నాయకులు బిఆర్ఎస్ పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# కామారెడ్డి లో ఘనంగా అంబేద్కర్ జయంతి



కామారెడ్డి ,ఏప్రిల్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) బీజేపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో జిలా కేంద్రంలోని అశోక్ నగర్ వాసవి ఉన్నత పాఠశాల వద్ద ఉన్న మహనీయుని విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం బీజేపీ నాయకులు భారత రాజ్యాంగ పీఠిక ను చదివి ప్రతిజ్ఞ చేయటం జరిగిందిఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని, అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనివ్వకుండా ముంబైకి వారి పార్థివదేహాన్ని తరలించి, ఆ తరలింపుకయ్యే విమాన ఛార్జీల బిల్లులు చెల్లించాలని అంబేద్కర్ సతీమణి కి బిల్లులు పింపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని గుర్తు చేశారు.శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనా విధానాన్ని బలపరిచిన అంబేద్కర్ కు, ఆయన ఆలోచనలకు భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేయడంతో పాటు, దళితుడైన రామ్ నాథ్ కోవింద్ ను, ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్ము రాష్ట్రపతి చేసిందనీ అన్నారు. అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ కు భారతరత్న కోసం బిజెపి కృషి చేసిందనీ, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు మోదీ ప్రభుత్వం తమ కేబినెట్ లో చోటు కల్పించిందనీ అన్నారు. అంబేద్కర్ కలలను సాకారం చేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పరిచయం చేసిందనీ కొనియాడారు.

# ఘనంగా డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

## - మండల మాల సంఘం ఆధ్వర్యంలో...

తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14. కోటగిరి మండల కేంద్రంలోని డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల మాల సంఘం అధ్యక్షులు దండు భూమేష్ ఆధ్వర్యంలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ. జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాల సంఘం ఎమ్మార్పీఎస్ కాంగ్రెస్ పార్టీ బిజెపి పార్టీ నాయకులు పి ఆర్ టి యు ఉద్యోగ సంఘాల నాయకులు గ్రామపంచాయతీ మండల యూనియన్ అధ్యక్షురాలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ వేడుకల సందర్భంగా పలువురు మాట్లాడుతూ... అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు ఆయన ఒక్క వర్గానికి చెందినవారు కాదని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత గొప్ప మేధావి అని కొనియాడారు. నేడు భారతదేశ ప్రజలు ఇంత స్వేచ్ఛ సమానత్వంతో భారతదేశంలో జీవించగలుగుతున్నారంటే ఆయన రచించిన రాజ్యాంగమే అని గుర్తు చేశారు. ఆయన ఎన్నో అవమానాలను భరించి భారత దేశ ప్రజల కోసం సమాన హక్కులను కల్పిస్తూ రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి అని గుర్తు చేశారు. మహిళ ఉద్యోగులకు ప్రసూతి సెలవులు కల్పించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. దేశంలోని అన్ని వర్గాల వారికి ఆర్థిక సామాజిక న్యాయ రాజకీయ రంగాల్లో సమన్వయం ఉండాలని భావితరాల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని అతిపెద్ద రాజ్యాంగాన్ని రచించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయాలను సాధిద్దాం ఆలోచన ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ గైక్వాడ్ హనుమంతు సహకార సంఘం అధ్యక్షులు కూచి సిద్దు కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాధర్ దేశాయ్ కొట్టం మనోహర్






సలీం బర్ల మధు తేళ్ల రవికుమార్ బిజెపి నాయకులు కోనేరు శశాంక్ వేముల నవీన్ మోహన్ రావు ఉద్యోగ సంఘాల మండల పి ఆర్ టి యు నాయకులు వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు బాన్సువాడ డివిజన్ అధ్యక్షులు మీర్జాపూర్ సాయన్న మాల సంఘం అధ్యక్షుడు దండు భూమేష్, నాయకులు బ్యాగరి రాములు, పుప్పల సైదయ్య పుప్పల సాయి శివ శంకర్ మోరే జీవన్ గోపాలకృష్ణ పాల గంగారం జంగం సాయిలు పాల సాయికుమార్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పోచీరాం శ్రీకాంత్ శ్రీనివాస్ విజయ్ వివిధ గ్రామాల అంబేద్కర్ సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి సందర్భంగా 135 యూనిట్ల రక్తసేకరణ

## - రక్తదానానికి యువత ముందుకు రావడం అభినందనీయం

## - జిల్లా అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్

కామారెడ్డి ఏప్రిల్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి ) కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్),అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో మొట్టమొదటిసారిగా రాష్ట్ర చరిత్రలో అంబేద్కర్ జయంతి సందర్భంగా 135 యూనిట్ల రక్తాన్ని సేకరించి ఆదర్శంగా నిలవడం జరిగింది అని కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్ తెలియజేశారు. రక్తదానం చేసిన రక్తదాతలకు ప్రశంస పత్రాలను అందజేసి అభినందించడం జరిగింది.రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని మానవతా దృక్పథంతో రక్తదానానికి ముందుకు వచ్చిన రక్త దాతలకు,ఈ శిబిరం విజయవంతం చేయడానికి సహకరించిన డాక్టర్ బాలు,జమీల్ హైమాద్,శివాజీ లకు తలసేమియా పురస్కారాలను అందజేసి సన్మానించడం జరిగింది. ఈ శిబిరంలో పాల్గొని రక్తదాతలను అభినందించడమే కాకుండా రక్తదానం చేసిన ఎంఈఓ రామస్వామి,ఎస్సై వెంకటేశ్వర్లు ఎల్లారెడ్డి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నిజాం,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కపిల్ రెడ్డి లను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ లు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలోనే ఒక మండలంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా 135 యూనిట్ల రక్తాన్ని ఇప్పటివరకు ఎక్కడ సేకరించడం జరగలేదని అలాంటి గొప్ప సేవా కార్యక్రమానికి ముందుకు వచ్చి రక్తదానం చేసిన వారందరికీ,జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన అంబేద్కర్ యువజన సంఘాల ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు.ఈ రక్తదాన శిబిరానికి జ్యూస్ బాటిల్లను అందజేసిన వాటర్ బాటిల్ లను అందజేసిన ముస్త్యాల రమేష్ సార్ మరియు ఐవిఎఫ్ కల్చరల్ విభాగం డివిజన్ చైర్మన్ వందనపు శైలేందర్,ఏంఎన్సి డిప్యూటీ మేనేజర్ చింతల సరిత కు ప్రత్యేక కృతజ్ఞతలు నిర్వాహకులు తెలియజేశారు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నాలుగు వేల యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించడం జరిగిందని, భారతదేశంలోనే తలసేమియా చిన్నారులకు అత్యధిక యూనిట్ల రక్తాన్ని సేకరించిన ఘనత కూడా కామారెడ్డి జిల్లాకి దక్కిందని దీనికి గాను ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో కూడా చోటు తగ్గించుకోవడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేదప్రకాష్, అద్యక్షులు జమీల్,ఉపాధ్యక్షులు వెంకటరమణ,ఎర్రం చంద్రశేఖర్, ఎస్సీ సెల్ ఎల్లారెడ్డి



నియోజకవర్గ అధ్యక్షులు గైని శివాజీ,మాజీ సర్పంచ్ సంజీవులు,మాజీ ఏఎంసీ చైర్మన్ శ్యామ్ రావు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు అధ్యక్షులు కొంగల వెంకటి,వ్యవసాయ మార్కెట్ కమిటీ మండల చైర్మన్ నల్లవెల్లి కపిల్ రెడ్డి,సేవాదళ్ సంఘ జిల్లా అధ్యక్షుడు లింగాగౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్ రెడ్డి,యూత్ సభ్యులు చిరంజీవి, మహిపాల్,సంతోష్,సంజీవులు,సురేష్,రవి,టిఎన్ జీవో జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్ రెడ్డి,టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు లింగం,డిటిఎఫ్ అధ్యక్షులు ప్రభాకర్,కార్యదర్శి దేవ్లా జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ మండలాల అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు

# కోటగిరి ఏఎంసీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి



కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14. కోటగిరి మండలంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలోఅంబేద్కర్ జయంతి వేడుకలు చైర్మన్ గైక్వాడ్ హనుమంతు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఏఎంసి చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడిన మహా గొప్ప వ్యక్తి భారతరత్న బాబా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. నేడు ఈ ఏఎంసీ చైర్మన్ పదవిని అనుభవిస్తున్నానంటే ఆయన రిజర్వేషన్ కల్పించిన పుణ్యమే అని గుర్తు చేశారు. భారత రాజ్యాంగం రచించిన మహా గొప్ప వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు అనిల్ కులకర్ణి డైరెక్టర్లు మాల సంఘం నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో ఘనంగా అంబేద్కర్ జయంతి...

కామారెడ్డి ,ఏప్రిల్ 14,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) బీజేపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో జిలా కేంద్రంలోని అశోక్ నగర్ వాసవి ఉన్నత పాఠశాల వద్ద ఉన్న మహనీయుని విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం బీజేపీ నాయకులు భారత రాజ్యాంగ పీఠిక ను చదివి ప్రతిజ్ఞ చేయటం జరిగిందిఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని, అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనివ్వకుండా ముంబైకి వారి పార్థివదేహాన్ని తరలించి, ఆ తరలింపుకయ్యే విమాన ఛార్జీల బిల్లులు చెల్లించాలని అంబేద్కర్ సతీమణి కి బిల్లులు పింపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని గుర్తు చేశారు.శ్యామా ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనా విధానాన్ని బలపరిచిన అంబేద్కర్ కు, ఆయన ఆలోచనలకు భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేయడంతో పాటు, దళితుడైన రామ్ నాథ్ కోవింద్ ను, ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్ము రాష్ట్రపతి చేసిందనీ అన్నారు. అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ కు భారతరత్న కోసం బిజెపి కృషి చేసిందనీ, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు మోదీ ప్రభుత్వం తమ కేబినెట్ లో చోటు కల్పించిందనీ అన్నారు. అంబేద్కర్ కలలను సాకారం చేస్తూ బడుగు బలహీన వర్గాల ప్రజలకు మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పరిచయం చేసిందనీ కొనియాడారు.



# అగ్నిమాపక కేంద్రంలో కమాండర్ పరేడ్





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-14అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా సోమవారం మొదటి రోజు నిజామాబాద్ అగ్నిమాపక కేంద్రంలో కమాండర్ పరేడ్ నిర్వహించారు.ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారి నర్సింగ్ రావు మాట్లాడుతూ..1944లో బొంబాయి డాక్ యార్డులో అగ్నిప్రమాదం సంభవించిన సమయంలో మంటలార్పుతున్న అగ్నిమాపక సిబ్బంది 66 మంది విధి నిర్వహణలో మరణించారని తెలిపారు.వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రతి ఏడాది ఏప్రిల్14న నివాళులర్పించి, కమాండర్ పరేడ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-14తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్... కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డా.ఆర్.భూపతి రెడ్డి మరియు ఇట్టి కార్యక్రమ ఇన్చార్జ్ అండ్ ఎమ్మెల్సీ బలుమూరి వెంకట్, తో కలిసి పాల్గొన్న నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల ఐ డి సి ఎం ఎస్ చైర్మన్ బాదావత్ తారచంద్ నాయక్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఏఐసీసీ, పిసిసి ఆదేశానుసారం ఈరోజు కార్యక్రమంలో భాగంగా నిజామాబాద్ జిల్లాలోని ఖానాపూర్ మరియు కాలురు గ్రామంలో మన దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం మన నినాదం జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్... నినాదం చేస్తూ గ్రామంలో నాయకులతో కార్యకర్తలతో కలిసి నినాదాలు చేస్తూ పాదయాత్ర చేయడం జరిగింది.అలాగే గ్రామంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి నినాదాలు చేయడం జరిగింది.తదనంతరం గౌరవ పెద్దలు మాట్లాడుతూ మన కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ , రాహుల్ గాంధీ గారు మన దేశాన్ని కాపాడుకుంటూ వస్తే కాని మన భారతదేశం నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటుంది. గత పదేళ్లుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి మన రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ



అప్రజస్వామ్య పాలన సాగిస్తుంది. పెద్దస్వామ్య వ్యవస్థను గౌరవించాల్సిన పాలకులే నేడు నాశనం చేస్తున్నారు.అందుకే మన రాజ్యాంగాన్ని కాపాడుకుందాం మనకు అహింస శాంతి సిద్ధాంతాలను అలవరించిన మన మహాత్ముడు అయినటువంటి జాతిపిత మహాత్మా గాంధీ గారిని స్మరించుకుందాం. అలాగే రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందాం అందుకే జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్... నినాదాలతో ఉద్యమిద్దాం.అద్భుతమైన దేశ సంపదను సృష్టిస్తున్నాం. రైతులుగా, కార్మికులుగా, విద్యార్థులుగా,మేధావులుగా, సైనికులుగా, సేవకులుగా భారతదేశాన్ని సృజనాత్మకంగా మార్గంలో పయనింప చేస్తున్నాం. భారతీయులం మేమే



భారతదేశం. అందుకే మన దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం మన నినాదం జై బాపు.. జై భీమ్.. జయ సంవిధాన్..ఇట్టి కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర సహకార సంఘాల చైర్మన్ అండ్ డిసిసి అధ్యక్షులు శ్రీ మానాల మోహన్ రెడ్డి,నూడా చైర్మన్ కేశ వేణు, పిసిసి డెలిగేట్ శేఖర్ గౌడ్, డిసిసి డెలిగేట్ భాస్కర్ రెడ్డి ,నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ లింగం ,సినియర్ నాయకులు బాగా రెడ్డి, మాజీ ఐ డి సి ఎం ఎస్ చైర్మన్ మునిపల్లి సాయరెడ్డి , మాజీ డిచ్పల్లి ఎంపీపీ కంచెట్టి గంగాధర్ , డిచ్పల్లి సొసైటీ చైర్మన్ రామచందర్ ,ఎస్టీ సెల్ అధ్యక్షులు కేతావత్ యాదగిరి నాయక్ ,మాజీ సర్పంచ్ సంతోష్ రెడ్డి ,గుండారం పి.ఎ.సి.ఎస్ చైర్మన్ దాసరి శ్రీధర్ , నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ థామస్ స్కూల్ లో అంగరంగ వైభవంగా గ్రాడ్యువేషన్ డే వేడుకలు

**- ఆకట్టుకున్న పలు సాంస్కృతిక కార్యక్రమాలు**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14:- ప్రాథమిక విద్య విద్యార్థులకు చాలా కీలకమైనదని వారికి అవగహాన కల్పించడానికై అన్ని రకాలుగా సమాచారం అందించాలని తద్వారా వారికి విషయాల సులభంగా అర్ధమవుతాయని స్థానిక సెయింట్ థామస్ స్కూల్ సోమవారం యుకేజీ విద్యార్థులకు గాడ్యువేషన్ డే పేరుతో నిర్వహించబడిన ప్రశంస పత్రాల పంపిణీ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ సెబెస్టియన్ అబ్రహం ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ రకాలుగా సమాచారం అందించాలని వారికి పరిశోధనాత్మంగా సమాచారం అందించి ఆసక్తి పెంపొదించాలని కోరారు. ప్రాథమిక విద్యలో చాలా విషయాలు ఉంటాయని వాటిని విద్యార్థులకు వివిధ రకాలుగా ఆసక్తి పెంపొదించే విధంగా మరియు పోటీతత్వం పెరిగేలా విద్యనందించాలని చెప్పారు. వివిధ సందర్భాలను విశ్లేషించి ముందుంజలో ఉండే విధంగా ప్రేరేపించాలని సూచించారు. తల్లితండ్రులు కూడా పిల్లలకు వివిధ విషయాలను చాలా సృజనాత్మకంగా, వినూత్నంగా తెలియపర్చి అగ్రగామిగా నిలిపి ఆదర్శంగా ఉండాలని కోరారు. నేడు వివిధ అభివృద్ధి చెందిన దేశాలు సైతం చాలా ఉత్తమమైన భోధన పద్ధతులను అవలంభిస్తూ అభివృద్ధిని రెట్టింపు చేస్తూన్నదని చెప్పారు. తరగతి గదుల్లో విద్యార్థులకు చాలా విషయాలు తెలియపరిచేవి ఉంటాయని అందుకు అనుగుణంగా ఉపాధ్యాయులు కూడా మారి విద్యార్థులకు వివిధ విషయాల పట్ల అవగహాన కార్యక్రమాలు నిర్వహించి ముందుకు కొనసాగలని చెప్పారు. సెయింట్ థామస్ విద్యా సంస్థల్లో యుకెజీ పూర్తి చేసిన విద్యార్థులకు ప్రతిభావంతులకు పత్రాలను సమర్పించే విధంగానే చిన్నారులకు ప్రతాలను అందచేయడం జరిగిందని తెలిపారు. విశ్వవిద్యాయాల్లో విద్యార్థులకు ఏ విధంగా గ్రాడ్యువేషన్ కార్యక్రమాన్ని అదే రీతిలో చాలా చక్కగా నిర్వహించడం జరుగుతుందని హార్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో విద్యర్థులకు ప్రాథమికంగా పరీక్షను నిర్వహించి ప్రతిభ ఆధారంగా పత్రాలను ప్రధానం చేయడం జరుగుతుందని చెప్పారు.వేడుకల సందర్భంగా విద్యార్థులు ఆలపించిన రైమ్స్, స్టోరీస్, పజల్స్వివిధ ఫన్నీ గేమ్స్ కార్యక్రమానికి వన్నె తెచ్చా యి. ఈ కార్యక్రమంలో పాఠశాల



ప్రిన్సిపాల్ సెబెస్టియన్ అబ్రహం, వైస్ ప్రిన్సిపాల్ జోసెఫ్, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ సుచిత, ఉపాధ్యాయులు, తల్లితండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిమండల్ లో అంబేద్కర్ జయంతి సంబరాలు



నిర్మల్ ( ఆర్ సి ) ఏప్రిల్ 14 తెలంగాణ పత్రిక మామడ మండలంలోని పరిమండల్ గ్రామం లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి యూత్ ప్రెసిడెంట్ సంజీవ్ జెండా ఆవిష్కరణ చేశారు, మమడ మండల ప్రెసిడెంట్ జయసింగ్ గారు సర్పంచ్ దశరథ్, మాజీ ఎంపీటీసీ అన్వర్, గ్రామ నాయకులూ వెంకట్, బర్కమ్ మహేందర్, సంతోష్,సతీష్, డాక్టర్ అశోక్, గణేష్, ప్రేమ్, నవీన్ తదితరులు పూల మాల లు వేసి కొబ్బరి కాయలు కొట్టారు. అనంతరం గ్రామ నాయకులు మహిళలు యువతి యువకులు నృత్యాలు చేస్తూ భారీగా ర్యాలీ చేశారు. మమాడ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## మునిపెల్లిలో ఘనంగా అంబేడ్కర్ జయంతి



నిర్మల్ ( ఆర్ సి ) ఏప్రిల్ 14 తెలంగాణ పత్రిక లక్ష్మణ్ చందా మండలంలోని ముని పెల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతికార్యక్రమంలో నాయకులు కమల్ కోట వెంకట్ రెడ్డి,రాంపెల్లి రమేశ్,గురాల లింగారెడ్డి,నూతికాడి చిన్న రాజ రెడ్డి,కమల్ కోట రాజా రెడ్డి,షేక్ నద్పి అమీర్,యువకులు మేదరి భూమెష్,అచ్చ రాజేశ్వర్,ఈరది గంగాధర్,కుంటాల అరుణ్,సంతోష్, రాము, ాయిక్రిష్ణ,హరీష్,డింపుల్,రాజు,సిద్ధు,శివ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో "రాజ్యాంగ నిర్మాత" డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**- సామాజిక సమానత్వం, న్యాయం, మానవ హక్కుల పరిరక్షణకు నిలువెత్తు ప్రతిరూపం**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14:- సామాజిక సమానత్వం, న్యాయం, మానవ హక్కుల పరిరక్షణకు నిలువెత్తు ప్రతిరూపండా. బాబాసాహెబ్ అంబేద్కర్ అని స్థానిక శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారంభారతరత్న, రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ పై ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, అధికారులు, నాయకులు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశ చరిత్రలో మరిచిపోలేని మహానాయకులని, అణచివేతల నుంచి ప్రజలను విముక్తి చేయాలన్న తపనతో ఆయన సాగించిన ఉద్యమం భవిష్యత్ తరాలకు మార్గదర్శిగా నిలుస్తోందని తెలిపారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ప్రపంచానికే మార్గదర్శకమైన భారత దేశ రాజ్యాంగాన్ని రూపొందించారని, ప్రపంచ మేధావులలో అంబేద్కర్ ముందు వరుసలో నిలుస్తారని అన్నారు. రాజ్యాంగాలు మనుగడలో ఉ



న్నంతకాలం అంబేద్కర్ పేరు చిర స్థాయిలో నిలుస్తుందని తెలిపారు. భారత రాజ్యాంగం నేటికీ ఇంత పటిష్టంగా ఉందంటే దానికి కారణం అంబేద్కర్ కృషియేనని అన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కుల వల్లనే నేడు బడుగు, బలహీన వర్గాల ప్రజలు సైతం అన్ని రంగాలలో రాణించగలుగుతున్నారని తెలిపారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం రూపొందించడంలో బి. ఆర్ అంబేద్కర్ ముఖ్య భూమిక పోషించారని తెలిపారు. ఆనాడు దేశంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న అసమానతలు రూపుమాపాలనే ఉద్దేశంతో రాజ్యాంగంలో వారి హక్కులు పొందుపరచారని తెలిపారు. పేద కుటుంబంలో జన్మించి,



ఎన్నో ఉన్నతమైన చదువులు చదివి, ప్రపంచమే గర్వించదగ్గ గొప్ప మేధావిగా అంబేద్కర్ వెలుగొందారని తెలిపారు. సమాజంలో ఉన్న అసమానతలు తొలగించేందుకై అనుక్షణం పోరాడారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అంబేద్కర్ ను మార్గదర్శకంగా తీసుకొని, వారు చూపిన బాటలో నడుస్తూ వారి ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్ గౌడ్, శంకర్, శ్రీనివాస్, లత, అధికారులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాల భాగంగా నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల చేతులమీదుగా బ్రోచర్ ఆవిష్కరణ





నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14:- ఏప్రిల్ 14 నుంచి ఏప్రిల్ 20వ తారీకు వరకు జరగబోవు అగ్నిమాపక వారోత్సవాలో బాగంగా ఈ రోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఈ వారోత్సవాలకు సంబంధించిన గోడ ప్రతులు మరియు బ్రౌచర్ లను నిర్మల్ ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. అగ్ని ప్రమాదాలలో అసువులు బాసిన అగ్నిమాపక సిబ్బంది స్మారకార్థము ప్రతి సంవత్సరం అగ్నిమాపక వారోత్సవాలు వారు నిర్వహిస్తారు. అగ్ని ప్రమాదాల నివారణ కొరకు ఆసుపత్రులలో సినిమా థియేటర్లు గ్యాస్ గోడౌన్స్ వివిధ పరిశ్రమలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో వివిధ పబ్లిక్ ప్లేసెస్ లో అపార్ట్మెంట్లలో నివసించే ప్రజలకు వివిధ షాపింగ్ కాంప్లెక్స్ లలో పనిచేసే సిబ్బందికి అగ్ని ప్రమాదాలు జరగకుండా ఏ విధంగా నివారణ చర్యలు చేపట్టాలో అగ్ని మాపక సిబ్బంది వివరిస్తారు. ప్రజలు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ శ్రీ డి ప్రభాకర్ గారు నిర్మల్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బి రాజలింగం. సిబ్బంది అజయ్ కుమార్, సునీల్ హుస్సేన్, సుభాష్ పాల్గొన్నారు.

# ఉట్నూర్ లో ఘనంగా డా: బిఅర్ అంబేద్కర్ జయంతి

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 14 :-బోథ్,ఉట్నూర్ మండల్ దంతానపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. టీపీసీసీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ మొహమ్మద్ ముబీన్ మాట్లాడుతూ ..అణగారిన వర్గాల సంక్షేమం, మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాధ్యం చేసిన అంబేద్కర్ రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి అని గుర్తుచేశారు. మహాశయుని ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభ్యున్నతి కోసం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలతో సామాజిక న్యాయం కోసం అవిరాళ కృషి చేస్తోందని చెప్పారు.డాక్టర్ అంబేద్కర్ పేరిట నాలెడ్జ్ సెంటర్లు, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ద్వారా నాణ్యమైన విద్యను, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బాబాసాహెబ్



స్వప్నాలను నిజం చేయడానికి అందరూ కలిసి కృషి చేదాం.. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు లింగంపల్లి చంద్రయ్య,మాలమహానాడ్ జాతీయ ప్రధానకార్యదర్శి డా దాసండ్ల ప్రభాకర్, మాజీ సర్పంచ్ భీమన్న,గ్రామ అధ్యక్షులు షరీఫ్,ప్రవీణ్ మరియు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రౌడీయిజాన్ని ఉక్కు పాదంతో అణిచి వేస్తాం

**- జిల్లాలో రౌడీయిజానికి స్థానం లేదు**

**- చాకు తో బైక్ పై ప్రదర్శనలు చేసిన షేక్ సలీం ఏ క్రైంచి సలీం అరెస్ట్.**

**- చాకులు నోట్లో పెట్టుకుని ప్రజలను భయభ్రాంతులను గురిచేసి, డబ్బులు వసూలు చేసిన క్రైంచి సలీం అరెస్ట్.**

**- రౌడీలు ప్రవర్తనలు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవు.**

**అదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 14 :-ఆదిలాబాద్ జిల్లాలో రౌడీయిజానికి తావు లేదని, రౌడీలు రౌడీయిజం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలియజేశారు. ఆదివారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ నందు షేక్ సలీం (అలియాస్ ) క్రైంచి సలీం పై సోషల్ మీడియాలో బైక్ పై నోట్లో కత్తి పెట్టుకొని ప్రదర్శనలు చేస్తూ వీడియోలు పోస్ట్ చేసిన కారణంగా కేసు నమోదు చేయబడిందని, నోట్లో కత్తులు పెట్టుకొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, కత్తులతో ప్రజల వద్దల డబ్బులు వసూలు వసూలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి హెచ్చరించారు. ఈరోజు ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు రౌడీయిజాన్ని ప్రదర్శించిన షేక్ సలీం ఏ క్రైంచి సలీం %వా/శీ% షేక్ సర్దార్ పై %జతీ.అశీ 103/25 బ/౦



25(1వా) చాతీఎం చాష్, ంవష 308(5),351(3) దీచీూ, ంవష 67 శీట ×ు ఖష్% తో కేసు నమోదు చేయబడిందని, అతని వద్దనుండి చాకు స్వాధీనం చేసుకొని అతనిపై అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఇతనిపై ఇదివరకే ఏడు కేసులలో ముద్దాయిగా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో 2019 సంవత్సరంలో హత్య కేసు నందు, 2025 సంవత్సరం రూరల్ పోలీస్ స్టేషన్ నందు దొంగతనం కేసు, ఆమ్స్ యాక్టర్ నందు కేసులు నమోదు చేయబడి ఉన్నవని తెలియజేశారు. రౌడీయిజం పై ఉక్కు పాదం మోపాలన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు రౌడీలు సత్ప్రవర్తనతో మెలగాలని ఎలాంటి రౌడీయిజాన్ని నిర్వహించకుండా ఉండాలని తెలిపారు. లేనియెడల కటకటాల పాలు కావలసిన అవసరం ఉంటుందని గుర్తు చేశారు.

# జిల్లా షెడ్యూలు కులాల సంక్షేమ-శాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు

నిర్మల్ జిల్లా (ప్రతినిధి) తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14:- అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని, సోమవారం పట్టణంలోని అంబేద్కర్ భవనంలో భారత రాజ్యాంగ కర్త, భారతరత్న, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ చిత్రపటానికి పలువులు అధికారులు, కుల సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ, అంబేద్కర్ గొప్పతనాన్ని తెలియజెప్పారు. అంబేద్కర్ జీవిత చరిత్ర, భారత దేశానికి ఆయన చేసిన సేవలను జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ, సంస్కృతిక సారధి కళాకారుల ఆటపాటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూలు కులాల సంక్షేమ అధికారి రాజేశ్వర్ గౌడ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకరయ్య, బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది, సంఘాల నాయకులు, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# పాత పద్ధతిలోనే ఇంటర్ అడ్మిషన్స్...!




హైదరాబాద్, : తెలంగాణలో ఈసారి కూడా పాతవిధానంలోనే ఇంటర్ ప్రవేశాలు కల్పించనున్నారు. రాష్ట్రంలోని ఇంటర్ కాలేజీల్లో ప్రవేశాలకు వచ్చే విద్యాసంవత్సరం (2025-26) నుంచి ఆన్‌లైన్ విధానం అమలు చేయాలని విద్యాశాఖ భావించిన సంగతి తెలిసిందే. అయితే ఆన్‌లైన్ విధానం అమలు చేయాలంటే ప్రైవేట్ జూనియర్ కళాశాలలకు గ్రేడింగ్ ఇవ్వాల్సి ఉంటుంది. అదేవిధంగా ఒక్కో కళాశాలకు ఫీజు నిర్ణయించాల్సి ఉంటుంది. ఆ దిశగా ఇప్పటివరకు ఎలాంటి కసరత్తు జరగలేదు. దీంతో అది కష్టమని ఇంటర్‌బోర్డు నిర్ణయానికి వచ్చింది. ఒకవేళ ప్రభుత్వం ఫీజులు నిర్ణయించినా తాము జేఈఈ, ఎప్‌సెట్, నీట్ తదితర పోటీపరీక్షలకు కూడా శిక్షణ ఇస్తామని, హాస్టళ్లు ఉన్నా యని, ఫీజులను ఎలా నిర్ణయించారంటూ కళాశాలలు న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం ఉంది. దీన్ని పరిగణనలోకి తీసుకున్న ఇంటర్ బోర్డు.. వచ్చే విద్యా సంవత్సరానికి పాత విధానమే కొనసాగించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ధ్రువీకరించారు.తెలంగాణలో డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాలను దోస్త్ (ఆూ) విధానం ద్వారా నిర్వహిస్తున్న సంగతి విదితమే. అయితే ఇంటర్ ప్రవేశాలకు కూడా ఇదే తరహాలో 'జోస్ట్ (ఏూ)' ద్వారా ఆన్‌లైన్ అడ్మిషన్ ప్రక్రియ 2025 విద్యాసంవత్సరం నుంచి ప్రారంభిం చాలని ఇంటర్మీడియట్ బోర్డ్ కసరత్తు చేస్తోంది. పదోతరగతిలో ఈ సారి గ్రేడింగ్ విధానం ఉండదు. గతంలో మాదిరిగానే మార్కులతో ఫలితాలను ప్రకటించనున్నారు. ఆన్‌లైన్ అడ్మిషన్ల కోసమే మార్కుల విధానాన్ని ప్రవేశపెట్టినట్లు తెలుస్తోంది. జోస్ట్ విధానంలో 10వ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులు జూనియర్ కళాశాలలను ఆన్‌లైన్‌లో ఆప్షన్లు పెట్టుకోవచ్చు. అలాగే మెరిట్ ఆధారంగానే సీట్లను కాలేజీలను కేటాయిస్తారు. తెలంగాణలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలకు అనుబంధ గుర్తింపు ఇచ్చేందుకు ఇంటర్ బోర్డు ఏప్రిల్ 3న నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రంలోని కాలేజీలు షెడ్యూల్ గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య ఒక ప్రకటనలో తెలిపారు. కాలేజీలు ఇంటర్‌బోర్డు అనుబంధ గుర్తింపు పొందాకే నడపాల్సి ఉంటుంది. కొత్త కాలేజీల ఏర్పాటుకు అనుమతితోపాటు, ఇప్పటికే నడుస్తున్న కాలేజీలకు గుర్తింపును ఇవ్వడంతోపాటు, వీటిల్లో అదనపు సెక్షన్లకు ఏటా అనుబంధ గుర్తింపును పునరుద్ధరిస్తుంటారు. అకడమిక్ క్యాలెండర్ ప్రకారం విద్యార్థులకు తరగతులు ప్రారంభమయ్యే నాటికి అనుబంధ గుర్తింపు జారీ ప్రక్రియ ముగియాల్సి ఉంటుంది. సంబంధిత కళాశాలల యాజ మాన్యాలు ఏప్రిల్ 5 నుంచి మే 4 వరకు ఎలాంటి ఆలస్య రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఆలస్య రుసుంతో జూన్ 8 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టంచేశారు. అయితే గృహ, వాణిజ్య సముదాయాల పరిధిలో నడుస్తు న్న 217 ప్రైవేట్ జూనియర్ కళాశాలలపై నిర్ణయాన్ని ప్రకటించలేదు. కళాశాల భవన రిజిస్ట్రేషన్ డీడ్ లేదా లీజు డీడ్, అప్రూవ్డ్ బిల్డింగ్ ప్లాన్, ఫైర్ సేఫ్టీ ఎన్‌వోసీ, కార్పస్ ఫండ్, స్ట్రక్చరల్ సౌండ్‌నెస్ సర్టిఫికెట్, శానిటరీ సర్టిఫికెట్, బోధనా సిబ్బంది డాక్యుమెంట్లు, ఆటస్థలం డాక్యు మెంట్లను దరఖాస్తుతోపాటు సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తు సమయంలో అవసరమయ్యే సర్టిఫికేట్లు..: వ్యాలీడ్ బిల్డింగ్ ఓనర్‌షిప్/రిజిస్టర్డ్ లీజ్ డీడ్ ఆఫ్ కాలేజ్ బిల్డింగ్. బిల్డింగ్ ప్లానింగ్ అప్రూవల్ సర్టిఫికేట్. ఫైర్ సేఫ్టీ సర్టిఫికేట్/ ఫైర్. వ్యాలీడ్ ఎఫ్‌డీఆర్ (కార్పస్ ఫండ్). స్ట్రక్చరల్ సౌండ్‌నెస్ సర్టిఫికేట్. శానిటరీ సర్టిఫికేట్. టీచింగ్ స్టాఫ్ డాక్యుమెంట్లు. ప్లే గ్రౌండ్ సంబంధిత డాక్యుమెంట్లు. ముఖ్యమైన తేదీలు..: ఆలస్య రుసుము లేకుండా దరఖాస్తుకు అవకాశం: 04.05. 2025. రూ.1,000 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరితేది: 11.05.2025. రూ.5,000 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరితేది: 18.05.2025. రూ.10,000 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరితేది: 25.05.2025. రూ.15,000 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరితేది: 01.06.2025. రూ.20,000 ఆలస్య రుసుముతో దరఖాస్తుకు చివరితేది: 08.06.2025

## అణగారిన వర్గాల ఆరాధ్యదైవం

# ఆశాజ్యోతి అంబేద్కరుడు

### అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### మాజీ సర్పంచ్ సలహాదారుడు వల్లంపట్ల ప్రవీణ్



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఏప్రిల్ 14: అణగారిన వర్గాల ఆరాధ్యదైవం ఆశాజ్యోతి ప్రపంచంలో కెల్ల అంత్యంత మేధావి,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మాజీ సర్పంచ్ సలహాదారుడు వల్లంపట్ల ప్రవీణ్ అన్నారు.(టీచర్ ).అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా వేములపల్లి మండల పరిధిలోని ఆమనగల్లు మహారాజుల కాలనీ లో సోమవారం నాడు అంబేద్కర్ ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పి ంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట్టడుగు స్థాయి నుండి అనేక వడిడుగులు ఎదుర్కొంటు ప్రపంచంలోనే గొప్ప వ్యక్తిగా ఎదిగిన అంబేద్కర్ అందరికీ ఆదర్శమన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలి చిన వ్యక్తి ఆయన ఆశయ సాధన కోసం అందరు కృషి చేయాలన్నా రు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్మించి దేశ భవిష్యత్తుకు దిక్సూచిగా నిలిచి ప్రపంచ మేధావిగా పేరుందిన వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ ఆయన అడుగుజాడల్లో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుంద న్నారు.జయంతి సందర్భంగా సుమారు 100 మందికి స్వీట్స్, బోంది ప్యాకెట్లు పంచి జయంతి వేడుకలు పండుగలా జరుపుకు న్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కోల సైదులు, మాజీ ఎంపిటిసి వల్లంపట్ల అబ్రహం, కోల పెద్ద సైదులు( ఓ.బి.సి సెల్ మండల అధ్యక్షులు),వల్లంపట్ల కోటయ్య, మెరుగు రమేష్ (పోలీస్), వల్లంపట్ల అశోక్ (టీచర్),వార్డ్ నెంబర్లు మెరుగు జానీ పటేల్ వెంకన్న ముండ్ల కళ్యాణ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మెరుగు.అనిల్ కుమార్,పెరుమా ళ్ళ గోపి, వల్లంపట్ల బిక్షం, ఎర్కచర్ల ప్రేమ్ సాగర్, కొత్తపల్లి వెంకన్న,సైదులు, మామిడి నరేష్ సతీష్, అశోక్ ( టైగర్), కనుక సుందర్, ఎర్కచర్లవెంకన్న,గోపీ కృష్ణ గ్రామ పెద్దలు యువత తదితరులు పాల్గొన్నారు.

# గూగుల్ మీ అన్ని ప్రైవేట్ సంభాషణలు రహస్యంగా వింటుంది...?

- అయితే,మీరు అప్రమత్తంగా ఉండాలి
- వెంటనే ఈ సెట్టింగ్ ఆఫ్ చేయండి.
- లేకపోతే మీ రహస్యాలు లీక్ అవుతాయి..?




తెలంగాణ పత్రిక బ్యూరో, ఏప్రిల్ 14:
మీరు ఒక విషయం గురించి మాట్లాడుతున్నప్పుడు కొంతకాలం తర్వాత దానికి సంబంధించిన ప్రకటనలు లేదా ఇతర కంటెంట్ మీ ఫోన్లో కనిపించడం మీరు ఎప్పుడైనా గమనించారా?మీరు ఇంటర్నెట్ ఉపయోగించడం ప్రారంభించిన వెంటనే,మీరు అదే విషయాలను చూడటం ప్రారంభిస్తారు లేదా ఆ అంశానికి సంబం ధించిన కాల్స్ లేదా సందేశాలు కూడా రావడం ప్రారంభిస్తాయి? అయితే,మీరు అప్రమత్తంగా ఉండాలి. ఈ రోజుల్లో చాలా మంది ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగిస్తున్నారు,వీటిలో గూగుల్ సేవలు ఇప్పటికే యాక్టివేట్ చేయబడ్డాయి. మీరు మీ ఫోన్ లోని కొన్ని ముఖ్యమైన సెట్టింగ్‌లను మార్చకపోతే,మీ ప్రైవేట్ సమాచారం గూగుల్ కి కూడా చేరవచ్చు,మీ వ్యక్తిగత సమాచారం చాలా వరకు బహిర్గతమయ్యే అవకాశం ఉంది.

**గూగుల్ మీ సంభాషణలను ఎలా వింటోంది?**

ప్రతి ఆండ్రాయిడ్ ఫోన్‌లో, దాని సేవలను ఉపయోగించడానికి గూగుల్ ఖాతాతో సైన్ ఇన్ చేయడం తప్పనిసరి.
యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకునేటప్పుడు, వినియోగదారులు తరచుగా ఆలోచించకుండా కెమెరా, కాంటాక్ట్‌లు,లొకేషన,మైక్రోఫోన్ వంటి అనుమతులను ఇస్తారు.గూగుల యొక్క అనేక సేవలు డిఫాల్ట్‌గా ఆన్‌లోనే ఉంటాయని,దీని వలన నిరంతర డేటా సేకరణ జరుగుతుం దని గమనించాలి. మీ ఫోన్ మైక్రోఫోన్‌ను కూడా యాక్సెస్ చేయవచ్చు, దీని వలన గూగుల్ మీ సంభాషణలను వినగల అవకాశం పెరుగు తుంది.ఈ విధంగా సేకరించిన డేటా వ్యక్తిగతీకరించిన ప్రకటనల కోసం ఉపయోగించబడుతుంది.

**ఈ గూగుల్ సెట్టింగ్‌లను వెంటనే ఆఫ్ చేయండి**

మీ ఫోన్ నుండి గూగుల్ ఆడియోను రికార్డ్ చెయ్యకూడదనుకుంటే, క్రింద ఇవ్వబడిన సాధారణ దశలను అనుసరించడం ద్వారా మీరు మీ సెట్టింగ్‌లను మార్చవచ్చు.
మీ ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్‌లో సెట్టింగ్‌లను తెరవండి. క్రిందికి స్క్రోల్ చేసి గూగుల్ నొక్కండి.తరువాత,మీ ప్రొఫైల్ ఫోటోపై నొక్కి, మీ గూగుల్ ఖాతాను నిర్వహించండికి వెళ్లండి.
డేటా %ు% గోప్యతా విభాగానికి వెళ్లండి.వెబ్%ు%యాప్ యాక్టివిటీ ఎంపికను కనుగొని దానిపై నొక్కండి.సబ్‌సెట్టింగ్‌ల లోపల ఆడియో మరియు వీడియో యాక్టివిటీని చేర్చండి కోసం చూడండి. ఈ ఎంపికను తీసివేసి, గూగుల్ నిబంధనలను అంగీకరించండి.

# కేన్స్ చిత్రోత్సవంలో 'హెూమ్ బౌండ్'



ఇషాన్ ఖట్టర్, జాన్వీకపూర్ కీలక పాత్రల్లో నటించిన 'హెూమ్ బౌండ్' చిత్రం ప్రతిష్టాత్మక కేన్స్ అంతర్జాతీయ చిత్రోత్సవంలో ప్రదర్శితం కానుంది. 'అన్ సర్టెన్ రిగార్డ్' కేటగిరిలో ఈ సినిమాను స్క్రీనింగ్ చేయబోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా కళాత్మక విలువలతో రూపొందిం చిన చిత్రాలను ఈ విభాగంలో ప్రదర్శిస్తారు. హైదరాబాద్‌కు చెందిన నీరజ్ ఘైవాన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఆయన తొలిచిత్రం 'మసాన్' (2015) సైతం కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ప్రదర్శనకు ఎంపిక కావడం విశేషం. మే 13 నుంచి 24 వరకు ఫ్రాన్స్ వేదికగా జరగనున్న 78వ కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో 'హెూమ్ బౌండ్' చిత్రాన్ని ప్రదర్శించనున్నా రు. తన సినిమా కేన్స్‌కు ఎంపిక కావడం పట్ల జాన్వీకపూర్ ఇన్‌స్టా వేదికగా ఆనందం వ్యక్తం చేసింది. భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపం చానికి తెలియజెప్పిన క్షణాలివని, ఇది తన బృందం మొత్తానికి దక్కిన గౌరవమని వ్యాఖ్యానించింది. భారతీయ కథల గొప్పదనాన్ని ప్రపంచం గుర్తిస్తున్నదని చిత్ర నిర్మాతల్లో ఒకరైన కరణ్‌జోహార్ అన్నారు.

# మిమ్మల్ని చూస్తే భయమేస్తుంది!



సోషల్‌మీడియా ట్రోలర్స్‌పై అగ్ర కథానాయిక త్రిష ఆగ్రహం వ్యక్తం చేసింది. వారిది విషపూరిత మనస్తత్వమని, అలాంటి వారు రాత్రిళ్లు ప్రశాంతంగా ఎలా నిద్రపోగలుగుతారని ప్రశ్నించింది. 'పనీపాట లేకుండా ఖాళీగా ఉంటూ పిచ్చి పోస్ట్‌లతో కాలక్షేపం చేయడమేనా మీ పని? నిజంగా మిమ్మల్ని చూస్తే భయమేస్తుంది. అలాగే మీతో పాటు ఉండే సన్నిహితులు, స్నేహితుల విషయంలో బాధగా అనిపిస్తు న్నది. పిరికివారు, మానసిక స్థితి సరిగ్గా లేని వారు మాత్రమే అకారణం గా విద్వేషాన్ని ప్రదర్శిస్తారు. మీ అందరికి మంచి బుద్ధిని ప్రసాదించాల ని ఆ దేవున్ని కోరుకుం టున్నా' అని త్రిష ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. గతంలో కూడా సోషల్‌మీడియా తప్పుడు వార్తలపై త్రిష అసహనం వ్యక్తం చేసింది. అజిత్‌తో కలిసి త్రిష నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందు కొచ్చింది. ఈ సినిమాలో త్రిష పర్‌ఫార్మెన్స్‌పై కొందరు ట్రోల్స్ చేశారు. తమిళ అమ్మాయి అయివుండి వేరే వాళ్లతో డబ్బింగ్ చెప్పించడం ఏమాత్రం బాగోలేదని విమర్శలొచ్చాయి. ఈ నేపథ్యంలో ట్రోలర్స్‌ను ఉ ద్దేశించి త్రిష తాజా పోస్ట్ పెట్టిందని అంటున్నారు.

# వేసవి కానుకగా 'హరిహర వీరమల్లు'



పవన్‌కళ్యాణ్ కథానాయకుడిగా, నిధి అగర్వాల్ కథానాయికగా నటించిన చిత్రం 'హరి హరి వీరమల్లు'. చిత్ర నిర్మాణం దాదాపుగా పూర్తయ్యింది. డబ్బింగ్, విఎఫ్ఎక్స్ పనులు కొనసాగుతున్నాయి. ప్రేమ్‌లకు సొబగులు అద్దుతూ, సౌండ్‌ను చక్కగా ట్యూన్ చేస్తున్నారు. విజువల్ ఎఫెక్ట్స్‌పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. మంచి చిత్రంగా చేయటానికి చిత్ర యూనిట్ కృషిచేస్తోంది. ఈ వేసవిలో ఎండితెరపై మునుపెన్నడూ చూడని అద్భుతమైన అనుభూతిని ప్రేక్షకులకు అందించడానికి సిద్ధమవుతున్నామని చిత్రబృం దం పేర్కొంది. దర్శకుడు ఎఎం జ్యోతికృష్ణ గత ఏడునెలలుగా కృషిచేస్తున్నారు. అన్ని విభా గాలను ఆయన సమన్వయం చేస్తున్నారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## ఘనంగా యువనేత సంతోష్ గౌడ్ జన్మదిన వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 14 ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన యువ నేత భీమగోని సంతోష్ గౌడ్ జన్మదిన వేడుకలను సంతోష్ యువసేన సభ్యులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు,యువజన సంఘాల నాయకులు,కుల సంఘాల నాయకులు,సంతోష్ యువసేన సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జాతీయ సేవారత్న అవార్డు గ్రహీతను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 14మండలంలోని సాయిగూడెం గ్రామానికి చెందిన సామాజిక సేవా కార్యకర్త గంగదారి సుధీర్ కుమార్ కు ఆదివారం జాతీయ సేవా రత్న పురస్కారం అందుకున్న సందర్భంగా తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభినందన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. శాలువాతో గంగదారి సుధీర్ కుమార్ ను సన్మానించి అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో...కొల్పుల హరినాద్,పంతం కృష్ణ,జింకల రామకృష్ణ యాదవ్, బేతి రాములు,బింగి రవి,బీజని బాలరాజ్,సారాబు సంతోష్ గుప్తా,రమణ రెడ్డి,జల్లి నర్సింహా,జుకంటి ఉప్పలయ్య, జుకంటి శ్రీకాంత్, పత్తి వెంకటేష్,పాశికంటి శ్రీనివాస్, కూతటి అంజన్,జుకంటి పెద్ద ఉప్పలయ్య,ఎండీ ఫయాజ్,కోనాపురం నాగరాజు,బింగి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సైగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సోమేశ్వర్



తెలంగాణ పత్రిక:ఏప్రిల్ 14: ఆళ్లపల్లి మండలం:మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కి ఎస్సైగా నూతనంగా బదిలీ అయిన సోమేశ్వర్ ఈయన గతంలో కొమరారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించేవారు పోలీస్ శాఖ బదిలీల్లో భాగంగా ఆళ్లపల్లి మండల పోలీస్ స్టేషన్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు గతంలో ఇక్కడ బాధ్యతలు నిర్వహించిన ఎస్సై రతీష్ కొత్తగూడెం ఎస్పీ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

## ప్రమాదవశాత్తు మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 14)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఈరోజు డా బి అర్ అంబేత్కర్, జయంతి సందర్భంగా హనుమాన్ నగర్ ఆధ్వర్యంలో గత కొన్ని రోజుల క్రితం ప్రమాదంలో చనిపోయిన.. సురకాని మల్లేశం, కుటుంబానికీ రైస్ బ్యాగ్,పిల్లలకు పుస్తకాలు అందివ్వటం జరిగింది.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎంపీడీవో

ఊరుకొండ ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలో సోమవారం రోజు డాక్టర్ బాబాసాహెబ్ భీంరావ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఎంపీడీఓ కార్యాలయం యందు నిర్వహించడం జరిగింది. అనంతరం ఇందిరమ్మ ఇండ్లు పైలట్ ప్రాజెక్ట్ గ్రామం నర్సంపల్లి గ్రామాన్ని ఎంపీడీవో కృష్ణయ్య సందర్శించి మార్క్ ఔట్ ఇచ్చిన 9 ఇండ్ల లబ్ధిదారుల్లో ఇప్పటికే 5 ఇండ్లు బేస్మెంట్ లెవెల్ పూర్తి అయినవాటిలో సోమవారం రోజు ఒక ఇంటిని పంచాయతీ కార్యదర్శిచే క్యాప్చర్ చేయించడం జరిగింది. మిగిలిన 4 ఇండ్ల లబ్ధిదారులను త్వరగా పనులు ప్రారంభించుటకు సూచనలు చేయడం జరిగింది. అంతకు ముందు గ్రామంలో నడుస్తున్న ఉపాధిహామీ భూమి చదును పనులను సందర్శించి కూలీలతో మాట్లాడటం, కొలతల ప్రకారం పనిచేయుటకు, క్రమం తప్పకుండ పనులకు వచ్చుటకు తెలియజేయడం జరిగింది.నర్సరీని సందర్శించి నిర్వహణ పట్ల కొన్ని సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భనలో ఎంపీడీవో కృష్ణయ్య తోపాటు లక్ష్మణ్ ఎంపీఓ,నర్సింహా ఏపీవో, మంజుల పంచాయతీ కార్యదర్శి, భారతమ్మ టి ఏ, కళమ్మ ఎఫ్. ఏ. ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొనడం జరిగింది.



# బడుగు వర్గాల ఆశాజ్యోతి బాబా సాహెబ్ అంబేద్కర్

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 14 ఏప్రిల్ ( తెలంగాణ పత్రిక ) అంటరానితనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైన అవమానాలకు ఆయుధంగా మలచుకుని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని ఎస్సీ సంక్షేమ శాఖ మరియు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నందు నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ మరియు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తో కలసి పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, అబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో అయన మాట్లాడుతూ ఒక్క రోజే కాదని ప్రతి రోజు ఆ మహానీయుని తలచుకోవాలని చెప్పారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. సమాజంలో ఎవరికి ఎవరు తక్కువ కాదని సమతావాదాన్ని చాటి చెప్పిన మహా మేధావి అంబేద్కర్ అని చెప్పారు. ప్రజలు స్వేచ్ఛగా జీవించడానికి కావాల్సిన అన్ని హక్కులు రాజ్యాంగంలో పొందుపరిచారని చెప్పారు. అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కాదని, అందరి వాడని చెప్పారు. సమాజిక ఆర్థిక రంగాలకు ఎన్నో సేవలు అందించారని, ఆర్బిఐ ఏర్పాటుకు మూలకారకులు అంబేద్కర్ అని చెప్పారు. అంబేద్కర్ జయంతి మనందరికి పెద్ద పండుగ అని చెప్పారు. మహానీయుల సిద్దాంతాలు నేటి తరాల వారు తెలుసుకోవాలని తెలిపారు. మనందరి అరాధ్యదైవం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని చెప్పారు. మానవాళికి దిశానిర్దేశం చేసిన మహానీయుడు అని కొనియాడారు. మానవాళి జీవన మనుగడ ముందుకు సాగేందుకు ఆయన జీవితం ఆదర్శమని చెప్పారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆధునిక ప్రపంచానికి మార్గ నిర్దేశం చేశారని చెప్పారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అని, అన్ని రంగాలకు ఆరాధ్యుడని చెప్పారు. సామాజిక రుగ్మతలను అనుభవించి



భావితరాల భవిష్యత్తుకు రుగ్మతలు అడ్డుకారాదని హక్కులు కల్పించారని చెప్పారు. చదువే మార్పుకు మూలమని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకోవాలని చెప్పారు. చదువు మనిషికి మూడో నేత్రమని కలెక్టర్ అన్నారు. బిఆర్.అంబేద్కర్ లాంటి గొప్ప వ్యక్తి భారత గడ్డపై ఉండడం ఎంతో గర్వ కారణమన్నారు. బిఆర్.అంబేద్కర్ ఇచ్చిన గొప్ప ఎనలేని సంపద రాజ్యాంగం వల్లనే మనమంతా ప్రజాస్వామ్యంలో బలంగా నిలబడగలిగామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యచందన, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అనసూర్య, హనుమంతరావు సూపర్డెంట్ , ప్రసాద్ సీనియర్ అసిస్టెంట్, ఉత్సవ కమిటీ సభ్యులు కమిటీ కన్వీనర్ మారపాక రమేష్, కో కన్వీనర్లు కొప్పరి నవతన్ కుమార్, వేమూరి లక్ష్మి భాయ్, సంభారపు నాగేందర్, కనుకుంట్ల నిర్మల, మెదని లక్ష్మీ బాయి, ఎంట్రీ భార్గవి, కూరపాటి రవీందర్, కమిటీ మెంబర్లు బడిలక పుష్పలత, సిరిమల్లె కుమారస్వామి, కర్ష రత్నకుమారి, రెంటపల్లి మాధవి, గంధం కల్పన, మద్దెల సాయి సుధీర్, కొచ్చర్ల కమలా రాణి, సొల్లు రవి కిరణ్, దాసరి శ్రీనివాస్, బొమ్మెర శ్రీనివాస్, బొంకూరి పరమేష్, మోదుగు జోగారావు, సిరిగిరి మురళి, కొప్పుల సంజయ్ మహారాజ్, పాలెపు దుర్గేష్, కుంపటి నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల అనుగుణంగా పనిచేయాలి

### 134వ. జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న. ఒకటో పట్టణ సీఐ. కరుణాకర్.



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని. పోస్ట్ ఆఫీస్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి. పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి. మాట్లాడుతూ. అంబేద్కర్ ఆశయాలు బడుగు బలహీన వర్గాలకు శ్రీరామరక్షని. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగం రచించిన అంబేద్కర్ ఆశయాలే ప్రజలందరికీ శ్రీరామరక్షని. ఒకటో పట్టణ సి ఐ కరుణాకర్ అన్నారు. 134వ జన్మదిన సందర్భంగా. కేక్ కట్ చేసి. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా. తెలంగాణ రాష్ట్రంలో. అణగారిన ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తున్నా అన్నారు. ఆ మహానీయుని ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు పునరంకితం కావాలని. ఆయన కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో. టిఆర్ఎస్ నాయకులు కొప్పరి నవుతాన్. మంద హనుమంతు. మారపాక రమేష్. తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 14 ( తెలంగాణ పత్రిక)డా.బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా పార్టీలకు, కుల మతాలకు అతీతంగా ఎస్సీ ఎస్టి బీసీ మరియు మైనార్టీలు కలిసి పోస్ట్ ఆఫీస్ సెంటర్ లోని డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి హెడ్ ఆఫీస్ సెంటర్లో ముఖ్య అతిథిలుగా 1 టౌన్, 3 టౌన్ సిఐలు కరుణకర్ శివ ప్రసాద్ పాల్గొనిఅన్నదానకార్యక్రమాన్నిప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి, ఎస్టి, బీసీ మరియు మైనార్టీ నాయకులు మరియు సింగరేణి కార్మికులు, మిత్రబృందం తలుగు అశోక్, అరుణ్, కేకే శ్రీను, పోస్ట్ ఆఫీస్ వాసు, కొండ స్వామి, బొందుగల శ్రీధర్,బి శ్రీనివాస్, హైమత్, కిమ్ కుమార్, నిజాం ,బొమ్మిడిరమాకాంత్,బొమ్మిడి శ్రీకాంత్, కన్ని, శివ, సూరజ్, పిల్లి కుమార్, అమరేందర్, బాలాజీ, రామ్ శంకర్, మాతంగి పూర్ణచంద్ర, బాలకృష్ణ, ఎక్స్ కౌన్సిలర్ తలుగు అనిల్, బాచి, ప్రవీణ్, అనుదీప్, వెంకన్న మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డాక్టర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం రామనర్సయ్య : తెలంగాణ పత్రిక :ఏప్రిల్ 14:ఆళ్లపల్లి మండలం:మండల పరిధిలో ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆళ్ల పెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాయం రామనర్సయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనతో ఎక్కడ లేని విధంగా ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకురావడం శుభ పరిమాణమని తెలిపారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల అన్ని వర్గాలకు విద్య ఉద్యోగం వంటి రిజర్వేషన్లు రూపకల్పన చేయడంలో ప్రపంచ మేధావిగా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు రిజర్వేషన్ల కొరకు కేంద్ర మంత్రి పదవిని కూడా వదులుకున్నారని తెలిపారు అలాంటి మహెూన్నతమైన వ్యక్తి మనదేశంలో పుట్టటం భారతీయులు అదృష్టంగా భావిస్తున్నారని తెలిపారు దళితులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని తపన పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య,ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్, మండల సీనియర్ నాయకులు ఎండి అతహర్,పాయం.నర్సింహారావు,మాజీ ఉపసర్పంచ్ బుర్ర వెంకన్న,శ్రీ నోముల శ్రీనివాస్ ఎస్డి సాబీర్,ఇనుముల ఇందు కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నులకతాటి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు


### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ డా,, బి ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలదండ వేసి ఘనమైన నివాళులర్పించారు

సుజాతనగర్ మండలం ఏప్రిల్ 14( తెలంగాణ పత్రిక )సుజాతనగర్ సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు సిపిఎం ఆఫీస్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలబాల వేశారు అనంతరం జరిగినటువంటి సభలో బచ్చలకూర శ్రీనివాస్ రావు అధ్యక్షతన జరిగిన సభలో కున్సోత్ ధర్మ మాట్లాడుతూ ప్రపంచంలోనే లిఖితపూర్వక రాజ్యాంగం మన భారత రాజ్యాంగం అని రిజర్వేషన్ల వ్యవస్థ తీసుకొచ్చి ఆర్థిక అసమానతలు లేని సమ సమాజం రావాలని ప్రజాస్వామ్యం పడటవిలాలని అంతరాలిని సమాజం రావాలని ప్రజాస్వామ్యంలో లౌకికవాదం లౌకిక తత్వం కోసం ఎంతో మందిని ప్రభావితం చేసినటువంటి రాజ్యాంగం నేటి బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని సవరించాలని కుట్రపనిందని మనువాద సంస్కృతిని తీసుకువచ్చి భారత రాజ్యాంగాన్ని అవమాన పరిచే విధంగా మనువాదులు ప్రయత్నం చేశారని భారతదేశం విభిన్న మతాలు విభజన స్ఫూర్తి కలిగినటువంటి దేశమని భారతదేశం ప్రజాస్వామ్య దేశం అని మోడీ పరిపాలన వచ్చిన తర్వాత మోడీ ప్రభుత్వం వచ్చిన ఈ 11 సంవత్సరాల కాలంలో అనేక సందర్భాల్లో రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నం చేశారని ఎస్సీ ఎస్టీ యాక్ట్ కూడా రద్దు చేయాలని మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేసిందని రానున్న కాలంలో మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలు



వ్యతిరేకంగా అంబేద్కర్ స్ఫూర్తితో అంబేద్కర్ ఏదైతే కలలు కన్నాడో ఆశయాల కోసం లక్ష్యాల కోసం పని చేస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వీర్ల రమేష్ నర్రా శివరామకృష్ణ పెనమల భాస్కర్ కొండె కృష్ణ నల్లగోపు పుల్లయ్య మురిపుటి నగేష్ బాలు వెంకటేశ్వర్లు గుగులోత్ జగన్ చింతల శ్రీనివాసరావు గారు కొమర రెడ్డి చింతలపూడి సాయి చింతలపూడి కృష్ణ లిక్కి నాగరాజు మద్దెల ప్రసాద్ ఉగ్గం కోటేశ్వరరావు నలగొర్ల రమేష్ గొలుసుల సురేష్ కాశి శ్రీనివాస్ రెడ్డి కున్సోత్ కిషన్ వీర్ల ముత్తయ్య నలగొర్ల వేణు లిక్కి నరసింహారావు రాసాల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు

## మండల ప్రభుత్వ హాస్పటల్లో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు:డాక్టర్ సంఘమిత్ర



తెలంగాణ పత్రిక:ఏప్రిల్ 14: ఆళ్లపల్లి మండలం:మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంఘమిత్ర మాట్లాడుతూ మన భారతదేశ రాజ్యాంగాన్ని రూప కల్పన చేసి రచించిన మహానుభావుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అన్నారు అసలు పేరు బీంరావ్ రాంజీ (జననం 1891) (మరణం1956) బిరుదు భారత రాజ్యాంగ నిర్మాత, భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ గా సేవలందించారని భారతదేశ మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారని తెలిపారు దేశంలో అంటగారిన తనం కుల నిర్మూలనకై ఎంతగానో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేవంత్ హాస్పటల్ సిబ్బంది హెల్త్ అసిస్టెంట్ శ్రీధర్ బాబు ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# లౌకిక రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్ కు ఘనమైన నివాళి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.-అంబేద్కర్ జయంతి సందర్భంగా రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 14 ( తెలంగాణ పత్రిక):లౌకిక రాజ్యాంగ పరిరక్షణ అంబేద్కర్ కు ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్థానిక మంచి కంటి భవన్ నుండి పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం వరకు రాజ్యాంగ పరిరక్షణ యాత్ర చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షతన జరిగిన సభలో మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి దేశవ్యాప్తంగా జరుగుతున్న సమయంలోనే రాజ్యాంగ మౌలిక స్వరూప అంశాలైన ఫెడరలిజం, లౌకికవాదం, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం, న్యాయశాఖ స్వతంత్రత మొదలైన వాటిని కాపాడుకోవాలనే చర్చ విస్తృత స్థాయిలో జరుగుతున్నదనీ,గవర్నర్ల అధికారాలు, వక్ఫ్ చట్టం, జమిలి ఎన్నికలు, డీలిమిటేషన్ మొదలైన అంశాలపై కూడా అనేక అభిప్రాయాలు వ్యక్తమౌతున్నాయనీ అన్నారు. దీనికి కారణం కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డిఏ ప్రభుత్వం, ప్రత్యేకించి నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి రాజ్యాంగ మౌలిక అంశాలపై దాడి చేయటమేనని ఆరోపించారు. తమకు నాలుగు సీట్లు ఇస్తే భారత రాజ్యాంగాన్ని మార్చివేసి మనస్మృతిని రాజ్యాంగంగా తీసుకొస్తామని మోడీ ఎన్నికల సందర్భంగా ప్రచారం చేస్తున్న సమయంలో భారత రాజ్యాంగానికి వచ్చిన ప్రమాదాన్ని గుర్తించి ప్రజలు ప్రత్యేకించి వామపక్షాలు బిజెపి దూకుడుకు కళ్లెం వేసేయని ఆయన గుర్తు చేశారు. మోడీ ప్రభుత్వం పైకి అంబేద్కర్ ఆశయాన్ని కొనసాగిస్తామని భారత రాజ్యాంగం అంటే తనకు గౌరవమని ప్రకటిస్తూనే ఆర్ఎస్ఎస్ ఎజెండాగా ఉన్న మనువాద సిద్ధాంతాన్ని భారత రాజ్యాంగంగా తీసుకురావడంలో తీవ్రమైన ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం భారతదేశంలో అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన ప్రజాస్వామ్యం స్వేచ్ఛ సమానత్వాలపై దాడి జరుగుతుందని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత భారత పౌరుల మీద ఉందని ఆయన గుర్తు చేశారు. భారత రాజ్యాంగం లౌకిక రాజ్యాంగమనీ అది ప్రజలకు మత స్వేచ్ఛను కల్పించిందని అన్నారు. రాజ్యాంగంలో మైనారిటీలకు హక్కులు కల్పించాయి. మైనారిటీలు తమ సంస్కృతి, భాష, లిపి, విద్య మొదలగు వాటిని అభివృద్ధి చేసుకునే అవకాశం కల్పించింది. లౌకికవాదానికి భిన్నంగా ప్రజల మధ్య మతపరమైన విభజన తేవటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ ఆరోపించారు. జమ్మూకాశ్మీర్‌కు ప్రత్యేక హక్కులు కల్పించే 370వ నిబంధన రద్దు చేయడం, మత ప్రాతిపదికన పౌరసత్వాన్ని కల్పించే 'పౌరసత్వ సవరణ చట్టం' (సిఎఎ) చేయడం మతపరమైన విభజన కోసమే. మైనారిటీ ప్రజల హక్కులపై దాడిలో భాగంగా ఇటీవల 'వక్ఫ్ బిల్లులు' ఆమోదించి మైనారిటీ ప్రజల మనోభావాలు దెబ్బతీశారు. వక్ఫ్ చట్టాలకు వ్యతిరేకంగా ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆందోళనలు, ప్రదర్శనలు జరుగుతున్నాయి. గోరక్షక దళాల పేరుతో మైనారిటీలు, దళితులపై దాడులు జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా 'మతతత్వాన్ని' రెచ్చగొట్టి ప్రజలలో మతపరమైన విభజన తేవటానికి ప్రయత్నాలు చేస్తున్నారు. చరిత్రను వక్రీకరించి మతపరమైన భావజాలంతో సిలబస్‌ను, పాఠ్యపుస్తకాలను రూపొందిస్తున్నారు. ప్రత్యేకించి మొఘల్ చక్రవర్తుల పరిపాలనపై దాడి చేస్తున్నారు. మొఘలుల



చరిత్ర లేకుండా చేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. సినిమాల ద్వారా కూడా మతతత్వాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి. భారతదేశానికి లౌకిక స్వభావాన్ని కల్పించిన రాజ్యాంగాన్ని కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉన్నదనీ ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు డి వీరన్న నందిపాటి రమేష్ ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు అభిమన్యు హరికృష్ణ నాయకులు సూరం ఐలయ్య నాగకృష్ణ వై వెంకటేశ్వరరావు కే రమేష్ బాబు రామ్ చరణ్ బాలకృష్ణ రాములు రఘు రాజ్యలక్ష్మి నాగదుర్గ రుహీనా తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలే

# బడుగు బలహీన వర్గాలకు శ్రీరామరక్ష

### రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల- కొత్వాల నాయకత్వంలో అంబేద్కర్ కు నివాళులర్పించిన కాంగ్రెస్ శ్రేణులు



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. అంబేద్కర్ సెంటర్లో గల. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన. మాట్లాడుతూ. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగం రచించిన,అంబేద్కర్ ఆశయాలే ప్రజలందరికీ శ్రీరామరక్ష అని,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డిసిఎంఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు, అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జన్మదినం, సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి,కొత్వాల,తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా,కొత్వాల, మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అణగారిన ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. ఆ మహనీయుని ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని,కొత్వాల,అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, కాల్వ దేవదాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండ%శీ% వెంకన్న గౌడ్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, వై వెంకటేశ్వరరావు, బాలినేని నాగేశ్వరరావు, ఎస్ వి ఆర్ కె, ఆచార్యులు, కాపర్తి వెంకటాచారి, ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సంఘం నాయకులు కాల్వ భాస్కరరావు, కాల్వ ప్రకాష్,కొత్తపల్లి సోమయ్య, కత్తి శ్రీను, దాసరి నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు చింతా నాగరాజు,ఎస్కే చాంద్ పాషా, కందుకూరి రాము,ఉండేటి శాంతి వర్ధన్,దారా చిరంజీవి, పులి సత్యనారాయణ,బండి అంబేద్కర్, సందు ప్రభాకర్, కాపా శ్రీను, ఎస్.కె భాష, డిష్ నాగేశ్వరరావు, వాసు మల్ల సుందర్,మల్లికార్జున్,ప్రదీప్, ఆర్ శ్రీను, ఎస్టి సెల్,జిల్లా కార్యదర్శి బట్టు దేవీలాల్ నాయక్, దర్మసోత్ ఉపేందర్, బట్టు వీరు నాయక్,మస్నా శ్రీనివాసరావు, ఎస్.కె షఫీ, బండి నాగరాజు, నందిగామ జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అంటే సామాజిక

# సాంస్కృతిక ఆత్మగౌరవ రాజకీయ ధర్మ యుద్ధం

### 134వ. జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న తెలంగాణ పత్రిక కొత్తగూడెం ఆర్ సి రిపోర్టర్, కొప్పల రమేష్ మహారాజ్

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని. పోస్ట్ ఆఫీస్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి. పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి. మాట్లాడుతూ. అంబేద్కర్ ఆశయాలు బడుగు బలహీన వర్గాలకు శ్రీరామరక్షని. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం భారత రాజ్యాంగం రచించిన అంబేద్కర్ ఆశయాలే ప్రజలందరికీ శ్రీరామరక్షని. తెలంగాణ పత్రిక కొత్తగూడెం ఆర్సి రిపోర్టర్ కొప్పల రమేష్ మహారాజ్ అన్నారు. 134వ జన్మదిన సందర్భంగా. కేక్ కట్ చేసి. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా. తెలంగాణ రాష్ట్రంలో. అణగారిన ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తున్నా అన్నారు. ఆ మహనీయుని ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరు పునరంకితం కావాలని. ఆయన కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో. శర్మకారుల సంఘం.



వ్యవస్థాపక అధ్యక్షులు. చదలవాడ సూరి మాదిగ. భద్రాద్రి న్యూస్ ఎడిటర్. సైదులు మాదిగ. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డా.బాబా సాహెబ్ అంబేద్కర్

# 134వ జయంతి వేడుకలు

### అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్




భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం : భారత రాజ్యాంగ నిర్మాత,దళిత హక్కులకు మార్గదర్శకుడు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాల్యం నుండే కులవ్యవస్థను ఎదుర్కొంటూనే ఉన్నత విద్యను అభ్యసించి ఒక ప్రముఖ భారతీయ న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘసంస్కర్తగా అంబేద్కర్ ఎదిగారని, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని, విదేశాలలో విద్యను అభ్యసించి ప్రపంచ దేశాలు ఆశ్చర్యపడేలా అతి పెద్ద ప్రజస్వామ్య భారత రాజ్యాంగాన్ని తన ఆద్వర్యంలో రచించి దిశానిర్దేశం చేశారని అన్నారు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి నేటి యువతకు అదర్శంగా నిలిచిన మహనీయుడని కొనియాడారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధన కోసం మనమంతా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు,శ్రీనివాస్, సీఐలు వెంకటేశ్వర్లు,కరుణాకర్,రమేష్,శివ ప్రసాద్,ఆర్ఐలు సుధాకర్,నరసింహారావు,లాల్ బాబు మరియు ఎస్సైలు నరేష్,రమణా రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్బంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు

### -1927లోనే మను ధర్మశాస్త్రాన్ని అంబేద్కర్ స్వయంగా తగలబెట్టారు-సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 తెలంగాణ పత్రిక: సిపిఎం వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి. జబ్బార్, సిపిఎం పట్టణ కార్యదర్శి పరమేశ్వర చారి, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులుడి. కురుమయ్య, గంధం మదన్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి ఏం పరమేశ్వర చారి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి.జబ్బార్ ప్రసంగిస్తూ ఏప్రిల్ 14 -1891న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జన్మించారు. నేటికీ 134 సంవత్సరాల క్రితం ఆయన జన్మించారని ఆయన జీవించినంత కాలం దేశం కోసం, సామాజిక న్యాయం కోసం, కుల నిర్మూలన కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. తను స్వయంగా అనేక రకాల అంటరాంతానికి గురి అయ్యారని అన్నారు. వర్ణ- వర్గ భేదాలు ఉండరాదని రాజ్యాంగాన్ని ప్రత్యేకంగా రూపొందించారు. 1927 లోనే మను ధర్మశాస్త్రాన్ని అంబేద్కర్ స్వయంగా తగలబెట్టారు. కార్మికులకు 8 గంటల పని కోసం, సమాన పనికి- సమాన వేతనం కోసం పోరాడారు. రాష్ట్రాలు- మైనార్టీలు అనే డాక్యుమెంటులో ప్రణాళిక బద్ద ఆర్థిక విధానాన్ని కోరారు. భూములు పంచాలని, పరిశ్రమలు జాతీయం చేయాలన్నారు. స్త్రీలకు ఆస్తి హక్కు కోసం హిందూ కోడ్ బిల్లు పార్లమెంటులో న్యాయశాఖ మంత్రిగా ఉన్న అంబేద్కర్ పెట్టగా 1957లో ఆ బిల్లును ఓడించడంతో తన పదవికి రాజీనామా చేసిన గొప్ప మానవతావారికి కొని ఆడారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతం పాసిస్ట్ సిద్ధాంతం. మైనార్టీలపై, దళితులపై, గిరిజనులపై, మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు తీవ్రంగా పెరిగాయి. తినే తిండి పై, కట్టే బట్టపై ఆంక్షలు



పెడుతున్నారు. నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరు తో ఆదాని, అంబానీలకు వారి అనుయాయులకు కారు చూకగా ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను కట్టబెడుతున్నారు. కార్పొరేట్ల లాభాలే పరమావధిగా పాలన చేస్తున్నారు. కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్స్ తెచ్చారు. పై మాటలు అన్ని ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతం నుండి వచ్చినవి భారత రాజ్యాంగం అతుకుల బొంత అని ప్రాచీన భారత రాజ్యాంగం మనధర్మశాస్త్రమే మన అసలైన రాజ్యాంగం అని ప్రకటించారు. 77 ఏళ్ల స్వాతంత్రం తర్వాత నేటికీ అంటరానితనం కొనసాగుతుంది. కావున అంబేద్కరిస్టులు, కమ్యూనిస్టులు, అభ్యుదయవాదులు ఐక్యంగా సరళీకరణ పై మతోన్మాదంపై, రాజ్యాంగ రక్షణకు, రిజర్వేషన్లను, ప్రభుత్వ రంగాన్ని కాపాడేందుకు ఐక్యం అవ్వాలి. కలిసి పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు జి.బాలస్వామి, ఎల్. బిసన్న ,సిపిఎం నాయకులు పుల్లయ్య, శేషయ్య, బాల పీరు, త్యాగయ్య, మద్దిలేటి, దేవేందర్, జి. భాస్కర్, జీ మన్యం, ఎం.మన్యం, శ్రీనివాసులు, అంజి తదితరులు పాల్గొన్నారు

## డా, బిఆర్ అంబేద్కర్

# 134 వ జయంతి ఘనంగా వేడుకలు

### - బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రపంచ మేధావి- ప్రతి మనిషికి నిర్భయముతో కూడిన స్వేచ్ఛనివ్వడం ప్రభుత్వం బాధ్యత, అంబేద్కర్ -కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

పెబ్బేరు వనపర్తి జిల్లా14 ఏప్రిల్ (తెలంగాణ పత్రిక) పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో సోమవారం రోజు పట్టణ కాంగ్రెస్ పార్టీ, అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో,డా,బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అంబేద్కర్ గారు భారత భారత రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాలకు సరైన ఫలాలు అందే విధంగా కృషి చేశారని అన్నారు. అంబేద్కర్ గారి ఆశయ సాధనలో భాగంగా ఎస్సీ వర్గీకరణ బిల్లు, భూభారతి బిల్లును నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అమలులోకి తీసుకు వచ్చిందని అన్నారు. ఎన్నో కిష్టమైనటువంటి సమస్యల పరిష్కార దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తూ బీదలకు సన్న బియ్యం పథకం, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు, బడుగు బలహీన వర్గాల వారికి రాజీవ్ యువవికాసం పథకాలను ప్రవేశపెట్టారు. ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రామన్ గౌడ్,మోతె రాములు,మాజీ కౌన్సిలర్ ఎల్ల స్వామి,ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షులు



గంధం రాజశేఖర్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి,మాజీ యువజన జిల్లా అధ్యక్షులు గంధం రంజిత్,పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,దయాకర్ రెడ్డి,షకీల్,వెంకటరమణ,నరేందర్, ఆశన్న నాయుడు,వడ్డే అంజి,రంగం నరసింహ,రాంపురం సత్తిరెడ్డి,కాటమోని వెంకటయ్య గౌడ్,బాలరాజు,వార్డ్ ఇంచార్జ్ వినయ్,సునీల్,సత్యనారాయణ రెడ్డి,సర్వేశ్,మరియు భగవంతు, పాండు యువజన కాంగ్రెస్ నాయకులు సాయిరెడ్డి,శివ,రణధీర్ రెడ్డి,కటికల వినోద్,భాను ప్రకాష్, పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ ఆలోచనలకు

# అనుగుణంగా నరేంద్ర మోడీ రాజ్యాంగ పాలన

### - బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 తెలంగాణ పత్రిక: భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం ఇందిరా కాలనీలో దళితులతో సహఫంక్తి భోజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మార్చే శక్తి, సత్తా ఎవరికీ లేదనీ అబద్ధపు ప్రచారాలతో కాంగ్రెస్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని, దేశ మొదటి న్యాయ శాఖ మంత్రిగా కామన్ సివిల్ కోడ్, న్యాయసాధికారత విషయాలలో నెహ్రూతో విభోజించి రాజీనామా చేయగా తిరిగి పార్లమెంటుకు రాకుండా కాంగ్రెస్ అవమానిస్తే హిందూ మహాసభ జన సంఘ సహకారంతో అంబేద్కర్ పార్లమెంట్ కు వెళ్లారని తెలియజేశారు బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం దళితులకు రిజర్వేషన్లు కల్పించిన నాయకుడని చిన్నగా చూపే ప్రయత్నం తప్పని దేశానికి ఎలాంటి ఆర్థిక వ్యవస్థ ఉండాలో సూచించి రిజర్వ్ బ్యాంకు, బ్యాంకింగ్ వ్యవస్థలతో 75 ఏళ్ల తరువాత కూడా ప్రపంచంలో గొప్ప ప్రజాస్వామిక వ్యవస్థగా మనం కొనియాడబడుతున్నాం అంటే దానికి కారణం అంబేద్కర్ హే పక్కన ఉన్న పాకిస్థాన్, నేపాల్, అఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ లో జరుగుతున్న రావణ కాష్టం కల్లారా చూస్తున్నామని అందుకు భిన్నంగా 140 కోట్ల జనాభా వివిధ కులాలు, వైవిధ్యాలు, అంతరాలు, భాషలు, సంస్కృతులు ఉన్నా మనం చల్లగా ఉండడమే కాకుండా, ప్రపంచానికి ఆదర్శంగా ఉండడానికి పునాదులు వేసిన మహనీయుడు అంబేద్కర్ అన్ని కొనియాడారు. సంవిధాన్ బచావో పేరుతో నాటకాలు



ఆడుతున్న కాంగ్రెస్ రాష్ట్రంలో హెచ్ సి యు భూములను రాత్రికి రాత్రి వందలాది యంత్రాలతో చదును చేస్తూ ప్రైవేటు వాళ్లకు అమ్మే ప్రయత్నం చేస్తే అడ్డుకోబోయిన విద్యార్థిని విద్యార్థులపై అమానియా దాడులతో తెగబడితే ప్రజా సంఘాలు రాజకీయ పార్టీల ప్రమేయంతో చివరికి హైకోర్టు సుప్రీంకోర్టు మొట్టికాయలు వేయడంతో అమ్మకానికి తాత్కాలికంగా విరామం లభించిందని ఇదేనా రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి రాజ్యాంగ పాలన అంటూతీవ్రంగా మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సీతారాములు, కుమారస్వామి, వెంకటేశ్వర్ రెడ్డి, సుమిత్రమ్మ, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, ఎస్సీ మసాజ్ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, దళిత నాయకులు కుమార్, బాబురావు, సుబ్రహ్మణ్యం, చాణిక్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, పట్టణ మాజీ అధ్యక్షులు బచ్చు రాము, మహిళా మజా జిల్లా అధ్యక్షురాలు రాధమ్మ, మాజీ అధ్యక్షురాలు కల్పన, మహిళా నాయకులు కవిత, పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అరవింద్ నవీన్, బిజెపి నాయకులు రాయన్న, విజయ్, వివిధ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 తెలంగాణ పత్రిక: భారత రాజ్యాంగ నిర్మాత ఆర్థిక ప్రముఖ భారతీయ న్యాయవాది భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వనపర్తి పట్టణంలో సోమవారం రోజు అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కొత్త కాపు శివసేన రెడ్డి. వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగా విస్తృతంగా ప్రసిద్ధి చెందిన డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ (1891%–%1956) ఒక సామాజిక సంస్కర్త, న్యాయవేత్త, ఆర్థికవేత్త మరియు అణగారిన వర్గాల హక్కుల పోరాట యోధుడు. దళిత కుటుంబంలో జన్మించిన ఆయన తీవ్రమైన కుల వివక్షను ఎదుర్కొన్నప్పటికీ విద్యను అభ్యసించడానికి అపారమైన అడ్డంకులను అధిగమించి, కొలంబియా విశ్వవిద్యాలయం, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థల నుండి డిగ్రీలను సంపాదించారు. అంబేద్కర్ తన జీవితాన్ని కుల అసమానతలపై పోరాడటానికి, దళితుల హక్కుల కోసం వాదించడానికి మరియు సామాజిక న్యాయం కోసం కృషి చేయడానికి అంకితం చేశారు. భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో, సమానత్వం, స్వేచ్ఛ సోదరభావం, సూత్రాలను పొందుపరచడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. 1956లో కుల సోపానక్రమాన్ని తిరస్కరించడానికి బౌద్ధమతాన్ని స్వీకరించారు, లక్షలాది మంది తన మార్గాన్ని అనుసరించడానికి ప్రేరణనిచ్చారు. అలాంటి మహోన్నత వ్యక్తి జయంతి జరుపుకోవడం ఎంతో గర్వకారణం ఆయన మన మధ్యలో లేకపోయినా ఆయనను స్మరించుకుంటూ ఆయన చేసిన సేవలను కొనసాగిస్తాం అని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు ఆర్డీవో ఎమ్మార్వో మున్సిపల్ అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి పట్టణ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభంలో ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి

# - రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 తెలంగాణ పత్రిక: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సూచించారు. వనపర్తి మండలం శ్రీనివాసపురంలో పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లా పరిధిలో మొత్తం 422 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నామని రైతులు వరి ధాన్య విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు పడరాదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఐ కె పి ఆధ్వర్యంలో 200 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు. ఇందులో దొడ్డురకం ధాన్యం కొనుగోలు చేసేందుకు 90 సన్న రకాలు కొనుగోలు చేసేందుకు 110 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో 214 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఇందులో దొడ్డు రకం కొనుగోలు చేసేందుకు 62, సన్న రకాలను కొనుగోలు చేసేందుకు 152 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్టు ఎమ్మెల్యే పేర్కొన్నారు. అదేవిధంగా మెప్మా ఆధ్వర్యంలో 8 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు ఇందులో దొడ్డు రకం దాన్యం కొనుగోలు చేసేందుకు 3 కేంద్రాలు, సన్నని కాలు కొనుగోలు చేసేందుకు 5 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కొనుగోలు కేంద్రాలను రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని దళారులను మోసపోకూడదని ఎమ్మెల్యే రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పి ఎ ఎస్ సి సిబ్బంది అధికారులు రైతులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం...

**- లౌకిక ప్రజాస్వామ్య వ్యవస్థ పరిరక్షిస్తాం సిపిఐ**

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14:భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ చిత్రపటానికి సిపిఐ నాయకులు పూలమాలవేసి నివాళి అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగాన్ని రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని రాజ్యాంగాన్ని మార్చివేసి మత రాజ్యాంగాన్ని తీసుకురావడానికి బిజెపి, ఆర్ఎస్ఎస్,విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఇతర మత సంస్థలు కుట్ర పన్ను తున్నారని ఈ కుట్రలను ప్రజలు ప్రజాస్వామికవాదులు ఎండగట్టాలని వారు పిలుపునిచ్చారు. కుల మతాలతో ఉన్న కుళ్ళునంత ఎండగట్టాలని భారతదేశ సమాజాన్ని పట్టిపీడిస్తున్న మనువాదాన్ని తగలబెట్టాలని నిలువెత్తు చాటి మనువాదం నుండి విముక్తి పొందడమే మార్గమని ఆ దిశగా నడిపించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు.



అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి, కొయ్యడ సృజన్ కుమార్, టేకుమల్ల సమ్మయ్య, కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు కటికి రెడ్డి బుచ్చన్న యాదవ్, పిట్టల సమ్మయ్య, బూడిద సదాశివ, బ్రాహ్మణపల్లి యుగంధర్ నగర కార్యవర్గ సభ్యులు చెంచల మురళి, హేమంత్, నల్లగొండ శ్రీను, సత్యనారాయణ చారి సాంబరాజు,తిరుపతిరెడ్డి, జంగా కొమురయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకం గడువు పొడిగింపు

**- యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి**

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం.**

హుజురాబాద్ ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక)ప్రజా పాలన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ యువతి యువకుల ఉపాధి కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం బ్యాంకు లోన్స్ గడవు ఈనెల 14 నుండి 24 వరకు పొడిగింపును నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పథంలో నడవాలని జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం అన్నారు.జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ప్రజా పాలన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలంగాణ మంత్రి వర్గం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న యువతి యువకులను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాజీవ్ యువ వికాసం పథకం కోసం తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో 6000 కోట్లను కేటాయించడం జరిగిందని గత భారత రాష్ట్ర సమితి




ప్రభుత్వం 9 సంవత్సరాల పరిపాలనలో యువతి యువకులు ఉన్నత చదువులు చదివినప్పటికీ ఉపాధి అవకాశాలు,ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు నిరుద్యోగ యువతీ యువకుల ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకువచ్చిన ప్రజా పాలన తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ఆర్థిక, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు లకు హుజురాబాద్ నియోజకవర్గం నిరుద్యోగ యువతి యువకుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జన వికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

హుజురాబాద్ ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట పట్టణంలోని పెద్దంపల్లి గ్రామంలో బాలవికాస స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం రోజున దొడ్డె లావణ్య-సుధాకర్ సౌజన్యంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ కార్యదర్శి ప్రదీప్ మాట్లాడుతూ బాలవికాస ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలలో భాగంగా బాటసారుల దాహాన్ని తీర్చేందుకు బాలవికాస సంస్థ మహిళలు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని , ఇలాంటి కార్యక్రమం మా గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన,కోఆర్డినేటర్ స్వాతి, మామిడి తిరుపతిరెడ్డి, ఎగితే కుమార్ వందలాది మంది మహిళలు పాల్గొన్నారు.ఘనంగా అంబేద్కర్ జయంతి యావత్ ప్రపంచం గుర్తించిన మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ




జయంతిని పురస్కరించుకొని కేకు కట్ చేశారు. బిసి, ఎస్సీ ఎస్టీ, మైనార్టీలు మరియు మహిళలకు దొరుకుతున్న మర్యాదలు అంబేద్కర్ కృషి ఫలితమేనని సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన అన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కరును చదవాలని ఆమె కోరారు.

# అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాలి...

**- టిపిటిఎల్ఏ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు**

**- టి పి టి ఎల్ ఎ అధ్యక్షుడు రహమాన్**

హుజురాబాద్ ఏప్రిల్14 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట పట్టణంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రహమాన్ ఆధ్వర్యంలో యూనియన్ సభ్యులతో కలిసి స్థానిక స్రవంతి జూనియర్ కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు..ఈ సందర్భంగా అధ్యక్షుడు రహమాన్ మాట్లాడుతూ అంబేద్కర్ ఎన్నో ఉన్నత పదవులను సైతం తునప్రాయంగా త్యజించి తన జీవితాన్ని అంకితం చేస్తూ ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు లభించడానికి, చట్టం ముందు అందరూ సమానులేనని చాటడానికి, అస్పృశ్యత నేరం అన్న అంశాన్ని చట్టబద్ధం చేయడానికి ఆయన చేసిన కృషి మూల కారణమని పేర్కొన్నారు. భారతదేశ ప్రథమ న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ రచన సంఘ అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. తరతరాలుగా మతం పేరుతో బూజు పట్టిన భావాలతో తోటి వారిని ముఖ్యంగా మహిళలను విచక్షణకు, అవమానాలకు, అన్యాయానికి,



అత్యాచారాలకు గురి చేస్తున్న వ్యవస్థపై పోరాటంలో భాగంగా ఆయన హిందూ కోడ్ బిల్లును రూపొందించారన్నారు.అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పరిరక్షణ కోసం కృషి చేయాలని తెలిపారు....ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు చల్లూరి సాధయ్య, పోలు రాజశేఖర్, ఉపాధ్యక్షులు ధబ్బెట సతీష్, అన్నబోయిన రాజేందర్, శ్రీధర్ రెడ్డి, హెచ్చిసి సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, చుక్కా భాస్కర్, మీడియా కన్వీనర్ అంకూస్,ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఈదునూరి రాజేష్,మంజూష, సతీష్ కుమార్ ఇతర సభ్యులు పాల్గొన్నారు..

# మహానీయులను స్మరిస్తూ మాతృదేశానికి సేవ చేయడమే వారికి మనం ఇచ్చే ఘాన నివాళి

సిరిసిల్ల, ఏప్రిల్ 14,(తెలంగాణ పత్రిక) మహానీయులను స్మరిస్తూ మాతృదేశానికి సేవ చేయడమే వారికి మనం ఇచ్చే ఘాన నివాళి అని , అంబేద్కర్ ఆశయాల దిశగా ప్రతి ఒక్కరు ముందుగు సాగాలన్నారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపీఎస్.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.సామాజిక వివక్షను జయించి,అత్యున్నత విద్యను సాధించిన గొప్ప మేధావిగా ,భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా ఉండడానికి కీలక పాత్ర పోషించిన వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని , బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతిగా,అన్ని వర్గాల ప్రజలకు సమాన్యాయం కల్పిస్తూ భారత దేశ అభివృద్ధికి , అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అని అభివర్ణించారు.అంబేద్కర్ జీవితం,బోధనల నుండి ప్రేరణ పొంది,ఆయన ఆశయల దిశగా నేటి యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఐ కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.





# అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులు...

తెలంగాణ పత్రిక ప్రతినిధి, మల్యాల, ఏప్రిల్ 14. డాక్టర్ బాబా సాహెబ్ 135 వ జయంతి పురస్కరించుకొని సర్వాపూర్ కొత్తపల్లె గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తూరి సందీప్, సతీష్, సురేష్ రమేష్ శేఖర్ బొమ్మరాజు సాగర్ రాజయ్య నాగయ్య కనకయ్య తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..





**- పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

మల్యాల, ఏప్రిల్ 14 తెలంగాణ పత్రిక రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని బ్లాక్ అంబేద్కర్ చౌరస్తాలో బాబాసాహెబ్ విగ్రహానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ నాయకులు మ్యాక లక్ష్మణ్ ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ జీవో విడుదల చేసింది. ఈ అమలు నేటి నుంచి అమలులోకి వస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎస్సీ వర్గీకరణకు బిల్లా ఆమోదించడం కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిఐ నీలం రవి, ఎంపీడీవో, స్వాతి, అంబేద్కర్ మండల ఉత్సవ కమిటీ చైర్మన్ మ్యాక లక్ష్మణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరిశ్రీనివాస్ గౌడ్, ముత్యాల రామలింగారెడ్డి, దారం ఆది రెడ్డి, ముత్యం శంకర్, వెల్మ లక్ష్మారెడ్డి, మారంపల్లి లక్ష్మణ్, వీరబత్తిని శోభారాణి, నేరెళ్ల సతీష్ రెడ్డి, పోతాని రవి, తోడేటి బాబు, నక్క అనిల్, శనిగారపు తిరుపతి, కనకట్ల జలంధర్,సంజీవ్, హరినాథ్, చెవుల మద్ది శ్రీనివాస్, బండి రవి, మ్యక సాయి, వినయ్, వెంకటేష్ చిన్న దుర్గయ్య, మునుగురి రంజిత్, గుడిసె రవి, కొత్తకొండ శ్రీనివాస్, కిషన్ రెడ్డి, ప్రతీభ్,నక్క రాజయ్య, అలంకార్, భూమేష్, తదితరులు పాల్గొన్నారు

# డాక్టర్ అంబేద్కర్ 134వ జయంతి


హుజురాబాద్ ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి రాచపల్లి సాగర్ అధ్వర్యంలో సోమవారం రోజు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా స్థానిక జమ్మికుంట మోత్కులగూడెం చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహనికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం మండలం లోని స్పందన ఆనాథ ఆశ్రమంలో అక్కడ ఉన్నటువంటి పిల్లలతోని కేక్ కట్ చేపించి తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం నాయకులతో పండ్లు పంపిణీ చేయడం జరిగింది... అనంతరం స్థానిక స్పందన ఫౌండేషన్ లో రక్తదానం చేసిన రాచపల్లి సాగర్ మరియు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు...ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పుల్యాల నరేష్, జిల్లా ఉ పాధ్యక్షులు పొడెటి వేణు, జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్, మండల




నాయకులు కొలుగురి రవీందర్,కవ్వంపెల్లి నవీన్, రాచపల్లి రజినికుమార్, అంబాలా అరుణ్, రాసపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు...

రాయికల్ ఏప్రిల్ 14(తెలంగాణ ప్రతిక):రాయికల్ పట్టణంలో ఆల్ ఇండియన్ అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించు అధికారులు, ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ సంఘ నాయకులు, వివిధ పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం జై భీమ్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేందుకు దోహదపడిందని, నేటి యువత వారు ఆశయాలను కొనసాగించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. భారత దేశం యువత మేధో శక్తి ద్వారా.. ప్రపంచంలోనే భారతదేశాన్ని ప్రథమ స్థానంలో ఉంటుందన్న వారి మాటలను నేటి యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ గండ్ర రమాదేవి , బిజెపి మహిళా మోర్చా జిల్లా



అధ్యక్షురాలు సురతారి భాగ్యలక్ష్మి , ఆల్ ఇండియన్ అంబేద్కర్ సంఘ నాయకులు చెంగలి గంగాధర్ , బాపురపు నర్సయ్య ,గుర్రం రత్నాకర్ , మారంపల్లి రాజేష్ , పుర్రె శ్రీనివాస్ ,కాయితి శంకర్, కోడిపెల్లి ఆంజనేయులు, చెలిమెల మల్లేశం, బన్నా సంజీవ్,వేల్పుల గంగరాజం,నీరాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

మల్లాపూర్ ఏప్రిల్ 14 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ భారత రాజ్యాంగ నిర్మాత, పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానీయుడు ప్రపంచ దేశాలు సైతం గర్వించదగ్గ నాయకుడు అని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు ప్రజాప్రతినిధులు గ్రామ యువకులు అధికారులు పలువురు



మహిళలు తదితరులు పాల్గొన్నారు

# భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) యంగ్ సైంటిస్ట్ కార్యక్రమానికి ఎంపికైన

### - ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థిని కొలకాని అశ్విని



కొడిమ్యాల ఏప్రిల్ 14. తెలంగాణ పత్రిక. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) నిర్వహిస్తున్న యువిక-2025,యంగ్ సైంటిస్ట్ కార్యక్రమానికి కొడిమ్యాల ఆదర్శ పాఠశాల చెందిన 9 వ తరగతి విద్యార్థిని కొలకాని అశ్విని ఎంపికైంది.దేశవ్యాప్తంగా ఇస్రోకు చెందిన ఎనిమిది పరిశోధన కేంద్రాలలో మే నెలలో పన్నెండు రోజుల పాటు అంతరిక్ష విజ్ఞానానికి సంబంధించిన శిక్షణ ఇవ్వనున్నారు. అశ్విని హైదరాబాద్ లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ లో జరిగే శిక్షణకు ఎంపికైంది. తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైన పన్నెండు మంది విద్యార్థులలో అశ్విని ఒకరు. వివిధ రకాల అంశాలు,ఆన్లైన్ పోటీ మరియు చదువులో చూపిన ప్రతిభ ఆధారంగా అశ్విని ఈ కార్యక్రమానికి ఎంపికైంది.అశ్విని ఇస్రో యువిక కార్యక్రమానికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపల్ బి.లావణ్య సంతోషం వ్యక్తం చేసారు.భవిష్యత్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు మరియు ఆదర్శ పాఠశాల విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తున్నట్లు తెలియజేసారు. అశ్వినిని పాఠశాల ప్రిన్సిపల్ పాటు ఉపాధ్యాయులు ప్రణిత, పద్మప్రియ,తబస్సుమ్ భాగ్యలక్ష్మి, శరణ్య, శిరీష, విజయ్ కుమార్, రాజేశం, ౖశీ ద.ˊ ంˊ , ఽˊ తా్య న ం దˊ ం అభినందించారు.పాఠశాలలో అందించిన ప్రోత్సాహంతోనే ఎంపికయ్యను. కొలకాని అశ్విని(ఇస్రో యువిక కార్యక్రమానికి ఎంపికైన విద్యార్థిని)ఈ కార్యక్రమానికి గ్రామీణ ప్రాంతానికి చెందిన నేను ఎంపిక కావడం ఆనందంగా ఉంది.ఇస్రో గూర్చి ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం లభించించినందుకు సంతోషంగా ఉంది.పాఠశాల ప్రిన్సిపల్ మేడం, సైన్స్ ఉపాధ్యాయులు, రమణ సర్ ప్రోత్సాహం వల్ల ఈ కార్యక్రమానికి ఎంపికయ్యాను

# తెలంగాణ రాష్ట్ర బిఎంఎస్ అనుబంధ బీడీ కార్మిక కార్యదర్శిగా ఎంపికైన రేణిగుంట శంకర్ కు ఘనసన్మానం



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 14) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఈరోజు బోయినిపల్లి మండలం కేంద్రంలో దేశాయి బ్రదర్స్ కంపెనీలో పనిచేస్తున్న బీడీ ప్యాకర్ల, శేకర్స్,బట్టి కార్మికులు కలిసి బిఎమ్ఎస్ అనుబంధ బీడీ కార్మిక సంఘంలో గర్శకుర్తికి చెందిన రేణిగుంట శంకర్, ను తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బాధ్యత ఇచ్చినందుకుగాను అందరూ కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్యాకింగ్ కార్మికులు చంద్రమౌళి,తిరుపతి,రవి, వేణు,నాగరాజు తోపాటు పలువురు చాటన్ మహిళా కార్మికులు పాల్గొన్నారు

# ఘనంగా అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలు





భీమారం, ఏప్రిల్, 14 , తెలంగాణ పత్రిక.భీమారం మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మాల మరియు మాదిగ యువజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూల మాల వేసి ఘనంగా వేడుకలు జరిపారు.తదుపరి భీమారం తహసీల్దార్ మరియు ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. వారు మాట్లాడుతూ భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రపంచవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకోవడం భారతీయులుగా మనందరం గర్వించదగ్గ విషయమని అన్నారు. అణిచివేయబడుతున్న వర్గంలో జన్మించిన ఆణిముత్యం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడుతూ దేశంలో ఉన్న అసమానతలను తొలగించాలని లక్ష్యంగా, సామాజిక సమానత్వం కోసం తన జీవితకాలం పోరాడి దేశ ప్రజలకు ఎన్నో రకాల హక్కులు కల్పించారు అని అన్నారు. దేశ ప్రజలకు భారత రాజ్యాంగం రక్షణ కవచమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడివో నీరజ జూనియర్ అసిస్టెంట్ మోహన్, ఆర్ ఐ రాజారాం వినీత మరియు జూనియర్ అసిస్టెంట్లు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

# రామడుగు మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



కరీంనగర్ తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14:రామడుగు మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు చొప్పదండి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం మాజీ శాసనసభ్యులు బోడిగే శోభ రామడుగు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జవ్వాజి హరీష్ (మాజీ ఎంపీపీ) మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మర వేణి తిరుమల కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ కోల రమేష్ కాడే శంకర్ రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్ తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ సీనియర్ నేత పరిపాటి రవీందర్ రెడ్డిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు..



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, ఏప్రిల్ 14.వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామనికి చెందిన పరిపాటి రవీందర్ రెడ్డి కూతురు ఇటీవల మరణించగా,వారిని సోమవారం పోతిరెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ పరామర్శలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు గంగాడి తిరుపతిరెడ్డి, పంజాల సతీష్, గెల్లు శ్రీనివాస్, చేపూరి రాజు, కర్ర శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త దామరాజ్ పల్లిలో అంబేద్కర్ కు ఘన నివాళులు



మల్లాపూర్ (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 14 2025భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంటరానితనం , సామాజిక వివక్షకు గురవుతున్న వర్గాలకు సమానవాటా కోసం, సామాజిక న్యాయం కోసం, తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు డా. బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.భారత దేశ స్వపరిపాలన ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ దేశ రాజ్యాంగాన్ని తీర్చిదిద్దారని పేర్కొన్నారు.ముందుచూపుతో బాబా సాహెబ్ అంబేద్కర్, రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రంఏర్పాటుసాధ్యమైందన్నారు. అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగిస్తూ , ఆయన ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని పనిచేస్తూ ముందుకు కొనసాగుత మన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామ రైతులు యువకులు పలు యువ సంఘాల

# డాక్టర్ అంబేడ్కర్ 134వ జయంతి వేడుకలు

హుజురాబాద్ ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక)హుజురాబాద్ హెడ్ పోస్ట్ ఆఫీస్ లో బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన శ్రీ అమర్నాథరెడ్డి హుజురాబాద్ పోస్ట్ మాస్టర్ మాట్లాడుతూ సమసమాజ స్థాపన , మహిళా హక్కులు, ఉద్యోగుల పనినీ 12 గంటల నుండి 8 గంటల వరకు ఉండాలని కార్మిక చట్టాలను తీసుకొచ్చారు, పెన్షన్ స్కీమ్ ను,అదే విధంగాఓటు హక్కు అందరికీ కల్పించారు,భారత రాజ్యాంగాన్ని రచించి, మానవ హక్కులు,న్యాయావ్యవస్థ, అడ్మినిస్ట్రేషన్, పోలీస్ వ్యవస్థ ను, రాజకీయ వ్యవస్థ ను ఏర్పాటు చేశారని,అంబేద్కర్ ప్రపంచ మేధావిగా కీర్తిస్తూ అతని సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎస్సీ ఎస్టీ తపాల సంక్షేమ సంఘం డివిజన్ కార్యదర్శి శ్రీ మోలుగూరి శ్రీనివాస్ ,హుజురాబాద్ ఎన్ ఎఫ్ పి



బ్రాంచ్ సెక్రటరీ రజనీకాంత్ , మొలంగూరు ఎస్ పి ఎం తిరుమలేష్ ,సైదాపూర్ సబ్ పోస్ట్ మాస్టర్ శ్రీ రాకేష్ రెడ్డి,కె సందీప్ , ఏం స్వామి ,బి సతీష్, ఏ సత్యం, ఏం రాజేష్, వి రాము, బొడ్డు సారయ్య, మరియు దళిత సంఘాల నాయకులు హాజరయ్యారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



గంగాధర (తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14) గర్షకుర్తి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ 134 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది . ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతితులుగా మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ దూలం కళ్యాణ్ రావడం జరిగింది ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు దాసరి శేఖర్ (జోన్స్) దాసరి రాజయ్య పొత్తూరి భాస్కర్ గడప నరసయ్య దాసరి అంజయ్య దాసరి మల్లేశం వేల్పుల శంకర్ మామిడిపల్లి సుధాకర్ మామిడిపల్లి బాబు దాసరి ఆంజనేయులు మామిడిపల్లి విజయ్ మామిడిపల్లి అరుణ్ అఖిల్ దాసరి వంశీ, శ్రీకాంత్, రాజు దొబ్బల నందకుమార్ గడప సంజీవ్, పవన్, శ్రీకాంత్ మహేష్ మరియు కుల సంఘ పెద్దలు పాల్గొనడం జరిగింది

# గ్రామ గ్రామాన కన్నుల పండుగ గా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు...



సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక)ఏప్రిల్ 14 సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని పెంబట్ల గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జయంతి ఉత్సవాల సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... అణగారిన వర్గాలైన బీసీ,ఎస్సీ, ఎస్టి, మైనార్టీ వర్గాల ఆశాజ్యోతి అని, భారతదేశంలో సబ్బండ వర్గాల హక్కుల కోసం రాజ్యాంగాన్ని రచించిన మహా మేధావి అని, అతి చిన్న వయసులోనే 33 డిగ్రీ పట్టాలను సాధించిన గొప్ప మహాత్ముడని, గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాధించేందుకు, బడుగుల జీవితాలు వెలుగు నింపిన మహానేత అంబేద్కర్ అని, మహనీయుని ఆశయాల సాధనకై అనునిత్యం మనమందరం ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండా రవి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

### - నేటి తరానికి అంబేద్కర్ చరిత్ర స్ఫూర్తిదాయకం.





వేములవాడ,ఏప్రిల్,14, తెలంగాణ పత్రిక.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర ఎంతో స్ఫూర్ధిదాయకరమని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండా రవి అన్నారు. సోమవారం వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులు అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి, ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండా రవి మాట్లాడుతూ నేడు దేశంలో స్వేచ్ఛ, సమానత్వం, పరిపాలన, తదితర విధానాలు అంబేద్కర్ కృషి ఫలితమేనని అన్నారు. దేశ స్వాతంత్రోద్యమంలో ఉద్యమకారుడుగా, న్యాయవాదిగా, కేంద్రమంత్రిగా ఎన్నో గొప్ప పదవులు చేపట్టడంతో పాటు రాజ్యాంగ నిర్మాణంలో కీలక వ్యక్తిగా, బడుగు బలహీన వర్గాలకు ఎంతో మేలు చేసిన గొప్ప వ్యక్తి అని, అంబేద్కర్ చూపిన బాటలో నడిచి ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే గౌరవమని, ఆయన సేవలను కొనియాడారు. 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న న్యాయవాదులకు సన్మానం.వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ లో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సీనియర్ న్యాయవాదులను అంబేద్కర్ జయంతి సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. అదేవిధంగా బార్ అధ్యక్షులుగా పనిచేసి, అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేసిన మాజీ అధ్యక్షులను శాలువాలతో సన్మానించడం జరిగింది. అనంతరం కోర్టు కాంపౌండ్ లో పండ్ల మొక్కను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏజీపీలు బొడ్డు ప్రశాంత్ కుమార్, పుప్పాల భాను కృష్ణ,బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్ గౌడ్, రేగుల దేవేందర్, పొత్తూరు అనిల్ కుమార్, పిట్టల మనోహర్, గుడిసె సదానందం, పెంట రాజు, విద్యాసాగర్ రావు, కిషోర్ రావు జంగం అంజయ్య, మాదాసు దేవయ్య, పర్లపల్లి అంజయ్య, గొంటి శంకర్, నగుబోతు విష్ణుకుమార్, బొజ్జ మహేందర్, బొడ్డు దేవయ్య, రాజశేఖర్ రెడ్డి, వంగల కర్ణ, బీమా మహేష్ బాబు, గుడిపల్లి మహేష్, పిల్లి నాగేంద్రబాబు, ఉల్లెందుల అనిల్, మారుమోకం అనిల్, కనపర్తి రాజశేఖర్, మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ, భూర సరిత, పావని, మమత,తదితరులున్నారు.

# కిష్టంపేటలో అంబేద్కర్ జయంతి వేడుకలు




చందుర్తి మండలం, తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 14. భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు చందుర్తి మండలం కిష్టంపేట గ్రామం లో ఘనంగా నిర్వహించారు. ప్రజా సంఘాల నాయకులు , కుల సంఘాల నాయకులు, అంబేద్కర్ యువజన సంఘాలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి మొకానపెల్లి మంజుల దేవరాజు మాట్లాడుతూ, స్వేచ్ఛ సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. భారత రాజ్యాంగంలో కల్పించిన హక్కులు బలహీనవర్గాల ప్రజలకు అందినప్పుడే ఆయనకిచ్చే నిజమైన నివాళులని అన్నారు. రాజ్యాంగంలో కల్పించిన హక్కుల కోసం యువత అంబేద్కర్ ఆశయాల కోసం నిరంతరంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ కొమ్ము రమేష్, కొమ్ము రాజయ్య,నాయకులు గసికంటి రాములు, గసికంటి శంకర్, మొకానపెల్లి రాజారాం, మొకానపెల్లి సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ జయంతి వేడుకలు



భీమారం-మేడిపల్లి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14.అంబేద్కర్ జయంతి సందర్భంగా మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్ యాదవ్%॰% వినోద్ మాట్లాడుతూ అంబేద్కర్ అందరి వాడు.అంబేద్కర్ అనే పేరు చెప్పగానే మాకేం చేయలేదు అని ఒక్క వర్గానికి పరిమితం చేస్తూ ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే రిజర్వేషన్ లు కల్పించారని చాలా మంది అనుకుంటున్నారు.కానీ వాస్తవం ఏమిటంటే నిజాలు తెలుసుకోక కొంత మంది ఉంటే అన్ని తెలిసి తప్పుడు ప్రచారం చేసే వాళ్ళు చాలా మంది ఉన్నారు.అంబేద్కర్ ఒక్క ఎస్సీలకు మాత్రమే ఎక్కువ రిజర్వేషన్ లు కల్పించారు అనే భ్రమ లో చాలా మంది ఉన్నారు.అంబేద్కర్ అన్ని వర్గాలకు ఎస్సీ, ఎస్టీ బీసీ కులాల అందరికీ రిజర్వేషన్ కల్పించారు.అంబేద్కర్ ఒక్క ఎస్సీ ల కోసమే పోరాడారు అనేది పూర్తి అవాస్తవం.వాస్తవం ఏంటంటే అంబేద్కర్ అందరికీ ప్రతి ఒక్కరికి హక్కులు,సమానత్వం, మహిళలా,కార్మికుల పట్ల అనేక హక్కులు రాజ్యంగం ద్వారా కల్పించి అందరికీ న్యాయం చేశారు.ప్రపంచం మొత్తం అంబేద్కర్ జయంతి జరుపుకుంటున్నారు అంటే ఆయన గొప్ప తనం ఏంటో అర్థం చేసుకోవాలి.అంబేద్కర్ జయంతి అంటే జ్ఞానానికి చిహ్నం..అంబేద్కర్ ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి పని చేస్తుంది.. అని పేర్కొన్నారు%॰ %ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి తాజా మాజీ సర్పంచ్ సంపత్ మిట్టపెల్లి భూమారెడ్డి వోల్లే గంగారాం బొమ్మన కపిల్ సంజీవ్ అనిల్ రెడ్డి తిరుపతి పెద్దిరెడ్డి ప్రణయ్ సాంబేటి రాజు ఐలవేని సాయికుమార్ తిరుపతి రాజు తదితరులు పాల్గొన్నారు .....

# భావితరాలకు స్ఫూర్తిదాయకం అంబేద్కర్ జీవితం..

**- అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం**
**- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్**



రాయికల్ ఏప్రిల్ 14(తెలంగాణ ప్రతిక ): బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ అన్నారు. రాయికల్ మండలం,పట్టణంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన ప్రపంచ మేధావిగా అంబేద్కర్ గుర్తింపు పొందారని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణ ఫలితం ద్వారానే దేశంలోబడుగు బలహీనవర్గాలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయి అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగ విధానాలను ప్రపంచ దేశాలు ఆచరిస్తూ ఆయనకు ఉన్నత స్థానాన్ని కేటాయిస్తున్నాయని అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు.సంస్కరణలకు ఆధ్యుడని భీమ్ రావు రాంజీ అంబేద్కర్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గా సుపరిచితుడని 1891 ఏప్రిల్ 14, 1956 డిసెంబర్ 06 జీవిత కాలంలో ప్రముఖ భారతీయ న్యాయవాది ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయ నేతల సంఘసంస్కర్త, అంటరానితనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు బాపురపు నర్సయ్య,కాయితి శంకర్, చింతకుంట సాయికుమార్,అల్లే పురుషోత్తం, మారంపల్లి రామ్ కి, పాశం భూమయ్య,అశోక్,రాజేష్,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి షాకీర్,నాయకులు కొయ్యేడి మహిపాల్,బత్తిని భూమయ్య,ఏద్దండి దివాకర్,ఆనందం,గోపాల్,నరేష్,రాకేష్ నాయక్, రాజ రెడ్డి,మసూద్,రాజేష్,నరసింహ రెడ్డి,రవి, నవీన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల దేవుడు అంబేద్కర్

**- సమాజ సంక్షేమం కోసం తన జీవితాన్ని ధారపోసిన త్యాగధనుడు.**
**- నవ సమాజ నిర్మాణ వికాసానికి బాటలు వేసిన మహనీయులు**
**రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి.**



గోదావరిఖని: ఏప్రిల్ 14 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి) బడుగు, బలహీన వర్గాల దేవుడు అంబేద్కర్ అని రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి అన్నారు. ఈ మేరకు సోమవారం అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు సంధ్యారాణి. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ......భిన్న మతాలు, కులాలు, సంస్కృతులు గల భారతదేశము భిన్నత్వంలో ఏకత్వంగా విర జిల్లుతున్నదంటే అది కేవలం భీమ్ రావ్ అంబేద్కర్ ఘనతేనని, జాతి సమ సమాజం కొరకు, అట్టడుగు వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందేందుకు రాజ్యాంగాన్ని నిర్మించారని, అందుకే బడుగు బలహీనులకు బిఆర్ అంబేద్కర్ దేవుడయ్యాడని కొనియాడారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్ల ప్రజాప్రతినిధులుగా అవకాశం వచ్చినవారు రాజ్యాంగ విలువలు కాపాడాలన్నారు. అందరి సంక్షేమం కోసం తన జీవితాన్ని ధారపోసిన త్యాగధనుడు అంబేద్కర్ అని ప్రశంసించారు. నవభారత వికాసానికి బాటలు వేసిన మహనీయులు అంబేద్కర్ అని ఆయన సేవలు ప్రపంచానికే మార్గదర్శకమని కొనియాడారు.

# బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆధునిక పితామహుడు అంబేద్కర్...

**- స్వేచ్ఛ, సమానత్వం, బలహీన వర్గాల అభ్యున్నతికై పోరాడిన యోధుడు**
**- ఎన్టీపిసి జీఎం( ఓ అండ్ ఎం) అలోక్ కుమార్ త్రిపాఠి**



గోదావరిఖని: ఏప్రిల్ 14 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి).బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థకు పితామహుడు అంబేద్కర్ అని ఎన్టీపిసి జీఎం( ఓ(ఆపరేషన్స్) అండ్ ఎం( మెయింటెనెన్స్)) అలోక్ కుమార్ త్రిపాఠి కొనియాడారు. ఈ మేరకు సోమవారం ఎన్టీపిసిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెంట్రల్ ఎన్బీసీ నాయకులు బాబర్ సలీం పాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ..... స్వేచ్ఛ, సమానత్వం, బలహీన వర్గాల అభ్యున్నతికై పోరాడిన యోధుడు అంబేద్కర్ అని ప్రశంసించారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని, నిలబెట్టాలి అని సూచించారు. ఈ వేడుకలను ఎన్టీపిసి అధికారులు బీకే శిక్దర్, వివిధ యూనియన్ల నాయకులు, ఉద్యోగులు, కార్మికులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ జయంతి...



హుజురాబాద్ ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఏఐఆర్ఎఫ్) జమ్మికుంట శాఖ నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవమును బ్రాంచి సభ్యుల సమక్షమున రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డి రాజేశ్వర్,కార్యదర్శి ఆదేశాల మేరకు మొయినుద్దీన్ ల అనుమతి తో తాప్రా జమ్మికుంట శాఖ అధ్యక్షులు జి చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబా సాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ జీవిత విశేషాలు,విద్య నేర్చుకున్న విధానం ఆయన అనుభవించిన కష్టాలు సాధించిన విజయాల గురించి వివరించారు. బ్రాంచి కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ మల్లేశం మాట్లాడుతూ అంబేద్కర్ ఉద్యమాలు,రాజ్యాంగ రచన, ప్రతి ఒక్క పౌరుడు రాజ్యాంగం లోని కొన్ని విషయాల పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని మరియు కనీసం రాజ్యాంగ ప్రతిని ప్రతి ఒక్కసారి దగ్గర కలిగి ఉండాలని, ప్రతి భారతీయుడు లింగ వివక్ష లేకుండా విద్యను అభ్యసించాలని,విద్యతోనే అన్ని సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు టి వెంకటస్వామి, ఎండి మోయినుద్దీన్, ఎండి ఖాజా మొయినుద్దీన్, ఎండి ఖాదర్ ఖాన్, ఎస్ రాజయ్య, బి సాంబయ్య లతో పాటు పలువురు రిటైర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# దళితుల అభ్యున్నతికి బిజెపి కృషి చేస్తుంది

**- బిజెపి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ**



చొప్పదండి, తెలంగాణ పత్రిక, ఏప్రిల్ 14.దళితుల అభ్యున్నతికి బిజెపి కృషి చేస్తోందని బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు.బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించి మాట్లాడారు. అంబేద్కర్ ను భారతరత్నతో సత్కరించింది కేవలం బిజెపి పార్టీ మాత్రమేనని అన్నారు. దళితుల నూతన ఉరవడికి అభ్యున్నతికి అనేక పథకాలను రచించడం జరిగిందని పేర్కొన్నారు.అంబేద్కర్ లేకుంటే నేను ప్రధానమంత్రి అయ్యే అవకాశం ఉండకపోయేదన్న ప్రధానమంత్రి మోడీ మాటలను గుర్తు చేసుకున్నారు. బాబాసాహెబ్ పార్లమెంటులో అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించిన సేవలను గుర్తు తెచ్చుకున్నారు.దేశంలోని మధ్యతరగతి ప్రజలలో పేద ప్రజలలో ఉన్నటువంటి మెజారిటీ ప్రజలు దళితులకు మహిళలకు బిజెపి ప్రభుత్వం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రావణ్ కుమార్ ,నాయకులు మంచి కట్ల మల్లేష్ , జిట్టా కుమార్, చల్లా అనూష్, వడ్లూరి సుధాకర్, శులువ సంతోష్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల కోసం కృషి చేసిన గొప్ప నాయకుడు అంబేద్కర్




ఎలిగేడు, ఏప్రిల్14, (తెలంగాణ పత్రిక) – అంబేద్కర్ పేద, బడుగు, బలహీన వర్గాల కోసం అంటరానితనం నిర్మూలన కోసం, మనిషి సమానత్వం కోసం, ఓటు హక్కు లాంటి ప్రజలను చైతన్యపరిచే చట్టాలను రాజ్యాంగంలో పొందుపరిచారని పేర్కొన్నారు. సోమవారం రోజున డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఎలిగేడు మండల్, ముప్పిరితోట గ్రామంలో కార్యనిర్వాహక సభ్యుడు గోలి లక్ష్మణ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఎన్నో ఉన్నత పదవులను సైతం తునప్రాయంగా త్యాజించి, తన జీవితాన్ని అంకితం చేస్తూ ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు లభించడానికి చట్టం ముందు అందరూ సమానులే అని చూడడానికి, అస్పృశ్యత నేరం అన్న అంశాన్ని చట్టబద్ధం చేయడానికి ఆయన చేసిన కృషి మూల కారణమని పేర్కొన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహ అధ్యక్షుడు గోలే లక్ష్మణ్, సదనవేణి తిరుపతి, దామ సది, అల్లి రమేష్, అల్లి లింగయ్య, చెవుల అజయ్, చీకటి సంతోష్, మారం రాజయ్య, రాజేశం, మారం రాయమల్లు, పూరెల్ల మల్లేశం, జల్లి లచ్చయ్య, చెవుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ



సిరిసిల్ల, ఏప్రిల్ 14,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని సోమవారం రోజున సిరిసిల్ల ఎస్పీ చేతులు మీదుగా పత్రికల ఆవిష్కరణ చేశారు.1944 ఏప్రిల్ 14 వ రోజున ముంబయి విక్టోరియా డాకయార్డ్ లో ఒక నౌక కు అగ్ని ప్రమాదం సంభవించి విధి నిర్వహణలో అసువులు బాసిన 66 మంది అగ్నిమాపక దళ సిబ్బంది స్మారకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు వారం రోజులపాటు దేశవ్యాప్తంగా అగ్నిమాపక దళ వారోత్సవాలునిర్వహించబడుచున్నవి. అదేవిధంగా అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల ఎస్పీ మహేష్ బి గీతే గోడపత్రికలను ఆవిష్కరించారు ఇందులో అగ్నిమాపక కేంద్రం సిరిసిల్ల సిరిసిల్ల ఎస్ఎఫ్ఓ ఎన్. నరేందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు వారం రోజులపాటు అగ్ని ప్రమాదాలు, వాటి నివారణ, నియంత్రణ చర్యల గురించి అవగాహన కార్యక్రమాలు వివిధ ప్రాంతాలలో నిర్వహించబడును.

# చిట్టాపూర్‌లో అంబేద్కర్ 134 జయంతి వేడుకలు



మల్లాపూర్ ఏప్రిల్ 14 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో అంగరంగ వైభవంగా అంబేద్కర్ జయంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూబడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు . భారతదేశ ప్రథమ న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ రచన సంఘ అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని చెప్పారు. ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు లభించడానికి, చట్టం ముందు అందరూ సమానులేనని చాటడానికి, అస్పృశ్యత నేరం అన్న అంశాన్ని చట్టబద్ధం చేయడానికి ఆయన చేసిన కృషి మూల కారణమని పేర్కొన్నారు. ఈ వేడుకలలో గ్రామ ప్రజలు మరియు మహిళలు యువకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# సుద్ధపల్లి ఆశ్రమ్ హై స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్






**- అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులతో సహపంక్తి భోజనం**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-14ఆదివారం రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య, ఐపీఎస్. డిచ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సుద్ధపల్లి ఆశ్రమ్ హై స్కూల్ ను క్షుణ్ణంగా తనిఖీ చేసి స్థానిక స్థితిగతులను పరిశీలించారు. విద్యార్థులతో భేటీ అయి వారి సాధక బాధలను అడిగి తెలుసుకున్నారు, పిల్లలకు భోజనం వడ్డించి వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు.అనంతరం కంప్యూటర్ రూమ్, లైబ్రరీ రూమ్, మెడికల్ రూమ్, కిచెన్ సెక్షన్ లో గల వసతులను తనిఖీ నిర్వహించారు వాటిని విద్యార్థులు ఏ విధంగా వాడుకుంటున్నారో స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలని ఉన్నత స్థాయిలో ఉన్న వారిని స్ఫూర్తిదాయకముగా తీసుకొని వారి అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. విద్యార్థులు విద్యార్థి దశ నుంచి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని తథానుగుణంగా విద్యార్థులు ఏకాగ్రతతో పట్టుదలతో చదివి తమ లక్ష్యాలను సాధించవచ్చు అని హితువు పలికారు. విద్యార్థులు దురాలవాట్లకు దూరంగా ఉండాలని తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఈ దిగువ నినాదం విద్యార్థులకు తెలపడం జరిగింది.నో స్మోకింగ్నో డ్రింకింగ్ నో డ్రగ్స్ ఈ సందర్భంగా డిచ్ పల్లి సిఐ మల్లేష్ , డిచ్ పల్లి ఎస్సై ఎం.డి. షరీఫ్ మరియు ఆశ్రమ్ హై స్కూల్ టీచర్లు మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# అగ్నిమాపకశాఖ వారోత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ

నిజామాబాద్ జిల్లా పరిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-14ఆర్మూర్ పట్టణ కేంద్రంలో అగ్నిమాపక శాఖ వారోత్సవాల పోస్టర్లను సోమవారం ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి ఆవిష్కరించారు.ఆర్మూర్ మండలంలోని అంకాపూర్‌లో ఫైర్‌స్టేషన్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సోమవారం ఈ నెల 20 వరకు వారోత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపకశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




# త్వరలో కానిస్టేబుళ్ల బదిలీలు.. కసరత్తు చేస్తున్న సీపీ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)ఏప్రిల్:-14నిజామాబాద్ కమిషనరేట్‌లో అతి త్వరలో భారీగా కానిస్టేబుళ్ల బదిలీలు జరగనున్నాయి. సాధారణ బదిలీలపై సీపీ సాయిచ్చైతన్య కసరత్తు చేపట్టారు. గత కొన్నేళ్లుగా ఒకేచోట పనిచేస్తున్న వారి వివరాలు సేకరిస్తున్నారు. అలాగే తప్పనిసరి బదిలీ కావాల్సిన వారు.. కొత్తగా విధుల్లో చేరిన సిబ్బంది.. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి లిస్టును వేర్వేరుగా సిద్ధం చేయిస్తున్నట్లు సమాచారం. సిబ్బంది పనితీరు ఆధారంగానే సాధారణ బదిలీల ప్రక్రియ పూర్తి చేయనున్నట్లు సమాచారం.సీపీగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సాయిచ్చైతన్య తన మార్క్ చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే పలు కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇటీవల స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ప్రక్షాళన చేపట్టిన ఆయన.. స్టేషన్ల వారీగా పనిచేస్తున్న సిబ్బందిపై ఫోకస్ పెట్టారు. ప్రత్యేకించి ఏళ్లుగా ఒకేచోట తిష్టవేసిన సిబ్బందిని బదిలీ చేసేందుకు కసరత్తు ప్రారంభించారు. కొందరైతే ఏడేళ్లుగా ఒకే చోట కొనసాగుతున్నారు. త్వరలోనే వీరందరిని బదిలీ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ఇందులో కొందరిపై తీవ్ర




ఆరోపణలున్నాయి. నగరంలోని 'ఒక' ఠాణాలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న కానిస్టేబుల్ అన్నీ తాన్కె వ్యవహరిస్తున్నారు. ఒకవిధంగా స్టేషన్‌కు అతడే బాస్‌లా మారిపోయి.. పేకాట అడ్డాలు, అక్రమార్కుల నుంచి పెద్దఎత్తున వసూళ్లకు పాల్పడుతున్నాడు. ఇదే తరహాలో వివిధ స్టేషన్లలో పనిచేస్తున్న వారిపై పలు ఆరోపణలున్నాయి. వీరందరికి కూడా తాజా బదిలీల్లో చెక్ పెట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# కొత్తపల్లిలో ఘనంగా డా.. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14.కోటగిరి మండలంలోని కొత్తపల్లి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పుప్పల దత్తాత్రి, ఉపాధ్యక్షులు చిన్న గంగారాం ఆధ్వర్యంలో 134వ. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం పుప్పల దత్తాత్రి జెండా ఎగరవేసి పలు నినాదాలు చేశారు. పంచశీల గీతంతో చిన్నారులతో ప్రతిజ్ఞ చేశారు. ఈ జయంతి వేడుకలను ముఖ్య అతిథులుగా కొత్తపల్లి సహకార సంఘ అధ్యక్షులు వేణిగాళ్ళ డాక్టర్ సునీల్ కుమార్ చౌదరి పాల్గొని అంబేద్కర్ విగ్రహం విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ జయంతి వేడుకల సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్ని వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిన ప్రదాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఓసీలకు రిజర్వేషన్ కల్పించిన మహా గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని గుర్తు చేశారు. అంబేద్కర్ చూపిన బాటలో నడవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి



సహకార సంఘ అధ్యక్షులు వెనిగర్ల సునీల్ కుమార్ చౌదరి జిపి కార్యదర్శి స్వప్న సంఘ అధ్యక్షులు పుప్పల దత్తాత్రి ఉపాధ్యక్షులు చిన్న గంగారం కార్యవర్గ సభ్యులు గణేష్ పుప్పల సాయిలు దేవదాస్ అర్జున్ పెద్ద సైదయ్య మాజీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యువకులు సతీష్ సాయిరాం గ్రామపంచాయతీ కారోబారి లింగం చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బిల్ రద్దు చేయాలి -ఎమ్మెల్సీ ఆమెర్ ఆలీ ఖాన్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 14 :-ఆదిలాబాద్ జిల్లా లోని పలు మండలాల నుండి వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేంగా ముస్లీంలు చేపట్టిన నిరసనకు ఎమ్మెల్సీ ఆమెర్ ఆలీఖాన్ సంఘీభావం తెలిపారు. ఆసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డితో కలిసి నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. చాందా (టీ) దర్గా ఆవరణలో నిర్వహించిన ఆందోళనకు భారీ సంఖ్యలో ముస్లీంలు కాంగ్రెస్ శ్రేణులు హాజరయ్యారు. ముస్లీంలను అన్యాయం చేసే ఈ బిల్లు సవరణను వెంటనే ఉప సంహరించుకోవాలని కేంద్రంలోని బీజేపీ సర్కార్ కు నేతలిద్దరు డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ నియోజక వర్గంలోని కాంగ్రెస్ శ్రేణులు ముస్లీం మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం...

**- డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కు ఘన నివాళులు.**

**- మండల జిపి కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో**

కోటగిరి తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14.కోటగిరి మండలం కేంద్రంలో భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి మండల గ్రామ పంచాయితీ కార్మికుల యూనియన్ అధ్యక్షురాలు వాగ్మారి రాజేశ్వరితో పాటు కార్యవర్గ సభ్యులు కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ జయంతి వేడుకల సందర్భంగా ఆమె మాట్లాడుతూ... మహిళలకు సమాజంలో సమాన హక్కులు కల్పించిన మహా గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆశయాలను సాధిద్దాం ఆయన కల్పించిన హక్కులను పాటిద్దాం అని పేర్కొన్నారు. దేశంలోనే అన్ని వర్గాల వారికి ఆర్థిక సామాజిక న్యాయ రాజకీయ రంగాల్లో సమన్యాయం ఉండాలని భారత రాజ్యాంగం



రచించిన మహా గొప్ప మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల జిపి కార్మికుల యూనియన్ అధ్యక్షురాలు రాజేశ్వరి కారోబార్లు జాకీర్ నాగేష్ రాము హన్మాండ్లు వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుడిహత్నూర్ మండలం కేంద్రంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 14 :- అంబేద్కర్ జయంతి సందర్భంగా దమ్మా చక్ర పరివార్తన్ బుద్ధవిహార్ భవనం ముందర 5 లక్షలతో నిర్మించిన షెడ్ ను సోమవారం రోజు ఆడే గజేందర్ ప్రారంభించారు.అడిగిన వెంటనే షెడ్ నిర్మించి ఇచ్చిన ఆడే గజేందర్ గారికి స్థానిక బుద్ధవిహార్ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గుడిహత్నూర్ మండల కేంద్రంలో డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ పాల్గొన్నారు. ముందుగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నూతనంగా నిర్మించిన దమ్మా చక్ర పరివార్తన్ బుద్ధవిహార్ భవనం ముందర 5 లక్షల రూపాయలతో ఎస్.డి.ఎఫ్ నిధుల నుండి నిర్మించిన షెడ్ ను మాజీ ఎంపీ సోయం బాపురావు తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తదనంతరం స్థానిక బుద్ద విహార్ సభ్యులు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ని శాలువాతో సన్మానించారు. ఆడే గజేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి రోజు బుద్ద విహార్ భవనం ముందర షెడ్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగమని అలాంటి రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మన అందరి హక్కు బాధ్యత అని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి సోయం బాపురావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కరుణాకర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆడే శీలా, సీనియర్ నాయకులు సాసానే మాధవ్, నాగణత్



అప్ప, కరాడ్ బ్రమ్మనంద్, జలెందర్, మహేందర్, బోథ్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి,యువ నాయకులు యండి సద్దాం,మనోజ్ రెడ్డీ, సయ్యద్ ముక్తియర్ అధ్యక్షులు మాధవరావు మస్కే ససానే మాధవ్,గోవింద్ బుద్దే, యం శంకర్, లవ్ దాస్ ససానే,కిషన్ బుద్దే, సంజీవ్ గజ్బరే, సంతోష్ ససానే, భీం టైగర్ యూత్ ప్రెసిడెంట్ కుషాల్ గాజ్బరే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిమండల్‌లో అంబేద్కర్ జయంతి సంబరాలు

నిర్మల్ ( ఆర్ సి ) ఏప్రిల్ 14 తెలంగాణ పత్రిక మామడ మండలంలోని పరిమండల్ గ్రామం లో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి యూత్ ప్రెసిడెంట్ సంజీవ్ జెండా ఆవిష్కరణ చేశారు, మమడ మండల ప్రెసిడెంట్ జయసింగ్ గారు సర్పంచ్ దశరథ్, మాజీ ఎంపీటీసీ అన్వర్, గ్రామ నాయకులూ వెంకట్, బర్కమ్ మహేందర్, సంతోష్,సతీష్, డాక్టర్ అశోక్, గణేష్, ప్రేమ్, నవీన్ తదితరులు పూల మాల లు వేసి కొబ్బరి కాయలు కొట్టారు. అనంతరం గ్రామ నాయకులు మహిళలు యువతి యువకులు నృత్యాలు చేస్తూ భారీగా ర్యాలీ చేశారు. మమాడ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.




# చామన్ పల్లిలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

నిర్మల్ ( ఆర్ సి ) ఏప్రిల్ 14 తెలంగాణ పత్రికలక్ష్మణ్ చందా మండలంలోని చామన్ పల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి ఇందులో భాగంగా మాజీ సర్పంచ్ పడిగెల గంగాధర్, కుంటాల శ్రీనివాస్, బొమ్మల రాజేందర్, ఎన్టి రాజేశ్వర్, సాయన్న, సుదర్శన్,మోహన్ రెడ్డి, బొమ్మన మధు, మహేష్ యాదవ్, మెతుకు రమేష్,శ్రీను, గ్రామ పెద్దలు అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొని ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జరిపారు



# మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

మందమర్రి టౌన్ ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక)రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు జరిపించేలా చూడలి రాజ్యాంగం రూపొందించిఎస్సీ, ఎస్టీ, బీసీ లకు రాజ్యాంగ ఫలాలు, హక్కులను అందించిన అంబేద్కర్ అదే రాజ్యాంగం స్ఫూర్తితో పాలకుల కర్తవ్యం గుర్తుచేస్తూ మందమర్రి లో మున్సిపల్ ఎన్నికలు జరిపించేందుకు కృషి చేయాలని కోరుతూ, మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. జయంతి సందర్భంగా మందమర్రిలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఎన్నికలు జరగకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతుందని, ప్రజా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక కాలనీవాసులు



ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో చాలామంది ఇక్కడి నుంచి వలస పోతున్నారని వాపోయారు. ఎన్నికలు జరుగుతే పాలకవర్గం ఉండి అభివృద్ధితో పాటు నాయకత్వం కూడా పెంపొందుతుందని అన్నారు. మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ ( జేఏసీ)

# పిప్రిలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...

నిర్మల్ జిల్లా లోకేశ్వరం ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక): భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న గ్రహీత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను సోమవారం లోకేశ్వరం మండలంలోని పిప్రి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహిళలు మంగళ హారతులతో గ్రామంలోని ప్రధాన కూడలిలో గల అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. ముందుగా మాజీ సర్పంచ్ సిర్నపల్లి ముత్తవ్వ సాయన్న, మాజీ ఎంపీటీసీ మగ్గిడి రాణి అనిల్ లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయ కాయ కొట్టి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ... ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు లభించడానికి, చట్టం ముందు అందరూ సమానులేనని చాటడానికి, అస్పృశ్యత నేరం అన్న అంశాన్ని చట్టబద్ధం చేయడానికి ఆయన చేసిన కృషి మూల కారణమని పేర్కొన్నారు. తరతరాలుగా మతం పేరుతో బూజు పట్టిన భావాలతో తోటి వారిని ముఖ్యంగా మహిళలను విచక్షణకు, అవమానాలకు, అన్యాయానికి, అత్యాచారాలకు గురి చేస్తున్న వ్యవస్థపై పోరాటంలో భాగంగా ఆయన హిందూ కోడ్ బిల్లును రూపొందించారన్నారు. యువజన నాయకుడు కళ్యాణ్ మాట్లాడుతూ జై భీమ్ అనేది నినాదం మాత్రమే కాదని అది ప్రతీ మనిషిలోని అజ్ఞానాన్ని తొలిగించే శక్తివంతమైన ఆయుధమని అన్నారు. అంతే కాకుండా కొందరు స్వార్థపరులు తమ స్వలాభం కోసం, రాజకీయ లబ్ధి కోసం అంబేద్కర్ వాదాన్ని వాడుకుంటున్నారని మండిపడ్డారు. యువ నాయకుడు మగ్గిడి రాజు మాట్లాడుతూ అంబేద్కర్ అంటే కొందరివాడు కాదని అందరివాడని అన్నారు. రాజ్యాంగ ఫలాలను ప్రతి ఒక్కరూ అనుభవిస్తూ రాజ్యాంగ సృష్టికర్త అయినటువంటి అంబేద్కర్ ను ఇప్పటికీ సమాజంలో ఒక వర్గానికి చెందిన వ్యక్తిగానే చూడటం సిగ్గుచేటని మండిపడ్డారు. సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన కృషి గొప్పదని ఇప్పటికైనా యువకుల్లో చైతన్యం రావాలని అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాలను నెరవేర్చే శక్తిగా యువత ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. మనందరికీ



ఓటు హక్కు అనే వజ్రాయుధాన్ని కల్పించిన అంబేద్కర్ ఆ హక్కును మనం 100 రూపాయల నోటుకు కక్కుర్తి పడి అమ్ముకోకుండా నిజాయితీగా అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేసే నాయకులను ఎన్నుకున్నప్పుడే మనం ఆయనకు నిజమైన నివాళి ఘటించిన వారమవుతామని అన్నారు. అనంతరం మహిళలు, యువకులు, పిల్లలు కలిసి డీజే పాటలకు చిందులు వేశారు. గ్రామస్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశోక్ బాలేరావ్, మాజీ ఎంపిటిసి అశోక్, మాజీ ఉ ప సర్పంచ్ బోగి పోశెట్టి, బీజేపి యువ నాయకుడు తేలు విలాస్,ద్యావత్ రాజు, దాస సురేందర్ యువకులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 14 :-మాల సంక్షేమ సంఘం ఆదిలాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలోని సంఘ భవనం లో పంచశీల జెండా ఎగురవేసి,బుద్ధ వందన పఠించడం జరిగింది. అధ్యక్షులు శ్రీ కొప్పుల రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాబాసాహెబ్ గారి ఆశయం సాధన కు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొబ్బిలి సుధాకర్, మేకల మల్లన్న, బేర దేవన్న, మెట్టు ప్రహ్లాద్,గంపల ప్రభాకర్,ఏరా సుధీర్, ముల్కల రాజేశ్వర్ ,సింగరి అశోక్,సూరం భగవాండ్లూ, దాసరి బాబన్న, మొట్టే కిరణ్, రాళ్ల బండి శంకర్, పాశం రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# బెస్ట్ ఫ్రెండ్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 14 :-సేవా కార్యక్రమాల్లో బెస్ట్ ఫ్రెండ్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ ముందుండడం అభినందనీయమని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు. నేడు సొసైటీ ఆధ్వర్యంలో వేసవి తాపాన్ని తీర్చేందుకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మసూద్ చౌక్ సమీపంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా 15 ఏళ్లుగా చలివేంద్రాన్ని ఏర్పాటుచేస్తూ ప్రజలకు మంచినీటిని అందిస్తున్న సొసైటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, సొసైటీ సభ్యులు, మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు,ఆదిలాబాద్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నహీద్ , మాజి ఎంపిపి గోవర్ధన్ ,సీనియర్ నాయకులు నవీన్ రెడ్డి,విజయ్, మహ్మద్ వసీముద్దిన్,ప్రభాకర్, బాలకృష్ణ, ఎస్ కె రహీం,ఎండి ఆఫ్సర్,వెంకటేష్,శ్రీనివాస్ ముర్తుజా,,సెముల్లాఖాన్ అడెల్లు ,మన్సుర్ భాయ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం

మందమర్రి టౌన్ ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక)రాజ్యాంగబద్ధంగా ఎన్నికలు జరిపించేలా చూడలి రాజ్యాంగం రూపొందించిఎస్సీ, ఎస్టీ, బీసీ లకు రాజ్యాంగ ఫలాలు, హక్కులను అందించిన అంబేద్కర్ అదే రాజ్యాంగం స్ఫూర్తితో పాలకుల కర్తవ్యం గుర్తుచేస్తూ మందమర్రి లో మున్సిపల్ ఎన్నికలు జరిపించేందుకు కృషి చేయాలని కోరుతూ, మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. జయంతి సందర్భంగా మందమర్రిలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఎన్నికలు జరగకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతుందని, ప్రజా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో చాలామంది ఇక్కడి



నుంచి వలస పోతున్నారని వాపోయారు. ఎన్నికలు జరుగుతే పాలకవర్గం ఉండి అభివృద్ధితో పాటు నాయకత్వం కూడా పెంపొందుతుందని అన్నారు. మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ ( జేఏసీ)

# ఘనంగా మహానీయుడు అంబేద్కర్ జయంతి వేడుకలు

**- బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం రాజ్యాంగాన్ని రూపొందించిన మన మహానీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్**

**- అని ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.**

**- అంబేద్కర్ జయంతిని పురస్కరించుకోని**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-ఏప్రిల్ 14 :-ఆదిలాబాద్ లోని అంబేద్కర్ చౌక్ లో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి నాయకులు, దళిత సంఘాల నేతలు, అధికారులతో కలిసి పులమాలలు వేసి ఘననివాళు లర్పించారు. అనంతరం పంచశీల జెండాను ఆవిష్కరించి బౌద్ధ వందన సర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ



ప్రధానిగా నరేంద్ర మోదీబాధ్యతలు చేపట్టిన తరువాత అంబేద్కర్ ఆశయాలను సాగించేల కార్యక్రమాలు చేపట్టారన్నారు. అంబేద్కర్ ను అవమనించిన వారే నేడు మోసలి కన్నీరు కరుస్తు ప్రజల ముందుకు వస్తున్నారన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానందం నాయకులు తదితరులు ఉన్నారు.

# మందమర్రిలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు..

మందమర్రి టౌన్ ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్! బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా చెన్నూర్ నియోజకవర్గం మందమర్రి పట్టణ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో మందమర్రి మార్కెట్ సింగరేణి హై స్కూల్ ముందు ఉన్న మహానియుడు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వారికి ఘన నివాళులర్పించి కేక్ కట్ చేసిన చెన్నూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ రాజా రమేష్ టీబీజీకేఎస్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, బండారు సూరిబాబు, టీబీజీకేఎస్ సెంట్రల్ నాయకులు ,ఓ రాజశేఖర్ ,బడికల సంపత్, మద్ది శంకర్, ఎండీ అబ్బాస్, బర్ల సదానందం, తోట సురేందర్ ,ఎండీ, ముస్తఫా, బెల్లం అశోక్, పల్లె నర్సింగ్ , కనకం రవీందర్, భూపెల్లి కనకయ్య , దాసరి నవీన్, అఖిలేష్ పాండే, కొండలరావు, కుడల తిరుపతి, పూసల ఓదెలు , రాజనర్సు, మొగురం శ్రీనివాస్, తోగర లింగమూర్తి ,



వెంకన్న,ముల్కల రమేష్, పాషా బాయ్, సంతోష్,తిరుపతి , వంశి , సన్ను,మహిళ నాయకురాలు,చిప్పకుర్తి రేఖ , లావణ్య,అమృత రమాదేవి, పర్వీన్, శారదా, వినోద, లక్ష్మి యూనియన్ నాయకులు, వార్డు అధ్యక్షులు, యూత్ విద్యార్థి సోషల్ మీడియా నాయకులు, మహిళ నాయకురాలు పాల్గొన్నారు

# బిజెపి తోనే అంబేద్కర్ ఆశయ సాధన

**-బీజేపీ నాయకులు సంజీవరావు -**

చెన్నూర్/ఏప్రిల్14(తెలంగాణ పత్రిక):భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధన బీజేపీతోనే సాధ్యమవుతుందని ఆయన ఆశయాల మేరకు బిజెపి ప్రభుత్వం పాలన కొనసాగిస్తుంద ని బిజెపి సీనియర్ నాయకులు దేవర నేని సంజీవరావు అన్నారు. మందమర్రి మండలంలోని ఆదిల్ పేట గ్రామంలో అంబేద్కర్ 144వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను భారతీయ జనతా పార్టీ కొనసాగిస్తుందని దానికి ఉదాహరణగా ఆర్టికల్ 370 అని స్పష్టం చేశారు. భారతదేశ ఫలాలను అన్ని వర్గాల వారికి అందే విధంగా రాజ్యాంగాన్ని రచించారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు గిర్నాటి



జనార్ధన్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కన్వీనర్ కర్రే రాజయ్య, యువ మోర్చ మండల అధ్యక్షులు పెంచాల రంజిత్, పెద్దల మారుతి, మాజీ వార్డు సభ్యులు ఎనగందుల రాజయ్య, నాయకులు దుర్గం మల్లేష్, దారవేని రవికుమార్, బోర్లకుంట లక్ష్మణ్ లు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధం

**- ఎమ్మెల్సీ ఆమీర్ అలీ ఖాన్**

**- ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- ఏప్రిల్ 14 :- ఇచ్చోడ మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పూర్ణ స్మరించుకొని ఆయన విగ్రహం ముందు వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని ఎమ్మెల్సీ ఆమీర్ అలీ ఖాన్ , ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి లు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో వారు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం కావాలనే ఒక సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తూ బిల్లులు ప్రవేశపెడుతోందని వారు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వివిధ మసీదులకు సంబంధించిన కమిటీ సభ్యులు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# అంబేద్కర్ కలలు కన్న సమాజాన్ని నిర్మించుకుందాం



**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**

**-ఆరుట్లలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు**

మంచాల ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక):-భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తూ ఆయన కలలు గన్న సమాజాన్ని నిర్మించుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.సోమవారం రోజున అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆరుట్ల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి,వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు.అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామని ఉద్ఘాటించారు.భారత రాజ్యాంగ నిర్మాతగా,స్వంతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా,స్వాతంత్రోద్యమ వీరుడిగా ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని గుర్తుచేసుకున్నారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని దేశసేవను స్మరించుకుందామని తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి,అనంగల్ల యాదయ్య,కావలి శ్రీనివాస్,లాలగారి శ్రీకాంత్,చీమల జంగయ్య,ఎడమ నరేందర్ రెడ్డి,జెనిగే వెంకటేష్ యాదవ్,రావుల భాషయ్య,దాసరమోని రమేష్,గుడ్డిమల్ల చంద్రయ్య,మారగోని మాసయ్య గౌడ్,మార సురేష్,అంతటి రాజు,పొలామోని అనిల్ రాజు,కావలి దర్శన్,తలారి కృష్ణ,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెదిరే సికిందర్ రెడ్డి,మండల అధ్యక్షులు రావుల రాఘవ భాస్కర్,రైనా,చీమర్ల గణేష్,పంబాల శివ,పంబాల కిషోర్,రావుల నాగరాజు,పండాల శ్రీనివాస్,ఎండి అశ్రఫ్,లక్ష్మానాయక్,విశ్వనాథ్ చారి,చిందం శ్రీకాంత్ తదితరులుపాల్గొన్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీ,బాధితులకు అప్పగింత



యాచారం ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక):-హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో పోగొట్టుకున్న 3 సెల్ ఫోన్లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా రికవరి చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణం రాజు తెలిపారు.బాధితులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి వారికీ ఫోన్లు అప్పగించారు.ఈ సందర్భంగా బాధితులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ తేజం రెడ్డి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ ఆశయాలను కొనసాగించాలి



### - బోర్డ్ మాజీ సభ్యుడు పాండు యాదవ్

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఏప్రిల్ 14 తెలంగాణ పత్రిక: డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆదర్శాలు నిత్యం అనుసరించదగినవని, సామాజిక న్యాయం చేకూర్చిన ఘనత ఆయనకే దక్కిందని కంటోన్మెంట్ బోర్డ్ ఆరోవ వార్డ్ మాజీ సభ్యుడు పాండు యాదవ్ అన్నారు.కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధి లోని వివిధ ప్రాంతాల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలుసోమవారం ఘనంగా నిర్వహించారు.ఆరోవ వార్డ్ సెంటర్ పాయింట్, మహాత్మా నగర్,తవాయిపుర,తాడ్‌బండ్, మహా మాతాజీ నగర్ ప్రాంతాల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్ పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో తులసి ప్రకాష్ రావు,జైరాం,చిన్నికృష్ణ,విశ్వనాథ్, శరత్,మల్లేష్,జగదీష్,మహేష్,అజయ్,గోపి, సంజయ్,అనిల్,ప్రేమ్,శివ,హరి,పోచి ప్రభాకర్, సిద్ధు, బ్రహ్మనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## యం సి పి ఐ (యు) ఆధ్వర్యంలో అంబేద్కర్ కి నివాళులు



శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14,మియాపూర్ లోఅంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి,లాల్ జెండా,నీల్ జెండా ఏకమవ్వాలి, గల్లీ గల్లీ లో జయంతి ని ఘనంగా జరిపిన యం సి పి ఐ (యు)నాయకులుఈరోజు యం సి పి ఐ (యు) మియాపూర్ డివిజన్ ఆధ్వర్యంలో నడిగడ్డ తండా, ముజఫర్ అహమ్మద్ నగర్ లో రాజ్యాంగ నిర్మాత, దళితుల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతిని యం సి పి ఐ (యు)మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్, సహాయ కార్యదర్శి పల్లె మురళి, ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ తన జీవితాన్ని దళితుల అభ్యున్నతి కోసం,మనుధర్మాన్ని తుద ముట్టించడం కోసం,సమాజంలో దళితులు గౌరవంగా బ్రతకడం కోసం,ఆర్థికంగా, రాజకీయంగా,సామాజికంగా ఎదగడం కోసం అంకితం చేశాడని, రాజ్యాంగంలో ఎన్నో హక్కులు పొందుపర్చడాని,అగ్రవర్ణాలపై ఆయన ఎన్నో పోరాటాలు జరిపాడని, గుడిమెట్లు,బడిమెట్లు ఎక్కే వీలు కల్పించాడని,మనిషిని మనిషిగా చూడని మనుధర్మ శాస్త్రాన్ని మంటల్లో కలిపాడని,బహుజన రాజ్యం రావాలని కలలు కన్నాడని,హిందు మతాన్ని బౌద్ధమతాన్ని స్వీకరించాడని,సమాన హక్కులు ప్రతిమనిషికి అందించాలని కోరాడని, ఈ దేశంలో అంటరానితనం పోవాలని అహర్నిశలు కృషి చేశాడని,ఆ మహనీయుని స్ఫూర్తితో ఆయన ఆశయ బాటలో పయనించాలని,ఈ దేశంలో లాల్ నీల్ జెండాలను ఏకం చేసి మార్క్సిజం, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలుచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలోయం సి పి ఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ జిల్లా నాయకులు అంగడి పుష్ప, యార్లగడ్డ రాంబాబు, మియాపూర్ డివిజన్ నాయకులు, శివాని, యం డి సుల్తానా బేగం, డి నర్సింహా,మధు సూదన్,రజియా బేగం, దేవేందర్, రాములు, శ్రీకాంత్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పించిన కార్పొరేటర్ బన్నాల

మేడ్చెల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక)డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్లోని లోని షెడ్యూల్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, సర్వే ఆఫ్ ఇండియా దగ్గర జంగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, ముఖ్య అతిథులుగా పాల్గొని అంబేద్కర్ కు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జంగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం టిఆర్ఎస్ భవన్ లో కేటీఆర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొని మెట్టుగూడ కార్పొరేటర్ సునీత తో కలిసి కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కేటీఆర్ కు అంబేద్కర్ విగ్రహాన్ని బహుకరించడం జరిగింది తదుపరి అంబేద్కర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, మాట్లాడుతూ సమ సమాజ స్థాపికుడు



దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కొనియాడారు. కార్యక్రమంలో షెడ్యూల్ కులాల సేవా సంఘం అధ్యక్షులు కొండ్రు రాములు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర



నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు పల్లె నర్సింగరావు, ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్ , ఎడ్ల పరమేష్, గొరిగే ఐలేష్ ,బొల్లం లక్ష్మణ్, రామచందర్, బంటి గౌడ్ మొదలగు వారు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి

### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 14 ( తెలంగాణ పత్రిక)అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.ప్రపంచ మేధావి,రాజ్యాంగ నిర్మాత చీకటి బతుకుల్లో వెలుగులు నింపిన జ్ఞాన జ్యోతి.దేశ గమనానికి ప్రతిబింబం..డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని జమ్మిగడ్డ లో మరియు కుషాయిగూడ మార్కెట్ వెనుకాల స్వశక్తి ఇండస్ట్రీస్ వద్ద డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని టి ఎస్ ఐ ఐ సి కాలనీ ఈసీఐఎల్ ఎక్స్ రోడ్ మల్లాపూర్ ఈసీఐఎల్ ఎస్సీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఈసీఐఎల్ వద్ద జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ రచయిత,ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త అని అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి అని ఆయన అన్నారు.భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు అని అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పని చేశాడు.



తరువాత భారతదేశ స్వాతంత్ర్యం, పత్రికల ప్రచురణ, దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారు అని ఆయన చేసిన విశేష కృషికి ఆయన పుట్టినరోజును "అంబేడ్కర్ జయంతి" గా జరుపుకోవడం గర్వించతగ్గ విషయం మరియు అభినందనీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి , మల్లాపూర్ డివిజన్



కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి , మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి మహేష్ గౌడ్ మనెమ్మా , రహీమ్ , గగన్ ,కుమార స్వామి ,చక్రపాణి గౌడ్ అనిల్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి...

### - జయంతి కార్యక్రమంలో పాల్గొన్న రవికుమార్ యాదవ్,

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14,భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధించే పార్టీ భారతీయ జనతా పార్టీ.పదేళ్లు అధికారంలో ఉండి అంబేద్కర్ ఆశయాలను అవమానించిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది, కపట ప్రేమను చూపిస్తూ రెండుసార్లు ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడించి అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్,మహనీయుని జయంతి సందర్భంగా ఈరోజు చందానగర్ డివిజన్ వేమన కాలనీ వీకర్ సెక్షన్ ,హైదర్ నగర్ ,ఆల్విన్ కాలనీ డివిజన్ మహంకాళి నగర్ చౌరస్తా మరియు మియాపూర్ డివిజన్ ఓంకార్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ కేవలం ఒక వ్యక్తి కాదు, ఒక శక్తి,ఆయన తన జీవితాంతం అంటరానితనం మరియు కుల వివక్ష వంటి సామాజిక దురాచారాలపై పోరాటం చేస్తూ సమాజంలో వెనుకబడిన వర్గాల వారికి విద్య, సమానత్వం మరియు గౌరవం లభించే విధంగా కృషి చేసిన నాయకుడు అంబేద్కర్ గారు. ఆయన చేసిన అవిశ్రాంత కృషి ఫలితంగానే నేడు మన రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన



హక్కులను కలిపిస్తుందని గుర్తు చేస్తూ,భారత రాజ్యాంగాన్ని రూపొందించడంలో డాక్టర్ అంబేద్కర్ పోషించిన పాత్ర ఎన్నటికీ మరువలేనిది. ఆయన తన అపారమైన జ్ఞానంతో, దూరదృష్టితో ఒక బలమైన మరియు సమగ్రమైన రాజ్యాంగాన్ని మనకు అందించారు. ఈ రాజ్యాంగం దేశంలోని బలహీన వర్గాలకు ఒక రక్షణ కవచంలా నిలుస్తుంది అన్నారు.నేటికీ, డాక్టర్ అంబేద్కర్ ఆశయాలు పూర్తిగా నెరవేరలేదు. కుల వివక్ష, అసమానతలు ఇంకా మన సమాజంలో అక్కడక్కడ ఉన్నాయని ,ఆయన చూపిన బాటలో మనం నడవాలని,ప్రతి ఒక్కరూ సమానంగా చూడబడే ఒక న్యాయమైన



మరియు సమతావాద సమాజాన్ని నిర్మించడానికి మనమంతా కలిసి కృషి చెయ్యాలి అని తెలియజేస్తూ. యువత డాక్టర్ అంబేద్కర్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని, ఆయన పట్టుదల, జ్ఞాన తృష్ణ మరియు పోరాట తత్వాన్ని ఆదర్శంగా తీసుకోవాలి సూచిస్తూ ,ఆయన ఆశయాలను నెరవేర్చడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డివిజన్ అధ్యక్షులు, కంటెస్టెడ్ కార్పొరేటర్స్, మహిళా మోర్చా, బీజేవైఎం, దళిత మోర్చా, మరియు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేష్ నగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించిన -తుంగతుర్తి రవి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 14 ( తెలంగాణ పత్రిక )డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గణేష్ నగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళు లర్పిస్తూ ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి మాట్లాడుతు "డాక్టర్ అంబేద్కర్ భారతదేశాన్ని సామాజిక సమానత్వం వైపు నడిపించిన ప్రబుద్ధ తాత్వికుడు. ఆయన అందించిన రాజ్యాంగం మన దేశ ప్రజలందరికీ హక్కులు, సమానత్వం, స్వేచ్ఛ అనే విలువలను బలపరిచే అద్భుతమైన పథకపత్రం. ఆయన జీవిత తపన, నిస్వార్థ పోరాటం ప్రతి ఒక్కరికి



స్ఫూర్తిదాయకం. ఆయన ఆశయాలను, భావజాలాన్ని యువతలోకి తీసుకెళ్లడం అవసరం. అంబేద్కర్ కలలు కన్న సమాజ నిర్మాణమే నిజమైన నివాళి."తుంగతుర్తి రవి ఈ కార్యక్రమాన్ని పీర్జాదిగూడ ప్రజల మధ్య అంబేద్కర్ సందేశాన్ని విస్తృతంగా వ్యాప్తి చేయాలనే లక్ష్యంతో నిర్వహించినట్లు తెలిపారు. ఆయన పిలుపు మేరకు పీర్జాదిగూడలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మేయర్, మాజీ డిప్యూటీ మేయర్, మాజీ కార్పొరేటర్లు, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జులు, యువజన కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ మహిళా కాంగ్రెస్, ఎస్సీ /ఎస్టీ /బీసీ/ సెల్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురించి జాతీయస్థాయి ఆన్లైన్ క్విజ్ విశేష స్పందన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక)భారతరత్న, భారత రాజ్యాంగ పిత డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ ఎస్ ఎస్ మరియు రాజనీతిశాస్త్ర విభాగాలు సంయుక్తంగా జాతీయస్థాయి ఆన్ లైన్ క్విజ్ ని నిర్వహిస్తూ, ఆన్ లైన్ సర్టిఫికేట్లు అందిస్తుండటంతో విశేష స్పందన లభిస్తుందని ప్రిన్సిపాల్ గారు హర్షం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, ఎన్ ఎస్ ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డా.పి.విజయ్ కుమార్, ఎస్ఎంసిచైర్మన్ నాగేశ్వర్రావ్, డా.జి.తిరుపతయ్య, డా.పి.వెంకటేశ్వర్లు, సూర్యదీప్త రెడ్డి, షకీలా, విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యి డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ.. దేశాభివృద్ధి అంటే నైతికాభివృద్ధే అన్న అంబేద్కర్ మాటలను గుర్తుచేశారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగించగా అధ్యాపకులు డా.జి.తిరుపతయ్య, డా.పి.వెంకటేశ్వర్లు పాటలు పాడారు.

## ఉప్పల్ పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 13 ( తెలంగాణ పత్రిక ) ఉప్పల్ ఏరియా పాస్టర్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మట్టల ఆదివారం సందర్భంగా శాంతి ఐక్యత కొరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న సీదార్ల జాన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రైస్తవులపై జరుగుతున్న దారుణాన్ని అరికట్టాలని ముఖ్యంగా ప్రవీణ్ పగడాలపై జరిగిన దాడిని త్వరితగతిన నిజం తేల్చాలని అన్నారు, ఈ కార్యక్రమంలో రామంతపూర్ ఎల్బీనగర్ హబ్సిగూడ పాస్టర్స్ ప్రతినిధులు బిషప్ విల్సన్ సింగం రెవరెండ్ ప్రభాకర్ జీకే బాబు బీసీ కే దేవదానం పాస్టర్ సత్యం బిజెపి క్రైస్తవ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## చిల్కానగర్ షెడ్యూల్ కులాల సేవా సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 14 ( తెలంగాణ పత్రిక) చిలుకానగర్ షెడ్యూల్ కులాల సేవా సమితి – చిలుకానగర్ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పదని, అన్ని వర్గాల ప్రజలు సమాన హక్కులతో ముందుకు సాగడానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చే దిశగా మనమంతా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కన్వీనర్ దేవసాని బాలచందర్, మల్యాల సతీష్ జిల్లా ఎస్ సీ మోర్చ కార్యదర్శి శామీర్పేట చంద్రయ్య, డివిజన్ ప్రధాన కార్యదర్శి సంఘీ స్వామి యాదవ్ అజయ్ గుప్తా, ఎస్ సి మోర్చ డివిజన్ అధ్యక్షుడు దాసరి యాదగిరి పాల్వంచ విఠల్, ఆలె నరేంద్ర తిరుపతి సత్యనారాయణ తెలంగాణ సంపత్ రామరాజు యాదవ్, పుప్పాల వెంకటేష్ పలుగుల యాదగిరి జెర్రిపోతుల బాల కిషన్ , తాటికంటి కిరణ్, కనుకుంట్ల అనిల్, చందన్ ఠాకూర్, ఆంజనేయులు తో పాటు పలువురు పాల్గొన్నారు

## హెూలీయ దాసరి సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



ఆమనగల్లు ఏప్రిల్ 14, తెలంగాణ పత్రిక రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణం హోలియా దాసరి సంఘంతో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళు లర్పించారు. హోలియా దాసరి సంఘం నుండి మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా బయలుదేరి ఆయన విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెూలీయ దాసరి సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ అణగారిన వర్గాల సంక్షేమ మహిళల సాధికారిక కోసం బాబాసాహెబ్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. సమాజంలోని అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిది అన్నారు ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఓల్య దాసరి సంఘం అధ్యక్షులు మరియు సంఘం నాయకులు బిట్టి రాములు ఉప్పు రాములు బిట్టి సాయిలు బిట్టి ఎల్లయ్య పసుల యాదయ్య చనంశెట్టి యాదయ్య పసులహుస్సేన్, ఉప్పు ముత్యాలు, పసుల బాబు, ఉప్పు శ్రీశైలం, ఉప్పు చిన్న రాములు, కుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురించి జాతీయస్థాయి ఆన్లైన్ క్విజ్ విశేష స్పందన...



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక)భారతరత్న, భారత రాజ్యాంగ పిత డా.బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్ ఎస్ ఎస్ మరియు రాజనీతిశాస్త్ర విభాగాలు సంయుక్తంగా జాతీయస్థాయి ఆన్ లైన్ క్విజ్ ని నిర్వహిస్తూ, ఆన్ లైన్ సర్టిఫికేట్లు అందిస్తుండటంతో విశేష స్పందన లభిస్తుందని ప్రిన్సిపాల్ గారు హర్షం వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, ఎన్ ఎస్ ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డా.పి.విజయ్ కుమార్, ఎస్ఎంసిచైర్మన్ నాగేశ్వర్రావ్, డా.జి.తిరుపతయ్య, డా.పి.వెంకటేశ్వర్లు, సూర్యదీప్త రెడ్డి, షకీలా, విద్యార్థినీ విద్యార్థులు హాజరయ్యి డా.బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ.. దేశాభివృద్ధి అంటే నైతికాభివృద్ధే అన్న అంబేద్కర్ మాటలను గుర్తుచేశారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగించగా అధ్యాపకులు డా.జి.తిరుపతయ్య, డా.పి.వెంకటేశ్వర్లు పాటలు పాడారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



ఆమనగల్లు ఏప్రిల్.14 (తెలంగాణ పత్రిక)రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఆమనగలు పట్టణం లో ఘనంగా నిర్వహించారు. పలువురు రాజకీయ నాయకులు కుల సంఘాలు వివిధ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు. ప్రతి పౌరునికి ప్రాథమిక హక్కులు లభించడానికి చట్టం ముందు అందరూ సమానులేనని చాటడానికి అస్పృశ్యత నేరం అన్న అంశాన్ని చట్టబద్ధం చేయడానికి చేసిన కృషి మూలకారమని పేర్కొన్నారు. నైతిక విలువలతో కూడిన శాంతియుత ప్రజాజీవనం స్వతంత్రం సమానత్వం ప్రజా ప్రతిప్రదికలుగా భారతీయ సమాజాన్ని పునర్ నిర్మించాలన్నదే ఆయన ఆశయమని అన్నారు. అంబేద్కర్ జీవితం సమకాలిన సమాజానికి, యువతరానికి పూర్తి దాకమని పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న వివిధ కుల సంఘాలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, సిపిఐ, సిపిఎం, బిజెపి పార్టీ కార్యకర్తలు, పార్టీలకతీతంగా వివిధ పార్టీ నాయకులు , ప్రజా ప్రతినిధులు, విద్యార్థి సంఘులు,యువజన సంఘాలు, కుల సంఘాలు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దళిత సంఘం ఆధ్వర్యంలో 134వ జయంతి వేడుకలు





**- పాల్గొన్న గజ్జల నగేష్, మన్నే క్రిశాంక్**

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఏప్రిల్ 14 తెలంగాణ పత్రిక:భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు కొనసాగించాలని కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు గజ్జేల నాగేష్,మన్నే క్రిశాంక్ అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని రెండవ వార్డు అర్జున్ నగర్ లో అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకోని అంబేద్కర్ దళిత సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పలువురు పార్టీలకు అతీతంగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికిపూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేషన్ చైర్మన్ సమీకరించు, బోధించు,పోరాడు అనే నినాదం తో అంబేద్కర్ ముందుకు సాగారని,భారత రాజ్యాంగాన్ని నిర్మించి ప్రపంచానికి చాటి చెప్పిన మహానీయుడని వారు కోనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు అంబేద్కర్ జయంతిలు పూర్తి అయినవి కాని ప్రభుత్వం ఇస్తా దళితులకు అభయ హస్తం పేరున రూ. 12 లక్షల రూపాయాలు ఇస్తా అని మాట ఇచ్చిందని,అది ఇంకా ప్రారంభం కూడా కాలేదని, అభయహస్తం ఇస్తే ఎంతో మంది దళితులు వ్యాపారవేత్తలుగా మారి,అన్ని రంగాలలో అభివృద్ధి చేందుతారని మన్నే క్రిశాంక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలను,భారత రాజ్యాంగం నిర్మాణంలో ఆయన యొక్క పాత్రను తెలియజేశారు. అందుకే అంబేద్కర్ ను భారత రాజ్యాంగ నిర్మాత అని ప్రపంచ మేధావి అని అన్నారు. అందుకే భారత ప్రభుత్వం ఆయనను భారత రత్నతో గౌరవించింది అని అన్నారు. అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలకే కాకుండా భారతదేశంలో ఉన్న ప్రజలందరికీ దేవుడు అని అన్నారు. ఈరోజు బాబా సాహెబ్ అంబేద్కర్ భారత దేశంలో ఎవ్వరు కూడా చదవని చదువులు చదివి,ఎవ్వరికి లేను విజ్ఞానాన్ని సంపాదించారు. మన భారతదేశానికి రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ వివిధ దేశంలో వారి యొక్క రాజ్యాంగం అమలు మార్గదర్శక ప్రతి ఒక్కరు కూడా చదువుకోవాలి,చదువు ఉన్నప్పుడు,ఏదైనా సాధించవచ్చు,మనం బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన ఆశయాలతోముందు కు వెళ్ళదాం అన్ని గజ్జల నగేష్ అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకోవపోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి,మాజీ సభ్యుడు పాండు యాదవ్,జి.శ్యాంసన్ రాజు,మార్కెట్ కమిట్ చైర్మన్ ఆనందబాబు, టీపీసిసి సెక్రటరీ బొల్లి కిషన్,ముప్పడి గోపాల్,సర్వే సత్యనారాయణ, వెన్నెల గద్దర్, ఎండి యాసిన్,తో పాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, దళిత సంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

## చందానగర్ నూతన సీఐ కి శుభాకాంక్షలు తెలిపిన గుర్ల తిరుమలేష్...



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఏప్రిల్, 14, (తెలంగాణ పత్రిక)చందానగర్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలను స్వీకరించినటువంటి సుంకరి విజయ్,ని మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకుడు గుర్ల తిరుమలేష్. లక్ష్మీనారాయణ. నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## చరిత్రను ఎరుపెక్కించిన యోధుడు జార్జ్ రెడ్డి : పిడిఎస్యు



**- చావును ఎదిరించి ధిక్కారానికి ప్రతీకగా నిలిచిన జార్జ్**

**- చేగువేరా మాటలను విద్యార్థులకు ధైర్యాన్ని నింపిన విప్లవ తార జార్జ్**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఏప్రిల్ 14 ( తెలంగాణ పత్రిక)ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అణుభౌతిక శాస్త్రంలో బంగారు పతకం పొందిన మేధావి, ఉస్మానియా అరుణతార జార్జిరెడ్డి 53వ వర్ధంతి సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం హైదరాబాద్ – మేడ్చల్ – రంగారెడ్డి జిల్లాల కార్యవర్గల ఆధ్వర్యంలో నారాయణగూడ లోని కా..జార్జిరెడ్డి స్మారక స్థూపం వద్ద పూలమాలతో విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ గ్రేటర్ హైదరాబాద్ నగర కార్యదర్శి విజయ్, పి.డి.ఎస్.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సాంబ లు మాట్లాడుతూ1970 వ దశకంలో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అల్లరి మూకల ఆగడాలు, భూస్వామ్య, కుల దుహంకార, మతోన్మాద దాడులకు, ర్యాగింగ్ చేష్టలకు వ్యతిరేకంగా, ప్రపంచ దేశాల విప్లవ పోరాటాలు, తెలంగాణ రైతంగా సాయుధ పోరాటం, నక్సల్బరీ, శ్రీకాకుళ గిరిజన పోరాటాలు ప్రేరేపితమై, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట యోధుడు చేగువేరా స్ఫూర్తితో జార్జిరెడ్డి తన మిత్రులతో కలిసి ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి (పి.డి.ఎస్) సంస్థను స్థాపించాడని, హాస్టల్ విద్యార్థుల సమస్యలు, అధ్యాపక సమస్యలు, తదితర సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తూ అనతి కాలంలోనే విద్యార్థుల ఆదరణ పొంది క్యాంపస్ లో ఎదురులేని శక్తిగా పి.డి.ఎస్ నిలిచిందని, క్యాంపస్ సమస్యలతో పాటు నగర ప్రజల సమస్యల పరిష్కారానికి జరిగిన ఉద్యమాలకు రాష్ట్ర రైతాంగ ఉద్యమాలకు జార్జి నాయకత్వాన విద్యార్థుల మద్దతు తెలపడం జరిగిందని, ప్రగతిశీల ఉద్యమాలను అణిచివేసేందుకు మతోన్మాద శక్తులు జార్జిరెడ్డిని భౌతికంగా నిర్మూలించేందుకు క్యాంపస్ ఎన్నికల సందర్భంగా ప్రచారంలో ఉన్న జార్జి రెడ్డిని ఏప్రిల్–14–1972 నా హత్య చేశారని, హత్య జరిగి 53 సంవత్సరాలు కావస్తున్న జార్జిరెడ్డి పోరాట స్ఫూర్తి నేటికి విద్యార్థులను ఆలోచింపచేస్తూ పోరాటదారులో నడుపుతుందని, నాడు జార్జిరెడ్డిని హత్య చేసిన మతోన్మాద శక్తులే నేడు కేంద్రంలో అధికారంలో ఉందని ఒకే దేశం – ఒకే మతం పేరుతో అభివృద్ధి పేరు చెబుతూ ఈ దేశ విద్యారంగాన్ని ధ్వంసం చేయటానికి కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం 2020, యుజిసి నూతన నిబంధనలను రూపొందించారని, విద్యను వ్యాపార సరుకుగా మార్చిన ఈ పాలకులు విద్యకు మతం రంగు పులుముతు కాషాయకరణ చేయా చూస్తున్నారని, ఈ తరుణంలో విద్యార్థులు విద్యా వ్యాపారికరణ, కాషాయికరణను కా.జార్జిరెడ్డి స్ఫూర్తితో ప్రతిఘటించాలని, బ్రాహ్మణీయ హిందుత్వ భావజాలానికి వ్యతిరేకంగా పోరాడాలని వారు పిలుపునిచ్చారు. అదే జార్జిరెడ్డి కి నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు ఏం సరళ, పి డి ఎస్ యు హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె గణేష్, మేడ్చల్ – రంగారెడ్డి జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు ఏం సైదులు, సుమన్, సహాయ కార్యదర్శి వంశీ, మహేష్, బన్నీ, ప్రవీణ్, వెంకటేష్, శివాజీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు కడ్తాల్ బీఆర్ఎస్ శ్రేణుల దాతృత్వం

**- మండల కేంద్రంలోని పలు మృతుల కుటుంబాలకు 30,000 వేల రూపాయల ఆర్థిక సహాయం**

ఆమనగల్లు ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక):రంగారెడ్డి జిల్లా కడ్తాల మండల కేంద్రానికి చెందిన పలువురు కుటుంబాలను కడ్తాలమండల కేంద్రానికి చెందిన మూడ పాపయ్య మరియు ముత్యాల పోచమ్మ అనారోగ్యంతో కొన్నిరోజుల క్రితం మరణించారు. విషయం తెలుసుకున్న స్థానిక బీఆర్ఎస్ నాయకులు మృతుల కుటుంబాలను పరామర్శించారు. మృతుల కుటుంబాలకు మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్ రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు ద్వారా 10,000/- ,మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 10,000/- మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి(ఏలెన్ రెడ్డి) 10,000/- చొప్పున కుటుంబానికి 15000/- వేల చొప్పున 30,000/- ఆర్థిక సహాయం అందించారు. మృతుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరికి ఏ ఆపద వచ్చినా మేమున్నామని,ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మూడ బాలయ్య, కేశని మహేష్,మంగలపల్లి నర్సింహ్మా, కంబాల అంజి,మాధారం మహేష్,జంగయ్య,సురేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# చీకటి బ్రతుకుల్లో వెలుగు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**- జయంతి వర్ధంతిలప్పుడైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్...?-ఆశయ సాధనకు కృషి ఎక్కడ...!-ఎం.గోపాలకృష్ణ రిపోర్టర్ పెబ్బేరు**

వనపర్తి జిల్లా ఏప్రిల్ 14 తెలంగాణ పత్రిక:అన్నగారిన వర్గాల చీకటి బతుకులో వెలుగు జ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. వర్ధంతిలు జయంతులైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశ సాధనకు కృషి ఎక్కడ. కృషి చేస్తున్నాము ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని. ఎం.గోపాలకృష్ణ అంబేద్కర్ జయంతి సందర్భంగా మాట్లాడుతూ భారతజాతి ముద్దుబిడ్డ, అణగారిన వర్గాల ఆశాజ్యోతి. డా.బిఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత, రాజనీతి కోవిదుడు న్యాయ శాస్త్ర పారంగతుడు పరిపాలన దక్షకుడు అశేష ప్రజాభిమానాన్ని చురగొన్న మహా మనిషి డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు అంబేద్కర్. అంబేద్కర్ ఒక ఆశాజ్యోతి ఒక చైతన్య కేతనం. భారతీయులందరినీ ఏకరీతిన ప్రేమించినవాడు, దళితజాతి ముద్దుబిడ్డ మాత్రమే కాదు, భారతజాతి ముద్దుబిడ్డ, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, హక్కుల నేత, రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ భౌతిక నిష్క్రమణం చెందిన రోజు డిసెంబర్ (1958) ఎన్నో వైరుధ్యాలూ విభిన్నతల ఈ దేశంలో పేద ధనిక తేడాలేకుండా అందరికీ ఓటు హక్కును తేవడం దగ్గర్నుంచి, చట్టం ముందు, న్యాయం ముందు అందరూ సమానం అనే హక్కును దేశ పౌరులందరికీ రాజ్యాంగం ద్వారా ప్రసాదించిన మహామనీషి అంబేద్కర్ కుటుంబీకులు అర్మీలో పనిచేశారు. అంబేద్కర్ పుట్టేనాటికి అతడి తండ్రి సుబేదార్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ లోని ఇండోర్ జిల్లా మా అనే కంటోన్మెంట్ ఏరియాలో రాంజీ సక్పాల్, భీమాబాయి దంపతులు జన్మనిచ్చారు. తండ్రి రాంజీ సక్కాల్, కొడుకులిద్దర్నీ స్కూల్లో వేసిన ఆయన ఫీజులకు తన పెన్షన్ సరిపోకపోవడంతో పెద్ద కొడుకును కూడా చిన్న ఉద్యోగంలో చేర్పించి చిన్నకొడుకు అంబేద్కరిని ఎల్ఫిన్స్టన్ హైస్కూల్లో, ఇంగ్లిష్ మీడియంలో చదివించాడు. అంటరాని తనం దురాచారంతో ఎవ్వరూ అతడితో మాట్లాడక పోవడంతో భీదా ఒక్కడే వెళ్ళి సమీపాన ఉన్న తోటల్లో గంటలు గంటలు. చదువుకునేవాడట. వందేళ్ళ తర్వాత కూడా మెజారిటీ దళిత సమాజం అంటేద్కర్ విద్యను సాధించిందా అంటే, సమాధానం వెంటనే చెప్పలేం, తల్లిలేని పిల్లవాడు, ఇంట్లో మంచీచెడ్డా చూసుకునేవారు లేనివాడు.. తండ్రి పట్టుదలను అర్థం చేసు కొని రేయింబవళ్ళు చదవడం, ఆ తండ్రి తన తలను తాకట్టుపెట్టయినా బిడ్డకు కావాల్సిన పుస్తకాలనూ ఫీజనూ సమ కూర్చడం.. ఒక సామాన్య వ్యక్తి అసామాన్య విజయాలను సాధించడానికి దారవేసింది. ఇప్పటికైనా ఆయన్ని ప్రేమించే సమాజం, ఆయన పట్టుదలను స్ఫూర్తిగా తీసుకోవాలి. వారిది రత్నగిరి జిల్లాలోని దపోలి. కనిష్ఠుడైన అంబేద్కరు ఇంటిల్లిపాదీ భీదా అని ముద్దుగా పిల్చుకుంటూ గారాబంగా పెంచారు. పుట్టిన కొద్దిరోజులకే తల్లిని పోగొట్టుకున్నాడు భీవా. ఆ తర్వాత అనతికాలానికే అతడి కుటుంబం దపోలి వదిలి సతారా చేరుకుంది. బాబాసాహెబ్ తన స్వీయకథ లాంటి 'వెయిటింగ్ ఫర్ ఏ విజా' పుస్తకంలో నెమరువేసుకుంటారు. తండ్రిని కలవడానికి పిల్లలందరు కలిసి వెళ్ళినప్పుడు ఎదురైన ఘటనలు కులవివక్ష తీవ్రతను అనుభవంలోకి తెచ్చినట్లు అంబేద్కర్ ఆ పుస్తకం మొదటి పేజీల్లో చెప్పారు. అంటరానితనం ఎంతటి అమానుషమైన ఆచారమో తెలిసేలా చేసింది. ఈ ఘటన తన మనసులో తీవ్రంగా నాటుకుపోయిందనీ, మనిషిని మనిషి తాకితే మైల పడటం ఎలా సాధ్యమని తనని పదే పదే ప్రశ్నించే విదేశీయు లకు కుల వివక్షను అర్థమయ్యేలా చెప్పడానికి తాను ఈ పుస్తకం రాయాల్ని వచ్చిందని పేర్కొన్నారు. తన జీవితం నుంచీ, తాను సన్నిహితంగా చూసినవారి జీవితాల నుంచీ ఆ బాధాకర సన్నివేశాలను వివరించడం ద్వారా కుల వివక్ష స్వరూపాన్ని తెలియజేయడానికి ప్రయత్నించారు అంబేద్కర్. ఈనాడు ప్రపంచం మొత్తం బాబాసాహెబు ఒక మహా మనిషిగా, అణరివేయబడ్డ జాతుల హక్కులకోసం జీవితాంతం శ్రమించిన కృషీవలుడిగా, గొప్ప మేధావిగా గుర్తిం చింది. దేశం మొత్తంలోనే విదేశీ విశ్వవిద్యాలయం నుంచి ఎకనామిక్స్ డాక్టరేట్ అందుకున్న మొదటి వ్యక్తి తాను బియ్యే పాసవ్వాలని తన తండ్రి ఎంతో శ్రమించాడని అంబేద్కర్ చెప్పేవారు. తాను ప్రశాంతంగా చదువుకోవాలని తెల్లవారు జమున రెండింటికే లేపేవారని, మాట్లాడగలిగే, రాయగలిగే, తన తండ్రికి, తాను మామూలుగా కాకుండా డిస్టింక్షన్లో పాస్ కావా లని ఆశగా ఉండేదని తెలిపారు. మొదట్లో తండ్రి ఆలోచనను పెద్దగా పట్టించుకోలేదనీ, కానీ 1904లో బొంబాయి వెళ్ళాక కావాల్సిన పుస్తకాలు లభ్యమవు తుండటంతో తనకూ చదువుపై మక్కువ కలిగిందని చెప్పేవారు బాబాసాహెబ్, కొడుకు బాగా చదవల్లాని వెన్నంటి ఉండి పోరుపెట్టేవారు రాంజీ ప్రతిభావంతు డైన తన బిడ్డ అడిగిన పుస్తకం ఎంత ఖరీదైనాసరే, తన పెన్షన్ డబ్బులతో కొనేసేవారట సర్వాల్, తన వద్ద డబ్బు అయిపో యినప్పుడు తన సోదరి వద్దకు వెళ్ళి ఆమె నగలు తాకట్టు పెట్టి డబ్బు తెచ్చి పుస్తకాలు కొని, మళ్ళీ తన పెన్షన్ వచ్చాక ఆమె నగలు విడిపించేవారట. ఇవన్నీ తెలుసుకుం టున్నప్పుడు, నేటి సమాజం ముఖ్యంగా దళిత సమాజం. ఆయన జీవించిన విధానం చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉందనిపిస్తుంది. పిల్లల్ని ప్రయోజకుల్ని చేయాలంటే చుట్టూ ఎలాంటి వాతావరణం సృష్టించాలి. అందుకు తల్లిదండ్రుల కృషి, శ్రమ ఏ స్థాయిలో ఉండాలి అనేది అంబేద్కర్ తండ్రిని చూసి అర్థం చేసుకోవాలి. చదువు అంటే తెలియని సాంఘిక వెలివే తనలో ఉన్న తమ సమూహాల నుంచి తమ బిడ్డను ఎలాగైనా విద్యావంతుడ్ని చేయాలనే పట్టుదల పట్టింది అంబేద్కర్ తండ్రి రాంజీ సక్పాల్, ఈనాటి సమాజం ముఖ్యంగా దళిత సమాజం ఆయన జీవించిన విధానం చూసి ఎంతో నేర్చుకోవాల్సి ఉంది. పిల్లల్ని ప్రయోజకుల్ని చేయాలంటే ఎలాంటి



వాతావరణం సృష్టించాలి.. తల్లిదండ్రుల కృషి, శ్రమ ఏ స్థాయిలో ఉండాలి అనేది అంటే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తండ్రిని చూసి అర్థం చేసుకోవాలి. సంఘటనలు. మరి వందేళ్ళ తర్వాత కూడా మెజారిటీ దళిత సమాజం అంతటి విద్యను సాధించిందా. దానం వెంటనే చెప్పలేం. తల్లిలేని పిల్లవాడు, ఇంట్లో మండి చెబ్బు చూసుకునేవారు లేనివాడు. తండ్రి పట్టుదలను అర్థం చేసుకొని రేయింబవళ్ళు చదవడం, ఆ తండ్రి తన తలను తాకట్టుపెట్టయినా బిడ్డకు కావాల్సిన పుస్తకాలనూ ఫీజును సమకూర్చడం, ఒక సామాన్య వ్యక్తి అసామాన్య విజయా లను సాధించడానికి దారివేసింది. ఇప్పటికైనా ఆయన్ని ప్రేమించే సమాజం, ఆయన పట్టుదలను స్ఫూర్తిగా తీసుకో వాలి. దేవుడిగా కొలవడం కంటే ఆయనలాంటి మేధోసంవ దాని వారసత్వంగా గ్రహించడానికి అణగారిన వర్గాలు శ్రమిం చాలి. ఆర్థికంగా ఎదిగిన దళితులు అంబేద్కర్ నిర్దేశించిన పే బ్యాక్ టు ద సొసైటీని సీరియస్ గా అమలుచేయాలి. అంబేద్కర్ ఒక మేధో విస్ఫోటం. బతికిన అరవై ఐదేళ్లలో ఆయన తనకోసం బతికిన రోజుల్ని వేళ్ళపై లెక్కపెట్టొచ్చేమో. ప్రజాస్వామ్య సమాజాన్ని అంతగా కలలుకన్న ప్రేమమయుడు బాబాసాహెబ్ అంబేద్కర్, బాధిత సమూహాల మానవ హక్కుల కోసం, సంప్రదాయాల పేరుతో అణచివేతకు గురవు తున్న స్త్రీల సమాన జీవనం కోసం, ఎలాంటి పీడన, వివక్ష లేని సమాజం కోసం రాజ్యాం గంలో పటిష్ఠరీతిలో చట్టాలను పొందుపరిచిన మహనీయుడు, భారతదేశపు అణగారిన వర్గాలు మాత్రమే కాదు, ఈ దేశపు ప్రతి పౌరుకూ పౌరురాలు అన్ని హక్కులతో ప్రశాంత జీవనం గడప డానికి నిరంతరం శ్రామించి బాటలు వేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్...

## నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ లో,సుమన్ చోటాకాన్ విద్యార్థుల ప్రతిభ



వనపర్తి జిల్లా పెబ్బేరు14 ఏప్రిల్( తెలంగాణ పత్రిక) ఆదివారం హైదరాబాదు కూకట్పల్లి లో 6వ నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ఇందులో పెబ్బేరు కు చెందిన సుమన్ చోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు. పాల్గొని గెలుపొందారు వీరిలో గర్ల్స్ వెపన్స్ విభాగంలో. మేఘన. జోషిక. జాహ్నవి. మెడల్ సాధించారని స్పారింగ్ విభాగంలో ధనుష్. తనుష్. తస్విన్ మెడల్ సాధించారని వీరికి టోర్నమెంట్ ఆర్గనైజర్ సంతోష్ కుమార్, మెడల్స్ సర్టిఫికెట్స్ అందజేసి అభినందించారని మాస్టర్ శ్రీనివాసులు తెలిపారు.

## బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



ఊరుకొండ ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉండి, ప్రతి పేదవాడికి వైద్యం అందించడానికి ఎంతో కృషి చేస్తుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు.సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన ఆలకుంట మంజులకు 15000/- రూపాయలు మరియు ముచ్చర్ల చైతన్యకు 49500/- రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కును స్థానిక నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ప్రతి పేదవాడికి అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కు రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముచ్చర్లపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుదుముల శ్రీకాంత్ రెడ్డి ఊరుకొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దార జంగయ్య ఊరుకొండ మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు దార రాధాకృష్ణ దేవాలయ కమిటీ డైరెక్టర్ దార బంగారయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేందర్ గౌడ్ చెన్నయ్య ఆంజనేయులు రమేష్ నాగరాజు యాదవ్ ప్రవీణ్ కొప్పుల ప్రశాంత్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14విశ్వ మేధావి రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు బిసి హక్కుల సాధన సమితి మరియు జేఏసీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో భారీ బైక్ ర్యాలీతో పాటు అంబేద్కర్ విగ్రహానికి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ధూళిపాళ ధనుంజయ నాయుడు రాపోలు నవీన్ కుమార్ వాసపల్లయ్య ఇంజమూరి రాజేష్ ఇంజమూరి వెంకటయ్య మర్రి నాగేశ్వరరావు అమరారపు శ్రీనివాస్ చిలక రాజు శ్రీనుఇంజమూరి పున్నయ్య వడ్లమూడి ఉపేందర్ కొమర్రాజు వెంకట్, అంబటి బిక్షం వాసా కరుణాకర్ జిలకర రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## చిర స్మరణీయుడు డా.బి.ఆర్. అంబేద్కర్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 14 భరత జాతి గర్వించదగిన చిరస్మరణీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ అని సామాజిక సమరసత వేదిక కళా విభాగం తెలంగాణ ప్రాంత కన్వీనర్ బండిరాజుల శంకర్ అన్నారు. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఎన్నో అవమానాలను, కష్టాలను ఎదుర్కొని వాటిని అధిగమించి ప్రపంచంలోనే ఒక విద్యావేత్తగా అవతరించి, భారత రాజ్యాంగాన్ని మనకు అందించిన మహా మేధావి అంబేద్కర్ అని ఆయన కొనియాడారు.అంబేద్కర్ కృషివల్లనే ఈరోజు భరత జాతి స్వేచ్ఛగా జీవిస్తోందని అన్నారు.తన జీవితాంతం బడుగు బలహీన వర్గాలకోసం, పేదల కోసం కృషి చేసాడని అన్నారు.అంబేద్కర్ ఆశయాలను సాధించడానికి ప్రతి భారతీయుడు పూనుకోవాలని శంకర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సమరసత వేదిక సభ్యులు తరిగొప్పుల రమేశ్, చింతకింది మురళి, జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్,బొడ్డు రమేశ్, మహదేవుని కృష్ణమూర్తి, చింతల సాయిబాబా,బందెల విష్ణు,కుండె మధు, పత్తి ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.



## బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రపంచ మేధావి

# డా, బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుక



వనపర్తి జిల్లా వీపనగండ్ల 14 ఏప్రిల్ (తెలంగాణ పత్రిక) వీపనగండ్ల మండల పరిధిలో గోపాల్ దిన్నె గ్రామంలో అంబేద్కర్ యుత్ ఆధ్వర్యంలో,డా,బి ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి అన్ని వర్గాలకు సరైన ఫలాలు అందే విధంగా కృషి చేశారన్నారు. అంబేద్కర్ గారి ఆశయ సాధనలో భాగంగా అన్ని కులాలు, మతాలు సామూహికంగా ముందుకు రావాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసినటువంటి సేవలను గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరివాడు అని అందరూ తెలుసుకోవాలి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సింగిల్ విండో బూజల బాల్ రెడ్డి, వీపనగండ్ల మండల సిపిఎం కార్యదర్శి డి బాల్ రెడ్డి, గోపాల్ దీన్నే మాజీ సర్పంచ్ కురుమయ్య, గోపాల్ దీన్నే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆశన్న, గోపాల్ దీన్నే అంబేద్కర్ యూత్ బోరెల్లి సుధాకర్ ఎం మల్లికార్జున్ ఎం శ్యామ్ మద్దిలేటి రవితేజ గణేష్ రాజు శివకుమార్ మేస్త్రి మహేష్ బక్కన్న రాజశేఖర్ గణేష్ సాయి అంజి నవీన్ ఆంజనేయులు గణేష్ తేజ గురుస్వామి, గ్రామంలోనూ పెద్దలు పిల్లలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# దళితవాడలో ఎమ్మెల్యే సహపంక్తి భోజనం

**- నిరుపేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ**

**- ఇందిరమ్మ రాజ్యంలో ఇంటింటికి సన్న బియ్యం**

వనపర్తి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 తెలంగాణ పత్రిక: దళితవాడలో సన్నబియ భోజనం చేసిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి నిరుపేదల ఆకలి తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిరుపేదల కడుపు నింపుతోందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు సోమవారం వనపర్తి పట్టణంలోని దళితవాడలో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త గంధం చిన్ననాగన్న ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏ ఒక్కరు ఇబ్బందులకు గురికాకూడదని సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో పాటు, ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాల అనిత అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన



దళితవాడలోని పలువురి కార్యకర్తల ఇండ్లను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ పార్టీ కార్యాలయం లో

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుక

**- బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి**

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని నేరేడుచర్ల పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో సోమవారం రోజు అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ...అంబేద్కర్ ని అడుగడుగునా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని,అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనివ్వకుండా ముంబైకి వారి పార్థివదేహాన్ని తరలించి,ఆ తరలింపుకయ్యే విమాన ఖర్చులను చెల్లించాలని అంబేద్కర్ సతీమణి కి బిల్లులు పంపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని అన్నారు.అంబేద్కర్ ఆశయాలను కార్యరూపంలోకి తీసుకొచ్చి సామాజిక సమానత్వాన్ని నిచ్చితంగా కొనసాగించేలా,బడుగు బలహీన వర్గాల ప్రజలకు మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పరిచయం చేసిందన్నారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొణతం నాగిళ్ల రెడ్డి,సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి,తాళ్ల నరేందర్ రెడ్డి,బూత్ అధ్యక్షులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి,కాలం నాగయ్య,చెంచల కిరణ్,నారద మోహన్ రెడ్డి,విజయ్ రెడ్డి,చింతకుంట్ల రాజేష్ రెడ్డి,సతీష్,పార్టీ ఆఫీస్ ఇంచార్జి దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులుపాల్గొన్నారు.



## రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి134 వ జయంతి ఘనంగా నివాళులర్పించిన కొట్టి వెంకటేశ్వరావు.



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి మండల కేంద్రంలోని. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా, నివాళులర్పించి. మాట్లాడుతూ. అంబేద్కర్ ఆశయ సాధనకు అనుగుణంగా నడవాలని. ఆయన చూపిన మార్గంలో ముందుండి నడిపించారని. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మనం కాపాడుకోవాలని. అని ఆయన అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో ఆత్మ కమిటి డైరెక్టర్ శేషాద్రి వినోద్, లోతు వాగు మాజీ సర్పంచ్ తాడురి రజాక్, మైనార్టీ అధ్యక్షులు ఎగ్బాల్, బిఆర్ఎస్ నాయకులు ఆటోమొబైల్ నాగబాబు, మాజీ వార్డు సభ్యులు కొట రాంబాబు, పొదిల వెంకటాచలం, గోనె సురేష్, ఎర్రబడి శ్రీను, చిర్రా వెంకన్న, నక్క మధు మరియు మెకానిక్ శ్రీను, మెరుపు రమేష్, శ్రీకాంత్ నాయక్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం



పినపాక, ఏప్రిల్ 14,(తెలంగాణ పత్రిక) పినపాక మండలం గడ్డిగూడెం గ్రామం లో డి సి ఎం ఎస్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధ్యాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్ష పాతి పార్టీ అని రైతుల కొరకు దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కింట సన్నఒడ్ల కి 500 రూ బోనస్ ఇచ్చి రైతు కష్టానికి ప్రతిఫలం చూపించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని రైతులు ఎవరు కూడా దళారులను నమ్మి మోసపోకూడదని రైతులంతా కూడా పండించినటువంటి పంట కొనుగోలు కేంద్రంలోని అమ్మి మంచి లాభాలను పొందాలని తెలియజేశారు ఏ గ్రేడ్ సన్నఒడ్లకి క్వింటాకు 2320 రూపాయలు, కామన్ గ్రేడ్ దొడ్డు రకం క్వింటాకు 2300 రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని తెలియజేసిన పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమానికి ఎ డి తాతారావు , ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు రైతులు,తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

**- భారత రాజ్యాంగాన్ని రక్షించడమే బాబా సాహెబ్ అంబేద్కర్ కి ఇచ్చే ఘన నివాళి**

**- మహనీయుల ఆశయ సాధన కోసమే బహుజన్ సమాజ్ పార్టీ ఆవిర్భవించింది.**

**- బీ ఎస్ పీ రాజకీయాలు బలంగా ఉన్నప్పుడే భారత రాజ్యాంగం రక్షింపబడుతుంది.**

**- బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా చరణ్**

చర్ల ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక)చర్ల మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షులు కొండా కౌశిక్ అధ్యక్షతన భారతరత్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి కొండా చరణ్ పాల్గొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం బహుజన్ సమాజ్ పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొండా చరణ్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని కోట్లాది భారతీయుల ఆశాజ్యోతి, వేగుచుక్క అని కోట్లాది ప్రజల విముక్తి ప్రదాత అని అన్నారు. అణచివేయబడ్డ జాతులకు హక్కులను ఇచ్చిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. అణచివేయబడ్డ జాతుల కోసం తన జీవితాన్ని త్యాగం చేశాడని అంబేద్కర్ అంటే వ్యక్తి కాదని ఒక మహోన్నత జ్ఞాన శిఖరమన్నారు. ఆయన ఆలోచన విధానంలో భారతదేశం వర్ధిల్లుతుందని. కుల వివక్షత, అంటరానితనం, అణిచివేత, అన్యాయాలపై అత్యాచారాల, అఘాయిత్యాల సమాజంలో నెలకొన్న తారతమ్యాల, లింగ వివక్షత జ్ఞాన యుద్ధం చేసిన మహా యోధుడు అంబేద్కరని అన్నారు.అందుకోసమే బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి రోజునే బహుజన సమాజ్ పార్టీ నీ ఆవిర్భవించడం జరిగిందని కాబట్టి



ఎస్సీ, ఎస్టీ, బీసీ మత మైనారిటీ ప్రజలు ఐక్యంగా ఉండాలని బహుజన రాజ్యాధికార స్థాపన కోసం బహుజన్ సమాజ్ పార్టీని ఆదరించాలని బహుజన ఉద్యమాన్ని బలపరచాలని, అంబేద్కర్ ఇచ్చిన ఓటు అనే ఆయుధం తోటి అగ్రవర్ణ ఆధిపత్య కులాల పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జి శ్రీమతి గుర్రాల దుర్గ భవాని, భద్రాచల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చర్ల మండల ఇంచార్జి సామల ప్రవీణ్, చర్ల మండలం ఉపాధ్యక్షులు చెన్నం మోహన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి ఏకుల వెంకటేశ్వర్లు, కార్యదర్శి నక్క సాంబయ్య, కోశాధికారి పంబి కుమారి, పార్టీ మండల నాయకులు బోరా నాగలక్ష్మి, తోటమల్ల స్వామి, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

సత్తుపల్లి, ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ఆదేశాల మేరకు . సత్తుపల్లి నియోజకవర్గ కేంద్రంలో సోమవారం అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి పట్టణం, అంబేద్కర్ రింగ్ సెంటర్ వద్ద గల అంబెద్కర్ విగ్రహానికి నివాళు లర్పించారు. అనంతరం సత్తుపల్లి పట్టణంలో ఏఐసిసి పిలుపు పేరుకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బీజేపీ పార్టీ మహాత్మ గాంధీ వారసత్వాన్ని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరచడం అంటే యావత్ మన దేశాన్ని అవమానపరిచినట్లే అన్నారు. బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాసామ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సత్తుపల్లి




పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదె చెన్నారావు, పట్టణ సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా, ఎన్ఎస్ యుఐ నియోజకవర్గ అధ్యక్షుడు సందీప్ గౌడ్, సత్తుపల్లి మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

## సుజాతనగర్‌లో అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్సై మాలోత్ మాధవి

కొత్తగూడెం ఆర్సి ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక ) సుజాతనగర్ :- డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 జయంతి సందర్భంగా సోమవారం నాడు సుజాతనగర్ మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి కార్యక్రమాన్ని అంబేద్కర్ నగర్ వాసుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ,ఈ యొక్క కార్యక్రమం ప్రముఖ అంబేద్కర్ వాది వేల్పుల భాస్కర్ అధ్యక్షతన జరిగింది ,ముఖ్యఅతిథిగా హాజరైన సుజాతనగర్ ఎస్సై మాలోత్ రమాదేవి విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు ,కార్యక్రమానికి హాజరైన వివిధ పార్టీల నాయకులు అంబేద్కర్ వాదులు ప్రజాసంఘాల బాధ్యులు విగ్రహానికి పూలు వేసి నివాళులు అర్పించారు ,ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ఓటు హక్కు తోపాటు తను రాసిన రాజ్యాంగం ద్వారా సమానత్వ హక్కును కల్పించింది అంబేద్కర్ అని ,ఆయన ఆశయం కోసం అందరం పనిచేయాలని, రాజ్యాంగం ద్వారానే చట్టం పనిచేస్తున్నదని, ఆ చట్టం అందరికీ సమానమని అన్నారు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రజాసంఘాల బాధ్యులు అంబేద్కర్ వాదులు పాల్గొని అంబేద్కర్ గొప్పతనాన్ని వివరిస్తూ ప్రసంగించారులి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సొసైటీ చైర్మన్ మండే వీర,హనుమంతరావు ,చింతలపూడి రాజశేఖర్, ఆబిద్ ,చిమట నాగేశ్వరరావు ,సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కున్సోత్ ధర్మ ,వీర్ల రమేష్, గండమాల భాస్కర్, చింతలపూడి సాయి ,చింతలపూడి కృష్ణ ,శ్రీకాంత్, పుల్లయ్య ,ప్రసాద్, నర్రా రామకృష్ణ ,శ్రీనివాసరావు, కృష్ణ, జలగం యువసేన నాయకులు చింతలపూడి జగన్ ,గూని బద్ధ్రావు, సయ్యద్ యాకూబ్ అలీ ,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బత్తుల వీరయ్య, సిపిఐ పార్టీ నాయకులు బొడ్డు కేశవరావు ,వీర్ల మల్లేష్ ,వీర్ల దుర్గాప్రసాద్, ముక్కెర మురళి, కోమారి కృష్ణ ,బిజెపి పార్టీ నాయకులు ఆకుల



నాగేశ్వరరావు ,బీసీ సంఘం నాయకులు పసుపులేటి వీరబాబు, సైదుబాబు ,ప్రెస్ క్లబ్ సభ్యులు మేర మహేష్ ,కనక మౌలాలి ,కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ మీరాబి ,గుండేటి వెంకట రాములు ,కత్తి వెంకన్న ,కత్తి బాలకృష్ణ ,కేసు పాక వెంకటేశ్వర్లు, అంకి శెట్టి రామకృష్ణ ,మంద రాజు, కత్తి కృష్ణ, కాకటి బాబు, పెంబుల నరసింహారావు ,మురిపిటి నాగేష్, గుండేటి బాలకృష్ణ ,సిరిగిరి భాస్కర్, మురిపిటి గణేష్ ,వేల్పుల రాజు ,మంద చంటి ,తోకల వెంకటేశ్వర్లు, దంసల పొడి గాంధీ, కుక్క ముడి ప్రసాద్ ,ఈట వెంకట సాయి, గద్దల దుర్గారావు, కత్తి వెంకట్, దంసలపూడి పవన్, కేసు పాక శ్రీను, దంసలపూడి పుల్లయ్య, కౌలూరి దుర్గారావు ,కేసు పాక పుల్లయ్య, హమీద్, కాకటి నరసింహారావు, గుండేటి రాములు ,శీల పోగు సురేష్, గోపి, భూపతి శ్రీను ,రవి, కాసిం, వెంకట్రావు, సుధీర్, కాకటి సుందరం, నేలమారి మైసయ్య ,చందు, మహిళలు వేల్పుల బాయమ్మ ,కాకటి సరోజిని ,కత్తి పుల్లమ్మ ,దంసల పూడి అమృత, తేలూరి రాధ, ఈట వెంకటమ్మ ,తోకల భవాని ,కుక్క ముడి దుర్గ ,కవులూరి అరుణ ,కేసు పాక రాజ్యలక్ష్మి ,వేల్పుల రేణుక, ఎస్.కె షకిల ,ధంసలపూడి ఉమా, కుక్కమూడి అంజమ్మ ,మంద మెర్సి ,గుండేటి రూతు ,గుర్రం ఆరోగ్యం, వేల్పుల నందిని ,హన్సిక సాయమ్మ, రాంబాబు , కుక్క ముడి వెంకటేశ్వర్లు ,సాత్విక్, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతిలో ఎమ్మెల్యే కూనంనేని చైతన్య యాత్ర కరపత్రాన్ని ప్రారంభించారు



కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం జిల్లా కేంద్రం అంబేద్కర్134 వ జయంతి కార్యక్రమం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు హాజరై ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల చైతన్య యాత్ర కరపత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో సగ%శీ% భూభాగం ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాలకు జడ్పీటీసీ,ఎంపీటీసీలు గత ప్రభుత్వంలో జనరల్ లో కలపడం వలన ఎస్సీ కులాలకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. ఈ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం ముందు ఉంచాను కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఎస్సీ కులాలతోపాటు మరియు బీసీ కులాలకు జడ్పీటీసీలు ఎంపీటీసీలు అమలు చేయాలనికాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అసెంబ్లీలో ప్రస్తావించడమే కాదు స్థానిక రిజర్వేషన్లు అమలయ్యేంతవరకు ఏజెన్సీ ప్రాంత షెడ్యూల్డ్ కులాలకు అండదండగా ఉండి అమలు చేయాలని కూనంనేనికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు,షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ కాకెల్లి సైమన్,గౌరవ సలహాదారులు,మద్దెల శివకుమార్,మాజీ జెడ్పిటిసి పరంజ్యోతి రావు,అంబేద్కర్ జయంతి ఉత్సవాల కన్వీనర్ మారపాక రమేష్ కుమార్, కూసపాటి శ్రీనివాస్,బొంకూరి పరమేష్,చదలవాడ సూరి, చిన్ని,షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కోఆర్డినేటర్ ఎనగంటి కృపాకర్,రజిని అంబేద్కర్,సలిగంటి కొమరయ్య, కత్తి బాలకృష్ణ,కందే రాములు,ఎనగంటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావుకు సన్మానం



కల్లూరు, ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) ఖమ్మం జిల్లా ఎస్ బిఐ బ్యాంక్ ఎంప్లాయిస్ యస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన మీటింగ్ కు వరక రామారావుని ఆహ్వానించారు. రాష్ట్ర స్థాయిలో స్ఫూర్తి ఫౌండేషన్ తరుపున చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఉన్నత చదువులు చదువుతున్న పేద విద్యార్థులకు ఆర్థిక సహాయ%శీ%, నిరు పేదవృద్ధులకు సహాయ సహకార కార్యక్రమాలను జిల్లా స్థాయిలో గమనించి, స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావుని సన్మానించారు. మరియు ఎస్ బిఐ బ్యాంకు ఎంప్లాయిస్ తరుపున ఫౌండేషన్ కు రూ. 10,000 చెక్ ను అందించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్స్ సంతోష్ కుమార్, శ్రీనివాస్ రావు, ఎస్కె ఇబ్రహీం, కె వెంకటేశ్వర్లు, నందన్, కళ్యాణ్ కుమార్, ఎస్ బిఐ బ్యాంకు వివిధ స్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు అందరు ఫౌండేషన్ వారు ఎటువంటి కార్యక్రమాలు చేపట్టినా మావంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



సత్తుపల్లి, ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) సత్తుపల్లి మండలం కిష్టాపురం గ్రామం లో సోమవారం జరిగిన కందుకూరి వెంకటేశ్వరరావు - రాజమ్మ దంపతుల ప్రథమ కుమార్తె శ్రావణి వెడ్స్ రాహుల్ వివాహ శుభ కార్యక్రమానికి సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుసంపూడి మహేష్ , మెడ జగ్గారావు, బొంతు సత్యనారాయణ, మారగాని గురవయ్య, కొప్పుల అప్పారావు , దేవరపల్లి రాధా, పొనుగు మాటి రాంబాబు, కర్లపూడి అప్పారావు, చాంద్ పాషా, అద్దంకి అనిల్, వినుకొండ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 134వ అంబేద్కర్ జయంతి వేడుకలు

### మండల బిజెపి అధ్యక్షులు జుబ్బూరు రమేష్



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) అన్నపురెడ్డిపల్లి : సమాజంలో అంటరానితనం నిర్మూలనకి అక్షరమనే ఆయుధాన్ని ఎక్కుపెట్టిన దార్శనికుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి. న్యాయ, సామాజిక, ఆర్థిక, ఆధ్యాత్మిక, తదితర రంగాల్లో అపార జ్ఞానశీలి. రాజకీయ,ప్రజాస్వామ్య, సాంఘిక వ్యవస్థలకు దిక్సూచి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. ఆ మహనీయుడి జయంతి సందర్భంగా అన్నపరెడ్డిపల్లి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ మండల అధ్యక్షులు జుబ్బురు రమేష్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బాల వెంకటరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాగళ్ళ నరసింహ ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## 134వ.అంబేద్కర్ జయంతి సందర్భంగా, ఘనంగా నివాళులర్పించినజిల్లా గ్రంథాలయ పాలకురాలు జి. మని మృదుల

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని. జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం నందు. అంబేద్కర్ జయంతి సందర్భంగా. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి. ఘనంగా నివాళులర్పించిన. బీసీ నాయకుడు. ప్రజల మనిషి. మన మల్లెల రామనాథం. ఆయన మాట్లాడుతూ.భారత రాజ్యాంగ నిర్మాత, న్యాయవాది, ఆర్థికవేత్త ,రాజకీయ నేత,,సంఘసంస్కర్త ,అధ్యాపకుడు, డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయం భద్రాద్రి కొత్తగూడెం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటానికి గ్రంథ పాలకురాలు జి మణి మృదుల పూలమాలవేసి ఘననివాళి అర్పించారు ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ రక్షణ వేదిక నాయకులు మల్లెల రామనాథం అంబేద్కర్ గారి జీవితం విశేషాలు గురించి ఉపన్యసించారు.భారత రాజ్యాంగ రక్షణ వేదిక నాయకులు,మల్లెల రామనాథం, బీఎస్పీ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు.కురుమెల్ల శంకర్, తెలంగాణ పత్రిక రిపోర్టర్, కొప్పుల రమేష్,నల్లపు అఖిల్,నాగదుర్గ, మొదలగున వారు పాల్గొన్నారు, విద్యార్థిని విద్యార్థులు పాఠకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు,



## అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



కల్లూరు, ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని తాళ్లూరి వెంకటాపురంలో అంబేద్కర్ 134వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ తోటకూర శేషగిరిరావు, బిఆర్ఎస్ నాయకులు పోచవరం సొసైటీ అధ్యక్షులు, నర్వనేని పెద్ద అంజయ్య, చిన్న అంజయ్య మాజీ సర్పంచ్ మోదుగు సుబ్బారావు, సిపిఎం నాయకులు ముదిగొండ అంజయ్య, యూత్ చైర్మన్ జొన్నలగడ్డ బాలరాజు, యూత్ నాయకులు పారా ప్రకాశం, నాని, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, సుదర్శన్, డేవిడ్, జొన్నలగడ్డ ప్రసాద్, వీరయ్య, పిల్లలు, మహిళలు పాల్గొన్నారు.

## సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి కార్యదర్శిగా రాజశేఖర్



కల్లూరు ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) సోమవారం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐదు మండలాల కార్మికుల సమావేశం జరిగింది .ఈ సమావేశంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐదు మండలాల కార్మికుల సమావేశం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జరిగింది .ఈ సమావేశంలో సత్తుపల్లి డివిజన్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్‌ట ఏఐటీయూసీఊ కార్యదర్శిగా మాగంటి రాజశేఖర్, మండల అధ్యక్షుడిగా మట్టూరి శేషయ్య, మండల ప్రధాన కార్యదర్శిగా జానపాటి మల్లేష్, ఉపాధ్యక్షులుగా బానోతు రమేష్ ,సహాయ కార్యదర్శిగా వాడపల్లి సులోమాను, సహాయ కార్యదర్శిగా నామ నాగ శేషు, గౌరవాధ్యక్షులుగావేము రాంబాబు ,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మరో 9 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని, స్థానిక సమస్యలతో పాటు కనీస వేతన చట్టాన్ని అమలుకు, వెట్టి చాకిరి నుంచి విముక్తి చేయాలని కోరుతూ దశల వారి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు .ఈ సందర్భంగా మండల, డివిజన్ ఏఐటియుసి నాయకులు కార్మిక సంఘాలు వారిని అభినందించారు.

## శ్రీ షిరిడి సాయిబాబా కుసుమ హరినాథ్ బాబా ప్రతిష్ట వార్షికోత్సవ సందర్భంగా 108 కళాశాలతో అభిషేకం



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 14 ( తెలంగాణ పత్రిక)శ్రీ పాండురంగ భజన మందిరంలో వేంచేసి ఉన్న శ్రీ షిరిడి సాయి బాబా శ్రీ కుసుమహల్ బాబా ప్రతిష్ట గావించి ఒక సంవత్సరము ముగిసింది కావున 14 /4/ 2025 సోమవారం నాడు శ్రీ షిరిడి సాయిబాబా శ్రీ కుసుమనాథ బాబా వారి వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు అతి వైభవ్వేదంగా జరిగాయి ఉదయం 6 గంటల నుండి 108 కలశాలు స్వామివారికి ప్రత్యేకమైన పూజలు అనంతరం 108 కలశాల నీటి మరియు పంచామృతాలతో స్వామివారికి అభిషేకాలు జరిగాయి అనంతరం అర్చకులు శ్రీరంగం వెంకటరమణాచార్యులు శ్రీరంగం రంగాచార్యులు పండిత్ దినేష్ కుమార్ శర్మ వేదుల శ్రీరామచంద్రమూర్తి కంచర్ల మధుకుమారాచార్యులు స్వామివారికి ప్రత్యేకమైన హెూమా కార్యక్రమం నిర్వహించి భక్తుల ను దీవించారు అనంతరం అన్న సమారాధన కార్యక్రమం అతి వైభవంగా నిర్వహించడం జరిగింది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు అయినారు ఇట్లు కార్యనిర్వహణాధికారి శ్రీమతి కే సులోచన

## బిఎస్పి పార్టీ ఆధ్వర్యంలో 134 వ డాక్టర్ బి.ఆర్,అంబేద్కర్ జయంతి

కొత్తగూడెం ఆర్ సి ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలోని బిఎస్పి కార్యాలయం నందు. ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి. మాట్లాడుతూ. బడుగు బలహీన వర్గాలకు. న్యాయం జరిగే విధంగా. సమ సమాజ సమానత్వం కోసం పాటుపడిన వ్యక్తి. ఈ భారతదేశంలో. ఈరోజు మనం స్వేచ్ఛ స్వాతంత్ర్యం తో జీవిస్తున్నామంటఅంబేద్కర్ చలువ అనే. అంబేద్కర్ రాసిన రాజ్యాంగామే అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు. ఆత్మగౌరవంతో జీవిస్తున్నారంటే అది అంబేద్కర్ చేసినటు వంటి కృషి, అని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళలకు సమానత్వం కోసం పాటు పడ్డాడు ప్రపంచ మేధావిగా పేరుగాంచారు మానవులకే కాదు ఈ దేశంలో వన్యప్రాణులకు సైతం స్వేచ్ఛను కల్పించారు అని పేర్కొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో. ఎమ్మార్పీఎస్ నాయకులు కొప్పుల రమేష్ మాదిగ. ఎండి గౌసుద్దీన్. మున్నా భాయ్. ముత్యాల ప్రభాకర్. నెట్ట అజయ్ పాల్గొన్నారు.



## ఈదురుగాలికి నేలకొరిగిన భారీ వృక్షం



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) అన్నపురెడ్డిపల్లి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రెండు రోజులు భారీ ఈదురుగాలు రావడంతో భారీ వృక్షం రహదారికి నేలకువరగడం జరిగింది. ఇటువంటి సంఘటన జరిగి 24 గంటల కావస్తున్న ఆర్ అండ్ బి శాఖ మాత్రం స్పందించని దాఖలు లేవని పాదచారులు గాని వాహనదారులు రహదారిపై చెట్టు పడటంతో దాటుటకు అనేక కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఇటువంటి పరిస్థితి మండల పరిధిలో 24 గంటలు కావస్తున్న అధికార యంత్రాంగం మాత్రం స్పందించని దాఖలాలు లేవని అసలు మండలంలోని ఆర్ అండ్ బి శాఖ ఉన్న లేనట్టుగా వ్యవహరిస్తున్నారని చరవాణి ద్వారా సమాచారం ఇచ్చినా స్పందన కరువు అవుతుందని ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి మండల పరిధిలో రాజాపురం అబ్బుగూడెం రహదారి మధ్యలో పడి ఉన్న భారీ వృక్షాన్ని తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 14 ( తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం ఒకటో వార్డు లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్134వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా పెద్దలు కొం౦డ్ర రాయమల్లు' పుల్లూరి పెద్దులు' జిల్లాల నర్సయ్య కనుకుంట్ల కుమార్ పసునూటి ప్రభాకర్ తుమ్మ శ్రీనివాస్ వారిని సాలువలు కప్పి సత్కరించటం జరిగింది అలాగే ఈ యొక్క కార్యక్రమంలో పల్నాటి ప్రశాంత్ చెనిగారపు బాబురావు కటకురి శేషయ్యగాజుల నాగరాజు జిల్లాల శ్రీను టి రాజ్. కుమార్ టి.సారయ్య చెనిగారపు నగేష్ పుల్లూరి కుమార్ గుంపులా రమేష్ గుంపుల మహేష్ అందెశ్రీను బెజ్జంకి సత్యనారాయణ పట్నం చంద్రకళ జిల్లాల, పట్నం రఘు చంద్రకళ కానిగంటి సాంబ మెులుంగురి సాంబశివరావు తోట కిరణ్ కనుకులుఎమ్ శ్రీనివాస్ మరియు బస్తి వాసులు హాజరు అయినార సోమవారం జరిగిన అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమాన్ని పుల్లూరి కుమార్ గుంపుల మహేష్ శనగరపు నగేష్ తాళ్లపల్లి రాజకుమార్ బెజ్జంకి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమం విజయవంతం జరిగినది. ఈ కార్యక్రమం విచ్చేసిన బస్తి ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపడం జరుగుతున్నది జై భీమ్ జై జై భీమ్.

## అంబేద్కర్ జీవితం నేటికీ ఎంతోమందికి ఆదర్శం: బీజేపీ



సత్తుపల్లి, ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) బడుగు, బలహీన వర్గాల వారు ప్రేమగా బాబా సాహెబ్ అని పిలుచుకునే అంబేద్కర్ జీవితం నేటికీ ఎంతోమందికి ఆదర్శం అని బీజేపీ బీజేఎంసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు అన్నారు. అంబెద్కర్ జయంతి సందర్భంగా ముందుగా ఆయన అంబెద్కర్ కు నివాళు రర్పించిన అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్మాటలు పేదలు తమ హక్కుల కోసం తమ గళాన్ని వినిపించేలా ప్రేరేపిస్తాయన్నారు. ఆయన సూక్తులు ప్రజలు ధర్మం వైపు, న్యాయం వైపు నడిచేలా చేస్తాయి అన్నారు. అల్పులు అని తమ ఆర్థిక, అధికారిక, రాజకీయ బలంతో అణగదొక్కే అహంకారులకు అంబేద్కర్ చూపిన బాట ఒక తిరుగుబావుట, ఆయన బలహీనుల వెనక బలం, బడుగుజీవుల కీర్తి తిలకం, అందుకే ఆయన స్మృతులు ఎప్పటికీ చిరస్మరణీయం అన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ కూడా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

నల్లబెల్లి ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్134 జయంతి సందర్భంగా నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్ నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాల అశోక్ ఇస్తారు శేఖర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రబెల్లి రఘుపతిరావు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తం సురేష్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బౌ సింగ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అశోక్ మండల నాయకులు ఉపాధ్యక్షులు కొమరారెడ్డి జిల్లా మునీందర్ సమ్మయ్య నాయక్ గ్రామ పార్టీ అధ్యక్షులు బత్తిని మహేష్ అజ్మీర తిరుపతి దేగల కృష్ణ బోయిని రాజు సురేష్ కరుణాకర్ రాజు మామిండ్ల ఐలయ్య మధు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## సత్తుపల్లి లో ఘనంగా అంబెడ్కర్ 134 వ జయంతి వేడుకలు

సత్తుపల్లి, ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డా బి. ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సత్తుపల్లిలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు ఇవి. రమేష్, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సత్తుపల్లి మండల భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల ప్రధాన కార్యదర్శి శివకృష్ణ అధ్యక్షతన రేజర్ల గ్రామంలో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహాని కి పూలదండ వేసి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ వి రమేష్ , నంబూరి రామలింగేశ్వ రావు మాట్లాడుతూ అంబేద్కర్జీ విత విధానం ప్రతి విద్యార్థికి ఒక స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది అన్నారు. సమానత్వం, సమాజంలోని ప్రతి వ్యక్తికి గౌరవం, విద్య, మరియు హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి ఎనలేనిది.అంబేద్కర్ జయంతిని జ్ఞాపకంగా చేసుకుంటూ, మనమంతా సమానత్వాన్ని పాటించాలి, ఇతరుల హక్కులను గౌరవించాలని, భారతదేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అలాగే భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ అంబేద్కర్ కి భారత అత్యున్నత పుష్కారం భారతరత్న అవార్డు ఇచ్చి గొప్పగా కీర్తించారని, అలాగే అంబేద్కర్ గారి విగ్రహాన్ని పార్లమెంట్లో ప్రతిష్టించారని, మరియు దేశవ్యాప్తంగా అంబేద్కర్ గారి జ్ఞాపకార్థం కొరకు ఆయన సూచించిన పెరిగినప్పటినుంచి చదువుకొని రాజ్యాంగాన్ని రచించేవరకు ఐదు ప్రదేశాలలో ఐదు స్మృతి వనాలు నిర్మించి జాతికి అంకితం చేశారని,



ప్రపంచవ్యాప్తంగా అంబేద్కర్ కి గొప్ప కీర్తి ప్రతిష్టలు తెచ్చిన వ్యక్తిగా మరియు భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ ని గొప్పగా కీర్తించటం జరిగిందని గుర్తించటం జరిగిందని కొని యాడారు. భావితరాలకు కూడా అంబేద్కర్ గొప్పతనం తెలియజేసే విధంగా భారతీయ జనతా పార్టీ ఎప్పుడు కృషి చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బానోతు విజయ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జొన్నలగడ్డ నరేష్, మెరుగు శేషగిరిరావు, మెరుగు శేషగిరిరావు, షేక్ రహమతుల్లా, తెనాలి అశోక్, చీకటి వసంతరావు, నరసింహమూర్తి, సాలి శివకృష్ణ, మంద శివ యాదవ్, మిట్టపల్లి నాగరాజు, శాలి కృష్ణ స్వామి, వంశీ కృష్ణ చారి, భీమిరెడ్డి సత్యనారాయణరెడ్డి, సంజీవరెడ్డి , కార్తీక్ యాదవ్, పెద్ద సంఖ్యలో అంబేద్కర్ అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## మతోన్మాద శక్తుల నుంచి రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

**- రాజ్యాంగ పరిరక్షణకోసం ప్రతిన బూనుదాం -బడుగుల ఆశాజ్యోతి..మానవ హక్కుల దిక్సూచి అంబెద్కర్ - కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు- సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ 134వ జయంతి - జయంతి వేడుకల్లో పాల్గొని ఘననివాళులర్పించిన ఎమ్మెల్యే**

కొత్తగూడెం టౌన్ ఏప్రిల్ 14( తెలంగాణ పత్రిక) దేశాన్ని పాలిస్తున్న మతోన్మాద శక్తులతో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, ఈ శక్తుల నుంచి రాజ్యాంగాన్ని, దేశాన్ని పరిరక్షుచుకునే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. నవభారత రాజ్యంగా నిర్మాత, భారత రత్న డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం, పోస్టాఫీసు సెంటర్, బాబు క్యాంపు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తదితర ప్రాంతాల్లో అంబెద్కర్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడారు. రాజ్యాంగం ద్వారానే సాంఘిక అసమానతల్ని రూపుమాపాలని అంబేద్కర్ తెలిపాడని, సోషలిజం కోసం ఆయన కలలు కన్నారన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని విస్తృతంగా సమాజంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. బడుగు, బలహీన వర్గాలకు, మానవ హక్కులకు అంబెద్కర్ దిక్సూచి అంబెద్కర్ అని, ఆయన ఆలోచనా విధానాన్ని అడ్డుకునేందుకు మతోన్మాదు లు కుట్ర పన్నుతున్నారని, ముఖ్యంగా దళితులు, గిరిజనులు, బలహీన వర్గాలు, మైనార్టీలు, స్త్రీలకు అంబేద్కర్ హక్కులు సాధించిపెట్టారని, ఐతే వీరికి రాజ్యాధికారం వస్తే మాటలు సాగవని మతోన్మాద భావజాలం కలిగిన వారు అణగదొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. బావితరాలకు మార్గదర్శకుడైన అంబేద్కర్ ఆశయాల సాధనకోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని, ఆయన ఆశయాలకు అనుగుణగా కుల వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, రాజ్యాంగం



కల్పించిన రిజర్వేషన్లను పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, జి వీరస్వామి, వాసిరెడ్డి మురళి, వట్టికొండ మల్లికార్జున్ రావు, భూక్య దస్రు, జక్కుల రాములు, భూక్య శ్రీనివాస్, ఎస్ కె ఫహీమ్, ధనలక్ష్మి, కె రత్నకుమారి, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కిష్టాఫర్, బత్తుల సురేష్, నేరెళ్ల రమేష్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణాచారి, దుర్గ, బండి నర్సింహా, నూనావత్ గోవిందు, జె గట్టయ్య, మూడు గణేష్, షాహీన్, విజయలక్ష్మి, షమీమ్, ధనలక్ష్మి, మేదిని లక్ష్మి, లక్ష్మీనారాయణ, మాతంగి లింగయ్య, పి ప్రశాంత్, కృష్ణయ్య, జహీర్, దాట్ల శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## డా. బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం

పినపాక,, ఏప్రిల్ 14(తెలంగాణ పత్రిక) మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవనాన్ నందు మండల అధ్యక్షుడు అధ్యక్షతన నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన పినపాక ఎమ్మెల్యే శ పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశ చరిత్రలో తిరుగులేని మహా నాయకుడని.ఆయన తన జీవితం మొత్తం వివక్షకు గురైన వర్గాల ఆకాంక్షలకు,హక్కుల కోసం పోరాటానికి అంకితమయ్యారు.రాజ్యాంగ నిర్మాతగా ఆయన వహించిన పాత్ర దేశానికి దారి చూపింది.సామాజిక,ఆర్థిక, రాజకీయ సమానత్వం ఆయన కల అది నేడు కూడా శక్తివంతమైన మార్గదర్శకమని బీఆర్ అంబేద్కర్ వారు రూపొందించిన రాజ్యాంగం ద్వారానే రిజర్వేషన్లు పొందుతున్నామని అన్నారు. వారి చూపిన స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందిఅని తెలియజేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి



నవీన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి,టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మహిళా మండల అధ్యక్షురాలు సౌజన్య , మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు,మహిళ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేశారా.. అప్లికేషన్లను సమర్పించండి - పినపాక ఎంపీడీవో సునీల్ కుమార్



పినపాక,, ఏప్రిల్ 14(తెలంగాణ పత్రిక):రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువతకు స్వయం ఉపాధి కోసం రూ. 4 లక్షల వరకు రుణాలు ప్రభుత్వం అందిస్తున్న నేపథ్యంలో దరఖాస్తు చేసుకున్న అప్లికేషన్లు ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించాలని పినపాక ఎంపీడీవో సునీల్ కుమార్ తెలియజేశారు. సోమవారం ఆయన పినపాక ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడారు. ఈనెల 14వ తేదీ దరఖాస్తులు సమర్పించడానికి చివరి తేదీ కావడంతో సెలవు రోజుల్లో శని వారం, ఆదివారం , నేడు అంబేద్కర్ జయంతి సందర్భంగా సెలవు ఉన్న పినపాక ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న ప్రతిఒక్కరు ఎంపీడీవో కార్యాలయంలో అప్లికేషన్, సంబంధిత సర్టిఫికెట్లు అందజేయాలని కోరారు. వచ్చిన ప్రతి అప్లికేషను పంచాయతీల వారీగా ఆన్లైన్ నమోదు చేస్తున్నట్లుగా తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అప్లికేషన్లు ఇంటి వద్ద ఉంచుకోకుండా ప్రతి ఒక్కరు విధిగా కార్యాలయంలో సమర్పించాలని ఎంపీడీవో కోరారు.

## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి...గొండ్వానా సంక్షేమ పరిషత్



వెంకటాపురం( తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 14 రాజ్యాంగం నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా.గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కొమరం భీం కాలని గ్రామంలో బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ. అంటరానితనాన్ని, సామాజిక వివక్షకు గురవుతున్న వర్గానికి సమాన వాటా కోసం,సామాజిక న్యాయం కోసం తన జీవితకాలం పోరాడిన దార్శనికుడు అని కొనియాడారు.భారతదేశ స్వపరిపాలన అందించాలనే ఉద్దేశంతో నిరంతరం శ్రమించి యోధుడని, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు.ఆయన రాజ్యాంగ రూపకల్పన చేసినందుకే ఈనాడు ప్రతి యెక్క ఆదివాసీ ఏజెన్సీ ప్రాంతంలో తన హక్కు కోసం ప్రశ్నించే ధైర్యం వస్తుందని గుర్తుచేశారు.యువత రాజ్యాంగ నిర్మాతను ఆదర్శంగా తీసుకొని సమాజానికి ఉపయోగ పడే విధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జి.ఎస్.పి ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్,కొమరం భీం కాలని ఆదివాసులు పాల్గొన్నారు.

## మనస్థాపానికి గురై యువకుడు ఆత్మహత్య

నర్సంపేట ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక)దుగ్గొండి మండలం వెంకటాపురం గ్రామంలో విషాదఛాయలు అల్లుకున్నాయి జీవితంపై విరక్తి చెంది ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన మండలంలోని వెంకటపురం గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఇంగోలి వేణు (30) బీటెక్ చదివి హైదరాబాద్లో ప్రైవేటు ఉద్యోగం చేస్తుండేవాడు. ఇటీవల నాలుగు రోజుల క్రితం హైదరాబాద్ నుండి ఇంటికి వచ్చాడని, పట్టణంలో చేసే ప్రవేట్ జాబ్లో జీతం తక్కువ వస్తుందని తల్లిదండ్రులకు చెబుతూ బాధపడుతూ ఉండేవాడన్నారు. వ్యవసాయ పని చేయలేకపోతున్నాను, నా ఉద్యోగం చూసి చిన్న జీతం అని రెండు మూడు పెళ్లి సంబంధాలు వెనిదిరిగి పోయారని. మనస్థాపానికి గురై.సోమవారం ఉదయం 9 గంటల సమయంలో తల్లిదండ్రులు వ్యవసాయ పనులకు వెళ్లగా, ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్కు చీరతో ఉరివేసుకొని విగత జీవిగా ఉన్న యువకుడిని చుట్టుపక్కల వారు గమనించి వారి తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. ఈ ఘటనపై మృతుడి తండ్రి ఇంగోలి రాజేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఈరోజు వెంకటేశ్వర్లు తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలి

### భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 14బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగు జాడలలో నడుస్తూ ఆ మహనీయుని ఆశయాలను కొనసాగించాలని భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.సోమవారం భువనగిరి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా,అంబేద్కర్ విగ్రహం దగ్గర 134వ జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ,భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంతరావు, డి.సి.పి అక్షాంక్ష్ యాదవ్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తి వివిధ సంఘ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జిల్లా ఎస్సీ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే స్వాతంత్రం తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలతో దేశం ముందుకు పోతుందన్నారు.సమాజంలో బాధ్యతలను,పదవులను , సమాన విద్య ,సమానత్వ హక్కులు, ప్రాథమిక హక్కులన్ని అంబేద్కర్ రాజ్యాంగంలో రాసినవే అని తెలిపారు.దేశం లో,ప్రపంచంలో ఎటువైపు చూసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మార్కు కనిపిస్తుందన్నారు. ప్రాథమిక హక్కులు, సూత్రాలను రాజ్యాంగంలో ఏర్పాటు చేసి భారత రాజ్యాంగాన్ని పూర్ణ రూపుకు తీసుకువచ్చారని అన్నారు .మూఢనమ్మకాలను పక్కనపెట్టి, ప్రతి మాటకు శాస్త్రీయత ఉండే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని, దాని ప్రకారమే మనందరం ముందుకెళ్తున్నామని అన్నారు.విద్యార్థులు శ్రద్ధతో చదివి ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని వారి ఆశయ సాధన కృషి చేయాలన్నారు.చదువును ఆయుధంగా తీసుకొని సామాజిక మార్పును తీసుకొచ్చిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు. ఇతర దేశాలకు వెళ్లి చదువుకొని విజ్ఞానాన్ని సంపాదించి మన దేశ పరిస్థితులను అధిగమించి ఎలా ముందుకు వెళ్లాలో కూడా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆనాడే రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు.సమానత్వం, సామాజిక న్యాయం తో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం, ఆయన విలువల ఆధారంగానే మనం ముందుకు వెళ్తున్నామని అన్నారు.అణగారిన వర్గాల కోసం హక్కులు, చట్టాలను రూపొందించి భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని అన్నారు.ఎన్నో అవమానాలకు గురై ,చదువు నేర్చుకుని ప్రపంచ మేధావిగా నిలబడ్డారన్నారు.ప్రపంచంలోనే అనేక రాజ్యాంగాలను చదివి దేశ రాజ్యాంగాన్ని రచించారని, ఎస్సీ, ఎస్టీ ,బీసీ హక్కులను రూపొందించడం కోసం ఆయన ఎంతో కృషి చేశారన్నారు. అలాంటి ప్రపంచ మేధావి మన



దేశంలో పుట్టడం అందరికీ గర్వకారణమని అన్నారు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు, ఆశయాలు అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ఈ రోజు ప్రజాస్వామ్యంతో స్వేచ్ఛ, స్వతంత్ర్యాన్ని అనుభవిస్తూ ఆనందంగా జీవిస్తున్నామన్నారు.కార్యక్రమంలో జడ్పీ సీఈవో శోభారాణి,జె ఏ సి చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, కులాల సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి వసంతకుమారి,ఎస్సీ కార్పొరేషన్ ఈ డి శ్యామ్ సుందర్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు, మున్సిపల్ కమిషనర్ రాజలింగం,వివిధ సంఘ నాయకులు,ప్రజా ప్రతినిధులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యానికి భారీగా నష్టపోయిన కౌలు రైతు!

## లక్షలు వెచ్చించా:ఒగ్గు సత్యనారాయణరెడ్డి!ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూపులు!



వేంసూరు, ఏప్రిల్,14, (తెలంగాణ పత్రిక):- గత మూడు రోజులుగా ప్రకృతి లో జరుగుతున్న మార్పుల నేపథ్యంలో వీచిన భారీ ఈదురు గాలులకు,తేలికపాటి వర్షానికి మండలంలో ఉద్యాన వన పంటలైన మొక్కజొన్న,మామిడి,అరటి,డ్రాగన్ ఫ్రూట్ తోటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. మామిడి కాయలు రాలి చెట్లు విరిగిన దుస్థితి దాపురించింది.మొక్కజొన్న ఒరిగి నేల మీద పడిపోయిన స్థితి ఉంది.మండల పరిధిలోని అమ్మపాలెం గ్రామ శివారులో ఐదు ఎకరాల విస్తీర్ణంలో సాగులో ఉన్న అరటి,డ్రాగన్ ఫ్రూట్ తోటలు కుప్పకూలిపోయి అరటి గెలలు పడిపోయాయి సాగుకు వీలు లేకుండా ధ్వంసం అయ్యాయి.అరటి,డ్రాగన్ ఫ్రూట్ సాగు చేస్తున్న కౌలు రైతు ఒగ్గు సత్యనారాయణరెడ్డి మీడియా ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికీ సుమారుగా 06 లక్షల వరకు వెచ్చించామని,ఒక్కసారి కూడా దిగుబడి రాలేదని ప్రభుత్వం ప్రకృతి వైపరీత్య చట్టం కింద తనను ఆదుకోవాలని,ఉద్యానవన అధికారులు పరిశీలించాలని కోరారు.వేంసూరు రైతువేదిక వద్ద మండల వ్యవసాయాధికారి పచ్చల రాంమోహన్ కు సోమవారం వినతిపత్రాన్ని అందజేయగా ఉద్యానవన శాఖ అధికారికి తెలియపరుస్తామని హామీ ఇచ్చారు.

# యలం నర్సింహారావ్ మృతి బాధాకరం

# అంత్యక్రియలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మంగపేట,ఏప్రిల్,14(తెలంగాణ పత్రిక): ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్నా ఆదేశాల మేరకు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి సూచన మేరకు ఈరోజు మంగపేట మండల మల్లూరు మోట్లగూడెం గ్రామ పంచాయతీకి చెందిన యాలం నరసింహారావు ఇటీవల ప్రకృతి వైపరీత్యంలో వడగండ్ల వాన కురవడం వల్ల పంట నష్టం ఏర్పడుతుంది అనే భయంతో మొన్నటి రోజు రాత్రి పురుగుల మందు తాగి హాస్పటల్లో చికిత్స పొందుతూ నిన్నటి రోజున స్వర్గస్తులు అవ్వగా హాస్పిటల్ ఖర్చులు ప్రభుత్వమే చెల్లించగా ఈరోజు వారి స్వగ్రామం మోట్లగూడెంలో అంతక్రియలు నిర్వహించగా అంత్యక్రియల ఖర్చులకు నరసింహారావు గారి భార్య లక్ష్మికి 15వేల రూపాయలను ఆర్థిక సహాయం చేసి చరవాణిలో ఆమెతో మంత్రి సీతక్క మాట్లాడుతూ .. నరసింగ రావు మృతి బాధాకరం రాష్ట్ర ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేస్తూ అన్నివేళలా కాంగ్రెస్



పార్టీ అండగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య, జిల్లా సెక్రటరీ పూజారి సమ్మయ్య , జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాటబోయిన నరసింహారావు, మండల ప్రచార కార్యదర్శి ఎర్రగాని సురేష్, గ్రామ అధ్యక్షులు తాతినేని హరికృష్ణ, సీనియర్ నాయకులు బసరు కాని హరికృష్ణ, తదితరులు హాజరయ్యారు....

# ఘనంగా బాబా సాహెబ్ అంబేద్కర్134వ జయంతి

## ముఖ్యఅతిథిగా ఎస్ఐ టివిఆర్ సూరి



మంగపేట,ఏప్రిల్,14 (తెలంగాణ పత్రిక):అంబేద్కర్ యువజన సంఘం మంగపేట మండల ప్రధాన కార్యదర్శి బాసారికాని హరికృష్ణ ఆధ్వర్యంలో మంగపేట మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహం దగ్గర భారత రత్న, రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ 134 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంగపేట ఎస్సై టివిఆర్ సూరి హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా రెండవ ఎస్సై సురేష్ సార్ కూడా పూల మాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో అంబేద్కర్ విగ్రహానికి పుష్పలతో నివాళులు అర్పించిన అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు ,అంబేద్కర్ విగ్రహ ధాత చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు ,అంబేద్కర్ సంఘం సలహాధార్లు జయరామ్ రెడ్డి , జగన్ మోహనరెడ్డి , కొందండం , సిపిఎం ప్రసాద్, తోట రమేష్ ,శేషగిరి , పూజారి వెంకన్న , శానం సతీష్ , జానకి రావు ,ఆదర్శ ప్రసాద్ సార్, రవి సర్,హి దయ తుళ్ళ అంబేద్కర్ సంఘం నాయకులు గంగర్ల రాజారత్నం, పళ్ళికొండ యాదగిరి, ముత్యాలు,మైప లాలయ్య, ఎంపెల్లి వీరాస్వామి,రవి ,కర్రి నాగేంద్ర బాబు బాసారికాని నాగార్జున, బోడ బొర్రయ్య, కప్పు ముకుంధం, దాసరి ఎల్లయ్య, రామచంద్రం, ఐపి కిరణ్, పుల్లూరి తిరుపతి, బోడ జయరాజ్,తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

# భారతదేశ చరిత్రలో చిరస్మానియంగా నిలిచిన

# మహనీయునికి ఘన నివాళి:కర్ణ కంటి రజిత రామ్మూర్తి

పరకాల ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా, గీసుకొండ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన విద్యావేత్తలు కర్ణకంటి రజిత -రాంమూర్తి దంపతులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భీమ్ రావు రాంజీ అంబేద్కర్ డాక్టర్ బాబాసాహెబ్ సూపరి చితుడు ప్రముఖ భారతీయ న్యాయవాది ఆర్థిక శాస్త్రవేత్త రాజకీయ నేత సంఘ సంస్కరణ అంబేద్కర్ అంటరానితనం కుల నిర్మాణ కోసం ఎంతో కృషి చేశారు అతను స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేశారు.......అతను కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి. హెచ్.డి., లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి (డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించాడు. న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశాడు. మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పనిచేశాడు. తరువాత భారతదేశ స్వాతంత్ర్యం, పత్రికల ప్రచురణ, దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశాడని అన్నారు. 1990లో భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నను ఇతనికి మరణాంతరం



ప్రకటించింది. భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు. అతను చేసిన విశేష కృషికి అతని పుట్టినరోజును "అంబేద్కర్ జయంతి"గా జరుపుకుంటారు. 2012లో ది హిస్టరీ ఛానల్, రిలయన్స్ మొబైల్ భాగస్వామ్యంతో అవుట్ లుక్ మ్యాగజైన్ నిర్వహించిన ది గ్రేటెస్ట్ ఇండియన్ పోల్ లో అతను మొదటి స్థానంలో ఎంపికైయ్యాడని. కొనియాడారు..

# దళిత ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్

# అంబేద్కర్ 134వ జయంతి ఘనంగా ఉత్సవ వేడుకలు

వెంకటాపురం( తెలంగాణ పత్రిక )ఏప్రిల్ 14 ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలతో ఘనంగా అంబేద్కర్ జయంతిని నిర్వహించడం జరిగింది. అనంతరం దళిత నాయకులు యాసం రమేష్, పాల్గొని మాట్లాడుతూ. ఏప్రిల్ 14 న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, 1891 ఏప్రిల్14న జన్మించినారు. వారి జన్మదినాన్ని భారతదేశంలో సమానత్వపు దినోత్సవం గా కూడా జరుపుకుంటాము. భారత రాజ్యాంగ నవ నిర్మాత. అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి అలుపెరుగని పోరాట యోధుడు. సంఘసంస్కర్త. రాజకీయ వేత్త. న్యాయ కోవిదుడు బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అస్పృశ్యత అంటరానితనం గురించి పోరాడుతూనే భారతదేశంలో సబ్బండ వర్గాలకు సమన్వయ న్యాయం భారత రాజ్యాంగం ద్వారా చేసి.భారతదేశ నుదుటి రాతను మార్చిన గొప్ప మహనీయుడు మాన్యుడు అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రెండు సంవత్సరముల 11 నెలల 18 రోజులు భారత రాజ్యాంగాన్ని రచించారు.రాజ్యాంగం వల్లనే మనకు హక్కులు రిజర్వేషన్లు పొందతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పనపల్లి రాంబాబు, వంకాయల వెంకటేశ్వర్లు, ఆదివాసి నాయకులు పూనెం రామ్ చందర్ ,తెలంగాణ భూమిపుత్ర రాష్ట్ర అధ్యక్షులు. జాడీ ఈశ్వర్, నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షులు.యాస%శీ% మహేష్.మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్.నాయకులు. కోకిల మల్లికార్జున, మాదిగ. వావిలాల మోహన్ మాదిగ,కోకిల లక్ష్మీనారాయణ.మాదిగ,చెన్నం నరేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు. జంపన్న,సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు

## - డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ నాయకులతో కలిసి వెళ్లి పూలమాల వేసి నివాళులు అర్పించిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అనంతరం రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని గౌరవించింది నరేంద్ర మోడీ ప్రభుత్వం అని, అంబేద్కర్ గొప్పతనం ముందు తరాలకు తెలియాలని వారి జీవితానికి సంబంధించిన ఐదు ముఖ్యమైన ప్రదేశాలను బిజెపి ప్రభుత్వం పంచ తీర్థాలుగా ఏర్పాటు చేశారని తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ అంబేద్కర్ ఆశయాలను సహకారం చేయడం కోసం బడుగు బలహీన వర్గాలకు చెందిన వారిని భారతదేశంలో అత్యున్నత స్థానంలో కూర్చోబెట్టడం జరిగిందని గుర్తుచేశారు. అంబేద్కర్ ఆలోచన విధానాలతో భారతదేశ ముందుకు వెళ్లాలని పార్లమెంట్ సెంట్రల్ హాల్లో అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని తెలియజేశారు. అంబేద్కర్ ఒక బడుగు బలహీన వర్గాలకే కాకుండా అన్ని కులాలు అన్ని మతాలు అన్ని వర్గాలకు చెందినవారని తెలియజేశారు. ఈ దేశంలో అంబేద్కర్ ఆలోచన విధానంతో, వారి ఆశయాలను సహకారం చేయడం కోసం భారతీయ జనతా పార్టీ ఎప్పటికీ పనిచేస్తుందని తెలియజేశారు. కూడా అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుందని తెలియజేశారు.అనంతరం భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి ర్యాలీగా వెళ్లి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అంబేద్కర్ జయంతి సందర్భంగా పండ్ల పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహారాములు , పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ , పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ , రూరల్ మండల అధ్యక్షులు తనుగుల



అంబేద్కర్ , ఖానాపూర్ మండల అధ్యక్షులు రాధారపు అశోక్ , ఖానాపూర్ మాజీ మండల అధ్యక్షులు ఆబోతు రాజు యాదవ్ , జిల్లా కౌన్సిల్ మెంబెర్ గంగిడి మహేందర్ రెడ్డి , పొదిల్ల రాంచంధర్ , బిజెపి సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్, శీలం సత్యనారాయణ , కూనమళ్ళ పృథ్వీరాజ్ , పట్టణ ఎస్సీ మోర్చా అధ్యక్షులు కేశపాక బాబు, బీజేవైఎం జిల్లా నాయకులు కొంకిసా విగ్నేష్ ,జిల్లా మహిళా నాయకురాలు సూత్రపు సరిత , మార్త సంధ్యారాణి , నర్సంపేట నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ కోమండ్ల సప్తగిరి నర్సంపేట్ రూరల్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి రాము , బీజేవైఎం పట్టణ అధ్యక్షులు తప్పెట్ల సతీష్ ,బీజేవైఎం ఖనాపురం మండల అధ్యక్షులు ఆకుల హేమంత్ , ఖానాపూర్ మండల సీనియర్ నాయకులు యాకస్వామి ,నారక్కపురం పాపయ్య , కొరటాల శీను , సహదేవ్ , బీజేవైఎం కానాపురం మండల అధ్యక్షులు ఆకుల హేమంత్ , గోలి యుగేందర్ , బుసాని సుదర్శన్ , కాసుల నాగేంద్రబాబు , ముత్యాల శ్రీనివాస్ ,పొనుగోటి రవీంద్రాచారి, కందగట్ల నాగరాజు, ఠాకూర్ విజయ సింగ్, కందికొండ శీను, కందికొండ ప్రభాకర్, సామల ప్రవీణ్, చిలువేరు అన్వేష్, వేల్పుల విక్రమ్, పురాని దేవేందర్, తుత్తూరు రమేష్, మండవ నరేష్, బూంది కిరణ్, ఖలీల్, బిజెపి జిల్లా నాయకులు, మండల నాయకులు, యువ మోర్చ నాయకులు, వివిధ మోర్చల నాయకులు, సన్నిహితులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కేసీఆర్ పాలన స్వర్ణ యుగం

## -ప్రజల గుండెల్లో ఉద్యమ నేత-భవిష్యత్తు బీఆర్ఎస్ పార్టీదే

## -బీఆర్ఎస్ యూత్ గ్రామ కమిటీ ఎన్నికల్లో గుడిమల్ల రమేష్

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక): కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం స్వర్ణ యుగంగా సాగిందని, ప్రజల గుండెల్లో ఉద్యమ నేత చెరగని ముద్ర వేసుకున్నారని బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుడిమల్ల రమేష్ అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ యూత్ గ్రామ కమిటీ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి గుడిమల్ల రమేష్ బీఆర్ఎస్ యూత్ నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. కేసీఆర్ నాయకత్వం లోనే తెలంగాణ అభివృద్ధి సాధిస్తుందని ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మొగుళ్లపల్లి గ్రామంలోని అన్ని వార్డు సభ్యులు, సర్పంచ్, ఎంపీటీసీ స్థానాలను కైవసం చేసుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అనంతరం బీఆర్ఎస్ యూత్ గ్రామ కమిటీని ఆయన ప్రకటించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి యూత్ గ్రామ అధ్యక్షునిగా వనం కార్తీక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గుడిమల్ల రమేష్ తెలిపారు. ఉపాధ్యక్షులుగా గోస్కుల కార్తీక్, ప్రధాన



కార్యదర్శిగా బండి నాగరాజు, కార్యదర్శిగా చాట్ల అజయ్, కోశాధికారిగా వనం రాజశేఖర్, కార్యవర్గ సభ్యులుగా వనం భద్రయ్య, బోడ శ్రీను, అర్షం మహేష్, అదర్ సండే నవీన్, తిప్పారపు రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు పడిదల జగ్గారావు, దేవునూరి కుమారస్వామి, చెక్క శ్రీధర్, వనం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

# 134వ ఘనంగా జయంతి వేడుకలు



వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఏప్రిల్ 14 :ములుగు జిల్లా వెంకటాపురం మండలం భారతదేశంలో మానవ హక్కుల ప్రధాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బిజెపి దళిత మోర్చా అధ్యక్షులు కోకిల శ్రీను గారి ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి134వ జయంతి సందర్భంగా ఈరోజు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి బిజెపి పార్టీ వెంకటాపురం మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయకుమార్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పౌరుని నైతిక అభివృద్ధి నిజమైన దేశ అభివృద్ధి అని సాటిన మహా మేధావి, బహుముఖ ప్రజ్ఞశాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశ ఔనత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తంగా చేసిన మహోన్నత కీర్తి శిఖరం, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేటి తరానికి ఆ మహనీయుని సేవలు స్ఫూర్తిదాయకం అన్నారు. భారత రాజ్యాంగ రూపశిల్పి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని సేవలు స్మరిస్తూ ఘన నివాళులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ మెంబర్ బొల్లె సునీల్, మహిళ మోర్చ అధ్యక్షురాలు అంకాల దుర్గ కిసాన్ మోర్చా అధ్యక్షులు తోట సతీష్ గిరిజన మోర్చా అధ్యక్షులు మట్టి రమేష్ మండల ఉపాధ్యక్షులు చిత్తం ఈశ్వరరావు బీజేవైఎం మండల అధ్యక్షులు నోముల శ్రీ కిషన్ మండల నాయకులు రా మెల్ల రాజు, నవీను కుంజా నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశలను కొనసాగిద్దాం



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక): మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి మహాత్మ జ్యోతిబాపూలే ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వరకు ర్యాలీ నిర్వహించారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీల ఐక్యతను ప్రదర్శించే ఉద్దేశంతో తొర్రూరు పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో సోమవారం ఏర్పాటు చేసిన ఐక్యత సభలో వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన నేతలు, ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాల సంఘాల ప్రతినిధులు పాల్గొని సభను నిర్వహించారు.సభను ఉద్దేశించి ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాల ఐక్యత సమాజాన్ని నూతన దిశగా నడిపించడానికి దోహదపడు తుందన్నారు. శతాబ్దాలుగా వణుకుతున్న అసమానతలను సమూలంగా తొలగించాలంటే ఈ వర్గాల మధ్య గట్టి ఐక్యత అవసరమని తెలిపారు. తమ హక్కుల కోసం గళం విప్పి పోరాటం చేయాల్సిన అవసరం ఎంతో ఉందని పిలుపునిచ్చారు.సమాజం అభివృద్ధికి, హక్కుల సాధనకు సమష్టి పోరాటం తప్పనిసరి, చిన్న చిన్న విభేదాలను పక్కన పెట్టి, ఒక గొంతుగా ముందుకు సాగాలి,అని పేర్కొన్నారు మన మధ్య ఐక్యత లేనప్పుడు, ఇతర శక్తులు మనల్ని విడగొట్టేందుకు సాయి శక్తుల ప్రయత్నిస్తాయన్నారు.అందుకే మేం కలిసికట్టుగా ఉన్నామని వారికి స్పష్టమయ్యేలాఅత్యధిక సంఖ్యలో పాల్గొని వారికి వెన్నులో వణుకు పుట్టించే లాగా మనం ముందుకు సాగాలని యువతఈ సభలో యువత ఉత్సాహంగా పాల్గొనడం విశేషం.నూతన తరం నాయకత్వం కోసం వారి చురుకుదనం సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలవాలని అన్నారు.అంతేకాక, కొందరు మహిళా నాయకులు కూడా సభలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలని తీర్మానించడంతోపాటు, భవిష్యత్తులో మరిన్ని ఉమ్మడి కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు.

# రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు

## సమ సమాజ స్వప్నికుడు రాజ్యాంగ పితామహుడు బహుజనుల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి





వరంగల్ జిల్లా ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) నవభారత నిర్మాత, అణగారిన జాతి భాగ్య విధాతుడు, స్త్రీ జనోద్ధారకుడు, మానవ హక్కుల కొరకు నిరంతరం పోరాడిన ధీశాలి, భారత రాజ్యాంగ రచన శిల్పి, భారతరత్న బాబాసాహెబ్ బీఆర్ అంబేద్కర్ జీవితం అద్భుతం స్ఫూర్తిదాయకమైనది. 1891 ఏప్రిల్ 14 న మధ్యప్రదేశ్ లోని "మౌ" అనే కంటోన్మెంట్ పట్టణంలో మిలిటరీలో సుబేదార్ మేజర్ గా పనిచేస్తున్న రాంజీ సక్పాల్ అంబావాడేకర్, భీమా బాయిలకు 14 వ సంతానంగా అంబేద్కర్ జన్మించారు. 1896 నవంబర్ 7న అంబేద్కర్ 6వ ఏట తల్లి భీమాబాయి మరణించారు. హైస్కూల్ నుంచి 1907 వ సంవత్సరంలో మెట్రిక్ ప్రథమ శ్రేణిలో పాసయ్యారు. అంబేద్కర్ మెట్రిక్ పాసైన మొదటి వ్యక్తి కావటం గొప్ప విశేషం. 16 సంవత్సరాల వయసులో అంబేద్కర్ కు 9 సంవత్సరాల రమాబాయితో వివాహం జరిగింది. 1910లో ఎల్ఫిన్ స్టన్ కళాశాల నుంచి ఇంటర్మీడియట్, బరోడా మహారాజ్ ఆర్థిక సహాయంతో 1912 న అదే కళాశాల నుంచి బీఏ డిగ్రీ పూర్తి చేశారు.అంబేద్కర్ బరోడా మహారాజ్ ఆర్థిక సహాయంతో 1913 జులైలో ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లి కొలంబియా విశ్వవిద్యాలయంలో చేరారు. 1915 జూన్ లో ప్రాచీన భారతదేశ వాణిజ్యం అన్న థీసిస్ కు ఎం.ఎ. డిగ్రీని, 1916 జూన్ 8 న భారత జాతీయ ఆదాయం, దాని చారిత్రక విశ్లేషణ అనే సిద్ధాంత గ్రంథానికి డాక్టరేట్ పీహెచ్ డి ని అంబేద్కర్ కు వర్సిటీ ప్రదానం చేసింది. డాక్టరేట్ పొందిన మొదటి భారతీయుడిగా ఆయన చరిత్రకెక్కారని పెద్ది కొనియాడారు. 1916 మే 9 న శాస్త్ర సెమినార్లో భారతంలో కులాలు, వాటి యంత్రాంగం, పుట్టుక, అభివృద్ధి అన్న అద్భుతమైన సిద్ధాంత వ్యాసాన్ని రాసి చదివారు. ఈ రచనే ఆయన్ని ప్రపంచ మేధావుల్లో ప్రథమ శ్రేణిలో నిలిపింది. అంబేద్కర్ తన భోజన ఖర్చులు తగ్గించుకొని పుస్తకాలు కొనేవారు. అర్థాకలితో రోజుకు 12 గంటలు చదువుతుండేవాడని అన్నారు. ఆ రోజుల్లో అంటరాని కులం అని నౌకరీలు కూడా ఫైళ్లు చేతికిచ్చేవారు కాదు. పెద్ద ఉద్యోగం చేస్తున్నా చిన్న నౌకర్లు సైతం అంటరానివాడని హీనంగా చూసేవారు. ఉండటానికి ఎవరూ ఇల్లు ఇవ్వలేదు. 1920 జనవరి 31న "మూక్ నాయక్" అనే పక్ష పత్రికను స్థాపించి బానిసత్వంలో మగ్గుతున్న నిమ్న జాతీయులను మేల్కొల్పాలని, హిందూ సమాజంలోని అసమానతలను తొలగించేందుకు ప్రయత్నించాలని, నిమ్నజాతులు విద్యావంతులై గౌరవ ప్రదమైన వృత్తులను ఎన్నుకోవాలని, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, న్యాయం కొరకు నిరంతరం పోరాటం సాగించాలని ఇలా ఉత్తేజకరమైన వ్యాసాలు ఆ పత్రికలలో రాస్తూ అహోరాత్రులు వారి ఉద్ధరణకు కృషి సాగించేవారు. డాక్టర్ అంబేద్కర్ తన ఉపన్యాసంలో శాసన సభలకు నిమ్న జాతుల ప్రతినిధులను ఆ సంఘాలే ఎన్నుకోవాలని తీర్మానం చేసి ఆమోదింప చేశారు. డాక్టర్ అంబేద్కర్ లండన్లో ఉన్న సమయంలో లండన్ యూనివర్సిటీ లైబ్రరీ, సిటీ లైబ్రరీ, ఇండియా ఆఫీసు లైబ్రరీలలో అనేక పుస్తకాలు చదివారు.లండన్ మ్యూజియం లైబ్రరీని పూర్తిగా చదివిన మూడవ వ్యక్తి డాక్టర్ అంబేద్కర్. 1923 జూన్ లో బొంబాయి వచ్చి న్యాయవాదిగా కొత్త జీవితం ప్రారంభించారు. నిమ్నజాతుల ఉద్ధరణకు కృషి 1924 జులై 20న బహిష్కృత హితకారిణి సభను స్థాపించారు. డాక్టర్ అంబేద్కర్ ఈ సంఘం ద్వారా నిమ్నజాతుల కొరకు హాస్టల్స్ స్థాపించటం, యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా సరైన మార్గంలో మళ్లించేందుకు లైబ్రరీలు, హాకీ క్లబ్, క్రికెట్ అసోసియేషన్ స్థాపించారు. సభా కార్యక్రమాల ప్రచారం కోసం "సరస్వతీ విలాస్" అనే మాసపత్రికను స్థాపించారు. 1925లో రాయల్ కమిషన్ ఆఫ్ ఇండియన్ కరెన్సీ% ఫైనాన్స్ కు డాక్టర్ అంబేద్కర్ తన అభిప్రాయాలను తెలుపుతూ ఒక పత్రం ఇచ్చారు. ఆయన సేవలను గుర్తించిన బొంబాయి గవర్నర్ 1927 ఫిబ్రవరి 18 న బొంబాయి శాసన మండలి సభ్యునిగా నియమించారు. 1927 మార్చి 19న మహద్ లో ప్రసంగాస్తూ అస్పృశ్యులు తమను తాము సంస్కరించుకొని ప్రగతి పైపు ప్రయాణించాలంటే వారి వేష, భాషలను మార్చుకోవాలని, యాచనలు మాని గౌరవ వృత్తులను చేపట్టాలని డాక్టర్ అంబేద్కర్ పిలుపిచ్చారు. 20 వ తేదీన డాక్టర్ అంబేద్కర్ దాదాపు 10వేల మంది కార్యకర్తలతో ఊరేగింపుగా వెళ్లి చెరువులో దిగి నీటిని తీసుకొని తాగారు.

ఇది భారత తొలి సాంఘిక దాస్య విముక్తి పోరాటం.

1927 ఏప్రిల్ 27 న "బహిష్కృత భారత్" అన్న మరాఠీ పక్షపత్రికను స్థాపించారు. 1927 డిసెంబర్ 25 న సాంఘిక, ఆర్థిక అసమానతలకు, స్త్రీ బానిసత్వానికి, కుల వివక్షతకు, అంటరానితనానికి కారణమైన "మనుస్మృతి"ని బహిరంగంగా తగులబెట్టారు.డాక్టర్ అంబేద్కర్ 1928 జూన్ లో బొంబాయి ప్రభుత్వ లా కళాశాలలో ప్రొఫెసర్ గా చేరి తర్వాత ప్రిన్సిపల్ గా నియమితులయ్యారు. 1929 మే 17 న సైమన్ కమిషన్ ను కలిసి నిమ్న జాతులకు ప్రత్యేక నియోజక వర్గాలు ఏర్పాటు చేయాలని నివేదిక సమర్పించారు. 1930 మార్చి 2 న నాసిక్ లోని కాలారాం దేవాలయంలోనికి అస్పృశ్యుల ప్రవేశం కొరకు 15 వేల మంది కార్యకర్తలతో సత్యాగ్రహం చేశారు. అందులో స్త్రీలు అధిక సంఖ్యలో పాల్గొనటం మహా విశేషం.1932 ఆగస్టు 14 న డాక్టర్ అంబేద్కర్ కోరిక మేరకు బ్రిటిష్ ప్రధాని రామ్సే మెక్డొనాల్డ్ నిమ్న జాతులకు రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రత్యేక నియోజకవర్గాలను ఏర్పాటు చేసే కమ్యూనల్ అవార్డును ప్రకటించారు. ప్రజా ఉద్యమంలో ఊపిరి సల్పక నిరంతరం శ్రమిస్తున్న డాక్టర్ అంబేద్కర్ కు ఎలాంటి ఆటంకం కల్గకుండా భర్త శ్రేయస్సే ధ్యేయంగా తన జీవితాన్ని త్యాగం చేసిన సహధర్మచారిణి రమాబాయి 1937 మే 27 న మరణించారు.ఇండిపెండెంట్ లేబర్ పార్టీ 1936 ఆగస్టులో ఇండిపెండెంట్ లేబర్ పార్టీని స్థాపించి 1937 ఫిబ్రవరిలో జరిగిన బొంబాయి శాసనసభ ఎన్నికలలో పోటీ చేసిన 17 స్థానాలను దక్కించుకున్నారు. శాసనసభలో అంబేద్కర్ అనేక సంస్కరణల ప్రవేశపెట్టి బిల్లుల రూపంలో తెచ్చారు. వాటిలో వతందార్, మహిళా మెటర్నిటీ లీవ్, వెట్టి చాకిరి నిషేధం, బాల కార్మికుల నిషేధం, విశ్వవిద్యాలయాల సంస్కరణలు తెచ్చారు. 1938 జనవరిలో డాక్టర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రైతు కూలీల ర్యాలీ నిర్వహించారు. బొంబాయి ప్రెసిడెన్సీ నలుమూలల నుంచి రైతులు, వ్యవసాయ కూలీలు వేల సంఖ్యలో హాజరుకాగా బహిరంగ సభలో రైతు కూలీలకు కనీస వేతనం, రైతుల అప్పుల బకాయిలు ఆపటం, కోటి పద్ధతి, జాగీర్దార్ పద్ధతి రద్దు చేయాలనే డిమాండ్లతో తీర్మానం చేశారు. 1938 నవంబర్ 7 న జరిగిన సాధారణ సమ్మెను డాక్టర్ అంబేద్కర్ వివిధ కార్మిక సంఘాల నాయకులు, కమ్యూనిస్టులు, సోషలిస్టులు మొదలగు వారితో జయప్రదం చేశారు. 1942 జూన్ లో వైశ్రాయ్ నూతన కార్యవర్గంలో కార్మికశాఖ మంత్రిగా డాక్టర్ అంబేద్కర్ ను తీసుకున్నారు. చరిత్రలో ఒక నిమ్న జాతీయుడు పదవిని అలంకరించటం మహా విశేషం. ఆయన కార్మిక ప్రగతికి కృషి చేశారు. కార్మికులకు సెలవు దినాలతో వేతనం, వేతనాలతో కూడిన సెలవు, కనీస వేతన చట్టం, బోనస్ చట్టం, యుద్ధకార్మికులకు టెక్నికల్ ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్ ఏర్పాటు, అనేక సంక్షేమ చట్టాలు చేశారు. దేశమంతా పర్యటించి కార్మికుల స్థితిగతులను తెలుసుకున్నారు. రాజ్యాంగ చట్ట సభలు.ఇండిపెండెంట్ లేబర్ పార్టీ స్థానంలో షెడ్యూల్ క్యాస్ట్ ఫెడరేషన్ ను స్థాపించారు. డాక్టర్ అంబేద్కర్ బెంగాల్ నుంచి రాజ్యాంగ పరిషత్ కు ఎన్నికయ్యారు. భవిష్యత్తు రాజ్యాంగం ఎలా ఉండాలి, దానిలో నిమ్న జాతులకు ఉండవల్సిన రాజకీయ, ఆర్థిక హక్కులతో ఒక మెమోరాండం తయారు చేశారు. 1947 మార్చిలో రాజ్యాంగ పరిషత్ కు సమర్పించారు. 1947 ఆగస్టు 3 న డాక్టర్ అంబేద్కరు జవహర్ లాల్ నెహ్రూ ప్రభుత్వంలో న్యాయ శాఖ మంత్రిగా తీసుకున్నారు. ఆగస్టు 29 న డాక్టర్ అంబేద్కర్ ను రాజ్యాంగ రచనా సభ సభ్యునిగా, ఆ సంఘానికి అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. 1950 జనవరి 26 నుంచి నూతన రాజ్యాంగం అమలులోకి వచ్చిందని అన్నారు... అందుకే ఇంత గొప్ప మహనీయున్ని సచివాలయంలో గత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఏర్పాటు చేశారని కొనియాడారు. మాజీ ప్రజా ప్రతినిధులు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జన్మదిన వేడుకలు..

వెంకటాపురం( తెలంగాణ పత్రిక )ఏప్రిల్ 14: ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో మరికల గ్రామపంచాయతీ పరిధిలోని మరి కాల గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేసి స్వీట్స్ మిఠాయిలు ఫ్రూట్స్ పంపిణీ చేశారు.ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి అనంతరం జేవీసీ మండల అధ్యక్షులు యాసం సతీష్, మాట్లాడుతూ, ఏప్రిల్ 14 న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 1891 ఏప్రిల్14న జన్మించారు. వారి జన్మదినాన్ని భారతదేశంలో సమానత్వపు దినోత్సవం గా కూడా జరుపుకుంటాము. భారత రాజ్యాంగ నిర్మాత. అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి అలుపెరుగని పోరాట యోధుడు. సంఘసంస్కర్త. రాజకీయ వేత్త. న్యాయ కోవిదుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అస్పృశ్యత అంటరానితనం గురించి పోరాడుతూనే భారతదేశంలో సబ్బండ వర్గాలకు సమన్యాయ న్యాయం భారత రాజ్యాంగం ద్వారా చేసి.భారతదేశ



నడుదిరి రాతను మార్చిన గొప్ప మహనీయుడు మాన్యుడు అన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించారు.రాజ్యాంగం వల్లనే మనకు హక్కులు రిజర్వేషన్లు పొందుతున్నామని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో దళిత నాయకులు చెన్నం ఎల్లయ్య, యాసం నరేష్, చెన్నం గౌతం, చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఉద్యమ కెరటం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



వరంగల్ ఉమ్మడి జిల్లా ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల సామాజిక ఉద్యమ కెరటం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని ఆయన స్ఫూర్తితో భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకొని దేశాన్ని కాపాడుకోవాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో స్థానిక ఓంకార్ భవన్ లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశాన్ని మతం భాషా ప్రాంతం పేరుతో విచ్ఛిన్నం చేసి అధికారాన్ని కాపాడుకునేందుకు దోపిడి పాలకులు నిరంతరం ప్రయత్నిస్తున్నారని ఈ క్రమంలో అన్ని వర్గాలకు సమన్యాయం కోసం ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగాన్ని సైతం మార్చేందుకు బిజెపి మతోన్మాద పాలకుల ప్రయత్నిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో కలలుకని దేశాన్ని సామాజికంగా ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాజ్యాంగాన్ని రచిస్తే అందుకు విరుద్ధంగా పాలకులు వివరిస్తూ అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని అలాంటి వారే మళ్లీ అంబేద్కర్ పేరు జపం చేయడం సిగ్గుచేటు అన్నారు. అంబేద్కర్ ఆశయాలను భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసారెడ్డి, ములుగు జిల్లా నాయకులు గుండెబోయిన చంద్రయ్య రాష్ట్ర నాయకులు మందరవి జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ రాష్ట్ర జిల్లా నాయకులు సుంచు జగదీశ్వర్ రాజిరెడ్డి కొమురయ్య సావిత్రి నాగేష్ ఉదయ రవి మల్లికార్జున్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు కుటుంబనీకి అండగా ఉంటాము

### బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

మంగపేట,ఏప్రిల్ ,14 (తెలంగాణ పత్రిక) ఇటీవల కురిసిన భారీ వడగళ్ల వర్షానికి తన 15ఎకరాలు వ్యవసాయ పొలం మొక్కజొన్న, మిరప, పంటలు తీవ్రంగా నష్టం వాటిల్లడంతో మనస్తాపం కు గురై తన పంట పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు, ఆ రైతు కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుదుముల లక్ష్మి నారాయణ,పిఎసిఎస్ చైర్మన్ తోట రమేష్, ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందా నాయక్ , మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, జిల్లా నాయకులు తాటి కృష్ణ,కూర్బాన్ అలీ, గోవిందరావుపేట మాజీ జడ్పీటీసీ తుమ్మల హరిబాబు,పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, పార్టీ నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య , కర్రీ శ్యాంబాబు, గాదె శ్రీనివాస్ చారి, నరేందర్, యాలవర్తి శ్రీనివాస్ రావు, పిఎసిఎస్ డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు, గ్రామ కమిటీ అధ్యక్షులు ఉడుగుల శ్రీనివాస్,తుక్కని శ్రీనివాస్, పార్టీ నాయకులు, పూసల నర్సింహారావు,నిమ్మగడ్డ ప్రవీణ్,కర్రీ శ్రీను, నక్క యాకయ్య గౌడ్ ,మోహన్ రావు,బియ్యని శ్రీను, మంచాల నాగేందర్, గౌని రమేష్, ముప్పారపు సందీప్ ,కర్రీ రాంమోహన్,దుర్గం ఏకాంతం,పంజాల సత్యనారాయణ,సోషల్ మీడియా వారియర్స్,గుడివాడ శ్రీహరి, పూజారి సతీష్, మునిగాల నరేష్,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ,



## మొగుళ్ళపల్లిలో ఘనంగా

# అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

### -అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిస్తున్న మంగళపల్లి శ్రీనివాస్

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ ,14( తెలంగాణ పత్రిక): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్, మొగుళ్ళపల్లి ఎస్ఐ బి అశోక్, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండీ రఫీ, మొగుళ్ళపల్లి మాజీ సర్పంచ్ మోటె ధర్మన్న, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తక్కళ్లపల్లి రాజు, బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ రవీందర్ రెడ్డి, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, యువజన సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి, స్వీట్లను పంపిణీ చేశారు. అనంతరం అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడారు. రాజ్యాంగాన్ని అనుసరించి ప్రభుత్వాలు పాలనను కొనసాగిస్తున్నాయన్నారు. కుల, మతాలకు అతీతంగా రాజ్యాంగాన్ని రాసి..భారతదేశంలో ఉన్నటువంటి ప్రజలు ఏ విధంగా నడుచుకోవాలో.. రాజ్యాంగంలో పొందుపరిచి..మానవులంతా సమానమేనని భావించిన గొప్ప మేధావి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మంద సాంబయ్య, బండారి రామస్వామి, బిజెపి మండల



అధ్యక్షుడు మోరే వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ క్యాతరాజు రమేష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు బండారి రాజు, జీడి సంపత్, బండారి శ్రీనివాస్, ఒనపాకల ప్రసాద్, బండారి కొమురయ్య, శనిగరపు శ్రీనివాస్, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగయ్య, ప్రభుత్వ ఉపాధ్యాయులు మంగళపల్లి చిరంజీవి, బండారి సదయ్య, జేఏసీ మండల అధ్యక్షులు బండారి రాజు, మొగుళ్ళపల్లి గ్రామ కోశాధికారి బండారి కుమార్, సలహాదారులు శనిగరపు రాజు, బండారి రత్నాకర్, బండారి తిరుపతి, బండారి భిక్షపతి, బండారి అశోక్, అంతడుపుల పోలు, బండారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### -డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిస్తున్న వేముల మహేందర్ గౌడ్- జయంతి అంటే పాలతో ఫోటోలు కడగడం కాదు..ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడం...-అణగారిన వర్గాల ఆశాజ్యోతి..పేదల పక్షాన నిలబడిన మహోన్నతమైన నాయకుడు బి.ఆర్ అంబేద్కర్

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,14 (తెలంగాణ పత్రిక): మనుషుల్ని మనుషులుగా చూడని ఈ దేశంలో మనుషులంతా సమానమేనని, తాను రచించిన రాజ్యాంగం ద్వారా నిరూపించిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఆయన హన్మకొండలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మహేందర్ గౌడ్ మాట్లాడారు. సామాజిక అసమానతలను రూపుమాపేందుకు ఎన్నో అవమానాలు, కుల వివక్షతను ఎదుర్కొని దేశంలో ఎన్నో సంఘసంస్కరణలకు ఆద్యం పోసి వెలి వాడల నుంచి దేశానికే రాజ్యాంగాన్ని అందించిన గొప్ప దార్శనికుడు, బడుగు బలహీన వర్గాల బహుజన బాంధవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. నేటితరం వారి స్ఫూర్తి, త్యాగాలను ఆదర్శంగా తీసుకుని..కుల వివక్షతకు..కుల నిర్మూలనకు..అగ్రవర్ణాల ఆధిపత్యానికి..వ్యతిరేకంగా



ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్కు ఎత్తైన విగ్రహాలు నెలకొల్పి..జయంతులు..వర్ధంతుల సందర్భంలో మాత్రమే అంబేద్కర్ ను గుర్తు చేసుకునే ఒరవడిని కాకుండా వారి స్ఫూర్తిని, చరిత్రను భావితరాలకు అందించేందుకు కృషి చేయాలని కోరారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన

# బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి

నర్సంపేట ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్134 జయంతి సందర్భంగా దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వెంకటాపురం గ్రామం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రల బాబు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు చిన్నూరి కిరణ్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇంగ రామారావు దంజా నాయక్ వెంకటాపురం మాజీ సర్పంచ్ ఇంగోలి రాజేశ్వరరావు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొగాకు వెంకటేశ్వర్లు గౌడ్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మారాపు సాంబయ్య నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏడుకుల రమణారెడ్డి మండల ఉపాధ్యక్షుడు మాటేటి రవి మండల నాయకులు మట్ట రాజు,సుక్క రమేష్,పొగాకు దేవేందర్, బండారి ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పొడిల నరేష్ యూత్ అధ్యక్షుడు కొత్తకొండ రవి వర్మ బ్లాక్ యూత్ అధ్యక్షుడు బొమ్మినేని భరత్ రెడ్డి యువజన ప్రధాన కార్యదర్శి



గోరుకొట్టు సవీన్, యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ సుకుని నాగరాజ్, మండల యువజన నాయకులు కోరే రాజేష్, అమ్మ రోహిత్, పొగాకు రాజేష్,భూసాని ఏకాంబరం,మంద అనిల్ కొలుగురి కరుణాకర్,కొలుగురి సుమంత్ గ్రామ సీనియర్ నాయకులు పొగాకు సాంబయ్య గ్రామ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలనుఘనంగా నిర్వహించిన బి.ఆర్.ఎస్ పార్టీ మండల నాయకులు



నల్లబెల్లి ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) నల్లబెల్లి బస్టాండు ఆవరణలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి పురస్కరించుకొని , నల్లబెల్లి బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో వారి విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది . ఈ కార్యక్రమంలో డాక్టర్ సారంగపాణి , పాక్స్ చైర్మన్ మురళీధర్ , మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ ,మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ , మాజీ వైస్ ఎంపీపీ గందె శ్రీనివాస్ గుప్తా ,నల్లబెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు క్యాతం శ్రీనివాస్ , మాజీ సర్పంచులు నానబోయిన రాజారాం యాదవ్ , మోహన్ రెడ్డి , లావుడియా తిరుపతి , ఊరటి అమరేందర్ , మాజీ ఎంపీటీసీలు జన్ను జయరావు ,గుగులోతు సారయ్య , వైనాల వీరస్వామి , కంతి అనిల్ , మాజీ ఉపసర్పంచ్ నాగేశ్వరరావు ,పెద్ద బోయిన రాజన్న , పులి రవి , ధర్మారం సాంబయ్య , మాటూరి హరీష్ , బొట్ల శ్రీను ,బోట్ల దయాకర్ ,తాడెం రాజేందర్ , ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శాయంపేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్,14(తెలంగాణ పత్రిక): సోమవారం భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట లోని అంబేద్కర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేశారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి రైతు వేదిక వరకు పాదయాత్ర చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... అంబేద్కర్ ఆశయ సాధన కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ఇందులో భాగంగానే ఎస్సీ వర్గీకరణతో మూడు దశాబ్దాల పోరాట ఆకాంక్షలు నెరవేర్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అదేవిధంగా, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, రైతులకు, రైతు కూలీలకు ఎకరాకు రూ. 12 వేల ఆర్థిక భరోసా ఇస్తున్నట్లు తెలిపారు. సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ల పథకం, భూ భారతికి శ్రీకారం చుట్టడం ఆ మహనీయుడికి ఘన నివాళి అని ఎమ్మెల్యే అన్నారు. ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి



చేర్యాల ,ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక)చేర్యాల పట్టణంలో అంగడి బజార్ చౌరస్తా లో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కేకు కట్ చేసి భారీ ర్యాలీ తియడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి కమలాపురం కిష్టయ్య,డివిజన్ అధ్యక్షులు చింతల విజయ్ కుమార్, ఎస్సీ ఎస్టీ ఉద్యోగ సంఘాల నాయకులు కోడిపులి ప్రశాంత్ కుమార్ , పుట్ట మల్లికార్జున్, గుస్క నీరజ,గుస్క రామదాసు రిటైర్డ్ ఉద్యోగాలు, నియోజకవర్గ ఇన్చార్జి శ్రీరా%శీ% వెంకటేష్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చంద శ్రీకాంత్, చేర్యాల పట్టిన మహిళ అధ్యక్షురాలు గుస్క వాసంతి, మండల నాయకులు గుస్క గోవర్ధన్, ఎనమల్ల యాదమ్మ, కాటం సత్తయ్య, ఎనమల శేఖర్ , నీరటి శ్రీనివాస్, ఒలిమి బాబురావు, కల్లాటి మహాదేవులు, జంగం సిద్ధి లింగం , అంజయ్య తదితరులు ఉన్నారు

# ఘనంగా అంబేద్కర్ జయంతి

### - సంఘ సంస్కర్త, ఆదర్శ జీవి అంబేద్కర్-విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ



గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 14,(తెలంగాణ పత్రిక):డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని గజ్వేల్ ఆర్అండ్ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు ర్పించి, అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు భూమిరెడ్డి హనుమంత రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అంబేద్కర్ కేవలం రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదని, గొప్ప సంఘసంస్కర్త అని ఆయన దళితుల విద్యా, ఆర్థికాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. మహిళల హక్కుల కోసం కూడా ఆయన గట్టిగా పోరాడారని, హిందూ సమాజంలోని కుల వ్యవస్థను తీవ్రంగా వ్యతిరేకించిన ఆయన తర్వాత బౌద్ధమతాన్ని స్వీకరించి, శాంతిని, సమానత్వాన్ని బోధిస్తుందని ఆయన విశ్వసించారన్నారు. సమాజంలోని బలహీన వర్గాల కోసం పోరాడిన ఆయన చూపిన బాట నేటికీ మనకు మార్గదర్శకంగా ఉంటుందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ, ఆలోచనల సాధనకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. ఎస్సీ వర్గీకరణ, కుల గణన, బీసీ రిజర్వేషన్ల పెంపు అంశాలె ఇందుకు నిదర్శనమన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి



–వంగ రాజేశ్వర్ రెడ్డి నంగునూరు, ఏప్రిల్ 14(తెలంగాణ పత్రిక):అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత సమాజ అభివృద్ధికి తోడ్పడాలని వంగ రాజేశ్వర్ రెడ్డి కోరారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల, రాంపూర్, అక్కెనపల్లి గ్రామంలో సోమవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రపంచం గర్వించదగ్గ రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడు, నవభారత వికాసానికి బాటలు వేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని, ఆయన అడుగుజాడల్లో నడిచి నపుడే ఆయనకు నిజమైన నివాళు లన్నారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య, పీఏసీఎస్ చైర్మన్లు ఎల్లంకి మహిపాల్ రెడ్డి, కోల రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ పంగ కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ ఏటి తులసి పరమేశ్వర్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు రాజ్ కుమార్, మాజీ సర్పంచ్లు ఎల్లంకి రవీందర్ రెడ్డి,దుంబల శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణు చక్రవర్తి యాదవ్, ఎల్పుల ఐలయ్య యాదవ్, ఒజల్ యాదవ్, అంబేద్కర్ సంఘం సభ్యులు, వివిధ కుల సంఘాల పెద్దలు, పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఉద్యమించాలి....

### - రాజ్యాంగాన్ని కాపాడుకుందాం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకుందాం- అంటరానితనం మతోన్మాదం ప్రైవేటీకరణ, మనువాదానికి వ్యతిరేకంగా పోరాడాలి- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో



చేర్యాల ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) చేర్యాల మండలం ముస్త్యాల గ్రామం లో అంబేద్కర్ ఆశయ సాధన కోసం దళిత, బహుజనులందరూ ఏకమై పోరాడాలని మానవత్వాన్ని మరిచి మతోన్మాదాన్ని ప్రేరేపించే వారిని రూపుమాపడమే అంబేద్కర్ కు నిజమైన నివాళి అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కొంగరి వెంకట మావో పిలుపునిచ్చారు. సోమవారం రోజున డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జన్మదినం సందర్భంగా చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జై భీములు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ అంబేద్కర్ తను దళిత కులంలో పుట్టి నందుకు అనేక అవమానాలను కష్టాలను భరించుకుంటూ వాటిపై పోరాడుతూనే ప్రపంచంలో ఎవరు చదువని విధంగా పై చదువులు చదివి ప్రపంచ మేధావిగా పేరు తెచ్చుకొని నాలా ఏ దళిత బహుజనులు ఇబ్బందులు పడకూడదు ఈ భూమిపై జన్మించిన ప్రతి మానవుడు స్వేచ్ఛ, సమానత్వం తో జీవించాలని అన్ని రంగాలలో ఎదగాలని మనకు రాజ్యాంగాన్ని రూపొందించినప్పటికీ దీనిని స్వతంత్ర అనంతరం మన దేశాన్ని పాలిస్తున్న పాలకులు, రాజకీయ పార్టీలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగ పలాలను ఎస్సీ, ఎస్టీ దళిత బహుజనులకు దక్కకుండా అగ్ర వర్ణాల కు దోచిపెట్టాయని ఇంకనూ ఈ విధానం కొనసాగకుండా దళిత బహుజనులకు మేం ఎంతో మాకు అంత సమానం వాటా అన్ని విధాలుగా అందేలా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన మార్గంలో ఉద్యమించి సాధించుకోవాలని పూర్తిస్థాయిలో సాధించుకున్న నాడే అంబేద్కర్ కు నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని ఈ ఉద్యమాలలో పార్టీలకతీతంగా దళిత బహుజనులు అందరూ కలిసి రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఇతని వెంట సిపిఎం మండల కమిటీ సభ్యులు రేపాక కుమార్, గ్రామ శాఖ కార్యదర్శి ఎం డి ఎజాస్, యాదారం బ్రహ్మయ్య, కర్ణ కంటి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### - మండలంలోని యువత విద్యవంతులు అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి
### - అంబేద్కర్ ఛాయాచిత్రనికి పూలమాల వేసి నివాళులర్పించిన శ్రీకాంత్



తెలంగాణ పత్రిక ఏప్రిల్ 14రాయికోడ్ మండలంలోని జంబ్గి (కె) గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తిరుమల శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకుడు తిరుమల శ్రీకాంత్ మాట్లాడుతూ బలహీన వర్గాల ఆశాజ్యోతి మొట్టమొదటి భారత న్యాయ శాఖ మంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల రూపు రేఖలు మార్చిన దేవుడు అని, తను జీవితంలో ఎదుర్కొన్న ఎన్నో అవమానాలను తట్టుకొని సమాజంలో కుల వ్యవస్థను,అంటరానితనాన్ని రూపుమాపి బడుగు బలహీన వర్గాల దేవుడిగా నిలిచారని, ఆయన అన్నారు. మధ్యప్రదేశ్ లోని మేవ్ కంటోన్మెంట్ లో జన్మించి విద్యతోనే సమాజాన్ని పూర్తిగా మార్చొచ్చు అనే ఉద్దేశంతో ప్రపంచంలోనే ఎక్కువ డిగ్రీలు పొందిన గొప్ప వ్యక్తిగా కీర్తికెక్కిన అంబేద్కర్ మన భారత దేశంలో పుట్టడం అదృష్టంగా భావించాలని ఆయన అన్నారు. యువత విద్యావంతులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీకాంత్, బి.నర్సింలు, సంజీవులు, మొగులయ్య, రాజు, అశోక్,నర్సింలు, గాలప్ప గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను పాటించడమే మనమిచ్చే ఘనమైన నివాళి....

### -మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి

నంగునూరు, ఏప్రిల్ 14(తెలంగాణ పత్రిక):అంబేద్కర్ ఆశయాలను పాటించడమే ఆ మహనీయునికి మనమిచ్చే ఘనమైన నివాళి అని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.

సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ప్రపంచం గర్వించదగ్గ భారత రాజ్యాంగం రూపొందించిన మహనీయుడు, నవభారత వికాసానికి బాటలు వేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని, ఆయన అడుగుజాడల్లో నడిచినపుడే ఆయనకు నిజమైన నివాళులు అని పేర్కొన్నారు. దేశానికి అంబేద్కర్ చేసిన సేవలు మరువ లేనివని ఆయన తెలిపారు.

ప్రముఖ వ్యాపారవేత్త వంగ రాజేశ్వర్ రెడ్డి మాజీ జెడ్పీ వైస్ ఛైర్మన్ రాగుల సారయ్య, బీ ఆర్ ఎస్ మండల శాఖ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్, పీ ఏ సీ ఎస్ చైర్మన్లు ఎల్లంకి మహిపాల్ రెడ్డి, కోల రమేష్ గౌడ్, మాజీ ప్రజా ప్రతినిధులు పంగ కుమారస్వామి, ఏటి తులసి పరమేశ్వర్, ఎల్లంకి రవీందర్ రెడ్డి, దుంబాల శ్రీనివాస్ గౌడ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు రాజ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణు చక్రవర్తి యాదవ్, ఎల్పుల ఐలయ్య యాదవ్, ఓజోలు యాదవ్, అంబేద్కర్ సంఘం సభ్యులు, వివిధ కుల సంఘాల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించిన వంటేరు ప్రతాప రెడ్డి



వర్గల్, ఏప్రిల్ 14,(తెలంగాణ పత్రిక):అంబేద్కర్ చూపిన మార్గం దేశ యువతకు స్ఫూర్తిదాయకమని గజ్వేల్ బిఆర్ఎస్ ఇంచార్జి వంటేరు ప్రతాప రెడ్డి అన్నారు. సోమవారం అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా వర్గల్ మండలంలోని మజీద్ పల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణం కోసం, బలహీన వర్గాల కోసం, పేద వర్గాల కోసం, వెనుక బడ్డ వర్గాల కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. వంటేరు ప్రతాప రెడ్డి తో పాటమాజీ ఎంపీపీ లతా రమేష్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ లతా శివరాములు తదితరులున్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి-వంగ రాజేశ్వర్ రెడ్డి




నంగునూరు, ఏప్రిల్ 14(తెలంగాణ పత్రిక):శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని వంగ రాజేశ్వర్ రెడ్డి కోరారు.సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూర్ గ్రామంలో శ్రీ రామ నవమి తర్వాత మంగళవారం నుండి ఆరు రోజులు జరిగిన శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవంలో భాగంగా మంగళవారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తరతరాల నుండి అనావాయితీగా వస్తున్న సంప్రదాయాలను, ఆచారాలను గ్రామస్తులు పాటిస్తూ శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ వార్షికోత్సవం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. పుణ్య దంపతులైన శ్రీ సీతా రాముల ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. అనంతరం వార్షికోత్సవాలకు తన వంతు సాయంగా రూ. 20వేలు చందా ఇచ్చారు. చందా ఇచ్చి సహకరించినందుకు వంగ రాజేశ్వర్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అనగొని పరశురాములు గౌడ్, సూర్యకాంత్ రెడ్డి, గోవిందరాం రాజు, నాంపల్లి వెంకటేష్, శ్రీనివాస్, ఎల్లయ్య, మొరం యాదగిరి, ఖాతా మహిపాల్ రెడ్డి, వాస్పరి స్వామి, సంతోష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



వెల్దుర్తి, ఏప్రిల్ 14, (తెలంగాణ పత్రిక):భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి పురస్కరించుకొనివెల్దుర్తి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆర్ఐ నర్సింగ్ యాదవ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన దిశగా నేటి యువత ఆయనను ఆదర్శంగా. స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



నంగునూరు, ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘ%శీ% అధ్యక్షుడు కత్తి బాలకృష్ణ, ఉపాధ్యక్షుడు పుర్ర రాజు మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారతరత్న సంఘసంస్కర్త మన దేశపు మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని చెప్పారు. మనం ఈ రోజు స్వేచ్ఛగా స్వతంత్రంగా హక్కులను పొందడానికి అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే కారణమన్నారు. వార్డు మెంబర్ నుంచి ప్రధానమంత్రి హోదా వరకు చట్టసభల్లో ప్రాతినిత్యం లభించడం అంబేద్కర్ అందించిన ఓటు హక్కు వల్లనే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శనిగరం బాబు, అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి మంకాల రాజు, లింగంపల్లి రాజు, గంధమల్ల చిరంజీవి, పెంటయ్య, యాదగిరి, శ్రీనివాస్, కనకయ్య, రత్నం, కనకయ్య, తిరుపతి, లింగం మహిళలు, గ్రామస్తులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



చేర్యాల ఏప్రిల్ 14 ( తెలంగాణ పత్రిక) భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకల సందర్భంగా సిద్దిపేట జిల్లా కొమురెల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి సిద్దిపేట జిల్లా సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి మండల కార్యదర్శి తాడూరు రవీందర్ గారు పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగే కృష్ణారెడ్డి , అత్తిని శారద, జిల్లా మండల కమిటీ సభ్యులు పుల్లంపల్లి సాయిలు, తాడూర్ మల్లేశం ,ఆరుట్ల రవీందర్, లింగంపల్లి మల్లయ్య , తాడూరు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మెదినీపూర్ లో అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం



కుకునూరుపల్లి, ఏప్రిల్ 14,(తెలంగాణ పత్రిక):అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కుకునూరుపల్లి మండలం మెదినీపూర్ గ్రామంలో సోమవారం ఘనంగా జరిగాయి. మెదినీపూర్ గ్రామ కమ్యూనిటీ హాల్ వద్ద అంబేద్కర్ యువ చైతన్య యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మెదినీపూర్ గ్రామం నుండి కుకునూరు పల్లి మండల కేంద్రం వరకు యువకులు బైక్ ర్యాలీ



నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు అంబేద్కర్ చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్, ఎమ్మార్పిస్ మండల అధ్యక్షులు కిషన్, యూత్ ప్రెసిడెంట్ బూర్గు రాజు, వైస్ ప్రెసిడెంట్ బూరుగు మధుసూదన్,బూరుగు నాగరాజు, అమరేందర్, అశోక్, రమేష్, నవీన్, మహేష్, లింగం, ప్రవీణ్, చందు, కనకరాజు, కనకయ్య, చందు, బాబు, నవీన్, కర్ణాకర్, కనకరాజు అన్ని రాజకీయ నాయకులు, మహిళలు, వివిధ గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఎస్ టి యు ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి



చేర్యాల, ఏప్రిల్ 14 ( తెలంగాణ పత్రిక)చేర్యాల మండలంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్య క్రమంలోపాల్గొన్న ఎస్టీయు ఉపాధ్యాయ సంఘం నాయకులు మండలఅధ్యక్షులు కర్రోల్లస్వర్ణ కుమార్ ,ప్రధాన కార్యదర్శి జంగిటిశ్రీనివాస్ ,జిల్లా నాయకులు బసవరాజు కనకయ్య, సీనియర్ నాయకులు వి ప్రభాకర్, ఎస్ యాదగిరి, ఎండి సాజిద్ పాషా తదితరులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పఠాన్చెరు ఏప్రిల్ 14(తెలంగాణ పత్రిక) రైతులు ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఉదయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ రాఘవేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.



# అంబేద్కర్ స్ఫూర్తితో భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

### అంబేద్కర్134వ జయంతి వేడుకల్లో పాల్గొన్న సిపిఎం పార్టీ నాయకులు

చేర్యాల ఏప్రిల్ 14 ( తెలంగాణ పత్రిక) అంబేద్కర్ జయంతి సందర్భంగా చేర్యాల అంగడి బజార్ లో ఉన్నటువంటి అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి రాళ్ళబండి నాగరాజు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కంకణ బదులు కావాలని తన జీవితాన్ని బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేసిన గొప్ప నాయకుడు డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మారుస్తామని ఎన్నికల ముందు చెప్పి ఎన్నికలలో స్వల్ప మెజార్టీతో గద్దెనెక్కి ఇప్పుడు మతాల మధ్య చిచ్చు పెట్టి కొంటూ లబ్ది పొందడానికి ప్రయత్నం చేస్తుందని వారు అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం. లౌకిక విధానం సామాజిక న్యాయం సమైక్య స్ఫూర్తి అందరికీ విద్యా వైద్యం ఉపాధి అనేవి ఇప్పటికీ నినాదాలు గానే మిగిలిపోయాయని పైగా మౌలికాంశాలను దెబ్బతీసే కుట్టిన ప్రయత్నాలను ముమ్మరం అవుతున్నాయని అసలు రాజ్యాంగం ఉనికినే ప్రశ్నార్ధకం చేయాలని ఈ బీజేపీ ప్రభుత్వం చూస్తుందని అన్నారు. రాజకీయాలు మతం అనేవి వేరువేరు అంశాలుగా చూడాలని రాజ్యాంగం చెబుతుంటే కేంద్రంలోని బిజెపి పెద్దలే



ప్రభుత్వాధినేతలే మతపరమైన వేదికల్లో వేడుకల్లో నిమగ్నమవుతున్నారని ఇది సరైనది కాదని విమర్శించారు నేటి యువత అంబేద్కర్ చూపించిన బాటలో నడవాలని వారి ఆశయ సాధన కోసం మతోన్మాదంపై పోరుకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శులు ఇప్పకాయల శోభ, ముత్యాల ప్రభాకర్ ,ఆముదాల నర్సిరెడ్డి ,బోయిన మల్లేశం, రాళ్ల బండి భాస్కర్, బొంగోని భాస్కర్, ఎర్ర బోసు అశోక్, ఏం డి నూర్ బి, డి కనకలక్ష్మి, నక్క బాలరాజు బుట్టి చందు మంచాల, నారాయణ గుప్త తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవాలి..!

### వడగండ్ల వానతో భారీగా పంట నష్టం-మంత్రి పొన్నం చొరవచూపి అన్నదాతను ఆదుకోవాలని బిజెపి నాయకుల విజ్ఞప్తి.

హుస్నాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక)అక్కన్నపేట మండలంలోని పంతులు తండాలో ఆదివారం కురిసిన అకాల వర్షంతో అన్నదాతలు అష్ట కష్టాలు పడుతున్నారు. ఆరుగాలం కష్టించి పనిచేస్తే అకాల వర్షంతో వరి ధాన్యం నేల పాలు కావడంతో రైతాంగం దిక్కుతోచని స్థితిలో ఉన్నారని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి తెలిపారు. వడగళ్ల వానతో నష్టపోయిన పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న మండలంలో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ శాఖ అధికారులను వెంటనే నష్టపోయిన రైతుల పంట వివరాలను తెలుసుకొని ఎకరాకు నష్టపోయిన రైతుకు 25వేల చొప్పున నష్టపరిహారం అందించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి తెలిపారు. హుస్నాబాద్ నుండి గెలిచిన మంత్రి పొన్నం ప్రభాకర్ స్థానికంగా ఉండకపోవడంతో ఇక్కడి ప్రజల బాధలు పట్టించుకున్న నాథుడ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు ఆదేశాలు జారీచేసి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని తెలిపారు. దేశానికే అన్నం పెట్టే రైతులు ప్రభుత్వం ఆదుకోకుంటే బిజెపి పక్షాన పోరాటం



చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమం లో హుస్నాబాద్ అసెంబ్లీ కో కన్వీనర్ వేణుగోపాల్ రావు కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు గోల్లపల్లి విరాచారి అక్కన్నపేట మండల ప్రధాన కార్యదగర్శి చెరుకు సంపత్ సిద్దిపేట జిల్లా బిజెపి గిరిజన మోర్చా మాజీ అధ్యక్షుడు మోహన్ నాయక్ అక్కన్నపేట బిజెపి గిరిజన మోర్చా అధ్యక్షుడు రైనా నాయక్ సిద్దిపేట మహిళా మోర్చా నాయకురాలు స్వరూప కన్నారం ఉప సర్పంచ్ ప్రసాద్ ఆవుల కుమార్ లావుడ్య రాకేష్ లావుడ్య అనిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు..

### - నివాళులర్పించిన కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ జిల్లా ప్రతినిది ఏప్రిల్ 14.. (తెలంగాణ పత్రిక) డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమ వారం ఘనంగా నిర్వహించారు. మెదక్ జిల్లా కేంద్రంలో రాందాస్ చౌరస్తా, పోస్ట్ ఆఫీస్ సర్కిల్ వద్ద డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్హా జయంతి వేడుకలను ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా, కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగాహాడాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి కలెక్టర్ మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ శ్రీనివాస్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ వివిధ కుల సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి కలెక్టర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహోన్నత వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని అన్నారు అంబేద్కర్ గారి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో అసమానతలను రూపుమాపడానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘ నాయకులు, ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## అంబేద్కర్ జయంతికి ప్రభుత్వ అధికారుల గైర్హాజరు.!

### రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సి.ఎస్ శాంతి కుమారి వెంటనే స్పందించాలి.- నిర్లక్ష్యం చేసిన ప్రభుత్వ అధికారులపైచర్యలు తీసుకోవాలి - అంటరానితనం ఇంకా పోలేదని సిపిఐ డిమాండ్ -సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గడిపె మల్లేశ్

హుస్నాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14 ( తెలంగాణ పత్రిక) డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి వివిధ శాఖల్లో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులు గైర్హాజరు కావడం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానించడమేనని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ అన్నారు. సోమవారం నాడు హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి,సింగిరెడ్డి అమరుల భవన్ లో, అంబేద్కర్ చిత్ర పటానికి, చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గడిపె మల్లేశ్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అంటరానితనం ఇంకా ఏమాత్రం పోలేదని భారత రాజ్యాంగం ద్వారా పేదలకు చెందాల్సిన ఫలాలు పేదలకు దక్కలని విద్య వైద్యం న్యాయంగా పేదలకు అందడం లేదని ఉద్యోగం ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పిన పాలకులు గెలిచిన తరువాత యువతకు ఉపాధి కల్పించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని గడిపె మల్లేశ్ దుయ్యబట్టారు. కొందరు చదువుకున్నా మూరు?లు గ్రామీణ నగర,పట్టణ ప్రాంతాల్లో ఎస్సీ,ఎస్టీలకు ఇండ్లును అద్దెకు ఇవ్వడం లేదని ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న మరి కొందరు మానవత్వం లేని ప్రభుత్వ అధికారులు దళితలు వివిధ పనుల నిమిత్తం ఆఫిస్ లకు వెలితే చూలకనగా చూస్తు అవహేళనగా చూస్తు పనులు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఇలాంటి అధికారుల భరతం పట్టేందుకు సిపిఐ సిద్దంగా ఉందని పేదరికం నిర్మూలన కోసం కృషి చేయాల్సిన ప్రభుత్వ అధికారులు దళిత గిరిజనులను చులకనగా చూడటం సరైనది కాదని ఆయన అన్నారు. సోమవారం నాడు జరిగిన అంబేద్కర్ జయంతికి గైర్హాజరు అయినట్టి అధికారులపై తగు న్యాయ విచారణ జరిపించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సిఎస్.శాంతి కుమారి జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి వివిధ శాఖల్లో పనిచేస్తున్న అధికారులపై తగు న్యాయ విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు అయిలేనిసంజీవరెడ్డి, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగాం రాజ్ కుమార్, ఎఐవైఎఫ్ మండల కన్వీనర్ దొంతరవేని రజిత, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పట్టణ అధ్యక్షులు కాల్వల ఎల్లయ్య, సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి, మహ్మద్ అంకుశావలి, దండుగుల ఎల్లయ్య, అయిలేని వెంకటకృష్ణారెడ్డి, దొంతరవేని రాజవ్వ, కవ్వ తిరుపతిరెడ్డి, పెద్ది నిర్మల పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు...



మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14..(తెలంగాణ పత్రిక)పి ఆర్ టి యు టి ఎస్ నర్సాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 134 వ జయంతి వేడుకలురాజ్యాంగ నిర్మాత ఆర్థికవేత్త న్యాయవాది స్వతంత్ర భారత దేశపు మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రి దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రత్న డా%శ్రీశ్రీ% బి. ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన పి ఆర్ టి యు టి ఎస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్య నాయక్ ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండల విద్యాధికారి తారా సింగ్, శివంపేట మండల విద్యాధికారి బుచ్చ నాయక్, నర్సాపూర్ మండలం ప్రధాన కార్యదర్శి భీమ్లా, రాష్ట్రఅసోసియేట్ అధ్యక్షులు ప్రసన్నకుమార్ కేజీబీవీ రాష్ట్ర నాయకురాలు స్వరూప రాణి,రాష్ట్ర నాయకులు వీరేశం దన్ సింగ్ వెంకటస్వామి లాలు యాదగిరి, చెన్న, మండల అసోసియేషన్ అధ్యక్షులు ఇంతియాజ్, రవి కుమార్,వెల్దుర్తి అసోసియేట్ అధ్యక్షులు ఎల్ కె చందర్,జేత్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల శ్రీనివాస్ గుప్తను కలిసిన వంగపల్లి అంజయ్యస్వామి



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 14, (తెలంగాణ పత్రిక):యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజక వర్గం కాచారం రేణుకా ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ అయ్యప్ప స్వామి ఆలయం వద్ద తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ మాజీ చైర్మన్, ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ ఉప్పల శ్రీనివాస్ గుప్తను మర్యాద పూర్వకంగా కలిసి ఆలేరు మండలంలోని తూర్పు గూడెం శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో చైత్ర పౌర్ణమి రోజున, లోక కల్యాణం కోసం ప్రత్యేక పూజలు నిర్వహించిన అభిషేక లడ్డు ప్రసాదం అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ వంగపల్లి అంజయ్య స్వామి సేవలు అభినందనీయమని ప్రజలను భక్తి మార్గం వైపు మళ్లే విధంగా కృషి చేస్తూ దాదాపు నాలుగు దశాబ్దాలుగా విశేష సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభిందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఎన్సీ రాజమౌళి, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పబ్బ చంద్రశేఖర్, సినీ నిర్మాత సామా శ్రీధర్, నేతి శ్రీనివాస్, ఎన్సీ సంతోష్, కొమరవెల్లి ప్రవీణ్, గాలయ్య, గందే సంతోష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ పట్టణంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి నివాళు లర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాసిద్దం ఉజ్వల్ రెడ్డి




జహీరాబాద్ ప్రతినిధి ఏప్రిల్14( తెలంగాణ పత్రిక) డా బిఆర్ అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకొని జహీరాబాద్ పట్టణంలోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం జహీరాబాద్ పట్టణంలో డా??బాబా సాహెబ్ అంబెద్కర్ జయంతి ఉత్సవ కమిటీ వారు నిర్వహించిన డా??బాబా సాహెబ్ అంబెద్కర్ జయంతి ఉత్సవ సభకి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈసందర్భగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా??సిద్దం ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థికవేత్త రాజా నీతిజ్ఞుడు భారత రాజ్యాంగ రూపకర్త మహానీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి జహీరాబాద్ పట్టణంలో పూలమాలవేసి నివాళు లర్పించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు యావత్ భారత్ మొత్తం రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి ఆశయాలను సాధించాలని ఈ సందర్భంగా కోరుకున్నారు ఈకార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్ గారు కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ భీమయ్య,డిసిసి ఉపాధ్యక్షుడు ముల్తాని మాజీ జెడ్పీటీసీలు రాందాస్ నరేష్ మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి మాజీ కౌన్సిలర్లుశేఖర్ తాహేరా బేగం మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు జమిలాలోద్దిన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు న్యాల్కల్ మండల అధ్యక్షుడు జి కిరణ్ కుమార్ గౌడ్ మాజీ ఎఎమ్ సి వైస్ చైర్మన్ అక్బర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపాల్ మైనార్టీ సెల్ టౌన్ అధ్యక్షుడు జావిద్ హర్షద్ పటేల్ అశ్విన్ పాటిల్ తాహేర్ పాటిల్ కె జగదీశ్వర్ రెడ్డి రాజు నాయక్ సునీల్ నర్సింహా యాదవ్ అక్షయ్ జాడే రాజు జహీర్ అరబ్బీ ప్రమోద్ జగదీష్ మోహిన్ నిజాం మరియు అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ లు మాజీ యంపి టి సిలు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

# దిగ్విజయంగా ముగిసిన రాజ్యాంగ పరిరక్షణ యాత్ర

## చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్...

చిన్న కోడూరు, ఏప్రిల్, 14,( తెలంగాణ పత్రిక):జై భీమ్ జై బాపు జై సంవిధాన్ అనే నినాదం తో ప్రారంభమైన రాజ్యాంగా పరిరక్షణ యాత్ర చిన్నకోడూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలోమండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో పాదయాత్రచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ రోజు అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని మండలకేంద్రం లోని అంబేద్కర్ విగ్రహానికి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. అంతేకాకుండా వారు మాట్లాడుతూ పార్లమెంట్ లో బీజేపీ ఎంపీ అమిత్ షా రాజ్యాంగాన్ని, రాజ్యాంగా నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను అవమానించిన బీజేపీ పార్టీని దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో,ప్రతి గ్రామంలో బీజేపీ పార్టీ ఆవలంబిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలను ప్రతి పౌరుడికి తెలియపరచి బీజేపీ పార్టీని గ్రామస్థాయిలోనే బొందపెట్టాలని పిలుపునిచ్చిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే గారు రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆదేశాల తో గత 13 రోజులు గా చిన్నకోడూరు మండల పరిధిలోని 25 గ్రామపంచాయతీలు 4 ఆమ్లెట్ గ్రామాలు దాదాపు 30 గ్రామాల్లో రాజ్యాంగా పరిరక్షణ పాద యాత్ర ను కాంగ్రెస్ శ్రేణులు దిగ్విజయంగా ముగించారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు సంధబోయిన పర్శరాం, %ంఎ% సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, %ంఎ%,సెల్ మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్,ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్



సింగిరాల రాజు, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు ఉడుత జయంత్, సీనియర్ నాయకులు నముండ్ల వినోద్, మిట్టపల్లి కనకరాజ్, నాయకులు కొమ్ము ఎల్లయ్య,కొమ్ము రాజు, ఎడ్ల రాజా వర్ధన్ రెడ్డి, దూదిఎల్లారెడ్డి, చింతలదత్తు, మీసం రాకేష్,కోలన్ గణేష్, గుడిమల్ల మల్లేశం, మహమ్మద్ సలీం, ప్రభాకర్,, కనకయ్య, హరిబాబు, నక్కరాజు, దేవరాయ చంద్రశేఖర్, బర్ల స్వామి, మంద శ్రీకాంత్, అనిల్ పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు ఈరోజు చివరి రోజు పాదయాత్ర సందర్భంగా పెద్ద ఎత్తున కార్యక్రమానికి తరలి రావడం జరిగింది.

# ఆర్టికల్-3 చేర్చినందుకే "తెలంగాణ" వచ్చింది!

## - తెలంగాణ ఏర్పాటుకు అంబేద్కర్ రాజ్యాంగమే దారి చూపింది - పేద పిల్లల చదువుల కోసం రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందజేత - మాజీ మంత్రి, హరీష్ రావు





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక): తెలంగాణ ఏర్పాటుకు అంబేద్కర్ రాజ్యాంగమే దారి చూపిందని... మెజార్టీ అనే పదాన్ని లేకుండా... ఆర్టికల్ 3ని చేర్చినందుకే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యం అయిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన్ లో అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం నిర్వహించిన ఉత్తమ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ విద్య లేనిదే విముక్తి లేదు అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నమ్మిన సిద్ధాంతం అన్నారు. అమెరికాలో, యూకేలో ఉన్నత విద్య చదువుకున్నాడని... తాను చదువుకున్న విద్యను చీకట్లో ఉన్న ప్రజలను వెలుగులోకి తెచ్చేందుకు ఉపయోగించారని చెప్పారు. చదువు, బోధించు, సమీకరించు, పోరాడండి అనే సూత్రాన్ని అంబేద్కర్ మనకు బోధించాడన్నారు. అంబేద్కర్ భిక్ష వల్ల వివిధ రంగాల్లో ఎంతో మంది గొప్ప అవకాశాలు పొందారని...అమెరికా వంటి దేశంలో మహిళలకు చాలా సంవత్సరాలు ఓటు హక్కు ఉండేది కాదు.., కానీ స్వతంత్ర భారతంలో అన్ని వర్గాలకు అంబేద్కర్ వల్లనే ఓటు హక్కు కల్పించబడిందన్నారు. తెలంగాణ ఏర్పాటుకు అంబేద్కర్ రాజ్యాంగమే దారి చూపిందని...మెజార్టీ వర్గం ఒప్పుకుంటేనే విభజన జరగాలని నాడు అందరూ అంటే, మెజార్టీ అనే పదాన్ని లేకుండా చేశారని తెలిపారు. రాజ్యాంగంలో ఆర్టికల్ 3ని చేర్చినందుకే తెలంగాణ ఏర్పాటుకు కృషి చేసారని.. ఆంధ్రప్రదేశ్ లో175 మంది, తెలంగాణలో 119 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని... మెజార్టీ అనే పదం ఉంటే ఇప్పటికీ తెలంగాణ వచ్చేది కాదన్నారు. అంబేద్కర్ అందరి వాడు.., తెలంగాణకు మరింత దగ్గరి వాడని పేర్కొన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ ఉండేవి కావని... ప్రైవేటు స్కూళ్లలో పేద పిల్లలు చదివేవారు కాదన్నారు. 8 వేల విద్యార్థుల సంఖ్యను 25 వేలకు... స్కూళ్ల సంఖ్యను 80 నుంచి 150కి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పెంచారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏటా 160 కోట్లు ఇచ్చేదని... ఏడాదిన్నర నుండి కాంగ్రెస్ నయాపైసా కూడా ఇవ్వలేదన్నారు. 240 కోట్లు పెండింగ్ లో ఉన్నాయి.. ఏడాదిన్నర కాలంలో ఒక్క రూపాయి ఇవ్వకుండా 25వేల మంది పిల్లల జీవితాలను ప్రశ్నార్థకం చేశారని తెలిపారు. రెండు సార్లు ఇప్పటికీ ఈ విషయంలో లేఖలు రాసాను, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి నుండి ఎలాంటి స్పందన రాలేదన్నారు. విదేశీ విద్య ద్వారా ఎంతో మందిని విదేశి విద్యకు బిఆర్ఎస్ పంపిందన్నారు. ప్రభుత్వానికి విద్య కంటే ప్రాధాన్యం ఇంకేం ఉంటుంది... వెంటనే అంబేద్కర్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ, ఎస్టీలకు ఇల్లు కట్టుకోవడానికి అదనంగా లక్ష అంటే 6లక్షలు ఇస్తమన్నరు కానీ జివో చూస్తే అందరితో పాటు ఎస్సీ, ఎస్టీలకు 5లక్షలే ఉందన్నారు. అసెంబ్లీలో చెప్పి మాటలు తప్పుతారా.. మాట ప్రకారం, లక్ష అదనంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. మాటలు కోటలు... చేతలు గడప దాటడం లేదు.ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దాదాపు 40శాతం ఆగాయన్నారు. టీచర్లు, మేధావులు, ఉద్యోగులు స్పందించాల్సిన అంశం జీవో 29 జీవో 55 ను తెచ్చిన కేసీఆర్... రిజర్వేషన్లు కాపాడితే, కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 29 తీసుకువచ్చి విద్యార్థుల అవకాశాలను దూరం చేసిందన్నారు. అసెంబ్లీలో కూడా ఇదే విషయమై ప్రశ్నించాను దళిత బిడ్డగా విద్యార్థులకు జరుగుతున్న అన్యాయంపై నిలదీస్తే ఉప ముఖ్యమంత్రి భట్టి సమాధానం చెప్పలేదన్నారు. జీవో 29పై అందరూ స్పందించి ప్రభుత్వం మీద ఒత్తిడి తేవాలని..మేం కూడా పోరాటం కొనసాగిస్తాం... ప్రభుత్వం మీద ఇంకా గట్టిగా పోరాటం చేస్తామని.. విద్యార్థుల భవిష్యత్ కోసం అందరం కలిసి కట్టుగా కృషి చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా పేద పిల్లల చదువుల కోసం షెడ్యూల్ క్యాస్ట్ ఏడ్యుకేషనల్ సోసైటీకి రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు.

# మహనీయుడికి ఘన నివాళి

మెదక్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14..(తెలంగాణ పత్రిక)రాజ్యాంగంలో అన్ని వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్కే దక్కుతుందని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు మల్లికార్జున గౌడ్, బట్టి. జగపతి లు అన్నారు.మెదక్ జిల్లా కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు మల్లికార్జున్ గౌడ్ బట్టి జగపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి మెదక్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నాయకులతో కలసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్లు ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, బట్టి.జగపతి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిల్ల ఆంజనేయులు లు మాట్లాడుతూ...రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. స్వేచ్ఛ సమానత్వం కోసం, బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి మహనీయుడు అని కొనియాడారు. భారతదేశ స్వపరిపాలన ఆదర్శంగా నిలవాలనే లక్ష్యంగా డా. బాబా సాహెబ్ అంబేద్కర్ దేశ రాజ్యాంగాన్ని తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ముందుచూపుతో బాబా సాహెబ్ అంబేద్కర్



రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందన్నారు. అంబేద్కర్ ఆశయాలను తెలంగాణ తొలి ప్రభుత్వం, దళితబంధు సహా పలు పథకాల రూపంలో అమలు చేసిందని, పదేండ్ల కాలంలోనే సత్ఫలితాలనిచ్చాయని అన్నారు పాలనలో అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించేందుకు తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి, డా. బీ ఆర్ అంబేద్కర్ పేరు పెట్టుకున్నామన్నారు. భారత జాతి గౌరవాన్ని ఆకాశమంత ఎత్తున నిలిపిన ఆ మహనీయునికి ఘన నివాళి అర్పించేందుకు, ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా 125 అడుగుల అత్యంత ఎత్తైన అంబేద్కర్ విగ్రహ రూపాన్ని రాష్ట్రంలో నిలుపుకున్నామన్నారు.

# ఘనంగా ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు

## యువజన కాంగ్రెస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ వరిగుంతం కృష్ణ..

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14..తెలంగాణ పత్రిక)సంగారెడ్డి జిల్లాహత్నూర మండల పరిధిలోని నస్తీపూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ 134వ జయంతి వేడుకలు అధికారికంగా గ్రామపంచాయతీ సెక్రటరీ గారిఆధ్వర్యంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ నాయకులు నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వరిగుంతం కృష్ణ హాజరు కావడం జరిగింది ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పునస్కరించుకొని అంబేద్కర్ గారికి ఇరువైపులా పచ్చని చెట్లను నాటడం అంబేద్కర్ గారికి పూలమాల వేయడం నా అదృష్టంగాభావిస్తున్నానని అధికారంగా పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో నిర్వహించినందుకు చాలా సంతోషమని ఆయన తెలిపారు అదేవిధంగా యువతకు అంబేద్కర్ ఆశయాలను అడుగుజాడల్లో నడుస్తూ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చాలని సూచించారు ఈ కార్యక్రమానికి సబ్బండ కులాలు హాజరు కావడం అంబేద్కర్ గారికి నివాళులు అర్పించడం చాలా సంతోషాన్ని వ్యక్తంచేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ యాదయ్య తోట రఘు తోట ప్రవీణ్ తోట స్వామి వరివంతం లక్ష్మణ్ గుమ్మడిదల ప్రవీణ్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు వరిగుంతం ప్రవీణ్ వరిగుంతం శ్రీనివాస్ గోవు శ్రీకాంత్ శివాజీ మైనార్టీ ఫారుక్ చోటు నర్సింలు సాయిబాబా నస్తీపూర్ గ్రామస్తులు అంబేద్కర్ జయంతి వేడుకల్లో తదితరులు పాల్గొన్నారు..

# బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్..!

## - నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘన నివాళులు.- నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో సిద్దిపేట జిల్లా అధ్యక్షులు భూ శంకర చారి

హుస్నాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక) భారతదేశ రాజ్యాంగ రూప కల్పకర్త మరియు మానవు లకు జీవించే హక్కు మాట్లాడే హక్కు స్వేచ్ఛగా బ్రతికే హక్కులను అందరికీ సమానంగా వర్తించే విధంగా భారత రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి మహనీయులు బడుగు బలహీన వర్గాలకు కులమత వర్గాలకు బేధం లేకుండా పోరాటం చేసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని భారతదేశ మొట్ట మొదటి న్యాయశాఖ మంత్రిగా పనిచేసిన వ్యక్తి భీం రావ్ రాంజీ అంబేద్కర్ 1891 లో ఏప్రిల్ 14న జన్మించారు 135 వ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో పక్షాన అంబేద్కర్ చౌరస్తాలో అంబెద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు పెందోట భూశంకరాచారి,జిల్లా ప్రధాన కార్యదర్శి గద్దల రమేష్, ఉపాధ్యక్షులు పోలోజు రవి, అడిషనల్ జనరల్ సెక్రెటరీ తగరం లక్ష్మణ్, జిల్లా కోఆర్డినేటర్ వారయోగుల వెంకటేశ్వర స్వామి, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ జాల శ్రీనివాస్, పాల్గొన్నారు



వీరితోపాటు హుస్నాబాద్ అసెంబ్లీ కో కన్వీనర్ చిలుపూరి రాజేష్, మండల ఉపాధ్యక్షులు వేముల వెంకటరమణ, మండల క న్వీనర్ గడిపే సంపత్, పట్టణ ప్రధాన కార్యదర్శి అనుమోజు ఆంజనేయులు, హుస్నాబాద్ పట్టణ మహిళా అధ్యక్షురాలు కొండూరు శ్రీదేవి, కోహెడ మండల అధ్యక్షులు హరే కిషోర్, సైదాపూర్ మండల అధ్యక్షుడు వేముల శ్రీనివాస్, చిట్యాల మండల అధ్యక్షులు గంగాధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వివిధ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా 134వ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

నార్సింగి ఏప్రిల్ 14 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల వ్యాప్తంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు సిబ్బంది తో పాటు అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహానికి స్నేహ యూత్ అసోసియేషన్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,బీఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ మండల నాయకులు,బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు మండల శాఖా ఆధ్వర్యంలో వేరు వేరుగా పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం తో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి,అన్ని మతాల వారికి సమాన హక్కులు, సమాన విద్య లాంటి అనేక హక్కులను కలగ జేసారని కొనియాడారు. అందరూ బాబా సాహెబ్ చూపిన మార్గాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని,దేశ యువత



ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బీఆర్ అంబేద్కర్ దేశానికి తొలి న్యాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారుని తన పదవీకాలంలో సామాజిక,ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి వివిధ చట్టాలు, సంస్కరణలను రూపొందించడంలో కీలక పాత్ర పోషించారుని అన్నారు.

# అంబేద్కర్ చూపిన బాటలో అందరం నడవాలి

## - రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 14 (తెలంగాణ పత్రిక): బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదాలతో సంఘటితం చేసిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చూపిన బాటలో మనందరం నడవాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. సోమవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన బక్కి వెంకటయ్య మాట్లాడుతూ నవ సమాజ స్థాపన నిర్మాణం జరగాలంటే మనందరం మహాత్మా జ్యోతిబా పూలే, బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ లు చూపిన బాటలో నడవాలని అన్నారు. జిల్లాలోని బెస్ట్ అవలేబుల్ స్కూల్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే శాఖ పరమైన నివేదికను సమర్పించాలని, దాని ఆధారంగా మే నెలలో జిల్లాస్థాయి సమావేశం నిర్వహించి శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం మనం అన్ని హక్కులను స్వేచ్ఛగా వాడుకోగలుగుతున్నామంటే కారణం అంబేద్కర్ అని గుర్తు చేశారు. దృఢమైన సంకల్పంతో ప్రయత్నించాలని, అప్పుడే అనుకున్న విజయాన్ని సునాయాసంగా సాధించగలమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ఎస్సీ, ఎస్టీ కమీషన్ కు ప్రతిఒక్కరు విలువైన సలహాలు, సూచలను అందించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ సమాజ అభివృద్ధి అవగాహనతోనే సాధ్యపడుతుందని , అందుకు మనందరం భాగస్వామ్యంతో అంబేద్కర్ లాంటి మహనీయులు ఎదుర్కొన్న సంఘటలను, వాటి ప్రతిఫలాలను తెలుసుకుని ప్రణాళికతో ముదుకు సాగాలన్నారు. నేటితరం యువతకు అంబేద్కర్ గురించిన ఆలోచన విధానాలను వివరించాల్సిన అవసరం ఉందని అందుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని అన్నారు. అంతకుముందు జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించగా ఆయా సంఘాల నేతలు సభావేదికగా వారి సలహాలను, సందేశాలను అందించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ నాగరాజమ్మ, సిద్దిపేట ఆర్.డి.ఓ సదానందం, మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రాజనర్సు, డి.ఎస్.డి.ఓ. హమీద్, తహసీల్దార్ సలీం, వివిధ సంఘాల నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని యూసుఫ్ పూర్ గ్రామ చౌరస్తాలో రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కాలనీ పెద్దలు ఆశయ్య యదులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ జీవిత సాఫల్యం ఆయన సేవలను ప్రత్యేకించి చేసిన పోరాటం గురించి కాలనీ పెద్దలు ఆశయ్య యాదుల్ కొనియాడారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భారత రత్న, ప్రముఖ భారతీయ న్యాయవాది ఆర్థిక శాస్త్రవేత్త సంఘ సంస్కర్త అంటరానితనం నిర్మూలనకు కృషి చేసిన మహనీయుడు స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి రాజ్యాంగ శిల్పి, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన అవిశ్రాంత కృషి మరియు సమ్మిళిత సమాజాన్ని నిర్మించడంలో ఆయన కృషి అందరికీ స్ఫూర్తిదాయకం అని, ఆ మహనీయులను స్మరిస్తూ..అణగారిన వర్గాల సంక్షేమం మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ చేసిన ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాధ్యం చేసిన అంబేద్కర్ రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి అని గుర్తుచేశారు మహాశయుని ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అభ్యున్నతి కోసం ఎస్సీ వర్గీకరణ బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలతో సామాజిక న్యాయం కోసం అవిరాళ కృషి చేస్తోందని చెప్పారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ పెద్దలు మరియు గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు అణగారిన వర్గాల సంక్షేమం మహిళల సాధికారత కోసం బాబాసాహెబ్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రపంచానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును సాధ్యం చేసిన అంబేద్కర్ రాజ్యాంగం ప్రజా పాలనకు దిక్సూచి అని గుర్తుచేశారు

మహాశయుని ఆశయాల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అభ్యున్నతి కోసం ఎస్సీ వర్గీకరణ బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి నిర్ణయాలతో సామాజిక న్యాయం కోసం అవిరాళ కృషి చేస్తోందని చెప్పారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

